అగస్టు-2015

DECCAN LAND, HYDERABAD

36

₹ 15

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక



- హైదరాబాద్ నిషాన్ 'ఉస్మానియా'
- మనదే అసలైన తెలుగు బాస
- సామాజిక న్యాయం నా కాన్సెప్ట్
- తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బోనాలు

# JBR ARCHITECTURE COLLEGE
HYDERABAD














# JBR ARCHITECTURE COLLEGE
HYDERABAD

(Sponsored by Joginpally B.R. Educational Society)

**JBR Architecture College, a leading architecture college, located at Banjara Hills Road No. 1, Hyderabad, is the process of recruiting staff for various full time positions. Applications are invited for the following posts:**

- **PRINCIPAL (1 post)**
- **PROFESSOR (1 post)**
- **ASST. PROFESSOR (2 posts)**
- **ASSOC. PROFESSOR (2 posts)**

Qualification and experience as per Council of Architecture norms, Pay scale as per norms.

**Interested candidates may send their complete Bio-Data and Copies of certificates within 7 days to :**

**6-3-248/1/1/A, 2nd Floor, Bhaskar Plaza, Road No. 1, Banjara Hills, Hyderabad, Telangana-500 034.**
**Ph : 040-66105270. or send email to : jbrarchitecture@gmail.com**




## బోనమెత్తిన తెలంగాణ

తెలంగాణ సంస్కృతిలో పండుగలకు ఎంతో ప్రాధాన్యం ఉంది. అందులోనూ బహుజనులు కీలకపాత్ర వహించే బతుకమ్మ, బోనాలు లాంటివి మన సంస్కృతికి ప్రతీకలుగా నిలిచాయి. పల్లెల్లోనే కాదు. తెలంగాణకు గుండెకాయ అయిన భాగ్యనగరంలోనూ బోనాలు ఘనంగా జరగుతున్నాయి. పోతరాజుల విన్యాసాలు ఈ ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. స్వరాష్ట్రంలో మన సంస్కృతిని కాపాడుకునేందుకు ఈ పండుగలను ఘనంగా నిర్వహించుకుంటూ వాటి స్ఫూర్తినీ కొనసాగించుకోవాల్సిన అవసరం ఉంది.

TRC
TELANGANA
RESOURCE CENTRE

**"CHANDRAM"** 490, St.No. 12, Himayatnagar, Hyderabad - 500 029.
Fax: 040-27635644 Mobile: 9030626288
E-mail: deccanlandindia@gmail.com website : www.deccanland.com




## మరణశిక్ష సరికాదు

ఉరిశిక్ష సరికాదన్న వాదనలు ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. ఈ విషయం చివరకు మొన్న కన్నుమూసిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం సైతం ప్రాణం పోయలేని వ్యక్తికి ప్రాణం తీసే హక్కు ఉండరాదని అభిప్రాయపడ్డారు.. అలాంటప్పుడు మరణశిక్ష అవసరమా..? క్షమాభిక్ష లేదా...? ఇప్పటికే 139 దేశాలు తమ శిక్షాస్మృతుల నుంచి మరణశిక్షను తొలగించాయి.. అందువల్ల ఆ దేశాల్లో నేరాలేమీ పెరగలేదు. ఈ శిక్ష ఉండొద్దని 2000 సంవత్సరంలో ఐక్యరాజ్యసమితి ఒక తీర్మానాన్ని ఆమోదించింది. చట్టంలో ఆ శిక్ష ఉన్నంత వరకూ న్యాయమూర్తుల వ్యక్తిగత అభిప్రాయాలు ఏమైనా కోర్టులు కూడా ఏమీ చేయలేవు. మరి ఒక ప్రాణాన్ని కాపాడానికి చట్టంలో మార్పులు రావా..? మార్పులు తేలేమా...? అబ్దుల్ కలాం మాటలను నిజం చేయలేమా..? యాకూబ్ విషయంలో చెలరేగిన వాదోపవాదాలు, కలాం వంటి వారి అభిప్రాయాలు కూడా పరిగణనలోకి తీసుకుని కేంద్రప్రభుత్వం మరణశిక్ష కొనసాగింపు పై సమీక్ష జరపాల్సిన అవసరం ఉంది. జీవిస్తున్న వారిలో కొందరు చావుకు అర్హులు కావచ్చు. మృతులలో చాలా మంది ఇంకొంత జీవితానికి అర్హులు కావచ్చు. అవి రెండూ ఇవ్వగలమా? కాబట్టి మరణ శిక్ష విధించడంలో తొందరపాటు వద్దు.

**- సాయికిరణ్, రంగారెడ్డి జిల్లా**

## ప్రొ॥ జయశంకర్ పేరిట స్మారక చిహ్నాలు

తెలంగాణ స్వరాష్ట్రసాధన సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ విద్యార్థిగా, టీచరుగా, ప్రొఫెసర్‌గా పదవిలో ఉన్నా లేకున్నా తెలంగాణ సమస్యతోనే జీవితం పెన వేసుకున్నారు. ఆయనకు ఏ రాజకీయ పార్టీలలో గాని, వేదికలలో గానీ సభ్యత్వం లేదు. తెలంగాణ గురించి ఎవరు పనిచేసినా వారితో మమేకమై పనిచేశారు. జయశంకర్ సార్ తెలంగాణ అంశంపై ఎన్నో వాదనలు తీసుకువచ్చారు. ప్రజల్లో, నాయకుల్లో అవగాహన పెంపొందించారు. ఆయన ఎన్నో వ్యాసాలు, పుస్తకాలు రచించారు. అలాంటి జయశంకర్ సార్ పేరును తెలంగాణ ప్రజానీకానికి చిరకాలం గుర్తు ఉండేలా చేయాలి. జయశంకర్ సార్ జీవితచరిత్రను, వ్యాసాలను కేజీ నుంచి పీజీ దాకా ప్రతి తరగతిలో పాఠ్యాంశాలుగా చేయాలి. అంతేకాకుండా రాష్ట్రంలోని పది జిల్లాలలోని ప్రతి మండల కేంద్రంలో సార్ విగ్రహం ఏర్పాటు చేయాలి. ప్రతి జిల్లా కేంద్రంలో ఆయన స్మారక చిహ్నంగా ఒక సమావేశమందిరం లాంటిది ఏర్పాటు చేయాలి. రాబోయే తరాలకు జయశంకర్ సార్ పేరును, ఆయన తెలంగాణ కోసం చేసిన త్యాగాలు గుర్తుండేలా ప్రతి ఒక్కరికి తెలియజేయాలి.

**- భాస్కర్, నల్గొండ జిల్లా**

మీ లేఖలను E-mail: deccanlandindia@gmail.com కు పంపించవచ్చు

## మన బాసలో మాట్లాడుకోలేమా?

తెలంగాణ స్వరాష్ట్ర సాధనకు అరవై ఏళ్ళ పోరాటం చేశాం. చివరకు ఏడు మండలాలను కోల్పోయి భౌగోళిక తెలంగాణ మాత్రమే సాధించుకున్నాం. 'తెలంగాణ' ఆకాంక్షను నెరవేర్చుకునే క్రమంలో సాధించాల్సింది మరింకెంతో ఉంది. సాంస్కృతిక, చారిత్రక, సామాజిక సంబంధిత అంశా లకు సంబంధించి మన పోరును కొనసాగించాల్సి ఉంది. సాంస్కృతికం విషయానికి వస్తే బతుకమ్మ, బోనాలు లాంటి మన పండుగలకు పెద్ద పీట వేసుకుంటున్నాం. చారిత్రత అంశాలకు వస్తే మన పూర్వచరిత్రను మరింతగా వెలికితీసి వెలుగులోకి తెచ్చుకోవాల్సిన అవసరం ఉంది. అదే క్రమంలో మన భాష గురించి మాట్లాడుకోవాల్సిన సందర్భం వచ్చింది.

నేడు ఇంటర్నెట్ వినియోగం సమాజాన్ని రెండుగా చీల్చింది. దీన్నే డిజిటల్ డివైడ్‌గా వ్యవహరిస్తున్నాం. ఆ అంతరాన్ని పూడ్చేందుకు మనం రకరకాలుగా ప్రయత్నిస్తున్నాం. భాష విషయంలోనూ ఇలానే జరిగింది. పట్టణ ప్రాంతమంతా 'తెలుగు' ముసుగు వేసుకున్న ఆంధ్ర భాషను మాటల్లో, రాతల్లో, ఆలోచనల్లో ఉపయోగిస్తుంటే, పల్లె ప్రాంతాల్లో మాత్రం అసలైన తెలుగు భాష తెలంగాణ యాస రూపంలో ఇంకా బతికే ఉంది. యాస రూపంలో ఉన్న ఆ అసలైన తెలుగు భాషను బతికించుకోవాల్సిన అవసరం ఉంది. ఆ దిశలో మనం కృషి చేయాలి.

ఆది కవి నన్నయ్య అంటూ ఆంధ్రా భాషనే తెలుగు భాషగా చిత్రీకరిస్తూ అసలైన తెలుగు భాషను అంతరింపజేసేందుకు ఎన్నో కుట్రలు జరిగాయి. చివరకు తెలుగు భాషకు తెలంగాణ యాస అనే ముద్ర వేశారు. ఈ ముద్రను తుడిపేసుకొని సంపూర్ణ స్వతంత్ర భాషగా తెలుగు భాష ఎద గాల్సిన సందర్భం వచ్చింది.

అచ్చతెలుగు భాషను రూపుమాపే కుట్రకు కొన్ని వందల ఏళ్ళ క్రితమే బీజం పడింది. ఒకనాడు యావత్ తెలంగాణలో అచ్చతెనుగు భాషలో రచనలు వస్తే కాలక్రమంలో రచనలన్నీ ఆంధ్రా భాషలోకి మారిపోయాయి. ఆంధ్రా భాషనే తెలుగు అనుకునే దుస్థితి తలెత్తింది. మన గోసను మన బాసలో వ్యక్తం చేసే పరిస్థితి కూడా లేకపోయింది. మన ఆవేదనను అచ్చ తెలుగులో రాస్తే అక్షరాస్యులకు అర్థం కాని పరిస్థితి తలెత్తింది. ఒక్క ముక్కలో చెప్పాలంటే నిరక్షరాస్యుల్లో, పట్నం వాసనలు సోకని పల్లె ప్రాంతాల్లో మాత్రమే తెలుగు భాష ఇంకా సజీవంగా ఉంది.

లెక్కలేని సంస్కృత పదాలను కలిపేసుకొన్న ఆంధ్రా భాషకు, పార్సీ, ఉర్దూ పదాలతో కూడిన తెలుగు భాషకు మధ్య ఎన్నో తేడాలున్నాయి. బయటి నుంచి చూస్తే ఈ రెండు భాషలకు మధ్య తేడాలు పెద్దగా లేవనే అనిపిస్తున్నప్పటికీ, పోల్చిచూస్తున్న కొద్దీ ఎన్నో తేడాలు బయటపడుతుంటాయి. పదాలు, ఉచ్చారణ, వ్యాకరణం లాంటి అంశాల్లో ఎన్నో తేడాలున్నాయి. తెలుగు భాషపై ఆంధ్ర ఆధిపత్యాన్ని తగ్గించాలంటే, మన తెలుగు బాసను మనం బతికించుకోక తప్పదు. తద్వారా తెలుగు, ఆంధ్ర రెండు భిన్నభాషలుగా తమ స్వతంత్ర మనుగడను సాధించేందుకు వీలవుతుంది.

**- ఎన్.లక్ష్మీ, హైదరాబాద్**

# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి:3 సంచిక:12 పేజీలు:60

ఆగస్టు - 2015

సంపాదకులు

**యం. వేదకుమార్**

అసోసియేట్ ఎడిటర్

**ఎన్.వంశీమోహన్**

సెల్: 9848902520

లేఅవుట్ & కంపోజింగ్

**చరిత ఇంప్రెషన్స్**

ముఖచిత్రం

**ఎస్.కె.**

వాణిజ్య ప్రకటనలు

**సెల్:9030626288**

ముద్రణ:

DECCAN PRESS

అజామాబాద్, హైదరాబాద్ - 500020

కార్యాలయ చిరునామా

TELANGANA RESOURCE CENTRE

DECCAN LAND

**"CHANDRAM"** 490,
St.No. 12, Himayatnagar,
Hyderabad - 500 029.

Mobile: 9030626288
Fax: 040-27635644

E-mail: deccanlandindia@gmail.com
website: www.deccanland.com


# లోపలి పేజీల్లో...


| | | |
|---|---|---|
| హైదరాబాద్ నిషాన్ 'ఉస్మానియా' ........................ | యం.వేదకుమార్ ........... | 8 |
| మనదే అసలైన తెలుగు బాస ............................... | వంశీమోహన్ నర్ల........... | 11 |
| తెలంగాణా వాళ్ళకు తెలుగు రాదా ...................... | ఎన్.సదాశివ .................. | 20 |
| సామాజిక న్యాయం నా కాన్సెప్ట్ ........................ | కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి ........ | 22 |
| తీజ్ - మన బంజారాల బతుకమ్మ ........................ | మహేందర్ బొడ్డు ............ | 24 |
| భారతదేశంలో పాట రికార్డింగ్ పుట్టుక ........ | దక్కన్ న్యూస్ .................... | 26 |
| దృశ్యమాలిక ........................................................ | ఎన్.కె. ............................ | 30 |
| తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బోనాలు .................. | డా.బుక్కా బాలస్వామి ....... | 32 |
| కార్మిక చట్టాలను పరిరక్షించుకోవాలి ..................... | దక్కన్ న్యూస్ .................... | 36 |
| మీతో మేము ......................................................... | జూపాక సుభద్ర ................ | 39 |
| తెలంగాణలో చేనేత రంగం అభివృద్ధి ...................... | డి.నర్సింహా రెడ్డి ............... | 40 |
| తెలంగాణ చరిత్ర పునర్ మూల్యాంకనం జరగాలి... | సంకేపల్లి నాగేంద్రశర్మ ....... | 43 |
| తెలంగాణ సాంస్కృతిక వారసత్వం ......... | ద్యావనపల్లి ....................... | 46 |
| తుమ్మేటి రఘోత్తమ రెడ్డి కథలు ............................. | పంజాల జగన్నాథం ........... | 54 |
| పుస్తకం ................................................................ | దక్కన్ న్యూస్ .................... | 58 |


## వార్షిక చందా

దక్కన్ ల్యాండ్ మాసపత్రిక చందాదారులుగా చేరదల్చుకున్న వారు పై చిరునామాకు రూ. 150 ఎం.ఒ. పంపించవచ్చు. లేదా దక్కన్‌ల్యాండ్ పేరిట డీడీ పంపవచ్చు. చిరునామా, ఫోన్ నెంబర్ వివరాలు స్పష్టంగా తెలియజేయగలరు.

**'దక్కన్ ల్యాండ్'**లో అచ్చువుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను ప్రజాస్వామిక అభిప్రాయ వేదికగా, ప్రజాపక్ష రాజకీయార్థిక, సామాజిక విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, సమస్యలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే **'దక్కన్‌ల్యాండ్'** లక్ష్యం.

# ప్రత్యేక దినాలు




**ఆగస్టు 2015 కొన్ని ముఖ్యమైన రోజులు**

**1:** వరల్డ్ బ్రెస్ట్ ఫీడింగ్ డే -యూఎస్ ఎయిర్‌ఫోర్స్ డే -రాస్ప్ బెర్రీ క్రీమ్ పై డే-యార్క్ షైర్ డే -ఇంటర్నేషనల్ చైల్డ్ ఫ్రీ డే -రౌండ్స్ రీసౌండింగ్ డే -గర్ల్‌ఫ్రెండ్స్ డే -మస్టర్డ్ డే -వరల్డ్ వైడ్ వెబ్ డే

**2:** ఇంటర్నేషనల్ ఫ్రెండ్‌షిప్ డే -ఇంటర్నేషనల్ ఫర్‌గివ్‌నెస్ డే- డైనోసారస్ డే -సిస్టర్స్ డే -ఐస్‌క్రీం సాండ్‌విచ్ డే -సైకిక్ డే

**3:** వాటర్ మెలన్ డే

**4:** యూఎస్ నేషనల్ ఫ్రెండ్‌షిప్ డే -అమెరికన్ ఫ్యామిలీ డే -సోషల్ సెక్యూరిటీ డే -కోస్ట్ గార్డ్ డే -అసిస్టెన్స్ డాగ్ డే

**5:** వర్క్ లైక్ ఎ డాగ్ డే -ఆయిస్టర్ డే -అండర్‌వేర్ డే

**6:** హిరోషిమా డే -విజిల్ యువర్ టోస్ డే -ఫ్రెష్ బ్రీత్ డే

**7:** సీ సర్పెంట్ డే (యూఎస్) -పర్టిక్యులర్లీ ప్రిప్రాస్టెరస్ ప్యాకేజింగ్ డే - లైట్ హౌజ్ డే -ఇంటర్నేషనల్ బీర్ డే

**8:** యూనివర్సల్ & ఇంటర్నేషనల్ ఇన్ఫినిటీ డే -వరల్డ్ క్యాట్ డే- గ్యారేజ్ సేల్ డే -హ్యాపీనెస్ హ్యాపెన్స్ డే

**9:** క్విట్ ఇండియా మూవ్‌మెంట్ డే -ఇంటర్నేషనల్ డే ఆఫ్ వరల్డ్స్ ఇండిజినస్ పీపుల్ -నాగసాకి పీస్ డే -ఇంటర్నేషనల్ డే ఆఫ్ సాలిడారిటీ విత్ ది స్ట్రగుల్ ఆఫ్ ఉమెన్ ఇన్ సౌత్ ఆఫ్రికా అండ్ నమీబియా -బుక్ లవర్స్ డే (యూఎస్) -ఇంటర్నేషనల్ ఆర్ట్ అప్రిసియేషన్ డే -రైస్ పుడ్డింగ్ డే

**10:** ఇంటర్నేషనల్ బయోడీజిల్ డే -లేజీ డే -స్కైస్క్రాపర్ అప్రిసియేషన్ డే - వరల్డ్ లయన్ డే - ఎస్‌మోర్స్ డే -

**11:** ప్లే ఇన్ ది సాండ్ డే (యూఎస్) -సన్ అండ్ డాటర్ డే

**12:** ఇంటర్నేషనల్ యూత్ డే -మిడిల్ చైల్డ్ డే -వరల్డ్ ఎలిఫెంట్ డే

**13.** ఇంటర్నేషనల్ లెఫ్ట్‌హ్యాండర్స్ డే

**14:** పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవం -వరల్డ్ లిజార్డ్ డే -నేషనల్ ఫైనాన్షియల్ అవేర్‌నెస్ డే (యూఎస్)

**15:** భారత స్వాతంత్ర్య దినోత్సవం -నేషనల్ ఫెయిల్యూర్స్ డే (యూఎస్) -వరల్డ్ హనీ బీ డే -రిలాక్సేషన్ డే -ఇంటర్నేషనల్ హోమ్‌లెస్ యానిమల్స్ డే

**16 :** టెల్ ఎ జోక్ డే (యూఎస్) -రోలర్ కోస్టర్ డే

**17:** ఇండోనేసియా స్వాతంత్ర్య దినోత్సవం -బ్లాక్ క్యాట్ అప్రిసియేషన్ డే -థ్రిఫ్ట్ షాప్ డే

**18:** పార్సీ నూతన సంవత్సరాది-బ్యాడ్ పొయెట్రీ డే (యూఎస్)-మెయిల్ ఆర్డర్ కేటలాగ్ డే

**19:** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం-నాగపంచమి-ఏవియేషన్ డే -వరల్డ్ హ్యూమనిటేరియన్ డే

**20:** సద్భావనం దినం-వరల్డ్ మస్కిటో డే-వర్చువల్ వరల్డ్స్‌డే (యూఎస్)

**21 :** పోయెట్స్ డే (యూఎస్) - మెన్స్ గ్రూమింగ్ డే

**22:** తులసీదాస్ జయంతి -బి యాన్ ఏంజెల్ డే -టేక్ యువర్ క్యాట్ టు ది వెట్ డే

**23:** ఇంటర్నేషనల్ డే ఫర్ ది రిమెంబరెన్స్ ఆఫ్ ది స్లేవ్ ట్రేడ్ అండ్ ఇట్స్ అబాలిషన్ -రైడ్ ది విండ్ డే (యూఎస్)

**24:** షూటింగ్ స్టార్ డే (యూఎస్) -ఇంటర్నేషనల్ స్ట్రేంజ్ మ్యూజిక్ డే (యూఎస్) -నైఫ్ డే

**25:** నేత్రదాన పక్షోత్సవం ప్రారంభం -కిస్ అండ్ మేకప్ డే

**26:** ఉమెన్స్ ఈక్వాలిటీ డే -డాగ్ డే

**27:** బర్గర్ డే

**28:** ఓనమ్-చైనీస్ ఘోస్ట్ ఫెస్టివల్ -డ్రీమ్ డే (యూఎస్)-రేస్ యువర్ మౌస్ అరౌండ్ ది ఐకాన్స్ డే -రేడియో కమర్షియల్స్ డే -బో టై డే

**29:** భారత జాతీయ క్రీడా దినోత్సవం (ధ్యాన్‌చంద్ పుట్టినరోజు)- రక్షాబంధన్-తెలుగు భాషాదినోత్సవం-బలరామ జయంతి-సంస్కృత దినోత్సవం -ఫ్రాంచైజ్ అప్రిసియేషన్ డే-ఇండివిడ్యువల్ రైట్స్ డే -మోర్ హెర్బ్స్, లెస్ సాల్ట్ డే

**30:** స్మాల్ ఇండస్ట్రీ డే - పోనీ ఎక్స్‌ప్రెస్ డే -ఇంటర్నేషనల్ వేల్ షార్క్ డే -హొలిస్టిక్ పెట్ డే

**31:** మలేసియన్ నేషనల్ డే - ట్రయల్ మిక్స్ డే -లవ్ లిటిగేటింగ్ లాయర్స్ డే -వి లవ్ మెమోరీస్ డే

**(గమనిక: ఈ జాబితా సమగ్రం కాదు. కొన్ని 'స్పెషల్ డే'లను మాత్రమే ఇస్తున్నాం)**

## దక్కన్ ల్యాండ్

**చందా వివరాలు:**

| | | |
|---|---|---|
| వార్షిక చందా | : | రూ. 150 |
| 2 సం॥లకు | : | రూ. 300 |

*'దక్కన్ ల్యాండ్' పేరిట ఎం.ఓ, మనీయార్డర్, చెక్ లేదా నగదు రూపంలో చందామొత్తం చెల్లించవచ్చు.*

**మా చిరునామా:**

DECCAN LAND
**"CHANDRAM"** 490, St.No. 12, Himayatnagar
Hyderabad - 500 029. Mob: 9030626288
mail: deccanlandindia@ gmail.com, www.deccanland.com

# గ్రామస్వరాజ్యం దిశలో...




తెలంగాణ స్వరాష్ట్ర సాధనకు అరవై ఏళ్ళ పోరాటం చేశాం. చివరకు ఏడు మండలాలను కోల్పోయి భౌగోళిక తెలంగాణ మాత్రమే సాధించుకున్నాం. 'తెలంగాణ' ఆకాంక్షను నెరవేర్చుకునే క్రమంలో సాధించాల్సింది మరింకెతో ఉంది. మరోవైపున 'విభజన'తో ముడిపడిన చిక్కుముళ్ళెన్నో తెలంగాణ సమాజాన్ని చికాకుపరుస్తున్నాయి. హైకోర్టు విభజన, ఉద్యోగుల విభజన, కార్పోరేషన్ల విభజన లాంటివి ఇంకా ఒక కొలిక్కి రాలేదు. మరో వైపున హైదరాబాద్ చారిత్రక, సాంస్కృతిక వారసత్వ పరిరక్షణలోనూ సమస్యలు తలెత్తుతున్నాయి. స్వరాష్ట్ర సాధన ప్రధాన ఉద్దేశం 'గ్రామ స్వరాజ్య'మే. గ్రామాలు పచ్చగా ఉంటేనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. నగరాలను మాత్రమే వృద్ధి చేసి రాష్ట్రాభివృద్ధి సాధిద్దామనే నమూనా తెలంగాణకు పనికిరాదు.

పల్లెకు కన్నతల్లి లాంటిది చెరువు. పరాయి పాలనలో ఆరు దశాబ్దాల పాటు నిర్లక్ష్యానికి గురైన చెరువుల్లో అనేకం ఇప్పుడు మిషన్ కాకతీయతో పునర్ వైభవాన్ని సంతరించుకునే దిశలో పయనిస్తున్నాయి. ఆరు దశాబ్దాల నిర్లక్ష్యాన్ని ఒక ఏడాది చేపట్టే కార్యక్రమాలతో తొలగించడం సాధ్యం కాదు. కనీసం పదేళ్ళ పాటు మిషన్ కాకతీయ లాంటి వాటిని ఒక నిరంతర ప్రక్రియగా గ్రామాల్లో చేపట్టాల్సి ఉంటుంది.

చెరువుల పునరుద్ధరణ అనేది కేవలం చెరువుల్లో పూడితతీతకు మాత్రమే పరిమితం కాదు. నిజానికి అది ఒక సమగ్ర కార్యక్రమం. చెరువు కట్టల నిర్మాణం, వాటి బలోపేతం, తూములను పటిష్ఠం చేయడం, చెరువుల సరిహద్దులు కాపాడుకోవడం, పరివాహక ప్రాంతాల పరిరక్షణ, చెరువుకు నీటిని అందించే వాగులు, వంకలను కాపాడుకోవడం, చెరువులను ఆక్రమణల నుంచి రక్షించుకోవడం, చెరువు కట్టలపై మొక్కల పెంపకం, చెరువుపై ఆధారపడిన కులవృత్తుల పరిరక్షణ, చెరువు, దాని పరిసరాల్లో జీవవైవిధ్యాన్ని కాపాడుకోవడం, పర్యావరణ పరిరక్షణ...ఇలా ఎన్నో అంశాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. ఇవన్నీ చెరువు కేంద్రంగా జరగాల్సిన పనులు.

చెరువు కేంద్రంగా చేపట్టే ఈ పనులతో ఆయా గ్రామాలు గ్రామస్వరాజ్యం దిశలో పయనించేందుకు వీలవుతుంది. చెరువుతో రైతు అనుబంధం విడదీయలేనిది. నదీజలాలు అందని, సరిగ్గా వర్షాలు కురియని తెలంగాణలో సాగుకు చెరువే ఆధారం. ఆ చెరువును కాపాడుకునే దిశలో రైతులతో పాటు గ్రామస్తులను చైతన్యపరచాలి. పరాయి పాలనకు ముందు రాష్ట్రంలో చెరువులను కాపాడుకునే సంస్కృతి ఉండింది. కుల వృత్తులకు ప్రోత్సాహకరమైన వాతావరణం ఉండింది. పరాయి పాలన ప్రవేశపెట్టిన దోచుకునే స్వభావం ఈ యావత్ పల్లె సంస్కృతిని కలుషితం చేసింది.

పల్లె సంస్కృతి కలుషితం కాకముందు గ్రామీణ ప్రాంతాల్లో ఎవరికి తగిన జీవనోపాధి వారికి ఉండింది. వలసలు తక్కువగా ఉండినవి. ఇప్పుడలా కాదు. చెరువుతో ముడిపడిన రైతుల, కులవృత్తిదారుల జీవితాలు ఛిన్నాభిన్నం అయిపోయాయి. విత్తనాల కొరత, సాగునీటి వెతలు, నకిలీ పురుగు మందులు, నకిలీ ఎరువులు, సమయానికి రుణసదుపాయం అందకపోవడం, వర్షాభావం లాంటివి రైతుల బతుకులను బజారు కీడుస్తున్నాయి. రాష్ట్రం ఏర్పడి ఒక ఏడాది అయిన నేపథ్యంలో ఆయా సమస్యలకు తక్షణ పరిష్కారాలను చూయించాలి. ఇందులో రైతులను భాగస్వాములుగా చేయాలి.

ప్రభుత్వం మాత్రమే గాకుండా ప్రజలు కూడా ఈ సమస్యల పరిష్కారానికి ముందుకు వచ్చినట్లయితే సమస్యలను స్థానికంగా, సత్వరంగా పరిష్కరించుకునేందుకు అవకాశం కలుగుతుంది. ఆ దిశలో ప్రజలను చైతన్యవంతులను చేయాలి. మిషన్ కాకతీయ, హరితహారం లాంటి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచాలి. అందుకు వివిధ పౌర, సామాజిక సంస్థలు ముందుకు రావాల్సిన అవసరం ఉంది.

వేదకుమార్.యం

(యం.వేదకుమార్)
ఎడిటర్

# హైదరాబాద్ నిషాన్ ‘ఉస్మానియా’

## పాతతరం దవాఖానా చారిత్రక భవనాన్ని పరిరక్షించాలి



**ఉస్మానియా దవాఖానా భవనంలో ఉన్న ప్రతీ ఇటుక తెలంగాణ పది జిల్లాల ప్రజానీకం ఆరోగ్యంతో అనుబంధం కలిగి ఉంది. ఆనాటి తెలంగాణలో ప్రతీ ఇంటి నుంచి ఎవరో ఒకరు ఈ ఆసుపత్రిలో స్వస్థత పొందారంటే అతిశయోక్తి కాదు. ఆవిధంగా ఇది తెలంగాణలోని ప్రతీ కుటుంబంతో కూడా ప్రాణదాత లాంటి అనుబంధాన్ని కలిగి ఉంది. నాలుగైదు తరాలుగా తెలంగాణ ప్రజానీకానికి సేవలందిస్తూ వచ్చిన ఈ ఆసుపత్రిని నేడు దానికి కాలం చెల్లకముందే కాటికి పంపడం తగదు.**

**ట**ర్కీ లోని సాన్లిఉర్ఫా నగరం సమీపంలోని గొబెక్లి తెపె అత్యంత ప్రాచీన కట్టడాల ఆనవాలుగా పేరొందింది. మరో వైపున సింగపూర్ నగరం అత్యద్భుత ఆకాశహర్మ్యాలకు ప్రఖ్యాతి చెందింది. ఈ రెండింటిలో ఏది గొప్పది అనే ప్రశ్న తలెత్తితే యావత్ ప్రపంచం అంతా కూడా గొబ్లెకి తెపెను ఎంచుకుంటుందంటే అతిశయోక్తి కాదు. ఇందుకు కారణం నేటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఒక్క ఏడాదిలో వంద సింగపూర్‌లను నిర్మించుకోగలం కానీ వెయ్యేళ్ళు కష్టపడినా గొబెక్లి తెపె వంటి అత్యంత ప్రాచీన కట్టడాలను తిరిగి నిర్మించుకోలేం. గతించిన కాలం వదిలివెళ్ళిన జ్ఞాపకాల ఆనవాళ్ళే పురాతన భవనాలు. అవి మన చరిత్రలో, మన సంస్కృతిలో భాగం. మన చరిత్రను, మన సంస్కృతిని మనమే చేజేతులా నాశనం చేసుకోవడం సబబు కాదు.

ప్రస్తుతం ఉస్మానియా జనరల్ హాస్పిటల్ అంశంలో జరుగుతున్నది కూడా ఇదే. ప్రజలకు మెరుగైన ఆరోగ్య వసతులు కల్పించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని తప్పుబట్టాల్సిన అవసరం లేదు. అందుకు గాను రెండు అత్యాధునిక టవర్ల నిర్మాణాన్ని కూడా మనం సమర్థించవచ్చు. ఆ కారణం చెప్పి పురాతన భవనాన్ని కూల్చివేయాలనుకోవడం మాత్రం సమంజసం కాదు. ప్రస్తుత భవనం అత్యాధునిక ఆరోగ్య వసతులు కల్పించేందుకు అనువుగా లేదనుకుంటే మరో భవనాన్ని ఎక్కడైనా నిర్మించుకోవచ్చు. అదే సమయంలో ప్రస్తుత పురాతన భవనాన్ని హెరిటేజ్ మ్యూజియం తదితర అవసరాలకు అనుగుణంగా వినియోగించుకోవచ్చు.

అపార చారిత్రక ప్రాధాన్యం కలిగి, హైదరాబాద్‌కు ఐకాన్‌గా ఉన్న ఉస్మానియా జనరల్ హాస్పిటల్ చారిత్రక భవనాన్ని కూల్చివేయాలన్న ప్రభుత్వ ప్రతిపాదనను ఫోరమ్ ఫర్ ఎ బెటర్ హైదరాబాద్ (ఎఫ్‌బిహెచ్)తో పాటుగా వివిధ పౌర, సామాజిక సంస్థలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. రూ.వందల కోట్లు ఖర్చు పెట్టి కొత్త భవనాలను నిర్మించుకోవచ్చు గానీ రూ.వేల కోట్లు వెచ్చించినా చారిత్రక వారసత్వ ప్రాధాన్యం ఉన్న భవనాలను తిరిగి నిర్మించుకోలేం.

ఉస్మానియా జనరల్ హాస్పిటల్ భవనం హైదరాబాద్ నిషాన్ మాత్రమే కాదు... అది ఆరోగ్యరంగానికి సంబంధించి తెలంగాణకు ఒక ప్రతీక లాంటిది. అలాంటి ప్రతీకలను చేజేతులా నాశనం చేసుకోవడం తగదు. ఈ భవనంలో ఉన్న ప్రతీ ఇటుక ఆనాడు తెలంగాణ పది జిల్లాల ప్రజానీకం ఆరోగ్యంతో అనుబంధం కలిగి ఉంది. నాటి తెలంగాణలో ప్రతీ ఇంటి నుంచి ఎవరో ఒకరు ఈ ఆసుపత్రిలో స్వస్థత పొందారంటే అతిశయోక్తి కాదు. ఆవిధంగా ఇది తెలంగాణలోని ప్రతీ కుటుంబంతో కూడా ప్రాణదాత లాంటి అనుబంధాన్ని కలిగి ఉంది. నాలుగైదు తరాలుగా తెలంగాణ ప్రజానీకానికి సేవలందిస్తూ వచ్చిన ఈ ఆసుపత్రిని నేడు దానికి కాలం చెల్లకముందే కాటికి పంపడం తగదు.

నిజాం కాలంలో ప్రజలకు ఆరోగ్యసేవలు ఉచితంగా లభ్యమయ్యేవి. ప్రతి స్పెషాలిటీకి ఒక ఆసుపత్రి విడిగా ఉండింది. సాధారణ ప్రజల అన్ని రకాల సాధారణ అనారోగ్యాలకు తగు చికిత్స అందించేందుకు భారీ స్థాయిలో నాటి నిజాం దీన్ని నిర్మించారు. ఈ ఆసుపత్రి ఆవరణలోని పార్క్‌లో ఉన్న చింతచెట్టుకు కూడా ఎంతో చారిత్రక ప్రాధాన్యం ఉంది. 1908 నాటి మూసీ వరదల్లో కొన్ని వందల మంది ప్రాణాలను కాపాడిన ఘనత ఈ చెట్టుకు ఉంది. ఇలాంటివి తరతరాలకు స్ఫూర్తిని అందించేలా ఉండాలంటే వీలైనన్ని ఏళ్ళు ఆయా కట్టడాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉంది.

### ఇదీ పూర్వ చరిత్ర

హైదరాబాద్ రాజ్యాన్ని ఐదో నిజాంనవాబ్ అఫ్జలుద్దౌలా క్రీ.శ. 1857 నుంచి 1869 వరకు పరిపాలించారు. ఆయన హయాంలో అప్పటికే నగరంలో హైదరాబాద్ మెడికల్ స్కూల్ ఉండింది. నగర విస్తరణకు అనువుగా ఒక పెద్ద ఆసుపత్రి అవసరం ఏర్పడింది. అప్పట్లో నైజాం ప్రధాన మంత్రిగా ఉన్న మొదటి సాలార్‌జంగ్ తుర్బా అలీ ఖాన్ (ముఖ్తర్ ఉల్ బహదూర్) మూసీ ఒడ్డున ఒక ఆసుపత్రి నిర్మించే యోచన చేశారు. క్రీ.శ.

అంబలి తినువేళ అమృతమబ్బినట్లు

1876 ప్రాంతంలో ఆ ఆసుపత్రి ఏర్పాటైంది. అప్పట్లో దాన్ని అఫ్జల్ గంజ్ దవాఖానాగా వ్యవహరించేవారు. క్రీ.శ 1885-1901 మధ్య కాలంలో ఇక్కడ డాక్టర్ ఎడ్వర్డ్ లారీ రోగుల శస్త్రచికిత్సకు క్లోరోఫామ్ ఉపయోగించడంతో ఈ ఆసుపత్రి ప్రపంచ ప్రఖ్యాతి చెందింది. అప్పట్లో ఆయన హైదరాబాద్ మెడికల్ స్కూల్ ప్రిన్సిపాల్‌గా, ఈ ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా ఉండేవారు. 1908 నాటి మూసీ వరదల్లో ఈ ఆసుపత్రి బాగా దెబ్బతింది. ఈ నేపథ్యంలో ఏడో నిజాం మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ ఈ ఆసుపత్రిని పునర్ నిర్మించాలని సంకల్పించారు.

ఈ హాస్పిటల్ నిర్మాణం 1919-1925లో పూర్తయింది. బ్రిటిష్ ఆర్కిటెక్ట్ విన్సెంట్ జెరోమ్ ఇచ్ దీనికి రూపకల్పన చేశారు. ఆయన చేపట్టిన చివరి ప్రాజెక్టు ఇదే. ఈ ఆసుపత్రి ప్రధాన భవనాన్ని రాతితో, షెల్ ప్లాస్టర్ ఫినిష్‌తో నిర్మించారు. ఇది సుమారుగా 630 అడుగుల పొడవునా విస్తరించి ఉంది. ప్రతీ పెద్ద వార్డు కూడా 96 అడుగుల పొడవుతో 24 అడుగుల వెడల్పుతో ఉంది. పక్కనే 12 అడుగుల వెడల్పుతో వరండాలు ఉన్నాయి. ఈ భవనం ప్లాన్ పాశ్చాత్య ధోరణిని అనుసరించినా, డోమ్స్, చజ్జాస్, మెర్లాన్స్ వంటివి దీనికి నగర సంస్కృతిని అద్దాయి. ఆ రోజుల్లో నిర్మాణానికి రూ.20లక్షల వ్యయమైంది. ఇండో-సార్సెనిక్ శైలిలో దీన్ని నిర్మించారు. ఉస్మానియా జనరల్ హాస్పిటల్‌గా దీన్ని వ్యవహరిస్తున్నారు.

**పురాతన భవనాలను పరిరక్షించుకోలేమా?**

పెచ్చులూడుతూ ఈ భవనం కొంత మేరకు శిథిలావస్థకు చేరుకున్న మాట వాస్తవమే అయినప్పటికీ, దానికి మరమ్మతులు చేసి కాపాడుకునే అవకాశాలు అపారంగా ఉన్నాయి. ఈ స్థాయికి మించి శిథిలావస్థకు చేరుకున్న భవనాలను సైతం పరిరక్షించుకున్న ఉదంతాలు హైదరాబాద్‌లోనే ఉన్నాయి. దీని కంటే పాతదైన గాంధీ మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ బ్లాక్‌ను ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. గతంలో ఇదే విధంగా ఈ బ్లాక్‌ను కూల్చివేసేందుకు ప్రభుత్వం నుంచి ప్రతిపాదనలు రాగా పలు సంస్థలు వ్యతిరేకించాయి. వాటిల్లో ఎఫ్‌బిహెచ్ కూడా ఉంది. ఆయా సంస్థలు కోర్టును ఆశ్రయించిన నేపథ్యంలో హైకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ఆర్కియాలజీ విభాగం వారు దానికి మరమ్మతులు చేశారు. ఇప్పుడు కూడా అదే విధమైన చర్యలు తీసుకొని ఉస్మానియా జనరల్ హాస్పిటల్ భవనాన్ని కాపాడుకునే అవకాశం ఉంది. దేశంలో మరెన్నో చోట్ల కూడా ఈ విధంగా ఆయా చారిత్రక ప్రాధాన్యం గల భవనాలను పరిరక్షించిన ఉదంతాలున్నాయి. నిజానికి ఉస్మానియా జనరల్ హాస్పిటల్ భవనం కుప్పకూలే స్థితికి చేరుకోలేదు. ప్రస్తుత స్థితిలో అది ఆవాసయోగ్యంగా లేదు, అక్కడ ఉండడం పేషెంట్లకు, డాక్టర్లకు సురక్షితం కాదు అని మాత్రమే చెప్పవచ్చు. ఆ భవనానికి గనుక తగు రీతిలో మరమ్మతులు చేస్తే దాన్ని ఎప్పటిలా సురక్షితంగా ఉండేలా వాడుకునే వీలుంది. నిజానికి గత పాలకుల హయాంలో కొన్నేళ్ళ పాటు దాని నిర్వహణను పట్టించుకోలేదు. నిర్వహణ గ్రాంటు నిధులను సరిగా వినియోగించుకోలేదు. అరకొరగా నిధులను వినియోగించినప్పటికీ అందులోనూ అక్రమాలు చోటు చేసుకున్నాయి. అందువల్లే ప్రస్తుత దుస్థితి తలెత్తింది.



**ఉస్మానియా దవాఖానాలో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు వీలుగా కొత్త భవనాలను నిర్మించడాన్ని మేము వ్యతిరేకించడం లేదు. పాత భవనం కూల్చివేత ప్రతిపాదనను మాత్రమే మేము వ్యతిరేకిస్తున్నాం. ఇక్కడి నుంచి రోగులను వివిధ ఆసుపత్రులకు తరలించడాన్ని కూడా మేము సమర్థిస్తున్నాం. ఇలా తరలించిన తరువాత దీనికి తక్షణం మరమ్మతులు చేపట్టాల్సిందిగా కోరుతున్నాం. నిజానికి ఈ భవనం చారిత్రక వారసత్వ ప్రాధాన్యం గల భవనాల జాబితాలో ఉంది.**

నాలుగు వందల ఏళ్ళకు పైగా చరిత్ర కలిగిన చార్మినార్‌నే మనం సమర్థంగా పరిరక్షించుకుంటున్నప్పుడు వందేళ్ళ చరిత్ర కలిగిన ఈ భవనాన్ని కాపాడుకోవడం పెద్ద సమస్య కాదు. నిజానికి ఈ భవనాన్ని ఒక చక్కటి ప్రణాళికతో నిర్మించారు. రాష్ట్రంలోనే గాకుండా యావత్ దేశం లోనూ ఇది ఒక పెద్ద ఆసుపత్రిగా పేరుగాంచింది. కొన్నేళ్ళ క్రితం దాకా యావత్ తెలంగాణలోనూ ప్రతి పల్లెతో, ప్రతి ఇంటితో ఇది అనుబంధాన్ని కలిగి ఉండిందంటే అతిశయోక్తి కాదు. ఆ విధంగా ఇది హైదరాబాద్‌కు, తెలంగాణకు, నవాబుల పాలనకు సెంటిమెంట్‌గా నిలిచింది. ప్రజల సెంటిమెంట్‌ను గౌరవించాల్సిన బాధ్యత కూడా ప్రభుత్వానికి ఉంది.

**సౌకర్యాల కల్పన మంచిదే...**

ఉస్మానియా దవాఖానాలో మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు వీలుగా కొత్త భవనాలను నిర్మించడాన్ని మేము వ్యతిరేకించడం లేదు. పాత భవనం కూల్చివేత ప్రతిపాదనను మాత్రమే మేము వ్యతిరేకిస్తున్నాం. ఇక్కడి నుంచి రోగులను వివిధ ఆసుపత్రులకు తరలించడాన్ని కూడా మేము సమర్థిస్తున్నాం. ఇలా తరలించిన తరువాత దీనికి తక్షణం మరమ్మతులు చేపట్టాల్సిందిగా కోరుతున్నాం.

నిజానికి ఈ భవనం చారిత్రక వారసత్వ ప్రాధాన్యం గల భవనాల జాబితాలో ఉంది. దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నా హెరిటేజ్ కమిటీ నిర్ణయానికి అనుగుణంగా ముందుకు సాగాల్సి ఉంటుంది. ప్రస్తుత హెరిటేజ్ కమిటీ నిబంధనలకు అనుగుణంగా రూపొందలేదు. అందువల్ల ముందుగా నిబంధనలకు అనుగుణంగా హెరిటేజ్ కమిటీని ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. నిబంధనలకు లోబడిన కమిటీని తక్షణం ఏర్పాటు చేయాల్సిందిగా మేము డిమాండ్ చేస్తున్నాం.

వందల ఏళ్ళుగా హైదరాబాద్ అంతర్జాతీయ ఖ్యాతిని పొంది దేశ దేశాల పర్యాటకుల దృష్టిని ఆకట్టుకుంటూ ఉంది. విదేశీ పర్యాటకులు హైదరాబాద్‌కు వస్తున్నారంటే అందుకు కారణం ఇక్కడి చారిత్రక భవనాలు. ఆ భవనాలే లేకుంటే హైదరాబాద్‌కు ప్రపంచవ్యాప్త

ఆకలి రుచెరుగదు, నిద్ర సుఖమెరుగదు

గుర్తింపు దక్కేది కాదు. హైటెక్ సిటీ లాంటి భవనాలు విదేశీయులకు కొత్త కాదు. అలాంటి వాటిని చూసేందుకు వారు ఎన్నో శ్రమలకోర్చి ఇక్కడకు రావాల్సిన అవసరం కూడా లేదు. ఆకాశహర్మ్యాలనే చూడదల్చుకుంటే, హైటెక్ హంగులను చూడదల్చుకుంటే వారు తమ దేశాల్లోనే వాటిని చూసే అవకాశం ఉంది.

**తొందరపాటు తగదు...**

హైదరాబాద్ నగరానికి గల చరిత్ర, ఇక్కడి పురాతన భవనాల సంఖ్యను బట్టి చూస్తే కనీసం మరో 800 భవనాలను హెరిటేజ్ బిల్డింగ్స్ జాబితాలో చేర్చాల్సిన అవసరం ఉంది. కొత్తగా భవనాలను చేర్చడం మానేసి, జాబితాలో ఉన్న వాటినే ఒక్కొక్క దాన్నీ కూల్చుకుంటూ పోతే మన కంటూ చారిత్రక వారసత్వం ఏదీ మిగలదు. ఒక జాతి ఔన్నత్యాన్ని తెలిపేది దాని సంస్కృతి మాత్రమే. దక్కనీ సంస్కృతితో ఉస్మానియా ఆసుపత్రి భవనం విడదీయరాని అనుబంధాన్ని కలిగి ఉంది. అప్పట్లో మూసీ వరదల బీభత్సం అనంతరం రూపుదాల్చిన పలు కట్టడాల్లో ఇది ఒకటి. లండన్ నగరంలో థేమ్స్ రివర్‌ఫ్రంట్‌ను చూసి ఆకర్షితుడైన నవాబులు హైదరాబాద్‌ను కూడా ఆవిధంగా తీర్చిదిద్దే తపనతో మూసీ నది ఒడ్డున అనేక సుందర భవనాలను నిర్మించారు. సిటీ కాలేజ్, హైకోర్టు, విక్టోరియా ప్రసూతి ఆసుపత్రి, స్టేట్ సెంట్రల్ లైబ్రరీ లాంటివన్నీ ఈ విధంగా రూపుదిద్దుకున్నవే. ఇలాంటి భవనాల కారణంగానే మనం నేడు యావత్ ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తున్న విషయాన్ని మర్చిపోవద్దు. ఈ విషయంలో ప్రభుత్వం తొందరపాటు నిర్ణయం తీసుకోవద్దని కోరుతున్నాం.



తెలంగాణ సంస్కృతికి, చారిత్రక వారసత్వానికి అద్దం పట్టే హెరిటేజ్ భవనాలపై ప్రజల్లో అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. ఫోరమ్ ఫర్ ఎ బెటర్ హైదరాబాద్ లాంటి సంస్థలు ఈ దిశలో ఎన్నో ఏళ్ళుగా కృషి చేస్తూనే ఉన్నాయి. అవసరమైన సందర్భాల్లో అధికారులతో చర్చిస్తూ, ఆయా అంశాల తీవ్రతను బట్టి న్యాయస్థానాలను ఆశ్రయిస్తూ అవితమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నాయి. నేడు తెలంగాణ ప్రజానీకంలో ప్రతి ఒక్కరి మనస్సులో ఉస్మానియా ఆసుపత్రి భవనం ఉంది. అది లేని మూసీ రివర్ ఫ్రంట్‌ను ఊహించుకోలేం. అత్యాధునిక హంగులతో వంద అంతస్తుల భవనాన్ని నిర్మించుకోగలం గానీ చారిత్రక వారసత్వ ప్రాధాన్యం గల భవనాన్ని ఒకసారి కూల్చి వేసిన తరువాత తిరిగి తెచ్చుకోలేం. రూ.వేలకోట్లు ధారపోసినా అది సాధ్యం కాదు. ఈ నిజాన్ని ప్రభుత్వం గుర్తించి, ఆయా చారిత్రక, వారసత్వ ప్రాధాన్యం ఉన్న భవనాలను భావితరాల కోసం పరిరక్షించాల్సిన అవసరం ఉంది.

వైద్యరంగం విషయానికే వస్తే ప్రిన్స్ ఎడ్వర్డ్ మెమోరియల్ హాస్పిటల్ (గాంధీ ఆసుపత్రి (పాత) – 1853), కోఠి ఇఎన్‌టి హాస్పిటల్, చార్మినార్ వద్ద ఉన్న యునాని హాస్పిటల్ (1930), ఫీవర్ హాస్పిటల్, ఎర్రగడ్డ లోని మానసిక చికిత్సాలయం, జజ్జిఖానా హాస్పిటల్, ఎంఎన్‌జె కేన్సర్ హాస్పిటల్, ఎర్రగడ్డ లోని చెస్ట్ హాస్పిటల్, నిలోఫర్ హాస్పిటల్, నిమ్స్, పురాని హవేలీ లోని ప్రిన్సెస్ దుర్రు షవర్ హాస్పిటల్, ప్రిన్సెస్ ఎర్సా హాస్పిటల్ (షాలిబండ) లాంటివి నేటికీ పురాతన భవనాల్లో కొనసాగుతున్నాయి. ఏ కారణాల వల్ల అయినా ఆయా భవనాల నుండి ఆసుపత్రులను తరలించాల్సి వస్తే, వాటికి మరమ్మతులు చేసి ఇతర అవసరాలకు వాటిని వినియోగించుకునే అంశాన్ని పరిశీలించాలి. అందుకు కూడా వీలు కాకపోతే వాటిని హెరిటేజ్ మ్యూజియంలుగా మార్చాలి. వాటి పరిరక్షణకు తగు చర్యలు తీసుకోవాలి. ఇవన్నీ కూడా తెలంగాణ ఆరోగ్య రంగ చరిత్రకు దర్పణాలు. ఆ చరిత్రను పదిలం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

**నేడు తెలంగాణ ప్రజానీకంలో ప్రతి ఒక్కరి మనస్సులో ఉస్మానియా ఆసుపత్రి భవనం ఉంది. అది లేని మూసీ రివర్ ఫ్రంట్‌ను ఊహించు కోలేం. అత్యాధునిక హంగులతో వంద అంతస్తుల భవనాన్ని నిర్మించుకో గలం గానీ చారిత్రక వారసత్వ ప్రాధాన్యం గల భవనాన్ని ఒకసారి కూల్చి వేసిన తరువాత తిరిగి తెచ్చుకోలేం. రూ. వేలకోట్లు ధారపోసినా అది సాధ్యం కాదు. ఈ నిజాన్ని ప్రభుత్వం గుర్తించి, ఆయా చారిత్రక, వారసత్వ ప్రాధా న్యం ఉన్న భవనాలను భావితరాల కోసం పరిరక్షించాల్సిన అవసరం ఉంది.**

ఉస్మానియా ఆసుపత్రి భవనం నిర్మాణశైలి అద్భుతమైంది. కొన్నేళ్ళ క్రితం కూడా ఈ భవనాన్ని కూల్చివేయాలన్న ప్రతిపాదన వచ్చినా వివిధ కారణాల వల్ల అది ఆగిపోయింది. ప్రజలకు మేలు చేయాలన్న ఆలోచన మంచిదే అయినప్పటికీ మన చరిత్రను, వారసత్వాన్ని పణంగా పెట్టి ఆ పని చేయాల్సిన అవసరం లేదు. నూతన అధునాతన భవనాలను పక్కనే మరెక్కడైనా నిర్మించవచ్చు. ఆ దిశలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.

**ఇవీ డిమాండ్లు:**

- ఉస్మానియా జనరల్ హాస్పిటల్ భవనం కూల్చివేత ప్రతిపాదనను విరమించాలి.
- పాత భవనం మరమ్మతులను యుద్ధప్రాతిపదికన చేపట్టాలి.
- హెరిటేజ్ కమిటీని నిబంధనలకు అనుగుణంగా తక్షణం ఏర్పాటు చేయాలి.
- పురాతన భవనాల పరిరక్షణ, మరమ్మతుల విషయంలో నిపుణుల సలహాలను తీసుకోవాలి.
- హెరిటేజ్ భవనాల పరిరక్షణకు, నిర్వహణకు, మరమ్మతులకు భారీగా నిధులు కేటాయించాలి.

**యం.వేదకుమార్, అధ్యక్షులు**
**ఫోరమ్ ఫర్ ఎ బెటర్ హైదరాబాద్**

అంటే ఆరడి అవుతుంది. అనకపోతే అలుసువుతుంది.

# మనదే అసలైన తెలుగు బాస

## మన అక్కరాలు 60 కాదు... 36 మాత్రమే

**బాస అనేది ఇద్దరు వ్యక్తుల మధ్య, ఆయా సమూహాల మధ్య సమాచార మార్పిడికి తోడ్పడే ప్రాథమిక అంశం. అదే సమయంలో అంతకు మించిన కీలక అంశాలూ అందులో ఉంటాయి. ఒక జాతి చరిత్ర, సంస్కృతి వాటి మూలాలు కూడా ఆ బాసలో ప్రతిఫలిస్తుంటాయి. ఒక జాతి తన బాస నుంచి దూరమైపోతున్నదంటే అది తన చరిత్రకు, సంస్కృతికి కూడా దూరమై పోతున్నట్లే లెక్క. ఇలాంటి దుస్థితిని తెలంగాణ మాత్రమే కాదు... ప్రపంచ వ్యాప్తంగా పలు బాసలు కూడా ఎదుర్కొన్నాయి. ఎదుర్కొంటున్నాయి...**

**తెలంగాణ...**

ఈ మాట వింటే చాలు పసి పిల్లాడి నుంచి పండు ముదుసలి వరకు ఈ ప్రాంతం లోని వారి రక్తం ఉడుకెక్కుతుంది. పిడికిళ్ళు బిగుసుకుంటాయి. అందుకు కారణం మూడు తరాలుగా, అరవై ఏళ్ళుగా అన్యాయాలకు, అక్రమాలకు, వివక్షకు, దోపిడీకి గురి కావడమే. స్వరాష్ట్రసాధనలో భాగంగా భౌగోళిక తెలంగాణ సాధించుకున్నాం. నిజానికి అంతకంటే ముఖ్యమైనవి మరికొన్ని ఉన్నాయి. ఈనాటి భౌగోళిక తెలంగాణ సాధనకు, రేపు సాధించబోయే సామాజిక తెలంగాణకు పునాది వేసిన అంశాలు అవే. అలాంటి వాటిలో ఒకటి... మన భాష, చరిత్ర, సంస్కృతిపై జరిగిన దాడిని తిప్పికొట్టేందుకు, పరాయీకరణ నుంచి వాటిని కాపాడుకునేందుకు తెలంగాణ సమాజం చేసిన పోరాటం. ఆ పోరాటాన్ని సంపూర్ణం చేయనిదే, అందులో విజయం సాధించనిదే మనం సాధించిన భౌగోళిక తెలంగాణకు అర్థం లేదు. ఈ నేపథ్యంలో మొదటిగా మన బాస గురించి ఆలోచిద్దాం.

బాస అనేది ఇద్దరు వ్యక్తుల మధ్య, ఆయా సమూహాల మధ్య సమాచార మార్పిడికి తోడ్పడే ప్రాథమిక అంశం. అదే సమయంలో అంతకు మించిన కీలక అంశాలూ అందులో ఉంటాయి. ఒక జాతి చరిత్ర, సంస్కృతి వాటి మూలాలు కూడా ఆ బాసలో ప్రతిఫలిస్తుంటాయి. ఒక జాతి తన బాస నుంచి దూరమైపోతున్నదంటే అది తన చరిత్రకు, సంస్కృతికి కూడా దూరమై పోతున్నట్లే లెక్క. ఇలాంటి దుస్థితిని తెలంగాణ మాత్రమే కాదు... ప్రపంచవ్యాప్తంగా పలు బాసలు కూడా ఎదుర్కొన్నాయి. ఇందుకు ప్రధాన కారణం వివిధ రూపాల్లోని సామ్రాజ్య వాదం, ఆధిపత్య భావజాలం.

**సాంస్కృతిక హననం (కల్చరల్ జినోసైడ్)**

ఒకప్పుడు రెండు తెగల మధ్య పోరాటం జరిగితే ఒక తెగకు చెందిన పురుషులను సమూలంగా తుదముట్టించడం ద్వారా, ఆ జాతికి చెందిన స్త్రీలు, చిన్న పిల్లలను తమలో బలవంతంగా కలిపేసుకోవడం ద్వారా మరో జాతి విజయం సాధించేది. ఆ తరువాత కాలంలో రాజుల పాలన సాగినపుడు పరాజిత రాజ్యంలో వివిధ రకాల విధ్వంసాలు చోటు చేసుకొనేవి. ఇదంతా ఆనాటి సామ్రాజ్యవాదానికి ప్రతీకగా ఉండేది. ఈ సామ్రాజ్యవాదమే ఆధునిక కాలంలో ఆధిపత్య భావజాలంగా రూపుదిద్దుకుంది. నేడు ఒక జాతిని సమూలంగా నాశనం చేయాలంటే సామూహిక హననం (జినోసైడ్) చేయాల్సిన అవసరం లేదు. సాంస్కృతిక హననం (కల్చరల్ జినోసైడ్) చేస్తే చాలు. తెలంగాణ విషయంలో జరిగిందే అదే. తెలంగాణ భాష, చరిత్ర, సంస్కృతిని నాశనం చేయడం ద్వారా తమ ఆధిపత్యాన్ని స్థిరీకరించుకునే ప్రయత్నాలు జరిగాయి. అందులో భాగంగా తెలంగాణ బాసను మార్చివేశారు. తెలంగాణ చరిత్రకు సంబంధించిన ఆధారాలు వెలుగు చూడకుండా చేశారు. వెలుగు చూసిన సాక్ష్యాధారాలను నాశనం చేశారు. తెలంగాణ సంస్కృతిని దెబ్బతీస్తూ, తమ సంస్కృతిని బలవంతంగా తెలంగాణ సమాజంపై రుద్దారు. ఒకే బాస పేరిట జరిగిన ఈ తతంగం ఆరుదశాబ్దాలుగా ప్రత్యక్ష రూపంలో సాగింది. ఒకే లిపిని ఉపయోగించుకున్నంత మాత్రన రెండు బాసలు ఒకటి కావాలన్న సూత్రం ఏదీ లేదు. ఒకే లిపిని ఉపయోగించుకుంటున్న బాసలు, అసలు లిపి లేని బాసలు ప్రపంచంలో ఎన్నో ఉన్నాయి. ఒక బాస మరో లిపిని ఎంచుకున్నంత మాత్రన ఆ బాస మరో బాసలో విలీనం కావాల్సిన అవసరం లేదు. నిజానికి తెలంగాణ విషయానికి వస్తే ఇక్కడి బాస లిపి పరంగా కూడా ఆధిపత్యభావజాల బాస లిపికి భిన్నమైందే. అయినా కూడా తెలుగు బాసను ఆంధ్ర బాసలో కలిపేసే ప్రయత్నాలు జరిగాయి. అమాయకత్వానికి, సహనానికి మారుపేరుగా ఉండే తెలంగాణ సమాజం తెగువను, పోరాట పటిమను ప్రదర్శించడానికీ పేరుగాంచింది. అందుకే భౌగోళిక తెలంగాణను సాధించేందుకు పట్టిన 60 ఏళ్ళ సుదీర్ఘ పోరాటాన్ని అది చేయగలిగింది. ఇప్పుడు బాస విసయంలోనూ అదే జరుగుతోంది. ఆంధ్ర బాస కబంధ హస్తాల్లోంచి తెలంగాణ బాసను విముక్తి చేసే యత్నాలు కూడా 60 ఏళ్ళ కిందటే మొదలయ్యాయి. అప్పట్లో నిజాం కాలంలో వెలువడిన గోలకొండ పత్రిక, తెలంగాణ కవుల ప్రత్యేక సంచికలు ఈ పోరాటాలకు నిలువెత్తు రూపాలుగా నిలిచాయి. ఆ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తూ మన బాసను మన బాసగా సొంతం చేసుకొని ముందుకు తీసుకెళ్ళాల్సిన అవసరం ఉంది.

**'యాస'గా మారిన తెలంగాణ బాస**

తెలంగాణ బాసను 'యాస'గా, 'మాండలికం'గా పేర్కొంటూ ఒక బాసగా దాన్ని వ్యాప్తికి, విస్తృతికి అడ్డుకట్ట వేసేందుకు ప్రయత్నాలు జరిగాయి. తెలుగు బాస స్థానంలో 'ఆంధ్ర' బాసను ప్రవేశపెట్టే కుట్ర జరిగింది.

అందులో భాగంగా తెలుగుకు పర్యాయపదమే ఆంధ్ర అంటూ, చివరకు తెలుగు బాస పేరిట ఆంధ్ర బాసను రుద్దే ప్రయత్నాలు జరిగాయి. బాస పేరు తెలుగు అంటూ అందులోని తెలుగుదనాన్ని హరిస్తూ దాన్ని ఆంధ్ర మయం చేసే కుట్ర జరిగింది. ఆంధ్ర పదాన్ని ఉద్దేశపూర్వకంగానే వదిలేసుకుంటూ 'తెలుగు'ను సొంతం చేసుకునే యత్నాలు జరిగాయి. అందులో భాగంగానే 'ఆంధ్రమాత'ను వదిలించుకొని 'తెలుగుతల్లి'ని ప్రతిష్టించారు. తెలుగు బాస పేరిట ఆంధ్రబాసను నింపేశారు. ఈ ప్రక్రియ అంతా వ్యూహాత్మకంగా జరిగింది. ఆంధ్ర పాలకవర్గాలు, మేధావులు, పండితులు అంతా ఈ కుట్రలో భాగస్వాములయ్యారు. తెలంగాణపై రాజకీయ అధికారం కూడా వారి చేతుల్లో ఉండడంతో ఈ ప్రక్రియ అంతా చాప కింద నీరులా సాగిపోయింది. ఒకే బాస, ప్రామాణిక తెలుగు పేరిట ఈ యావత్ ప్రక్రియ జరిగింది. జరుగుతున్న వంచనను తెలంగాణ సమాజం అర్థం చేసుకొనేలోగానే జరగకూడని అనర్థం జరిగిపోయింది. మూడు తరాల తెలంగాణ సమాజం ఈ కుట్రకు బలైపోయింది. నగరాలు, పట్టణాల్లో ఉన్న తెలంగాణ సమాజానికి పల్లె తెలంగాణ బాసతో అనుబంధం తెగిపోయింది. పల్లెల్లో ఉన్న వారు, పట్టణాల్లో ఉన్న వారు తమదైన బాసలో పరస్పరం సంభాషించుకోలేని దుస్థితి తలెత్తింది. తెలంగాణ సాహిత్య రంగమంతా కూడా ఆంధ్ర పదజాలంతో తిరిగి పునరుద్ధరించుకోలేనంతగా కలుషితమై పోయింది. ఈ పరిస్థితిని చక్కదిద్దుకోవాలంటే భారీ స్థాయిలో కృషి జరగాల్సి ఉంది.

**ఉర్దూ ప్రభావం పేరిట....**

తెలంగాణ కొన్ని వందల ఏళ్ళుగా ముస్లిం రాజుల పాలనలో ఉండింది. ఆ కారణంగా కొన్ని వందల, వేల ఉర్దూ, పారశీక పదాలు తెలంగాణ బాసలో చోటు చేసుకున్నాయి. నైజాం పాలన నేటి మహారాష్ట్ర, కర్నాటక ప్రాంతాల్లో కూడా కొనసాగిన నేపథ్యంలో మరాఠీ, కన్నడ బాసల పదాలు కూడా తెలంగాణ బాసలో మిళితమయ్యాయి. నిజానికి బాసల విషయంలో అదెంతో సహజమైన ప్రక్రియ కూడా. ఆదాన ప్రదానాలు సర్వసాధారణం. ఇదంతా ఒక సహజ ప్రక్రియగా, ఆధిపత్య భావన లేకుండా జరిగితే అందుకు అభ్యంతర పెట్టాల్సిన అవసరం కూడా లేదు. భారతీయ బాసల మధ్య ఈ విధమైన ఆదాన ప్రదానాలు సర్వసాధారణం. ద్రావిడ బాసల మధ్య ఇది మరింత అధికంగా ఉంటుంది. ఈ విధమైన సంపర్కం వల్ల చోటు చేసుకున్న మార్పులను అంచనా వేయడం ఎంతో సులభం. వాటి ఫలితాలను గుర్తించడం కూడా తేలికే. తెలంగాణ బాస విషయానికి వస్తే ఇతర బాసల పదాలు ఎంతో సహజంగా తెలుగు పదాలుగా మారిపోయాయి. ప్రభుత్వం, మీడియా, పాఠ్యపుస్తకాల పేరిట ఆయా పదాలను బలవంతంగా రుద్దే ప్రయత్నాలు 1900కి పూర్వం జరగలేదు. తెలుగు బాసపై 'ఆంధ్ర' బాస ఆధిపత్యం విషయానికి వస్తే మాత్రం సంస్కృత పదాలతో నిండిపోయిన ఆంధ్ర బాసను తెలంగాణ సమాజంపై బలవంతంగా రుద్దే ప్రయత్నాలు జరిగాయి. ప్రామాణిక తెలుగు పేరిట అచ్చతెలుగు బాసను ఉరి తీశారు.

యావత్ భారతదేశంలో భిన్న బాసల, సంస్కృతుల కూడలిగా తెలంగాణ నిలిచింది. ఉత్తర, దక్షిణ భారతదేశాలు కలుస్తున్నది తెలంగాణలోనే. ప్రాచీన కాలంలో మొదలైన ఈ భావన నేటికీ కొనసాగుతూనే ఉన్నది. హైదరాబాద్‌లో మెట్రోపాలిటన్ కల్చర్ నెలకొన్నది ఈ కారణంగానే. మొగల్, కుతుబ్ షాహీ, అసఫ్‌జాహీల పాలనలో తెలంగాణలో తెలుగు బాస పార్సీ, ఉర్దూ బాసలకు సన్నిహితమైంది. అదే సమయంలో ఆంధ్ర బాసకు మరింత దూరమైంది. ఈ దూరాన్ని బలవంతంగా, ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా తగ్గించే ప్రయత్నాలు తెలంగాణ, ఆంధ్ర సమాజాల మధ్య అంతరాన్ని మరింత పెంచాయి. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు డిమాండ్‌కు బాస కూడా ఒక కారణంగా నిలిచింది.

> **మూడు తరాల తెలంగాణ సమాజం ఈ కుట్రకు బలైపోయింది. నగరాలు, పట్టణాల్లో ఉన్న తెలంగాణ సమాజానికి పల్లె తెలంగాణ బాసతో అనుబంధం తెగిపోయింది. పల్లెల్లో ఉన్న వారు, పట్టణాల్లో ఉన్న వారు తమదైన బాసలో పరస్పరం సంభాషించుకోలేని దుస్థితి తలెత్తింది. తెలంగాణ సాహిత్యరంగమంతా కూడా ఆంధ్ర పదజాలంతో తిరిగి పునరుద్ధరించు కోలేనంతగా కలుషితమై పోయింది. ఈ పరిస్థితిని చక్కదిద్దుకోవాలంటే భారీస్థాయిలో కృషి జరగాల్సి ఉంది.**

తెలుగు-ఉర్దూ బాసల అనుబంధానికి కొన్ని వందల ఏళ్ళ చరిత్ర ఉంది. ఆంధ్ర బాసతో పోలిస్తే ఎన్నో వందల ఉర్దూ పదాలు తెలుగు బాసలో స్థానం పొందాయి. ఆంధ్ర బాసలో సంస్కృత పదాలు చోటు చేసుకోవడం ఎంత సహజంగా జరిగిందో, అంతే సహజంగా తెలుగు బాసలోకి ఉర్దూ పదాలు చేరాయి. ఆంధ్ర బాసలో ఆయా సంస్కృత పదాలను తమ వ్యాకరణానికి అనువుగా చేర్చుకుంటే, తెలుగు బాసలో ఉర్దూ పదాలు ప్రజల నిత్యవ్యవహారికాలకు అనువుగా చేరాయి. రెండు బాసల మధ్య ఈ విధమైన ఇచ్చిపుచ్చుకోవడాలు ఒక సమాజంలోని విభిన్న వర్గాల మధ్య సర్దుబాట్లను, ఏకతను ప్రతిఫలించాయి. హైదరాబాద్ నగరంలో హిందూ - ముస్లిం సమైక్యతను ఇందుకు నిదర్శనంగా పేర్కొనవచ్చు. ఇది ఆంధ్ర-తెలుగు బాసల మధ్య అంతరాన్ని మరింత పెంచింది. సంస్కృతి, బాస, వ్యక్తిత్వం భావనల మధ్య విభజన రేఖ మరింత కొట్టొచ్చేలా కనిపించేలా చేసింది. ఈ రెండు బాసల ప్రజానీకాల మనస్సుల మధ్య కనిపించని సరిహద్దులు ఏర్పడ్డాయి. రెండు బాసల అభివృద్ధి తీరుతెన్నుల్లో ఎంతో తేడా చోటు చేసుకుంది. ఒక బాస ఆధిపత్య ధోరణితో రెచ్చిపోతే, మరో బాస ఆత్మన్యూనత భావనతో కుచించుకుపోయింది. తమ బాసలో తామే మాట్లాడుకోలేని, రాయలేని పరిస్థితి ఎదురైంది.

ఉర్దూ, పారశీక బాసలతో ఇచ్చిపుచ్చుకోవడాలు తెలంగాణవాసులు తమ తెలుగు బాసను ఆంధ్ర బాసకు భిన్నమైందిగా భావించేందుకు దోహదం చేశాయి. అదే సమయంలో వివిధ సందర్భాల్లో తమ బాసను ప్రామాణిక బాస పేరిట 'సంస్కరించేందుకు' జరిగిన ప్రయత్నాలను తెలుగు బాసపై దాడి యత్నాలుగా తెలంగాణ సమాజం భావించింది. రెండు సమాజాల మధ్య అంతరాలు పెరిగేందుకు ఈ విధంగా బాస కూడా ఒక కార

అంతంత కోడికి అర్థసేరు మసాలా

ణంగా మారింది. పాలన, ప్రాంతం, మతం, సంస్కృతి, లింగం, వయస్సు, చదువు, వృత్తి లాంటి అంశాలు ఈ ఇచ్చిపుచ్చుకోవడాలపై తమ ప్రభావాన్ని కనబరిచాయి. ద్రావిడ బాసకు చెందిన తెలంగాణ, ఇండో-ఆర్యన్ కుటుంబానికి చెందిన ఉర్దూ నుంచి అధికంగా ఇచ్చిపుచ్చుకోవడాలకు ఇష్టపడితే, ఆంధ్ర బాస మాత్రం అధికంగా సంస్కృతం, కొంత మేరకు ద్రవిడ కుటుంబానికే చెందిన తమిళ బాసల ప్రభావానికి లోనైంది.

చారిత్రకంగా చూస్తే, ఒకే బాస మాట్లాడే రెండు సమాజాల మధ్య భౌగోళిక, సామాజిక అనుబంధాలు లేకుండా పోతే ఆ బాస రెండు బాసలు / మాండలికాలుగా విడిపోయే అవకాశం ఉంది. తెలుగు-ఆంధ్ర బాసల విషయానికి వస్తే జరిగింది ఇది కాదు. ఒకే మూల బాస నుంచి వివిధ కాలాల్లో, వివిధ రాజుల పాలనల్లో తెలుగు-ఆంధ్ర బాసలు సమాంతరంగా ఎదిగాయి. తదనంతర పరిణామాల్లో ఆంధ్ర బాస తెలంగాణ బాసను మింగేసేందుకు ప్రయత్నించింది. ఈ నేపథ్యంలో తెలుగు బాస మాట్లాడే తెలంగాణ ప్రజానీకం ఎదురు తిరిగింది. ఫలితంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు సార్థకత లభించాలంటే, తెలుగు బాసకు తిరిగి పునర్ వైభవాన్ని కల్పించాల్సిన అవసరం ఉంది.

తెలంగాణ బాసలో చేరిన ఉర్దూ పదాలను పరిశీలిస్తే.... మాజీ, పుక్కట్, దవాఖానా, తాఖత్, దర్వాజా, హౌలా, తారీఖ్, జమిందార్, కలం, ఖైదీ, జవాబు, సవాలు, మేకు, మునసబు, రోజు, కుర్చీ, దస్తావే జులు, దరఖాస్తు, కబురు, కిటికి, ఆఖరి, మోజు, రాజీనామా, తరపు, సిఫారసు లాంటివెన్నో ఉన్నాయి.

**ఆంధ్ర బాసలోనే ప్రయోగాలా? తెలుగులో లేవా?**

ఆధిపత్యభావజాలవాదులు చెప్పే మాట ఒకటుంది. కవిత్వంతో సహా వివిధ భాషాప్రక్రియల్లో ప్రయోగాలు ఆంధ్ర బాసలోనే ఉన్నాయంటారు. అది నిజం కాదు. ఈ విషయంలో ఏ బాస ప్రత్యేకతలు దానికి ఉంటాయి. ఆంధ్ర బాసతో పోలిస్తే తెలుగు బాసకూ ఎన్నో విశిష్ట ప్రక్రియలు ఉన్నాయి. ఉమ్మడిగా ఉన్న సాహితీ ప్రక్రియల్లోనూ తెలంగాణవాసులు ఎంతో మంది తమ ప్రతిభను చాటుకున్నారు. అవేవీ చరిత్రలో నమోదు కాలేదు ... ప్రాచుర్యంలోకి రాలేదు. అవి వెలుగు చూడకుండా ఆంధ్ర మేధావులు, పండితులు కుట్రలు చేశారు.

" సాహిత్యం ఒక కళ. వైవిధ్యం కళకు ప్రాణం. గతానుగతికంగా ఒకే ముద్రలో నడవడం ప్రతిభావంతుడైన కళాకారుడికి నచ్చదు. తనదైన ఒక ప్రత్యేకతను కనబర్చకపోతే సార్థకం లేదు. ఇతివృత్తంలో, రసనిర్వహణలో శైలిలో ప్రతిభావంతుడైన ప్రతి కవీ ఒక కొత్త బాట వేయడానికి ప్రయత్నిస్తాడు. పదిమంది నడిచిన తోవలో తాను నడవడం కాక తానే ఒక బాట వేసి, ఆ బాటలో పదిమందీ నడవాలని వాంఛిస్తాడు. నూతనత్వం కోసం ఈ అన్వేషణే సాహిత్య కళారంగంలో అనేక నూత్న ప్రయోగాలకు దారి తీసింది. ఈ ప్రయోగాలు కేవలం ప్రయోగాల కోసం కాక మానవ జీవన తత్వాన్వేషణలో పథ నిరూపణ దిశలో సాగినప్పుడు మహోదాత్త కళాసృష్టి జరుగుతుంది. ఇటువంటి ఉదాత్త తత్వాన్వేషణ దృష్టి అరుదుగా మాత్రమే సాధ్యమౌతుంది. బాట వేసే వారి సంఖ్య ఎప్పుడూ పరిమితమే. ఆ బాటలో నడిచే వారి సంఖ్య ఎప్పుడూ అపరిమితమే. అయితే రాచబాటలతో

**ఆధిపత్యభావజాలవాదులు చెప్పే మాట ఒకటుంది. కవిత్వంతో సహా వివిధ భాషాప్రక్రియల్లో ప్రయోగాలు ఆంధ్ర బాసలోనే ఉన్నాయంటారు. అది నిజం కాదు. ఈ విషయంలో ఏ బాస ప్రత్యేకతలు దానికి ఉంటాయి. ఆంధ్ర బాసతో పోలిస్తే తెలుగు బాసకూ ఎన్నో విశిష్ట ప్రక్రియలు ఉన్నాయి. ఉమ్మడిగా ఉన్న సాహితీ ప్రక్రియల్లోనూ తెలంగాణవాసులు ఎంతో మంది తమ ప్రతిభను చాటుకున్నారు. అవేవీ చరిత్రలో నమోదు కాలేదు... ప్రాచుర్యంలోకి రాలేదు. అవి వెలుగు చూడకుండా ఆంధ్ర మేధావులు, పండితులు కుట్రలు చేశారు.**

పాటు మరెన్నో పిల్లబాటలు కూడా ఉంటాయి. వాటి అవసరమూ ఉంటుంది. అభివ్యక్తి రూపం విషయంలో చేసే ప్రయోగాలు ఈ పిల్లబాటల వంటివి. సమాజ జీవన విధానంలో గాని వ్యక్తి తాత్వికోద్ధారణలో గాని అభివ్యక్తి రూపం తీసుకురాగలిగిన ఉన్నతి ఏమీ లేదు. అది కేవలం చమత్కార కారకం మాత్రమే' అని అంటారు డాక్టర్ డి.చంద్రశేఖర్ రెడ్డి (డాక్టర్ కె.వి.సుందరాచార్యులు రచించిన 'అచ్చతెలుగు రామాయణంలో భాషా విశేషాలు' పీఠికలో). పాండిత్య ప్రకర్షకు ఉపయోగపడే ప్రక్రియలతో సాధారణ ప్రజలకు ఒరిగే మేలు స్వల్పమే. అందుకే తెలంగాణలో విలసిల్లిన తెలుగు బాసలో ఈ విధమైన పాండిత్య ప్రకర్ష ప్రక్రియలు తక్కువే అయినప్పటికీ, సామాన్య జనాన్ని ఆకట్టుకునే ప్రక్రియలు మాత్రం విశేషంగా చోటు చేసుకున్నాయి.

"ఇతరుల రాజకీయ సాంస్కృతిక, ఆర్థిక ప్రాబల్యాన్ని తిరస్కరించి తమ విశిష్టతను చూపించుకోవడానికి ఒక నిరసన మార్గంగా, ఆత్మ ప్రత్యయాన్ని వెలార్చే ఒక సాధనంగా భాషలో స్వచ్ఛతా భావాన్ని ఉపయోగిస్తారు. ఒక జాతి వ్యక్తిత్వాన్ని ప్రస్ఫుటం చేసే ప్రకృష్ట సాధనం భాష. సంస్కృతీపరంగా అవిభాజ్యంగా కలిసిపోయిం తర్వాత వేర్పాటు కష్టసాధ్యమైన పని. దానికి ఒక మహోద్యమం కావాలి" అని అంటారు 'అచ్చతెలుగు రామాయణంలో భాషావిశేషాలు' రచించిన డాక్టర్ కె.వి. సుందరాచార్యులు. ఆ మాటలు అక్షరసత్యాలు. అలాంటి మహోద్యమం ఇప్పుడు మనం చేయాలి.

**కొత్త పదాల సృష్టి- సంస్కృతమే ఆధారమా?**

"భాషలో వాడుకలో ఉన్న పదాలతో రచన సాగించినంత వరకు కవికీ, పాఠకుడికి కూడా ఇబ్బంది ఉండదు. వాడుకలో ఉన్న పదాన్ని వాడే వీలు లేక పర్యాయపదాన్ని వెదుక్కోవలసి వచ్చినప్పుడు పదం ఉంటే సరే, లేకపోతే పదాన్ని కల్పించుకోవలసి వస్తుంది. ఈ కల్పించుకోవడం లోనే కృతకత్వం చోటు చేసుకుంటుంది. దీన్ని ఎంతగా పరిహరించగలిగితేనే రచన అంత సహజంగా ఉంటుంది" అని అంటారు 'అచ్చ తెలుగు రామాయణంలో భాషావిశేషాలు' రచించిన డాక్టర్ కె.వి.సుందరాచార్యులు. తెలుగు జర్నలిజంలో ఈ విధమైన ప్రయత్నాలు ఎప్పుడో జరిగాయి. దిన పత్రికల్లో కొత్త కొత్త పదాలు రావడం మొదలైంది. ఇవేవీ కూడా అచ్చ

అంతా ఉరిమి ఇంతేనా కురిసేది?

> **పాలిత వర్గాలపై భాషను బలవంతంగా రుద్దారు. దాంతో అది సహజత్వాన్ని కోల్పోయింది. అలా సహజత్వాన్ని కోల్పోవడం అంటే సంస్కృతికి దూరం కావడమే. ఇలా సంస్కృతి కలుషితమైన జాతి పరాయి పాలనకు తేలిగ్గా లొంగిపోతుంది. ఒక విధంగా చెప్పాలంటే ఒక సంస్కృతిపై మరో సంస్కృతి చేసే దాడి లాంటిది. మరి ఈ విధంగా చేరిన మహా ప్రాణవర్ణాలు, శ, ష లను వదిలించుకుందామా...వద్దా...అనేది ఇప్పుడు తెలుగు సమాజంలో చర్చనీయాంశంగా మారింది.**

తెలుగు పదాలు కాదు. వీటిలో అత్యధికం సంస్కృత భాషను ఆధారంగా చేసుకొని రూపుదిద్దుకున్నవే. ఇలాంటి వాటిని తిరిగి సంస్కరించుకోవాల్సిన అవసరం ఇప్పుడు ఏర్పడింది. ఆయా పదాల స్థానంలో కొత్తగా తెలంగాణ పదాలను సృష్టించుకోవాలా లేక ఇంగ్లీషు పదాలను అనుసరించాలా అనే అంశాన్ని కూడా తేల్చుకోవాల్సిన అవసరం ఉంది.

**అన్యదేశ్యాలను వదిలించుకుందామా?**

"తెలుగు ప్రధానంగా ఆదాతృ భాష. ఏ భాషా పదాన్నైనా తేలిగ్గా తనలో ఇముడ్చుకొనగలదు. అసంఖ్యాకంగా సంస్కృత పదాలు చేరి తెలుగులోకి అనేక నూతన ధ్వనులను ప్రవేశపెట్టాయి. ద్రావిడ భాషా ధ్వని వ్యవస్థలో లేని మహా ప్రాణవర్ణాలు, శ, ష లు సంస్కృత పదాల మూలం గానే తెలుగులో చేరాయి. అందువల్ల తెలుగు వర్ణమాల విస్తృతిని పొంది అనేక అన్య భాషాపదాలను తనలో తేలికగా చేర్చుకోగలిగింది. ఈ సౌలభ్యం వల్ల సామాన్య వ్యవహారంలో విస్తారంగా వచ్చి చేరిన అన్యదేశ్యాలను సామాన్యులు గుర్తించడం కూడా కష్టమే అయింది" అని అంటారు 'అచ్చ తెలుగు రామాయణంలో భాషావిశేషాలు' రచించిన డాక్టర్ కె.వి. సుందరాచార్యులు.

ఒక భాష విస్తృతి ఆ భాష మాట్లాడే ప్రజానీకం అవసరాలు, అభీష్టానికి అనుగుణంగా జరగాలి. తెలుగు భాష విస్తృతి ఈ విధంగా జరగలేదు. ఆనాటి, ఈనాటి పాలకవర్గాల అభిరుచులకు అనుగుణంగా అది జరిగింది. పాలిత వర్గాలపై దాన్ని బలవంతంగా రుద్దారు. దాంతో అది సహజత్వాన్ని కోల్పోయింది. అలా సహజత్వాన్ని కోల్పోవడం అంటే సంస్కృతికి దూరం కావడమే. ఇలా సంస్కృతి కలుషితమైన జాతి పరాయి పాలనకు తేలిగ్గా లొంగిపోతుంది. ఒక విధంగా చెప్పాలంటే ఒక సంస్కృతిపై మరో సంస్కృతి చేసే దాడి లాంటిది. మరి ఈ విధంగా చేరిన మహా ప్రాణ వర్ణాలు, శ, ష లను వదిలించుకుందామా...వద్దా...అనేది ఇప్పుడు తెలుగు సమాజంలో చర్చనీయాంశంగా మారింది.

"అచ్చతెలుగు కవులు సంస్కృత పదాలను యథాతథంగా వాడకూడదు. కాబట్టి వాటిని తెలుగు భాషా ధ్వని వ్యవస్థకు అనుగుణంగా మార్చుకుని ప్రయోగించారు. వీటినే మనం తద్భవాలంటాం. ఈ తద్భవాలను స్థూలంగా రెండు రకాలుగా విభజించవచ్చు. ఒకటి, సామాన్యుల వ్యవహారంలోకి వచ్చిన సంస్కృత పదాలు మారి వాడుకలోనే మార్పును పొంది కలిసిపోయినవి. రెండు, కవులు తమ అవసరాల కోసం తద్భవాలుగా మార్చుకొని తెచ్చుకొన్నవి. ఈ తద్భవీకరణ ప్రక్రియలో మూలపదంలోని సంయుక్తాక్షరాలు అసంయుక్తాలుగానో, ద్విరుక్తాలుగానో మారడం, మహా ప్రాణాలు అల్పప్రాణాలుగా మారడం, శ, ష లు సకారంగా మారడం, పదాదిన స్వరం వచ్చి చేరడం మొదలైన మార్పులు కలుగుతాయి. కవులు సంస్కృత పదాలను తద్భవాలుగా మార్చుకొనేప్పుడు ఒక పదానికి అనేక రూపాలు ఏర్పడవచ్చు. ఉదా: భక్తి=భగితి, బత్తి, లక్ష్మి= లచ్చిమి, లచ్చి" అని అంటారు 'అచ్చతెలుగు రామాయణంలో భాషావిశేషాలు' రచించిన డాక్టర్ కె. వి.సుందరాచార్యులు.

"అచ్చ తెలుగు కవులు సంస్కృత సమాసాలను విస్తృతంగా అనువదించారు. ఈ అనువాదాలు కూడా చాలా సందర్భాలలో కృతకంగా ఉంటాయి. అంటే సామాన్య వ్యవహారంలో ఎక్కడా ఉండవు. ఉదా: జమిలి చౌవంచ తేర్ల రాచలి వెలుంగు, దుగతిగ తీపారు తూపుదొర, ఈరైదు కుత్తుకల పొలయోరెపు మన్నీడు మొ॥" అని అంటారు 'అచ్చతెలుగు రామాయణంలో భాషా విశేషాలు' రచించిన డాక్టర్ కె.వి.సుందరాచార్యులు.

**మన బాసకు ఎన్ని అచ్చరాలు?**

'సంప్రదాయక వ్యాకరణాలలో భాషలో కనిష్ఠాంశంగా వర్ణాన్నే గుర్తిస్తారు. అర్థభేదక సామర్థ్యం లేని ధ్వనికి అంత ప్రాధాన్యం లేదు. దానికి ప్రత్యేక లిపి సంకేతం లేదు. వైదిక సంస్కృతంలో ఉన్న ఉచ్చారణ ప్రాముఖ్యం లౌకిక భాషలో లేదు. ప్రాంతీయ భాషల్లో అసలే లేదు. అర్థ భేదకాలు కాని తుల్యోచ్చారరణ కలిగిన ధ్వనుల సమూహాన్ని ఒక వర్ణంగా గుర్తించి దానికే లిపి చిహ్నాన్ని ఏర్పరచుకుంటాం. ఉచ్చరించే ధ్వనులన్నింటికీ లిపి సంకేతాలవసరం లేదు.

తిమ్మకవి 'లక్షణ సారసంగ్రహము'లో

అ ఇ ఉ లు ఏ వోలు నది దీర్ఘ సహితంబు
లై ఔలు క గ చ జ ల ర య ట డ ణ
త ద నలు పబమలు దగయరలవ సహ
ళ ఱ లును తెనుగున వరలు గాని
తక్కిన వర్ణముల్ దగులవు... అని చెప్పాడు.

**అచ్చులు**

| | పురస్ కేంద్ర | | పశ్చాత్ | |
|---|---|---|---|---|
| అగ్ర | ఇ ఈ | – | ఉ ఊ | |
| మధ్య | ఎఏ | – | ఒఓ | |
| అధస్ | | – | అఆ | ఐఔ |

ఐ ఔ లు అయ్, అవ్‌లతో సమానం.

**హల్లులు**

| | | ఓష్ఠ్య | దంత్య | దంత మూలీయ | మూర్ధన్య | తాలవ్య | హను మూలీయ |
|---|---|---|---|---|---|---|---|
| స్పర్శ | శ్వాస | ప | త | – | ట | – | క |
| | నాద | బ | ద | – | డ | – | గ |
| స్పృష్టోష్మ | శ్వాస | – | – | – | – | చ | – |

అంతకు ఇంతయింది, ఇంతకెంతవుతుందో. ఇంతకింతే!

| | | | | | | |
|---|---|---|---|---|---|---|
| నాద | – | – | – | – | జ | – |
| ఊష్మ | – | – | స | – | – | – |
| అనునాసిక | మ | న | – | ణ | – | – |
| పార్శ్విక | – | ల | – | ళ | – | – |
| కంపిత | – | ర | – | ఱ | – | – |
| అంతస్థ | వ | – | – | – | య | – |

ప్రాకృతం నుండి ఠ, కన్నడం నుండి హ, పెర్షో అరబిక్ నుండి f (ప), z (జ) వచ్చాయి. తెలుగులో మహా ప్రాణ వర్ణాలు లేకపోయినా ఠ కారాది పదాలను దేశ్యాలుగానే గుర్తించాడు.

ఠీవి (కిష్కింధ 71), ఠవళికాడు (యుద్ధ.220), ఠావు (యుద్ధ.58)

ఎఫ్, జెడ్ లు ప, జ లుగానే ప్రయుక్తాలు

పౌజు (యుద్ధ 125, 378), వజీరు (అయోధ్య 68,కిష్కింధ 12, సుందర 58)

వజీరుండు (యుద్ధ 168)

ఉత్వోత్వములతో కూడిన వకారం, యకారం, ఙకారం తెలుగులో ప దాదిన లేవు. మహా ప్రాణవర్ణాలన్నీ తెలుగులో అల్పప్రాణాలుగా ప్రయు క్తాలు. శ, ష లు సవర్ణంగా ప్రయుక్తాలు.

(డాక్టర్ కె.వి.సుందరాచార్యులు రచించిన 'అచ్చతెలుగు రామాయణం లో భాషావిశేషాలు')

కన్నడము వంటి ద్రావిడ భాషల నుండి అరబ్బీ, ఫారసీ వంటి అన్య దేశ భాషల నుండి అరువు తెచ్చుకున్న పదాలు కూడా అచ్చ తెలుగు రామాయణంలో ఉన్నాయి.


బా ల వ్యా క ర ణ ము.

సం జ్ఞా ప రి చ్ఛే ద ము.

సంస్కృతమునకు వర్ణము లేఁబది. ౧.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఋ ౠ ఌ ౡ ఏ ఐ ఓ ఔ అం అః॥ క ఖ గ ఘ ఙ చ ఛ జ ఝ ఞ ట ఠ డ ఢ ణ త థ ద ధ న ప ఫ బ భ మ, య ర ల వ శ ష స హ ళ॥ ఇం దకారాదు లచ్చులు - కకారాదులు హల్లులు. అజ్ఝల్విభాగ మీలాగునసే మీఁద నెఱుంగునది.

ప్రాకృతమునకు వర్ణములు నలువది. ౨.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఏ ఓ అం అః॥ క ఖ గ ఘ చ ఛ జ ఝ ట ఠ డ ఢ ణ త థ ద ధ న ప ఫ బ భ మ య ర ల వ స హ ళ॥ కొందఱ మతంబున హ్రస్వవక్రంబులును ప్రా కృతంబునందుఁ గలవు. కొందఱ మతంబున వక్రతమంబులుం గలవు. ఎ ఏ ఒ ఓ లు వక్రములని, ఐ ఔ లు వక్రతమములని ప్రాచీనులు వ్యవహరింతురు.

తెనుఁగునకు వర్ణములు ముప్పదియాఱు. ౩.

అ ఆ ఇ ఈ ఉ ఊ ఎ ఏ ఐ ఒ ఓ ఔ అం అః॥ క గ చ చే జ జే ట డ ణ త ద న ప బ మ య ర ల వ స హ ళ.

**తద్భవాలలో మూలపదంలోని యకారం జకారంగా మారుతుంది. యక్షులు - జక్కులు, కార్యము - కర్జము, యజ్ఞము - జన్నము, యోధ - జోదు, యమ - జముడు, యోగి - జోగి, శయ్య - సెజ్జ, వైద్య - వెజ్జు. షకారం సకారమవుతుంది. భాష - బాస, సంతోష - సంతస, దోషము - దోసము, విషము - విసము శకారం సకారమవుతుంది. శయ్య - సెజ్జ, యశము - అసము, శిఖా - సిగ, శ్రీ - సిరి, దిశ - దెస, శబ్ద - సద్దు, శక్తి - సత్తి, శుక్రుడు - సుక్కురుడు. పద మధ్యంలోనూ, పదాంతంలోనూ 'క్ష' ద్విరుక్త కకారమవుతుంది.**

హొన్ను, సాపడి, తాయి, వజీరు, చీనిపనుల, హజారము, పౌజు, తేజీ, జారీ

తద్భవాలలో మూలపదంలోని యకారం జకారంగా మారుతుంది.

యక్షులు-జక్కులు, కార్యము-కర్జము, యజ్ఞము-జన్నము, యోధ-జోదు, యమ-జముడు, యోగి-జోగి, శయ్య - సెజ్జ, వైద్య - వెజ్జు

షకారం సకారమవుతుంది.

భాష-బాస, సంతోష-సంతస, దోషము-దోసము, విషము- విసము

శకారం సకారమవుతుంది

శయ్య - సెజ్జ, యశము - అసము, శిఖా - సిగ, శ్రీ - సిరి, దిశ - దెస, శబ్ద - సద్దు, శక్తి - సత్తి, శుక్రుడు - సుక్కురుడు

పద మధ్యంలోనూ, పదాంతంలోనూ 'క్ష' ద్విరుక్త కకారమవు తుంది.

యక్షులు-జక్కులు, అక్షరము-అక్కరము, రాక్షసుడు-రక్కసుడు, పక్షి- పక్కి, ఋక్ష - రిక్క

క్ష కారం మరో హల్లుతో సంయుక్తమైనప్పుడు ద్విరుక్త కకారం రాదు.

లక్ష్మి - లచ్చి.

ద్వితీయ వర్ణాలు ప్రథమ వర్ణాలుగా, చతుర్థ వర్ణాలు తృతీయ వర్ణాలుగా మారుతాయి.

రేఖ-రేక, కథా-కత, వృథా-విత, యోధ-జోదు, భీతి-బీతు, గంధము-గందము, భట-బంటు, భేరి-బేరి, భట్టు-బట్లు,

శిఖ, ముఖములకు సిక, మొకములతో సిగ, మొగము అనే రూపాలు కూడా ఉన్నాయి. అంటే ద్వితీయ వర్ణం తృతీయమవు తుంది.

చతుర్థ వర్ణం ప్రథమ వర్ణమైన రూపాలు కూడా ఉన్నాయి. గాథ- గాట.

సంయుక్తాలు ద్విరుక్తాలుగా మారతాయి.

వర్ణము -వన్నియ, భక్తి - బత్తి, భుక్తి - బుత్తి, ముక్తి - ముత్తి, మృత్యువు - మిత్తి.

పదాది హల్లు మీది ఉత్వం ఒత్వం అవుతుంది.

గుణము-గొనము,కుమారులు-కొమరులు, కులము- కొలము

అంతకు తగిన గంత, గంతకు తగిన బొంత

పదాది సంయుక్తం అసంయుక్తమవుతుంది.
ప్రజ– పజ, ప్రయాణము – పయనము
పదాద్యక్షరంలోని ఋత్వం ఎత్వమవుతుంది.
మృగము – మెకము, గృహస్థు – గేస్తు
సంయుక్తం లోని హల్లుల నడుమ అచ్చు వచ్చి చేరుతుంది.
ముహూర్తము – మూరతము, ము – ముగుద, మూ – మొరకు
పదా ఋత్వం 'రి'గా మారుతుంది. ఋక్షము – రిక్క

**తెనుగునకు వర్ణములు ముప్పదియాఱు**

సంస్కృతమునకు వర్ణము లేబది. ప్రాకృతమునకు వర్ణములు నలువది తెనుగునకు వర్ణములు ముప్పదియాఱు. (బాల వ్యాకరణము (పర వస్తు చిన్నయసూరి ప్రణీతము–పరవస్తు అలమేలమ్మచే ముద్రిత ము)–1911(మద్రాస్, ఎంప్రెస్ ఆఫ్ ఇండియా ప్రెస్)) అచ్చతెలుగు అక్క రాలు 36 అయితే, ఆంధ్రభాషలో మాత్రం 16 అచ్చులు, 3 విశేష అచ్చు లు, 41 హల్లులతో మొత్తం 60 అక్కరాలు ఉన్నాయి. ఈ 60 అక్కరాల్లో మహాప్రాణాలు లాంటివి తెలుగు భాషకు సంబంధించినవి కావు. తెలం గాణ ప్రాంతంలో నేటికీ ఉచ్చారణలో ఇవి కానరావు. తెలంగాణ సంస్కృ తిని బలోపేతం చేసుకునే క్రమంలో భాషకు సంబంధించిన అంశాలను సైతం చర్చించాల్సి ఉంది. తెలంగాణ 'యాస'లో రాయాలని ఉన్నా రాయ లేని దుస్థితి నెలకొంది. ఆ పరిస్థితి మారాలని ఆశిద్దాం.

**భాషా వేర్పాటు**

ఆంధ్ర, తెలుగు భాషలు వేరుపడడం సహజాతి సహజ పరిణామాల్లో ఒకటి. భాషా శాస్త్రవేత్తలు ఇలాంటి ఉదంతాలను లాంగ్వేజ్ సెషనిజమ్ (లింగ్విస్టిక్ సెషనిజమ్ లేదా లింగ్విస్టిక్ సెపరేటిజమ్)గా వ్యవహరిస్తారు. మరీ ముఖ్యంగా అత్యంత సన్నిహితమైనవిగా బయటకు కనిపిస్తూనే అంత ర్గతంగా తీవ్రమైన తేడాలు గల భాషలు ఈ విధమైన భాషా వేర్పాటుకు గురవుతుంటాయి.

ఫ్రాన్స్,స్పెయిన్, ఇటలీ, మొనాకోలలో ప్రాచుర్యంలో ఉన్న Catalan, Occitan అనే రెండు భాషలు ఇదే విధమైన భాషా వేర్పాటుకు లోనయ్యా యి. 1970ప్రాంతంలో చోటు చేసుకున్న ఈ విభజన గత యాభై ఏళ్ళ కాలంలో రెండుభాషల మధ్య స్పష్టమైన విభజనకు దారి తీసింది.

**రెండు భాషల మధ్య పోలికలు - తేడాలు:**

- ☞ పందొమ్మిదో శతాబ్ది దాకా ఈ రెండు భాషలను 'సమైక్యం'గా ఉంచే ప్రయత్నాలు జరిగాయి.
- ☞ రోమన్ భాషాశాస్త్రవేత్తలు సైతం చాలా కాలం దాకా ఈ రెండు భా షలను 'ఒకటి'గా చూపే ప్రయత్నాలు చేశారు. ఈ రెండింటి మధ్య ఉన్న తేడాలను ఉద్దేశపూర్వకంగా విస్మరించారు.
- ☞ ఈ రెండు భాషల మధ్య ఉన్న సాంస్కృతికపరమైన తేడాలు ఈ రెండు భాషలు విడిపోయేందుకు కారణమయ్యాయి.
- ☞ భాషాపరమైన శాస్త్రీయ అధ్యయనంలో ఉన్న లోటుపాట్లు కూడా ఈ రెండు భాషలను ఒకటిగా పరిగణించేందుకు దారి తీశాయి.
- ☞ ప్రాంతీయ రాజకీయ వర్గాల్లో చురుగ్గా, బలంగా, ఆధిపత్య భావ జాలంతో ఉన్న ఒక వర్గం ఈ రెండు భాషలను ఒకటిగా చూపే ప్రయ త్నం చేసింది.
- ☞ రెండింటికీ ఒకే విధమైన లిపి ఉండడం వల్ల కూడా ఈ రెండు భాషల మధ్య విభజనకు ఎంతో కాలం పట్టింది.

**కాటలాన్ భాషకు ఆక్సిటాన్ భాషకు భిన్నమైందనే విషయంలో మాత్రం ఏకాభిప్రాయం ఉంది. ఇరవయ్యవ శతాబ్దం నుంచి ఈ రెండు భాషల మధ్య అంతరం మరింత పెరిగింది. పదకొండవ శతాబ్దిలో, మాకరోనిక్ లాటిన్‌లో రాసిన డాక్యుమెంట్లు కాటలాన్ మూలాలను ప్రతిబింబించాయి. 11–14 శతాబ్దాల మధ్య విరాజిల్లిన ఓల్డ్ ఆక్సిటాన్‌కు భిన్నంగా ఈ మూలాలు ఉండడం విశేషం. కాటలాన్ లాంగ్వేజ్ మొదటి అంతర్జాతీయ కాంగ్రెస్ 1906లోనే కాటలాన్‌ను ప్రత్యేక భాషగా ఆమోదించింది.**

కాటలాన్ భాషకు ఆక్సిటాన్ భాషకు మధ్య ఎంత సన్నిహిత సంబం ధం ఉన్నప్పటికీ, మధ్యయుగాల నుంచి కూడా కాటలాన్ అనేది ఆక్సిటా న్‌కు భిన్నమైందనే విషయంలో మాత్రం ఏకాభిప్రాయం ఉంది. ఇరవ య్యవ శతాబ్దం నుంచి ఈ రెండు భాషల మధ్య అంతరం మరింత పెరి గింది. పదకొండవ శతాబ్దిలో, మాకరోనిక్ లాటిన్‌లో రాసిన డాక్యుమెం ట్లు కాటలాన్ మూలాలను ప్రతిబింబించాయి. 11–14 శతాబ్దాల మధ్య విరాజిల్లిన ఓల్డ్ ఆక్సిటాన్‌కు భిన్నంగా ఈ మూలాలు ఉండడం విశేషం. కాటలాన్ లాంగ్వేజ్ మొదటి అంతర్జాతీయ కాంగ్రెస్ 1906లోనే కాటలా న్‌ను ప్రత్యేక భాషగా ఆమోదించింది. ఎట్టకేలకు 1934లో కాటలాన్ మే ధావులంతా కలసి కాటలాన్‌ను ఒక ప్రత్యేక భాషగా ప్రకటించారు. ఇ ప్పుడు కాటలాన్‌ను ఇబెరో–రోమన్ వర్గానికి చెందిందిగా, ఆక్సిటాన్‌ను గాలో–రోమన్ వర్గానికి చెందిందిగా పరిగణిస్తున్నారు. (ఇది చదువుతుం టే తెలుగు–ఆంధ్రా భాషల సంగతులే గుర్తుకు వస్తుంటాయి).

**హిందీ - ఉర్దూ**

ఉర్దూ పాకిస్తాన్ అధికార భాష. భారతదేశ అధికార భాష హిందీ. భా రత దేశంలో ఉర్దూను కూడా పలు ప్రాంతాల్లో మాట్లాడుతారు. కారిబోలి అనే మాండలికం ఈ రెండు భాషల్లోనూ ప్రధాన భాషారకంగా ఉంటుం ది. వ్యాకరణపరంగా చూస్తే హిందూ, ఉర్దూ ఒకే విధంగా ఉన్నప్పటికీ లె క్సికన్ పరంగా రెండూ విభిన్నమైనవి. హిందీలో సంస్కృతం పదాలు అధికంగా ఉంటాయి. టర్కిష్ పదాలు ఉర్దూలో అధికంగా ఉంటాయి. లి పి కూడా రెండింటికీ వేర్వేరుగా ఉంటుంది. రెండు భాషల్లో ఉండే పదాలు ఆ రెండు భాషలను వేరు చేశాయి. (తెలంగాణలో మాట్లాడే తెలుగు పై ఉర్దూ, కన్నడ, మరాఠా భాషల ప్రభావం అధికంగా ఉంటే ఆంధ్రా ప్రాం తంలో మాట్లాడే ఆంధ్రా భాషపై ఇంగ్లీషు, తమిళ భాషల ప్రభావం అధికంగా ఉంటుంది).

అంత పెద్ద కత్తి ఉన్నదే, గొరుగలేవా అన్నట్లు.

**మాండలికాలను, భాషలను వేరు చేసేందుకు భాషాశాస్త్రంలో విని యోగించే అంశాల్లో పరస్పర సులభగ్రాహక్యత (మ్యూచువల్ ఇంటెల్లి జెలిబిలిటీ) ఒకటి. ఉద్దేశపూర్వక లేదా ప్రత్యేక ప్రయత్నం లేకుండానే సంబంధిత వ్యక్తులు ఆయా మాండలికాలు లేదా భాషలను అర్థం చేసు కునే తీరుతెన్నులను ఇందులో పరిశీలిస్తారు. రెండు భాషల మధ్య సారూ ప్యతలు, తేడాలను ఈ విధానంలో నిర్ణయిస్తారు. రెండు మాండలికాలు రెండు విభిన్న భాషలా కావా అనే అంశాన్ని తేల్చేందుకు కూడా ఇది తోడ్ప డుతుంది.**

## పరస్పర సులభ గ్రాహక్యత

మాండలికాలను, భాషలను వేరు చేసేందుకు భాషాశాస్త్రంలో విని యోగించే అంశాల్లో పరస్పర సులభగ్రాహక్యత (మ్యూచువల్ ఇంటెల్లిజెలి బిలిటీ) ఒకటి. ఉద్దేశపూర్వక లేదా ప్రత్యేక ప్రయత్నం లేకుండానే సంబం ధిత వ్యక్తులు ఆయా మాండలికాలు లేదా భాషలను అర్థం చేసుకునే తీరు తెన్నులను ఇందులో పరిశీలిస్తారు. రెండు భాషల మధ్య సారూప్యతలు, తేడాలను ఈ విధానంలో నిర్ణయిస్తారు. రెండు మాండలికాలు రెండు వి భిన్న భాషలా కావా అనే అంశాన్ని తేల్చేందుకు కూడా ఇది తోడ్పడుతుం ది. తెలుగు, కన్నడ భాషలు చూసేందుకు, రాసేందుకు, మాట్లాడేందుకు కొంతమేరకు ఒకే విధంగా ఉన్నప్పటికీ అవి రెండూ పూర్తిగా విభిన్న భాష లు. 'ప్రామాణిక' ఆంధ్ర పేరిట వ్యవహరిస్తున్న తెలుగు, ఆంధ్రా భాషల మధ్య తేడాలు అంతగా కన్పించకపోయినప్పటికీ, అచ్చతెలుగు, ఆంధ్రా భాషల మధ్య మాత్రం తేడాలు అనేకం కనిపిస్తాయి. ప్రామాణిక తెలుగు, ఆంధ్రా భాషల మధ్య తేడాలు అంతగా కనిపించకపోవడానికి ప్రధాన కారణం 'ప్రామాణిక తెలుగు' పేరిట ఆంధ్రా భాషను ఉపయోగించడం. ఈ రెండు భాషలు ఒకటి కావని నిర్ధారించేందుకు ఈ రెండు భాషల మ ధ్య గల తేడాలు అమితంగా ఉపకరిస్తాయి. అచ్చ తెలుగు భాషను ఆంధ్రా భాషీయులు అర్థం చేసుకోలేరు. అదే విధంగా ఆంధ్రా భాషను అచ్చ తె లుగు భాష మాట్లాడే తెలంగాణ ప్రాంతీయులు అర్థం చేసుకోలేరు.

సాధారణంగా ఒక భాషను (ఎల్ 1) మాట్లాడే ప్రజలు మరో భాష (ఎల్ 2)ను అర్థం చేసుకునేందుకు ఆ భాషను నేర్చుకోవడం / మాట్లాడ డానికి ప్రయత్నించడం కోసం గణనీయ సమయాన్ని వెచ్చించాల్సి ఉం టుంది. అయితే ఎన్నో వర్గాలకు చెందిన భాషలు పాక్షికంగా సులభ గ్రా హక్యతను కలిగి ఉంటాయి. అంత మాత్రం చేత ఆ రెండు భాషలనూ ఒకే భాషగా పరిగణించలేం. సాధారణంగా ఇలాంటి భాషలు ఒకే వర్గానికి చెందినవై ఉంటూ, వ్యాకరణం, పదజాలం, ఉచ్చారణ తదితర అంశాల్లో దగ్గరి పోలికలను కలిగి ఉంటాయి. ఈ విధమైన గ్రాహ్యకత ఆయా వ్య క్తులకు ఒక భాషలో లేదా రెండు భాషల్లో గల పరిజ్ఞానంపై కూడా ఆ ధారపడి ఉంటుంది. దీన్ని మరింతగా అర్థం చేసుకునేందుకు ఒక ఉదా హరణ చూద్దాం. లీనియర్ డయలెక్ట్ చెయిన్ (వివిధ మాండలికాల్లో ఒకే భాషను మాట్లాడే ప్రజలు గల ప్రాంతం)ను గనుక పరిశీలిస్తే మధ్యలో ఉండే వ్యక్తి రెండు చివర్లలో ఉండే మాండలికాలను అర్థం చేసుకోగలడు. అదే సమయంలో ఒక చివర ఉండే వ్యక్తి రెండో చివర ఉండే వ్యక్తి భాష ను అర్థం చేసుకోలేడు. అయినా కూడా ఈ యావత్ శృంఖలను ఒకే భాష గా పరిగణిస్తారు. మధ్య భాగంలో ఉండే మాండలికాలు నశిస్తే, రెండు చివర్లలో ఉండే మాండలికాలు, భాషాపరంగా ఏవిధమైన మార్పులు చో టు చేసుకోనప్పటికి కూడా రెండు భిన్న భాషలుగా అవతరిస్తాయి. మూ ల తెలుగు భాష విషయంలోనూ ఇదే జరిగింది. అది తెలుగు, ఆంధ్రాగా విడిపోయింది.

దీనికి అదనంగా, రాజకీయ, సామాజిక అంశాలు సైతం ఈ విధమైన మ్యూచ్‌వల్ ఇంటెలిజిబిలిటీపై తమ ప్రభావాన్ని కనబరుస్తుంటాయి. ఉదా హరణకు, భౌగోళికంగా వేరైపోయిన మాండలికాల మధ్య ఏ విధమైన మ్యూచువల్ ఇంటెలిజిబిలిటీ లేకపోయినప్పటికీ, చైనీస్ మాండలికాలను తరచూ ఒకే భాషగా పరిగణిస్తుంటారు. దీనికి విరుద్ధంగా, విభిన్న స్కాండి నేవియన్ భాషల మధ్య గణనీయమైన ఇంటెలిజిబిలిటీ ఉన్నప్పటికీ, వాటి లో ప్రతి ఒక్కటి కూడా తనదైన ప్రామాణిక రూపాన్ని కలిగి ఉన్న నేపథ్యం లో వాటిని వేర్వేరు భాషలు గానే పరిగణిస్తుంటారు. ఈ విధమైన వైరు ధ్యాలతో వ్యవహరించేందుకు చైనీస్, జర్మన్ మాండలికాలను సోషియో లింగ్విస్టిక్ అంబ్రెల్లా లాంగ్వేజ్‌గా పిలుస్తుంటారు. చాలా సందర్భాల్లో ఈ మాండలికాలు ఒకరివి మరొకరికి అంత తేలిగ్గా అర్థం కావు.

## అసిమెట్రిక్ ఇంటెలిజిబిలిటీ

రెండు భాషల మధ్య గణనీయంగా పాక్షికంగా ఇంటెలిజిబుల్‌గా ఉన్న ప్పటికీ, ఒక వర్గానికి చెందిన ప్రజలు మరో భాషను అర్థం చేసుకునేందు కు మరింత కష్టపడాల్సి ఉంటుంది. ఇందుకు అనేక కారణాలు ఉండి ఉం డవచ్చు. ఉదాహరణకు (ఎ) అనే ఒక భాష (బి) అనే మరో భాషతో సం బంధం కలిగి ఉన్నప్పటికీ, తన వ్యాకరణాన్ని సులభతరం చేసుకొని ఉం డవచ్చు. అలాంటి సందర్భాల్లో (బి) భాష మాట్లాడే వారు (ఎ) భాషను తే లిగ్గా అర్థం చేసుకున్నప్పటికీ, (ఎ) భాష మాట్లాడే వారు మాత్రం (బి) భా షను అంత తేలిగ్గా అర్థం చేసుకోలేరు. ఉదాహరణకు కన్నడ భాష మాట్లా డే వారు తెలుగు భాషను కొంత సులభంగా అర్థం చేసుకున్నప్పటికీ, తె లుగు మాట్లాడే వారు మాత్రం కన్నడ భాషను అంత తేలిగ్గా అర్థం చేసు కోలేరు. మూల కన్నడభాష నుంచే తెలుగు విడిపోవడం ఇందుకు కార ణం కావచ్చు. డచ్ మాట్లాడేవారు అఫ్రికాన్స్ భాషను సులభంగా అర్థం చేసుకోగలుగుతారు. అదే సమయంలో ఆఫ్రికాన్స్ భాషను మాట్లాడే వారు మాత్రం డచ్ భాషను అర్థం చేసుకోలేరు. ఇందుకు కారణం ఆఫ్రికాన్స్ భా ష వ్యాకరణం సరళీకరణ చెంది ఉండడమే కారణం. ఈ విధమైన సుల భ గ్రాహ్యకతకు మరో కారణం కూడా ఉండే అవకాశం ఉంది. మరో భా ష ప్రభావానికి బాగా గురి కావడం కూడా అందుకు కారణం కావచ్చు. ఉదాహరణకు స్కాటిష్ ఇంగ్లీష్ మాట్లాడే వారు ప్రామాణిక అమెరికన్ ఇం గ్లీష్‌ను సులభంగా అర్థం చేసుకుంటారు. అందుకు కారణం ఆ భాష ఉప యోగించిన సినిమాలు, టీవీ కార్యక్రమాలు చూడడం. అదే సమయంలో

అంతనాడులేదు, ఇంతనాడూలేదు, సంతనాడు పెట్టింది ముంతంత కొప్పు

అమెరికన్ ఇంగ్లీష్ మాట్లాడే వారు స్కాటిష్ ఇంగ్లీష్ అర్థం చేసుకోలేరు. అందుకు కారణం ఆ భాషతో వారికేవిధంగానూ పరిచయం లేకపోవడం. ఇదే అంశం తెలుగు, ఆంధ్రా భాషలకు కూడా వర్తిస్తుంది. ఆంధ్రా భాష ఆధిపత్యానికి గురైన తెలంగాణ ప్రజలు తాము మాట్లాడేది తెలుగు అయినప్పటికీ, ఆంధ్రా భాషను కూడా బాగానే అర్థం చేసుకుంటారు. అందుకు కారణం వివిధ మాధ్యమాల ద్వారా అనునిత్యం వారు ఆంధ్రా భాషను ఉపయోగించాల్సి రావడమే. అదే సమయంలో ఆంధ్రా భాష మాట్లాడే వారు మాత్రం తెలంగాణ ప్రజలు మాట్లాడే తెలుగు భాషను అర్థం చేసుకునేందుకు కష్టపడాల్సి వస్తుంది. అదే విధంగా క్యుబెక్ ఫ్రెంచ్ మాట్లాడే వారు మెట్రోపాలిటన్ ఫ్రెంచ్‌ను తేలిగ్గా అర్థం చేసుకోగలుగుతారు. మెట్రోపాలిటన్ ఫ్రెంచ్ మాట్లాడే వారు మాత్రం క్యూబెక్ ఫ్రెంచ్‌ను అంత తేలిగ్గా అర్థం చేసుకోలేరు.

డానిష్, స్వీడిష్ సాధారణంగా తక్కువ స్థాయి సులభ గ్రాహ్యకతను కలిగి ఉంటాయి. కానీ, ఒరెసండ్ ప్రాంతంలోని స్వీడిష్‌జాతీయులు మాత్రం డానిష్‌ను కొంత మెరుగ్గా అర్థం చేసుకోగలుగుతారు. కొన్ని సందర్భాల్లో మ్యూచ్‌వల్ ఇంటెలిజిబిలిటీని, మరో భాషలో ప్రాథమిక పరిజ్ఞానం మధ్య తేడాను గుర్తించడం కష్టమవుతుంది. బెలారుసియన్, యుక్రెనియన్ భాషలు మాట్లాడే వారెంతో మంది రష్యన్ భాషలో విస్తృత పరిజ్ఞానాన్ని కలిగి ఉంటాయి. దాన్ని రెండో భాషగా లేదా బహిరంగ స్థలాలు, కార్యక్షేత్రాల్లో మొదటి భాషగా కూడా ఉపయోగించగలుగుతారు. అదే రష్యన్ల విషయానికి వస్తే, వారు ఈ రెండు భాషలను కొంతవరకు మాత్రమే అర్థం చేసుకోగలుగుతారు. జర్మనీ, ఇటలీల విషయానికి వస్తే, అక్కడి వారు తమ సొంత మాండలికం మినహా మిగితా మాండలికాలను అర్థం చేసుకునేందుకు బాగా కష్టపడాల్సి వస్తుంది. కాకపోతే అక్కడ ప్రామాణిక భాషను అంతా పాఠశాలల్లో నేర్చుకుంటారు కాబట్టి ఇబ్బంది లేకుండానే వ్యవహారాలు చక్కబెట్టుకుంటూ ఉంటారు. డానిష్ పాలన కారణంగా బొక్‌మల్ నార్వేజియన్ ప్రామాణిక భాష, డానిష్ సాంకేతికంగా చూస్తే ఒకే భాషగా ఉంటాయి. దానికి తోడు నార్వే వారు వివిధ రకాల మాండలికాల వినియోగానికి అలవాటు పడ్డారు. దాంతో నార్వే వారు డానిష్‌ను సులభంగా అర్థం చేసుకుంటారు గానీ, డానిష్ వారు నార్వేజియన్ మాండలికాలను అంత తేలిగ్గా అర్థం చేసుకోలేరు.

**మ్యూచువల్లీ ఇంటెలిజిబుల్ లాంగ్వేజెస్ జాబితా**

(రాతపూర్వకంగా / మాటపూర్వకంగా)

**ఆఫ్రికాన్స్:** డచ్ (పాక్షికం)

**అసెరియన్ నియో-అరమాయిక్ :** బోతన్ నియో-అరామిక్ (గణనీయం), సెనయా (పాక్షికం), హెర్టివిన్ (పాక్షికం), టురొయొ (కొంతమేరకు)

**అజర్‌బైజాని:** క్రిమియన్ టటార్, గాగాయుజ్, టర్కిష్, ఉరుమ్ (పాక్షికం,అసెమిట్రికల్లీ)

**బెలారుసియన్:** రష్యన్ (పాక్షికం), యుక్రెయిన్ (పాక్షికం)

**బల్గేరియన్:** మసెడొనియన్, సెర్బొ-క్రొషియన్ (పాక్షికం,అసెమిట్రికల్లీ)

> **ఆంధ్రా భాష ఆధిపత్యానికి గురైన తెలంగాణ ప్రజలు తాము మాట్లాడేది తెలుగు అయినప్పటికీ, ఆంధ్రా భాషను కూడా బాగానే అర్థం చేసుకుంటారు. అందుకు కారణం వివిధ మాధ్యమాల ద్వారా అనునిత్యం వారు ఆంధ్రా భాషను ఉపయోగించాల్సి రావడమే. అదే సమయంలో ఆంధ్రా భాష మాట్లాడే వారు మాత్రం తెలంగాణ ప్రజలు మాట్లాడే తెలుగు భాషను అర్థం చేసుకునేందుకు కష్టపడాల్సి వస్తుంది.**

**క్రిమియన్ టటార్:** అజర్‌బైజాని, గాగాయుజ్, టర్కిష్, ఉరుమ్ (పాక్షికం, అసెమిట్రికల్లీ)

**చెజ్:** స్లోవాక్ (గణనీయం), పోలిష్ (పాక్షికం)

**డానిష్:** నార్వేజియన్, స్వీడిష్ (పాక్షికం,అసెమిట్రికల్లీ)

**దారి:** పర్షియన్

**డచ్:** ఆఫ్రికాన్స్ (పాక్షికం), వెస్ట్ ఫ్రిసియన్ (పాక్షికం), జర్మన్ (కొంతమేరకు)

**ఇంగ్లీష్:** స్కాట్స్ (గణనీయం)

**ఎస్టోనియన్:** ఫిన్నిష్ (పాక్షికం)

**గగాయుజ్:** అజర్‌బైజాని, క్రిమియన్ టటార్, టర్కిష్, ఉరుమ్ (పాక్షికం,అసెమిట్రికల్లీ)

**గాలిసియన్ :** స్పానిష్, పోర్చుగీస్

**జర్మన్:** డచ్ (కొంతమేరకు, అసిమిట్రికల్లీ)

**హులాఉలా:** లిషన్ డిదాన్ (పాక్షికం), లిషానిడ్ నోషన్ (పాక్షికం)

**ఐరిష్:** స్కాటిష్ గేలిక్ (పాక్షికం)

**కరకాల్‌పాక్:** కజక్

**కజక్:** కరకాల్‌పాక్, కిర్గిజ్

**కిన్యార్‌వాండా:** కిరుండి

**మసెడొనియన్:** బల్గేరియన్, సెర్బో-క్రొషి యన్ (పాక్షికం,అసెమిట్రికల్లీ)

**నార్వేజియన్ :** డానిష్ (పాక్షికం), స్వీడిష్

**పర్షియన్ :** దారి

**పోర్చుగీస్:** గాలిసియన్, స్పానిష్ (పాక్షికం)

**రష్యన్:** బెలారుసియన్, యుక్రెనియన్, బల్గేరియన్ (పాక్షికం)

**సెర్బో-క్రోషియన్:** స్లొవెనియన్ (పాక్షికం)

**స్లొవాక్:** చెజ్ (గణనీయం), పోలిష్ (పాక్షికం)

**స్లొవెనియన్ :** సెర్బో-క్రోషియన్ (పాక్షికం)

**స్పానిష్ :** గాలిసియన్, పోర్చుగీస్ (పాక్షికం)

**స్వీడిష్ :** డానిష్ (పాక్షికం), నార్వేజియన్

**టొకెలువాన్ :** టువాలువాన్

**టర్కిష్ :** అజార్‌బైజాని, క్రిమియన్ టటార్, గగాఉజ్, ఉరుమ్ (పాక్షికం, అసిమెట్రికల్లీ)

**ఉక్రెనియన్:** బెలారుసియన్, రష్యన్ (పాక్షికం)

అంతపెద్ద పుస్తకం చంకలో ఉన్నదే, పంచాంగం చెప్పలేవా అన్నట్లు.

**జులు:** ఎన్‌డెబెలి(పాక్షికం), జొసా (పాక్షికం), స్వాజి (పాక్షికం)
మాట రూపంలో మాత్రమే:
**అసిరియన్ నియో-అరమాయిక్:** లిశానా డెని (గణనీయం), లిశానిడ్ నొశన్ (పాక్షికం) (అసిరియన్ నియో-అరమాయిక్‌ను సిరియక్ అక్షరాల్లో రాస్తే, మిగిలిన రెండింటివి హిబ్రూ అక్షరాలు)
**దారి:** తజిక్ (తజిక్‌ను ప్రస్తుతం సిరిలిక్ ఆల్ఫాబెట్‌లో రాస్తున్నారు, దారి భాషను పెర్షో-అరబిక్ స్క్రిప్ట్‌లో రాస్తారు)
**జర్మన్:** యిడ్డిష్ (జర్మన్‌ను లాటిన్ స్క్రిప్ట్‌లో రాస్తారు, యిడ్డిష్‌ను హిబ్రూ స్క్రిప్ట్‌లో రాస్తారు)
**లావో:** థాయ్ (పాక్షికం)(లావోను లావో ఆల్ఫాబెట్‌లో, థాయ్‌ని థాయ్ ఆల్ఫాబెట్‌లో రాస్తారు)
**పర్షియన్:** తజిక్ (పర్షియన్‌ను పెర్షో-అరబిక్‌లో, తజిక్‌ను ప్రస్తుతం సిరిలిక్ స్క్రిప్ట్‌లో రాస్తారు)
**పోలిష్:** ఉక్రెనియన్, బెలారుసియన్ (పాక్షికం) (పోలిష్‌ను లాటిన్ స్క్రిప్ట్‌లో, మిగిలిన రెండింటిని సిరిలిక్ స్క్రిప్ట్‌లో రాస్తారు)
ఒకే భాష మాండలికాలు లేదా రిజిష్టర్స్ అయినప్పటికీ కొన్ని సందర్భాల్లో ప్రత్యేక భాషలుగా గుర్తింపు పొందేవి:
**అసిరియన్ నియో-అరామాయిక్:** చాల్‌డియెన్ నియో-అరామాయిక్ (నిర్మాణపరంగా ఒకే భాష అయినప్పటికీ, పరస్పరం సులభ గ్రాహ్యకంగా ఉంటాయి. చాల్‌డియెన్‌ను అసిరియన్ మాండలికంగా పరిగణిస్తారు. ఈ రెండింటినీ సిరియక్ స్క్రిప్ట్‌లో రాస్తారు)
**హిందుస్తాని:** హిందీ, ఉర్దూ (నిర్మాణపరంగా ఒకే భాషకు చెందినప్పటికీ వీటి ప్రామాణిక రూపాలు వేర్వేరు రిజిష్టర్స్‌గా ఉంటాయి. హిందీని దేవనాగరి స్క్రిప్ట్‌లో, ఉర్దూను ప్రధానంగా పెర్షో-అరబిక్ స్క్రిప్ట్‌లో రాస్తారు)
**మలయ్:** ఇండోనేసియన్, మలేసియన్
**సెర్బో - క్రోషియన్ :** బొస్నియన్, క్రోషియన్, మాంటెనెగ్రిన్, సెర్బియన్ (వీటి ప్రామాణిక రూపాలు నిర్మాణ పరంగా ఒకే భాషకు చెందినవి, పరస్పరం సులభ గ్రాహ్యకాలు. లాటిన్ ఆల్ఫాబెట్ ఉపయోగించినప్పుడు ఒకే విధంగా మాట్లాడుతారు, ఒకే విధంగా రాస్తారు. రాజకీయ కారణాల రీత్యా వీటిని వేర్వేరు భాషలుగా వ్యవహరిస్తారు.
**టాగలాగ్:** ఫిలిప్పినో
**రొమేనియన్:** మోల్డొవాన్ (రాజకీయ కారణాల రీత్యా ఈ రెండింటినీ వేర్వేరు భాషలుగా పరిగణిస్తారు)

### అస్తిత్వ ఉనికితో ప్రత్యేక భాష కోసం...

అస్తిత్వ ఉనికి, దానిని కాపాడుకోవాలనుకునే ఆరాటం ప్రతీ జాతిలోనూ ఉంటుంది. స్వార్థ రాజకీయాలు, ఆధిపత్య పోరాటాలు లాంటివి ఎదురైనప్పుడు కూడా ఆయా జాతులు తమ ప్రత్యేక ఉనికిని కాపాడుకునేందుకు ప్రయత్నిస్తూనే ఉంటాయి. ప్రపంచంలో నేడు ఇన్ని జాతులు విరాజిల్లుతున్నాయంటే అందుకు ప్రధాన కారణం ఆయా తెగలు, జాతుల్లో తమ అస్తిత్వాన్ని కాపాడుకోవాలనే తహతహనే. తెలంగాణ జాతి కూడా ఇదే విధమైన అస్తిత్వ పోరాటం చేసి భౌగోళిక తెలంగాణ సాధించుకుంది. సాంస్కృతిక తెలంగాణ సాధించుకునే దిశలో పయనిస్తోంది. ఈ విధమైన పోరాట పటిమను, తెగువను ప్రదర్శించడంలో కొన్ని జాతులు వెనుకంజ వేయడం గమనార్హం. తెలంగాణ పోరాటం కీలకదశకు చేరు కున్న సమయంలో 'ఆంధ్ర' నామాన్ని వదులుకునేందుకు పలువురు ఆంధ్ర పార్టీల నాయకులు 'సమైక్యం'గా ముందుకు రావడం విశేషం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ఆ పేరుకు బదులుగా 'తెలంగాణ' పేరు పెడుదామని వారు ప్రతిపాదించారు. ఆ విధంగా తెలంగాణను తమ ఆధీనంలోకి తీసుకుందామని వ్యూహం పన్నారు. గతంలో ఇదే విధంగా వారు చేసిన ఒక ప్రయత్నం విజయం సాధించిన నేపథ్యంలో వారు ఈ విధమైన కుట్రయోచన చేశారు. గతంలో వారు చేసిన ప్రయత్నం ఏమిటంటే... ఆంధ్రమాతను బంగాళాఖాతంలోకి తోసివేయడం... ఆ స్థానంలో తెలుగు తల్లిని ప్రతిష్ఠించడం.

**తెలంగాణ నేడు సాంస్కృతిక తెలంగాణ సాధించుకునే దిశలో పయనిస్తోంది. ఈవిధమైన పోరాట పటిమను, తెగువను ప్రదర్శించడంలో కొన్ని జాతులు వెనుకంజ వేయడం గమనార్హం. తెలంగాణ పోరాటం కీలకదశకు చేరు కున్న సమయంలో 'ఆంధ్ర' నామాన్ని వదులుకునేందుకు పలువురు ఆంధ్ర పార్టీల నాయకులు 'సమైక్యం'గా ముందుకు రావడం విశేషం. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి, ఆ పేరుకు బదులుగా 'తెలంగాణ' పేరు పెడుదామని వారు ప్రతిపాదించారు. ఆ విధంగా తెలంగాణను తమ ఆధీనంలోకి తీసుకుందామని వ్యూహం పన్నారు.**

భాష పేరిట తెలంగాణ ప్రాంతంపై సామాజిక, రాజకీయపరమైన, భాషాపరమైన ఆధిక్యం సాధించేందుకే వారు ఇలా చేశారని తెలంగాణ వాదులు మొదటి నుంచీ విమర్శిస్తూనే ఉన్నారు. ఈ కారణంగా తెలంగాణ ప్రాంతీయులు తమ భాష తెలుగు అయినప్పటికీ, ఆంధ్ర ముసుగులో ప్రతిష్టితమైన 'తెలుగు తల్లి'ని కాదని, తెలంగాణ తల్లిని తమ తల్లిగా చేసుకున్నారు. రెండు బాసల మధ్య ఈ విధంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలు పునాదిగా పోరాటాలు జరగడం చరిత్రలో అరుదు. అలాంటి అరుదైన సంఘటన తెలంగాణ విషయంలో చోటు చేసుకుంది.

(మన గోసను మన బాసలో రాయలేని దుస్థితి. ఇందుకు బాధ వేస్తున్నప్పటికీ ఏమీ చేయలేని పరిస్థితి. మన బాసలో మాట్లాడలేని, రాయలేని, ఆలోచించలేని మూడోతరానికి ప్రతినిధిగా ఈ వ్యాసాన్ని రాయాల్సి వచ్చింది. ఇందులో అత్యధిక సమాచారం ఇంటర్నెట్ ద్వారా, భాషా శాస్త్ర వేత్తల ద్వారా గ్రహించింది. ఇదే అంశంపై మరిన్ని వ్యాసాలు వెలువరించాలన్నది, తద్వారా తెలుగు బాసకు గల ఒక తాత్విక, సిద్ధాంత పునాదిని వెలుగులోకి తేవాలన్నది సంకల్పం. ఈ అంశంపై రచనలను ఆహ్వానిస్తున్నాం. ఈ అంశంపై ఇంటర్నెట్‌లో కన్పించిన కొన్ని వ్యాసాలను, అభిప్రాయాలను యధాతథంగా ఇచ్చే ప్రయత్నాలు చేస్తున్నాం. అవకాశం ఉన్న సందర్భాల్లో రచయితల అనుమతులు తీసుకుంటున్నాం. మీ వ్యాసాలను, అభిప్రాయాలను దక్కన్ ల్యాండ్ మెయిల్‌ఐడీకి లేదా పోస్ట్‌లో కార్యాలయ చిరునామాకు పంపవచ్చు.)

**- వంశీ మోహన్ నర్ల** ద

అంతము లేని చోటు లేదు, ఆది లేని ఆరంభము లేదు.

# తెలంగాణా వాళ్ళకు తెలుగు రాదా ?

**1971**వ సంవత్సరం, వేసవి సెలవుల్లో ఐదుగురం మిత్రులం పత్తా లాడుతున్నాము. మా హెడ్‌మాస్టర్ గారు కూడా మాలోనే వున్నారు. అటెండర్ స్కూల్ పోస్టు పట్టుకవచ్చి హెడ్‌మాస్టర్ గారికిచ్చాడు. D.P.I ఆఫీసు నుంచి నాపేర ఒక కవరు వచ్చింది. D.P.I అంటే Director of Public Instruction. అప్పటికి School Education, Higher Education వేరుపడ లేదు. నాపేర కవర్ రావటం అందరికీ వింతే. ఎవరో కవర్ విప్పి లెటర్ చదివి వినిపించారు. Nationalized Text Booksలో నేను ఐదవ తరగతి తెలుగు వాచకం రాయాలట. అంగీకారమో కాదో తెలియజేయవలసిందని రాసినారు. "ఇదంతా 'నామ్ కే వాస్తే' వ్యవహారం, Text books రాస్తామని ఎందరో పైరవీలు చేసుకుంటారు. వాళ్లను కాదని తెలంగాణాలో మారుమూల ప్రాంతమైన అదిలాబాద్‌లో వున్న సదాశివనెవరు రచయితగా నియమిస్తారు? పదిమందికి పంపినామని చెప్పటానికి కొందరికిలాటి 'నామ్ కే వాస్తే' లెటర్స్ పంపిస్తారు. ఇదీ అలాటిదే, రచయిత యెవరో ఈ పాటికే నియుక్తుడై వుంటాడు. రచయితగా మీకింత పేరున్నది కనుక మీకూ ఒకటి పంపినారు" అని తేల్చిచెప్పినాడు అనుభవజ్ఞుడైన ఒక సహోపాధ్యాయుడు, అందరికీ అదే నిజమనిపించింది. నాకూ అలాగే అనిపించింది. అయితే, మా హెడ్ మాస్టర్ మాత్రం "ఏది యేమైనా మీరు వెంటనే అంగీకారం తెల్పండి" అన్నారు. అంగీకారం తెల్పినాను. అందరం ఆ సంగతి మరిచి పోయినాము.

పదిహేను రోజుల తర్వాత పత్తాలాడుతుండగానే మళ్లీ ఒక లెటర్ వచ్చింది. ఆ లెటర్ ప్రకారం నేను రచయితగా నియమితుడయ్యాను. నా పుస్తకం సంపాదకులు తెనాలి కాలేజీ లెక్చరర్ కొండూరు వీరరాఘవాచార్యులు. ఏ తేదీన మీటింగుకు రమ్మంటే ఆ తేదిన D.P.I ఆఫీసుకు వెళ్లాలె. నా మిత్రులంతా సంతోషించినారు. నేను తెలుగు వచనం చక్కగా రాస్తానని ఎప్పుడూ ప్రోత్సహించే సాహిత్యమిత్రులు, సహోపాధ్యాయులు ఎం. శంకరరావుగారు మరీ సంతోషించారు. వారు జిల్లా విద్యాశాఖాధికారిగా ఉద్యోగవిరమణ చేసి హైదరాబాద్‌లోనే వుంటున్నారు. కొండూరు వీర రాఘవాచార్యులు సాహిత్య కళను, శిల్పకళను, గుళ్ళు గోపురాలను వేదాంతాన్ని గురించి రాసిన వ్యాసాలు చదివాను. వారి పద్యాలూ చదివి వున్నాను. మంచి పండిత కవి మార్గదర్శకుడైనందుకు సంతోషించాను.

నేనూ అప్పటికి ప్రదేశ్ సాహిత్య అకాడమీ కోసం ఐదు పుస్తకాలు రాసివున్నాను. కేంద్ర సాహిత్య అకాడమీ కోసం ఒక పుస్తకం అనువదించి వున్నాను. అప్పటికే ఇరవైయ్యేళ్లుగా భారతి మొదలైన మొదలైన పత్రికలకు ఎన్నో వ్యాసాలు రాసి వున్నాను. ఆచార్యులవారివేమీ చదువులేదు. నన్ను రచయితగా నియమించినందుకు వారికి దిగులు పట్టుకుంది. "మీ తెలంగాణాలో చాలామందికి తెలుగురాదని విన్నాను. ఆదిలాబాద్‌లో మరాఠీ ఉర్దూ భాషల ప్రాబల్యముందని విన్నాను. మీరక్కడి వారే అనీ విన్నాను. మీ

ఆచార్యులవారివేమీ చదువులేదు. నన్ను రచయితగా నియమించినందుకు వారికి దిగులు పట్టుకుంది. "మీ తెలంగాణాలో చాలామందికి తెలుగు రాదని విన్నాను. ఆదిలాబాద్‌లో మరాఠీ ఉర్దూ భాషల ప్రాబల్యముందని విన్నాను. మీరక్కడి వారే అనీ విన్నాను. మీ తెలుగెలా వుంటుందో తెలియదు. మీ శబ్ద ప్రయోగమెలా వుంటుందో, మీ వాక్య విన్యాసమెలా వుంటుందో నేను తెలుసుకోవాలి. కాబట్టి రెండు పాఠాలు రాసి వెంటనే పంపండి" అని ఆదేశిస్తూ ఒక లేఖ పంపినారు. ఐదవ తరగతి వాచకం ఎలా రాయాలో Class room experience వున్న నాకు తెలుసు.

తెలుగెలా వుంటుందో తెలియదు. మీ శబ్దప్రయోగమెలా వుంటుందో, మీ వాక్య విన్యాసమెలా వుంటుందో నేను తెలుసుకోవాలి. కాబట్టి రెండు పాఠాలు రాసి వెంటనే పంపండి" అని ఆదేశిస్తూ ఒక లేఖ పంపినారు. ఐదవ తరగతి వాచకం ఎలా రాయాలో Class room experience వున్న నాకు తెలుసు. డిగ్రీ కాలేజీలో లెక్చర్లిచ్చే ఆచార్యులవారికే తెలియదని కూడా నాకు తెలుసు. తెలంగాణా వాన్నయినందుకు వారు నన్ను కావాలని కొట్టిన దెబ్బ. అలాటి దెబ్బలు అంతకుముందే తిని వున్నాను.

1954లో నేను సిర్పూర్ కాగజ్‌నగర్‌లోని Upgraded High Schoolలో తెలుగు చెప్తున్నాను. పర్యవేక్షణ చేయటానికి ఆదిలాబాద్ నుంచి జిల్లా విద్యాశాఖాధికారి వచ్చారు. హెడ్‌మాస్టర్ గదిలో ఆయన కూర్చుని వుండగా పోస్టు వచ్చింది. A.I.R హైదరాబాద్ నుంచి నాకొక లెటర్ వచ్చింది. ఆఫీసర్ గారే కవర్ చించి లెటర్ చదివినారు. అలా చదవటం తప్పు. ఆదిలాబాద్ జిల్లా వింతలు-విశేషాలు గురించి మాట్లాడవలసిందిగా హైదరాబాద్ రేడియో స్టేషన్ వాళ్లు నన్నాహ్వానించారు. ఆఫీసర్‌గారు నన్ను గదికి పిలిపించి, " మీరీ ప్రాంతం వారేనట గదా! రేడియోలో తెలుగు ప్రసంగం చేయగలరా?" అని ప్రశ్నించారు. "అయ్యా! నేనిక్కడి పిల్లలకు తెలుగే చెప్తున్నాను" అని మనవి చేశాను. "మీ హెడ్‌మాస్టర్ ముస్లిం. అతడు చెప్పమన్నాడు. కనుక చెప్తున్నారు. ఇక్కడ మా ప్రాంతం వాళ్లు కూడా వున్నారు గదా. వాళ్లను కాకా A.I.R వాళ్లు మిమ్మల్నే ఎందుకు ఆహ్వానించారు?" అని ఇంకో ప్రశ్న సంధించారు.

"అది A.I.R వాళ్లనడుగవలసిన ప్రశ్న" అని గదిలోంచి వెళ్లిపోయాను. అదొక దెబ్బ. ఆ దెబ్బ ఎంత గట్టిగా తగిలిందంటే రేడియో స్టేషన్‌కు వెళ్లాలనిపించలేదు. " నేను రాలేను" అని జాబు రాసినాను. అప్పటి జిల్లా కలెక్టర్ ఇ.వి. రామిరెడ్డి, I.A.S. గారు ఆ ప్రసంగం చేసినారు. వారూ తెలంగాణా వారే.

1950లో నేను లక్సెట్టిపేట Upgraded High Schoolలో తెలుగు

అంతర్వేదికి అవతల అసలే ఊళ్ళులేవు.

చెప్తున్నాను. అప్పటి జిల్లా విద్యాశాఖాధికారిగారు కూడా ఆంధ్రప్రాంతం వారే. నేను తెలుగు చెప్తున్న క్లాసుకు వస్తూ వరండాలో హెడ్‌మాస్టరుతో జరిపే సంభాషణ నాకూ పిల్లలకూ వినిపిస్తూనే వున్నది.

"తెలుగు బోధిస్తున్న ఈ టీచర్ మన ప్రాంతం వాడేనా?"

"కాదు, ఈ జిల్లాలోని ఆసిఫాబాద్ ప్రాంతం వాడు."

"ఇతడు తెలుగేమి చెప్పగలడు ? మన ప్రాంతం టీచరులో చెప్పించ లేక పోయారా?"

"మన ప్రాంతం టీచర్ ఇంగ్లీషు చెప్తున్నాడు. తెలుగుచెప్పే టీచరు లేడు.

ఇతడు బాగానే చెప్తాడు"

విద్యాశాఖాధికారిగారు క్లాసులో ప్రవేశించి వ్యాకరణం ప్రశ్నలు మొదలు పెట్టినారు. టెక్స్ట్ బుక్ చూస్తూ ప్రశ్నిస్తున్నారు.

**"యణాదేశసంధి అనగానేమి?"**

ముగ్గురు పిల్లలు సరిగా చెప్పలేదు. Next, Next, అంటూ నాలుగవ అబ్బాయినడిగితే అతడు సరిగానే చెప్పినాడు. Next, అన్నారు అధికారి గారు, "ఏమి సార్! నేను సరిగా చెప్పలేదా?" అని ఎదురు ప్రశ్న వేసినాడా అబ్బాయి. అధికారిగారు బిత్తరపోయినారు. "నువ్వు చెప్పింది కరక్టే, కూర్చో" అన్నాను నేను. ఇక ప్రశ్నలు సాగలేదు. అధికారిగారు క్లాసులోంచి వెళ్లిపోతూ నన్ను వెంటరమ్మన్నారు. హెడ్‌మాస్టరుగారు వెంటే వునారు.

" ఆ అబ్బాయి చెప్పింది కరక్టేనా" అని అధికారిగారు నన్నడిగారు.

"ఔను" అని యణాదేశసంధిని వివరించి చెప్పినాను. పడుచువాన్ని, ఆ దెబ్బ సహించలేక పోయినాను. "తేలు మంత్రం రానివాడు పాము పుట్ట లో వేలు పెట్టినట్లు మీకే తెలుగు రాదు, వ్యాకరణం ప్రశ్నలెందుకడిగినా రు?" అన్నాను.

"ఈ టీచర్ ఆఫీసర్‌తో ఎంత తలబిరుసుగా మాట్లాడుతున్నాడో విన్నా రా హెడ్‌మాస్టర్ గారూ! మనవాన్ని పంపిస్తాను వెంటనే ఇతన్ని రిలీవ్ చె యండి" అంటూ వెళ్లిపోయినారు జిల్లా విద్యాశాఖాధికారిగారు. నా తబా దిలా అయింది. నేనింకా కొన్ని దెబ్బలు తిన్నాను. గాయాలు మానలేదు. యాదికి వస్తూనే వుంటయి. వీరరాఘవాచార్యుల ప్రసక్తి వదిలిపెట్టి నా గాయాలను కదుపుకున్నాను. మళ్లీ అసలు విషయానికి వస్తాను. ఆచార్యు లవారి ఆదేశాన్ని పాటించలేదు. రెండవ ఆదేశం వచ్చింది. దాన్నీ పాటిం చలేదు. సెలవుల్లో దగ్గరి మిత్రులంతా పత్తాలాడుకుంటుంటే ఇంట్లో కూర్చుండి పాఠాలు రాయాలని ఎలా అనిపిస్తుంది ? ఇంతలో D.P.I లె టర్ వచ్చింది. "ఫలానా తేదీన టెక్స్ట్ బుక్ కమిటీ మీటింగుకు రావాలె" అని. గబగబా రెండు పాఠాలు రాసుకున్నాను. ఆచార్యుల వారి ఆదేశ ప

**ముగ్గురు పిల్లలు సరిగా చెప్పలేదు. Next, Next, అంటూ నాలుగవ అబ్బాయినడిగితే అతడు సరిగానే చెప్పినాడు. Next అన్నారు అధికారిగారు, "ఏమి సార్! నేను సరిగా చెప్పలేదా?" అని ఎదురు ప్రశ్న వేసినాడా అబ్బాయి. అధికారిగారు బిత్తరపోయినారు. "నువ్వు చెప్పింది కరక్టే, కూర్చో" అన్నాను నేను. ఇక ప్రశ్నలు సాగలేదు. అధికారిగారు క్లాసులోంచి వెళ్లిపోతూ నన్ను వెంటరమ్మన్నారు.**

త్రం ఇంకా కఠినంగా వచ్చింది. " నేను రెండు జాబులు రాసినా మీరు ఖాతరు చేయలేదు, మీటింగు తేదీ గూడా వచ్చింది. మీటింగులో మిమ్మల్ని రచయితగా తొలగించవలసిందిగా D.P.I గారికి చెప్తాను" అని.

రేపు మీటింగు అనగా నేను హైదరాబాద్ వెళ్లినాను, అప్పట్లో నాంపె ల్లి రైల్వే స్టేషన్‌కు ఎదురుగా వున్న చిన్న లాడ్జీలలో దిగేవాన్ని, (నేను దిగిన లాడ్జీ పేరు నయాదియా లాడ్జీ) రాయల్ హోటల్ పక్కన వుంటుంది. దా ని పేరు తరువాత సూపర్ హోటలయింది. ఇప్పుడేదో కొత్త పేరు కనిపి స్తున్నది. దాని ఎదుట మూల మీద దుర్గావిలాస్ అనే పెద్ద హోటలుండే ది. (అదిప్పుడు కనిపించటం లేదు) మర్నాడు తొమ్మిది గంటలకు టిఫిన్ చేయటానికి దుర్గా విలాస్‌కు వెళ్లినాను. నా టిఫిన్ పూర్తయినా తరువాత లేవబోతుండగా అప్పుడే ట్రెయిన్ దిగి వచ్చిన ఒక పెద్ద మనిషి టిఫిన్‌కు ఆర్డరిచ్చి కూర్చున్నాడు. ఇంత రద్దీ వుండేది కాదప్పుడు నగరంలో. ఆ వ చ్చిన పెద్దమనిషి పొందూరు ధోతి కట్టి, ఖద్దరు తొడిగి, పండితుల మాదిరి శాలువా కప్పుకొనివున్నాడు.

నా సిక్స్‌త్‌సెన్స్ ఎందుకో అతడే కొండూరు వీరరాఘవాచార్యులని సూచిస్తున్నది. దగ్గర కూర్చుండి "అయ్యా! తమరెక్కడినుండి వస్తున్నారు?" అని అడిగాను. "తెనాలి నుండి" అని ముక్తసరిగా జవాబిచ్చినారు. "తమ నామధేయం?" అన్నాను. మీకెందుకు అన్నట్లు నావైపు చూసి "నన్ను కొం డూరు వీరరాఘవాచార్యులని అంటారు" అన్నారు. "నేను ఆదిలాబాద్ నుంచి వచ్చిన సదాశివను" అని పరిచయం చేసుకున్నాను. వారు కోపం గా "ఏమయ్యా! ఎన్ని జాబులు రాసినా జవాబియ్యవు, పాఠాలు పంపవు. నీ గురించి మీటింగులో ఏం మాట్లాడాలి?" అని ఝాడింపు మొదలుపెట్టి నారు.

**- ఎస్. సదాశివ**

**(డిస్కవర్ తెలంగాణ సౌజన్యంతో)**

## యూట్యూబ్‌లో 'చర్చ' వీడియోలు

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న 'చర్చ' కార్యక్రమాల వీడియోలను యూట్యూబ్‌లో అప్ లోడ్ చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. ఇప్పటికే కొన్ని వీడియోలను అప్ లోడ్ చేశాం. మరి కొన్నింటిని త్వరలోనే అప్‌లోడ్ చేస్తాం. దక్కన్ టీవీలో ప్రసారమవుతున్న 'చర్చ' కార్యక్రమాలను కూడా యూట్యూబ్ దక్కన్ టీవీ చానల్‌లో చూడవచ్చు.

అంతా తెలిసినవాడూలేడు, ఏమీ తెలియనివాడూలేడు.

# సామాజిక న్యాయం నా కాన్సెప్ట్



తెలంగాణ రాష్ట్రంగా ఏర్పడ్డాక ట్రెమండస్ ఛేంజెస్ ఉంటయి. ఒకటి ఆర్థిక పునర్నిర్మాణంలో బలహీన వర్గాల పాత్ర పెద్దగా ఉంటుంది. ముఖ్యంగా వ్యవసాయ రంగం, గ్రామీణ ప్రాంతం. దానికి అనుబంధంగా విద్య, వైద్యరంగాల్లో ఉన్నటు వంటి సంస్కరణలు జేస్తె ఆటోమేటిక్‌గా ఈ కార్పొరేట్ కల్చర్‌పోతుంది. బోవాలె గద! కార్పొరేట్ కల్చర్ బోతె ఆటోమేటిక్‌గా ఈ వర్గాలకు ఆ ఎలిజిబిలిటి వస్తది. కార్పొరేట్ కల్చర్ ఉన్నంత కాలం వాల్లు పైకి రాలేరు. ఫస్ట్ ఎజెండా... నాలాంటి వాల్లది... కార్పొరేట్ కల్చర్ ఖతం గావాలె. ఏది ఏమైనా తెలంగాణ సెంట్రిక్‌గా డెవలప్‌మెంట్ ఉంటది. తెలంగాణ డెవలప్‌మెంట్ గావాలె. డెవలప్‌మెంట్ సమాజానికి అందాలె. సామాజిక న్యాయం. నా కాన్సెప్ట్ అదే...

మలిదశ ఉద్యమానికి ముగ్గు వోసిన సార్‌ను యాది చేసుకుందాం! నాలుగున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షకు ప్రతీక, తెలంగాణ మట్టి గడ్డ తీర్చిదిద్దిన మహామనిషి, సైద్ధాంతిక పునాదిని ఏర్పర్చిన దార్శనికుడు ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్. జీవితామంతా ఒకే ఎజెండాతో జీవించిండు. తెలంగాణ ప్రాంత ప్రజల జీవితాల్ని విధ్వంసమొనరిస్తున్న ఆంధ్ర వలసవాదానికి వ్యతిరేకంగా ఈ ప్రాంత ప్రజల పక్షాన ఆయన వకాల్తు తీసుకుండు. ఎవరెంత రెచ్చగొట్టినా, మానసిక దాడికి దిగినా సంయమనం కోల్పోకుండా తన వాదనను ఏ మాత్రం తొణకకుండా, బెనకకుండా సూటిగా వినిపించిండు మేధావి జయశంకర్ సార్.

ఏడున్నర దశాబ్దాల తన జీవితానుభవం, ఆరు దశాబ్దాల ఉద్యమ చైతన్యం నేర్పిన పాఠాలతో ఎలాంటి సమస్య వచ్చినా తేలికగా పరిష్కరించే సత్తాగల మనిషిగా, అలిపెరుగని పోరాటానికి ఆయన ఒక చిరునామా, తెలంగాణ వాదలకు ఆయన జీవితమే ఒక స్ఫూర్తి.

మొహంపై ఎప్పటికీ చెరగని చిరునవ్వుతో తెలంగాణ ఎందుకు కావాలి? అన్న దానికి సరళమైన, వ్యావహారిక యాస భాషలో స్పష్టంగా పూస గుచ్చినట్లు కొన్ని వేలాది సభలు, సమావేశాలలో లక్షలాది మందికి వినిపించిండు. నిజానికి ఆయన మన కళ్లముందు భౌతికంగా లేకపోయినా ఎన్నటి ముచ్చట్లు ఎరుక పరిచిన అంశాలన్నీ మెదలుతూనే వున్నయ్. జయశంకర్ సార్ స్వయంగా పరిశోధన చేసిన వ్యక్తి. ఆ విషయాల్ని తెలంగాణకు అన్వయిస్తూ అభివృద్ధి పథాన్ని నిర్దేశించిన నిత్య విద్యార్థి. విశ్లేషణ, విషయంపై లోతైన అవగాహన ఆయాన్ని ప్రత్యేకమైన వ్యక్తిగా మలిచింది. తాను చేసిన రచనలు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉద్యమానికి ఊపిరిపోశాయి. 1952లో అయ్యదేవర కాళేశ్వరరావు ఆంధ్రా-తెలంగాణ విలీన

**మొహంపై ఎప్పటికీ చెరగని చిరునవ్వుతో తెలంగాణ ఎందుకు కావాలి? అన్న దానికి సరళమైన, వ్యావహారిక యాస భాషలో స్పష్టంగా పూస గుచ్చినట్లు కొన్ని వేలాది సభలు, సమావేశాలలో లక్షాలది మందికి వినిపించిండు. నిజానికి ఆయన మన కళ్లముందు భౌతికంగా లేకపోయినా ఎన్నటి ముచ్చట్లు ఎరుక పరిచిన అంశాలన్నీ మెదలుతూనే వున్నయ్. జయశంకర్ సార్ స్వయంగా పరిశోధన చేసిన వ్యక్తి. ఆ విషయాల్ని తెలంగాణకు అన్వయిస్తూ అభివృద్ధి పథాన్ని నిర్దేశించిన నిత్య విద్యార్థి.**

ప్రతిపాదన తెచ్చినప్పుడు దాన్ని తీవ్రంగా వ్యతిరేకించిండు. దాంతో కాళేశ్వరరావు 'మీరు యువకులు. ఆవేశం తప్ప ఆలోచన వుండదు. తెలంగాణ ప్రాంతం ఒక రాష్ట్రంగా విడిగా మనజాలదు. ఆంధ్రతో కలిస్తేనే తెలంగాణ ప్రయోజనాలు నెరవేరుతాయి' అని అన్నడట. దానికి 'మేము అడుక్కు తినైనా బతుకుతం కని ఆంధ్రోళ్ళతో సోపతి కలువం' అన్నడు.

1969లో ఉద్యమ సందర్భంలో ఆనాటి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మానందరెడ్డి.. నేను తలచుకుంటే నిన్ను ఇప్పుడే ఉద్యోగం నుండి తీసేయ గలను అని మన సార్‌ను బెదిరించిండు. జయశంకర్ సార్ ఏ మాత్రం జంకకుండా మీ బల్లమీద పేపరుంది, మీ జేబులో పెన్నుంది. వెంటనే ఆ పని చేయండి అని సవాల్ విసిరిండు. సార్ సాహసం చూసి బ్రహ్మానందరెడ్డి నోరెల్ల వెట్టిండు. పట్టరాని కోపం ఉంది గనుకనే అది ధర్మాగ్రహం గనుకనే ఆంధ్ర వలసవాదుల పాపాలను చిత్రగుప్తునోలే ఒక్కటి కూడా విడవకుండా చెప్పిండు. ఎంతో ననెరు గల్ల మనిషి గనుకనే బతుకంత తెలంగాణ దుక్కాన్ని, గోసను గుండె నిండా నింపుకుండు. గాయపడ్డ కవి గుండెలలో రాయబడని కావ్యాలెన్నో అని రాసుకున్న మహాకవి దాశరథిని వలసవాదం ఎట్లా గాయపర్చిందో, దాశరథి స్వయంగా రాసుకోలేక పోయిన కావ్యమేందో పెద్ద సార్ విప్పి సెప్పిండు.

ఆయనది మేఘ గంభీర స్వరం. సప్రామాణమైన చర్చ, ఖచ్చితమైన తర్కాలే తప్ప సభారంజకత్వం కోసం మాట్లాడే ఉపన్యాసం కాదు. భావన ఎంత స్పష్టంగా ఉంటదో వ్యక్తీకరణ కూడా అంతే స్పష్టంగా ఉంటది. ఉర్దూ మీడియంలో చదువుకున్న వాడు కాబట్టి ఉర్దూని ఒక మతానికి సంబంధించిన భాషగా ఎవరైనా అంటే సహించేవాడు కాదు. అది తెలంగాణ ప్రజల భాష అని చెప్పేవాడు. నిజానికి ఉర్దూలో ఆలోచించి ఆంగ్లంలో అర్థం చేసుకుని, తెలుగు భాషలో మాట్లాడేవాడు. ఒక మతానికి భాష ఉండవచ్చు కానీ ఒక భాషకు మతం ఉండదు అనేది అతని అభిమతం.

ఇతన్ని చాలామంది మితభాషి అనుకుంటరు. కానీ, అతన కిష్టమైన

అంగట్లో అన్ని ఉన్నవి, అల్లుని నోట్లో శని ఉన్నది.

# జయశంకరా / అమరుడవే

ఆరు దశాబ్దాల పోరుకిరణం
అస్తమించింది
తెలంగాణ మాటల మంజీరనాదం
మూగబాయింది
తెలంగాణ వట వృక్షం నుండి
ఓ మహా వుడా నేలకొరిగింది
రెండు తరాల పోరు వారధి
కూలిపోయింది
తెలంగాణ వెలుగుకై
పొడిచిన వేగుచుక్క రాలిపోయింది
జన్మంతా జనం కోసం
పరితపించిన శ్వాస ఆగిపోయింది
తెలంగాణకై
మొదట బిగిసిన పిడికిలి
మొదట గర్జించిన స్వరం
మొదట నడిసి నడిపించిన పాదం
పయనం నేడు నిలిచిపాయింది
అతడో నడిచే గ్రంథాలయం
అతడో చారిత్రక సాక్ష్యం
అతడో ఉద్యమాల ఖిల్లా
అతడో అక్షరాల గెరిల్లా
తెలంగాణే అతని ఆర్తి
చరిత్రలో సుస్థిరం అతని కీర్తి
నాటి నాన్ ముల్కి నుండి
నేటి తెలంగాణ ప్రకటన దాక
నిరంతర తెలంగాణ శ్రామికుడు
నిత్య పోరాట కర్షకుడు
తెలంగాణ దిశా నిర్దేశకుడు
తెలంగాణ -ఉద్యమ భీష్ముడు
కొత్తపల్లి జయ శంకరుడు
తెలంగాణకై పరితపించిన
ఆ యోధుడి పరమపదం
అశేష జనవాహిని
అశ్రునయనాల మధ్య
ఆ అతిరథ మహారథుడి
అంతిమ యాత్ర ముగిసింది
ఐన ఓ జయ శంకరుడ
నాలుగున్నర కోట్ల
తెలంగాణ ప్రజల
హృదయాలలో
నివు అమరుడివే
తెలంగాణ ప్రజల
స్వప్న సాధనలో
నివు చిరంజీవివే
తెలంగాణ కై జరిగే పోరులో
నువ్వు ఎలిగేటి దివ్వవే
తెలంగాణలో పొడిసేటి పొద్దులో
నీ రూపమే కనిపిస్తుంది
తెలంగాణ కై నడిచే దారులల్లో
నీ మాటలే వినిపిస్తాయి
టాంక్ బండ్ మీద మాత్రమే కాదు
తెలంగాణలో ప్రతి గుండె మీదా
నిన్నే నిలుపుకుంటం
తెలంగాణ సాధన కై
నివు చూపిన దారుల్లో
మేము నడిసినంత కాలం
చరిత్రలో తెలనగానం
నిలిచినంత కాలం
తెలంగాణ ప్రజలలో
నివు అజేయుడివే
నీ పోరాట స్ఫూర్తి
అజరామరమే
నేల నిలిచినా
నీ కీర్తి మీద ఆనా
నింగికేగిసిన నీ మీద ఆనా
నింగి నేలను ఏకం చేసైన
నీవు కోరిన తెలంగాణ సాధిస్తం
నీ స్వప్నం నెరవేరుస్తం
నీకు నిజమైన నివాళి అర్పిస్తాం
జై తెలంగాణ జయశంకర్ అమర్‌హై

**(కొత్తపల్లి జయశంకర్ గారికి అశ్రు నివాళితో)**

**- సతీష్ కుమార్ బొట్ల**
బొట్లవనపర్తి, కరీంనగర్

వాళ్లతోటి గంటలకొద్దీ మట్లాడుతడు. అందులో గొప్ప హాస్య చతురత కూడా ఉంటది. ఒక సారి సార్ సభలో ఉపన్యాసం ఇస్తుతుంటే ఒకతను లేచి, ప్రసంగానికి అడ్డు తగిలి తెలంగాణ వస్తే ఏమొస్తది సార్? మళ్ళా గీ దొంగలే మనల్ని పరిపాలించేది అని అన్నడు. దానికి సమాధానంగా సార్ చిరునవ్వులతో అవును, ఈ దొంగలె పరిపాలిస్తరు. కాని దొంగలు తినంగ మిగిలింది ఇప్పుడు రాజమండ్రికి పోతున్నది. తెలంగాణ వస్తే ఇక్కడనే ఉంటది అని అనంగనే సభలో ఉన్న వాల్లంతా ఒక్కసారిగా నవ్విండ్రు. ఎక్స్‌ట్రీం లెఫ్ట్ కన్నా, ఎక్స్‌ట్రీం రైట్ కన్నా దేశానికి అత్యంత ప్రమాదకరం విద్యావంతులు ప్రజా ఉద్యమాలతో మమేకం కాలేకపోవడం అని సార్ పదే పదే చెప్పేది. ప్రజలకు తమ కష్టాలకు సంబంధించిన అనుభవం ఉంటది. కానీ, ఆ కష్టాల వెనుక ఉన్న వ్యవస్థాగత మూలాలకు సంబంధించిన ఎరుక ఉండదు. ఆ ఎరుకను కలిగించడం విద్యావంతులు చేయవలసిన పని అన్నది సార్ బోధించిన మౌలిక సూత్రం.

జయశంకర్ సార్, కేసీఆర్‌లది విడదీయలేని ఆదరాభిమాన బంధం. ఒక సందర్భంలో మిమ్మల్ని అందరూ తెలంగాణ పితామహుడు అని అంటున్నరని కేసీఆర్ చెప్పగ సార్ నవ్వుకుంటూ నేను పితామహుడిని కావలెనంటే ముందు పితను కావాలె, అంతకంటే ముందు పతిని కావాలె అని చమత్కారంగ అన్నడు. కేసీఆర్ దీక్షా సమయంలో జయశంకర్ సార్ కొండంత అండగా నిలిచిండు. తాను చదివింది అర్థశాస్త్రం అయినప్పటికీ తెలుగు సాహిత్యంపై పూర్తి అవగాహన ఉంది. ఎన్నో సాహిత్య సంఘటనలను, కవిత్వాన్ని, పద్యాలను, కవులను అలవోకగా ఉటంకిస్తూ విషయాలు వివరించేవాడు. తౌరాక్యాంధ్రం పేరిట తెలంగాణలోని తెలుగును జంధ్యాల పాపయ్య శాస్త్రి లాంటి కవి పండితులు అవమానిస్తే వారితో వాదనకు దిగి ఓడించాడు జయ శంకర్ సార్. తెలంగాణ కోసం తన జీవితాన్ని అంకితం చేసిన త్యాగశీలి. ఆయన జీవితాన్ని పాఠ్యపుస్తకాలల్లోకి తీసుకు రావల్సిన అవసరముంది.

అంతేగాకుండా, జయశంకర్ సార్ రాసిన ప్రతి అక్షరం అచ్చుకావాలి. చేసిన ప్రసంగ పాఠాలు, ఇచ్చిన ఇంటర్వ్యూలు సమగ్రంగా మరింతగా ప్రజలకు చేరువ కావాల్సిన అవసరం ఎంతో వుంది.

**- కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి**
**(నల్లగొండ)**
**మొబైల్: 9441561655**

అంగట్లో అరువు, తలమీద బరువు

# తీజ్ - మన బంజారాల బతుకమ్మ



గిరిజనులలో బంజార తెగ ఒకటి. తొలకరి జల్లులలో కనిపించే ఎ ర్రని 'ఆరుద్ర' పురుగును 'తీజ్' అంటారు. ఈ పండుగను జులై మాసం చివరిలో లేదా ఆగస్టు ప్రారంభంలో జరుపుకుంటారు. ఈ ఉత్సవంలో ప్ర ధానంగా పాల్గొనేవారు కన్నె పిల్లలు (కువార్ చ్వారి). ఈ మాసంలో బం జార యువతులు ఆది దంపతులైన పార్వతీ పరమేశ్వరులను పూజిస్తారు. తమకు శివుడిలాంటి మంచి భర్త రావాలని కోరుకుంటారు. అంతే కాదు, ఇందులో వివాహిత స్త్రీలూ పాల్గొంటారు. తమ కుటుంబ సభ్యులు సుఖం గా ఉండాలని 'తీజ్'ను తొమ్మిది రోజుల ఉత్సవంగా జరుపుతారు.

'తీజ్' ఉత్సవాలు జరుపుకోవడానికి ముందు గిరిజన తండా (సమూ హం)లోని పెళ్లి కాని యువతులు (కువార్ ఛార్వి) ఒక దగ్గర సమావేశ మవుతారు. పండుగ జరుపుకోవడానికి కావలసిన నిధులు, సామగ్రి వం టి విషయాలను చర్చించుకుంటారు. అక్కడి నుండి వారంతా పాటలు పా డుతూ, నృత్యాలు చేస్తూ తండా పెద్ద మనిషి (తాండేరో నాయక్) దగ్గరకి వెళ్లి ఉత్సవం జరుపుకోవడానికి అనుమతి తీసుకుంటారు.

కన్నె పిల్లలైన వీళ్లు వచ్చే ఏడాది పెళ్లిళ్లు చేసుకుని అత్తవారింటికి వెళ్లి పోతారు. కాబట్టి, చివరిగా ఈ 'తీజ్'ను జరుపుకోనివ్వండని నాయక్‌ను ఒ ప్పిస్తారు. తండా వాసులకు మంచి, చెడులు చెప్పే న్యాయమూర్తిగా తండా పెద్ద ఉండటం వల్ల ఏ కార్యమైనా అతని ఇంటి నుండి ప్రారంభిస్తే మంచి జరుగుతుందనే నమ్మకంతో అక్కడి నుండి ప్రారంభిస్తారు. ఈ సందర్భం గా వారు ఈ పాట పాడుకుంటారు.

"మారో బాపూ బజరజ్ హుంసియా కనాయియో,
ఓరి బేటీపూస తీజ్ బొరాదూ కేరోయే,
కువారీ ఛార్వియేర్ ఆసిన్ లీజ్‌రే కనాయియో,
ఒడలారేజా పదియారే కనాయియో
ఘరలేజో ఫాలియారే కనాయియో"

– ఓ తల్లిదండ్రుల్లారా! మీరు మంచివాళ్లు. మాకు 'తీజ్' జరుపు కోమని సెలవిస్తున్నారు. మీ ఇంటి ఆడపడుచులమైన మేము మీ ఆశీస్సు లు కోరుతున్నాం. మేం అలాగే చేస్తాం. మాకు అనుమతివ్వండి.

'బతుకమ్మ'ను ఏ విధంగా పేర్చుతామో అదేలా 'తీజ్'ను చేస్తారు. 'పీ లోణీర్ వేల్' (దేసెరు తీగ)తో బుట్టలు (ఓల్డీ) అల్లిస్తారు. ఇవి చిన్న పరి మాణంలో ఉంటాయి. ఆ తండాలో ఎన్ని గడపలున్నాయో అన్ని బుట్టలు ఉండాల్సిందే. వాటిని 'తీజ్' ఉత్సవానికి ముందు రోజు నీటిలో నానబెట్టి ఎండబెడతారు. తర్వాత అడవికి డప్పు, మేళతాళాలతో పాటలు పాడు కుంటూ వెళ్లి అప్పుడే తయారైన చీమల పుట్ట నుండి ఎర్రమట్టి (రాతడ్ ధూడ్)ని నాయకుడి ఇంటికి తీసుకొస్తారు. ఆ మట్టితోపాటు పేడ (గో బర్)ని బుట్టలలో నింపుతారు. అందులో మొదట నాయకుడు గోధుమ వి త్తనాలు చల్లుతాడు. తర్వాత కన్నె పిల్లలు చల్లుతారు.

మంచె (ధాక్లో)ను ఏర్పాటు చేస్తారు. అందులో ఈ బుట్టలను వరుస క్రమంలో పెడతారు. మంచెను అందంగా అలంకరించి వివిధ వర్ణాలతో కూడిన వస్త్రాన్నిపై భాగంలో కడతారు.

అంగట్లో అష్టభాగ్యం, అల్లుడి నోట్ల శనేశ్వరం

# తెలుగు జాతీయాలు

1. కక్కుర్తి వెధవ
2. కచ్చా పచ్చాగ
3. కచ్చా గోలీలాట
4. కట్టు తప్పు
5. కట్టుబానిస
6. కట్టెకట్టోలె కావటం
7. కెట్టె, కొట్టె, తెట్టె
8. కట్టె విరుపు మాటలు
9. కట్టు బట్టలతో వచ్చాడు
10. కట్ట కట్టుకొని వచ్చారేందిరా
11. కట్టకు పుట్టచేదు
12. కటిక దారిద్ర్యం అనుభవిస్తున్నారు.
13. కట్టు తప్పాడు
14. కడతేర్చాడు
15. కడిగిన ముత్యంలా ఉన్నాడు.
16. కడిగేశారు.
17. కడుపుల ఉబ్బరంగా వుందా?
18. కడుపు మంట
19. కడుపులో కాళ్లు పెట్టుకొని పడుకున్నాడు
20. కడుపులో చల్ల కదలకుండా వున్నాడు
21. కడుపులో ఎలకలు పరిగెడుతున్నాయి.
22. కడుపులో రైళ్లు పరిగెడుతున్నాయి.
23. కడుపు నిండిన బేరం
24. కడవల కొద్దీ
25. కడుపు కక్కుర్తి
26. కడుపుబ్బు
27. కడుపు చల్లగా
28. కడుపు కుటకుట
29. కడుపున పడటం
30. కడుపే కైలాసం
31. కడుపులో కాలటం
32. కడుపులో చేయిపెట్టి కెలికినట్టుంది
33. కత్తినూరుతున్నాడు
34. కతపత్రము
30. కత్తులబోను
31. కత్తిమీద సాము
32. కత్తివేటు
33. కత్తుల వంతెన

'తీజ్'లో కన్నె పిల్లలు శుచి, శుభ్రతను పాటిస్తూ తొమ్మిది రోజులు ఉపవాసాలతో గడుపుతారు. మొదటిరోజు అంటే విత్తనాలు మొలకెత్తే నాటి నుండి తొమ్మిదో రోజు ఏపుగా నారు పెరిగే వరకూ కన్నె పిల్లలు తండాకి దూరంగా ఉన్న బావి నుండి నీళ్ళు తెచ్చి పాట పాడుతూ బుట్టలలో పోస్తారు.

ఎనిమిదో రోజు చెరువు మట్టితో అమ్మాయి, అబ్బాయి బొమ్మలను తయారు చేస్తారు. వాటిని అలంకరించి పెళ్లి జరిపిస్తారు. తర్వాత ఆ బొమ్మలను ఊరేగింపుగా చెరువులో నిమజ్జనం చేస్తారు. దీనినే 'ఢాన్వీ, ఢ్వారారో' పండుగ అని పిలుస్తారు.

తొమ్మిదో రోజు (ఆఖరి నాడు) సాయంత్రం 'బోరడి ఝుష్కేరో' రేగు ముళ్ళని గుచ్చడం అనే ఆటను ఆడతారు. దీంట్లో నానబెట్టిన శనగల్ని రేగు ముళ్ల చెట్లలో మరదలు, అన్నలు దాచిపెట్టేస్తారు. వాటిని వదినలు, మరదళ్లు చెల్లెళ్లు వెలికితీయాలి. కానీ, మరుదులు, అన్నలు దప్పులు కొట్టుకుంటూ చెట్ల దగ్గరకు రానివ్వకుండా ఏడ్పిస్తారు. చివరికి ఆ శనగల్ని తీసుకొచ్చి అందరికీ పంచి పెడతారు. వినోదభరితంగా ఈ ఆట సాగుతుంది.

చివరి ఘట్టం 'తీజ్ వెరాయేరో' (నిమజ్జనం). కరుణ రస సన్నివేశం ఇది. మా యమ్మ మాకు దూరమైపోతుందని, 'మళ్లీ ఎప్పుడొస్తావో' అని కన్నెపిల్లలు గుక్కపెట్టి ఏడుస్తారు. వారని తండేరో నాయక్ మిగతా వారు వారిస్తారు.

కన్నెపిల్లలు 'తీజ్' నారును అత్యంత భక్తితో తెంపి మొదట తండోరో నాయక్ తలపాగకు కడతారు. ఒక్కొక్క ఇంటి బుట్ట (ఓల్డి)ను ఆ ఇంటి కన్నెపిల్ల ఎత్తుకుని నిమజ్జనానికి బయలుదేరుతారు. దప్పుచప్పుళ్ళతో పాటలు పాడుతూ చెరువుకు చేరుకుంటారు. అక్కడికి చేరగానే అన్నా లేక తమ్ముడు చెల్లెళ్ల పాదాలు కడిగి, దండాలు పెట్టి, ఆ బుట్టలను నిమజ్జనం చేస్తారు. 'తీజ్' ఉత్సవాన్ని స్మరిస్తూ పాటలు పాడుకుంటూ ఎవరింటికి వారు వెళ్లిపోతారు. ఇంతటితో 'తీజ్' ఉత్సవం ముగుస్తుంది.

**– మహేందర్ బొడ్డు** (బ్లాగ్ నుంచి)



అంగట్లో ఎక్కువైతే ముంగిట్లోకి వస్తుంది.

# భారతదేశంలో పాట రికార్డింగ్ పుట్టుక ఇలా..




**సమీక్షకుడు కస్తూరి మురళీకృష్ణ, ఘంటసాల సంగీత సభ ప్రెసిడెంట్ కె.వి.రావు, మధు మ్యూజిక్ అకాడమీ చైర్మన్ ఎం.ఎల్.కాంతారావు, గాయకుడు ఇంజినీర్ కృష్ణకుమార్**

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో హిమాయత్‌నగర్‌లోని 'చంద్రం' భవనంలో వారం వారం నిర్వహించే 'చర్చ' కార్యక్రమంలో భాగంగా జూన్ 13న 'వివిధ గాయకుల స్వరాలు–దక్కన్ సంస్కృతి' అనే అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది. చర్చా కార్యక్రమానికి మధు మ్యూజిక్ అకాడమీ చైర్మన్ ఎం.ఎల్.కాంతారావు, ఘంటసాల సంగీత సభ ప్రెసిడెంట్ కె.వి.రావు, రచయిత, సమీక్షకుడు కస్తూరి మురళీకృష్ణ వక్తలుగా హాజరయ్యారు. సమావేశానికి ఎం.ఎల్. కాంతారావు అధ్యక్షత వహించారు. ఇదే సందర్భంగా రిటైర్డ్ డిప్యూటీ చీఫ్ ఇంజినీర్, మ్యాన్ ఆఫ్ పాలి వాయిస్ అవార్డు గ్రహీత, గాయకుడు కృష్ణకు మార్ గాత్ర కచేరి, ముఖాముఖి కార్యక్రమం కూడా జరిగింది.

**కలకత్తాలో తొలిసారిగా పాట రికార్డింగ్...**

ఘంటసాల సంగీత సభ ప్రెసిడెంట్ కె.వి.రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఇలాంటి ఆత్మీయ వాతావరణం తాను మరెక్కడా చూడలేదన్నారు. ఈ సందర్భంగా ఆయన 18వ శతాబ్ది నుంచి నేటి దాకా సంగీత ప్రపంచంలో చోటు చేసుకున్న పరిణామక్రమాన్ని వివరించారు. శబ్దాన్ని రికార్డు చేయడం మానవ మేధస్సు పరిణామ క్రమంలో ఓ అద్భుత ఘటనగా పేర్కొన్నారు. "మొట్టమొదటగా ప్రఖ్యాత శాస్త్రవేత్త థామస్ అల్వా ఎడిసన్ అమెరికాలో శబ్దాన్ని రికార్డు చేశారు. 1877లో ఇది జరిగింది. అంతకు ముందు వాయిస్ రికార్డింగ్ లేదు. సిలిండర్ రికార్డింగ్ విధానం అది. గొట్టం లాంటి దానిపై అల్యూమినియం ఫాయిల్ ఉంటుంది. మనం మాట్లాడుతుంటే, పాడుతుంటే దానిపై డైమండ్ ముల్లు గీతలు గీస్తూ వెళ్తుంటుంది. రికార్డింగ్ అయిపోయిన తరువాత తిరిగి వినే వీలుండింది. దీన్ని ఫోనోగ్రాఫ్‌గా వ్యవహరించారు. ఆయనే ప్రాథమికస్థాయి సినిమా ప్రొజెక్టర్‌ను కూడా కనిపెట్టారు. ఈ రెండింటినీ అనుసంధానం చేసి గత జ్ఞాపకాలను చూస్తూ, వింటూ వాటిని గుర్తు చేసుకోవచ్చునని కూడా ఆయన అప్పట్లోనే అన్నారు. కాకపోతే ఆయనకు ఈ అంశంలో అంతగా ఆసక్తి లేకపోవడంతో తదుపరి పరిశోధనలు చేయలేదు."

"అమెరికాలోనే ఇమెలి బెర్లినర్ అనే వ్యక్తి 1892లో ఫోనోగ్రాఫ్‌ను మరింత వృద్ధి చేసి గ్రామ్ ఫోన్ ఉపకరణాన్ని రూపొందించారు. ఇది గొట్టంగా గాకుండా ఫ్లాట్‌గా ఉండేది. ఫోనోగ్రాఫ్ కన్నా గ్రామ్‌ఫోన్ రికార్డుల తయారీ, వినియోగం తేలికగా ఉండేది. బెర్లినర్ అమెరికాతో పలు దేశాల్లో గ్రామ్‌ఫోన్‌కు పేటెంట్ కూడా తీసుకున్నారు. సహాయకుడు చేసిన మోసం కారణంగా బెర్లినర్ అమెరికాలో గ్రామ్‌ఫోన్‌లు విక్రయించలేకపోయారు. ఆయన తన కంపెనీని 1900 సంవత్సరంలో లండన్‌కు మార్చారు. ఆయన తన రెండో కంపెనీని భారతదేశంలో కలకత్తాలో పెట్టడం విశేషం. అప్పట్లో రికార్డులు తయారు చేయాలంటే... మైనంపై పెద్ద గొట్టం ఉండేది. ఒకవైపు వెడల్పుగా ఉంటూ రానురాను సన్నగా ఉండేది. ఆ గొట్టం వద్ద పెద్దగా పాడాలి. దాని చివర ఒక ముల్లు తిరు గుతూ ఉండేది. గాడి చేస్తూ మధ్యభాగంలోకి వెళ్తుంది. దాన్ని జర్మనీ పంపించే వారు. అక్కడి నుంచి తిరిగి ఆయా ప్రాంతాలకు అవి వెళ్ళేవి. భారతదేశంలో అనేక భాషలు ఉన్నాయి... ఇక్కడే కంపెనీ స్థాపిస్తే విక్రయాలు బాగా ఉంటాయని వాట్ అనే బెంగాలీ బెర్లినర్‌కు సలహా ఇచ్చారు. ఆ మేరకు 1902

అంగట్లో బెల్లం గుళ్ళోలింగానికి నైవేద్యం

లో కలకత్తాలో కంపెనీ ఏర్పడింది. అక్టోబర్‌లో అక్కడ ఒక హోటల్‌లో మొదటి పాట రికార్డు చేశారు. గౌహర్ జాన్ అనే అర్మేనియా దేశస్తురాలు ఈ తొలి పాట పాడారు. వారి కుటుంబం భారతదేశంలో స్థిరపడింది. తండ్రి అమెరికన్. తల్లి ఆర్మేనియన్. వారు యూదులు. ఆ తరువాత ఆమె ఇస్లాం మతంలోకి మారి గౌహర్ జాన్ అని పేరు మార్చుకుంది. ఆమెనే భారతదేశంలో మొదటి గాయకురాలు. అప్పట్లో ఆమె 300 పాటలు పాడి సెలెబ్రెటీగా మారారు. గ్రామ్‌ఫోన్ కంపెనీవారు ఎంతో డబ్బు సంపాదించారు."

"1930లలో హైదరాబాద్‌లో తమ బ్రాంచీ దక్కన్ రికార్డింగ్ కంపెనీ ఏర్పాటు చేశారు. నిజాం కుటుంబ కార్యక్రమాలను కూడా వారు రికార్డు చేసేవారు. నాటకాలు కూడా రికార్డు చేసే వారు. అప్పట్లో మాస్టర్‌కాపీని జర్మనీకి పంపించాల్సి వచ్చేది. అలా పంపించేటప్పుడు అవి ఒక్కోసారి పాడయ్యేవి. దాంతో మొత్తం ప్రక్రియ మొదటికొచ్చేది. ఈ ఇబ్బందులను అధిగమించేందుకు కలకత్తాలోనే మొత్తం ప్రక్రియలు చేపట్టేలా కంపెనీ పెట్టారు. 1918లో ఇది ఆరంభమైంది. ఆ తరువాత 1928లో రెండో కార్యాలయం మొదలైంది. అప్పటికి సినిమాలు రాలేదు. ఆధ్యాత్మిక కార్యక్రమాలు, భక్తిపాటలు, రంగస్థల నాటకాలు లాంటివాటిని రికార్డు చేసి విక్రయించే వారు. గ్రామ్‌ఫోన్‌ను కనిపెట్టడం గనుక 40 ఏళ్ళు ఆలస్యమైతే ఎంతోమంది మధుర గాయకుల గాత్రాలు మనకు లభించేవి కావు. అందుకే కలకత్తాలో ఈ కంపెనీని పెట్టడం మన అదృష్టంగా భావించవచ్చు. ప్రముఖ గాయకుడు సైగల్ లాంటి వారెందరినో మనం పొందలేకపోయేవారం. రవీంద్రనాథ్ స్వరం కూడా ఈ రికార్డులకెక్కింది."

"ఈ రికార్డులను చాలా కష్టపడి తయారు చేసేవారు. ఒక్కో రికార్డుకు కొన్ని రోజులు పట్టేది. ఇప్పుడు ఈ చరిత్రను, కారకులను తలుచుకునే వారే లేరు. కొన్నేళ్ళ తరువాత షెల్లాక్‌తో రికార్డులను తయారు చేయడం మొదలైంది. షెల్లాక్ అనేది ఒక రకం కీటకాల ద్వారా చెట్ల నుంచి వస్తుంది. అవి ఎక్కువగా బీహార్, బెంగాల్‌లో ఉండేవి. మొదట్లో షెల్లాక్‌ను జర్మనీకి ఎగుమతి చేసి అక్కడ తయారు చేసేవారు. ఆ తరువాత భారత దేశం లోనే తయారు చేయడం మొదలైంది. మొదట్లో లూమినస్ బ్రదర్స్ ఫ్రాన్స్‌లో కొంత ఆధునిక ప్రొజెక్టర్‌ను కనుగొన్నారు. అయితే వారికి సినిమాలుగా తీయవచ్చున్న ఆలోచన లేదు. ఫ్రాన్స్‌లో ఎమిలీ పాతె అనే అతను గ్రామ్‌ఫోన్ రికార్డులు తయారు చేసేవాడు. ఆయనకు ఈ ప్రొజెక్టర్ ద్వారా సినిమాలు తీయవచ్చుననే ఆలోచన కలిగింది. గ్రామ్‌ఫోన్ కంపెనీ కార్మికులనే కొన్ని సెకన్ల పాటు చిత్రీకరించాడు. అది మొదటి సినిమా. ఆ రోజుల్లో ప్రొజెక్టర్‌ను చేత్తో తిప్పేవారు. ఇప్పుడు అంతా ఆటోమేటిక్ అయింది."

"ఆ రోజుల్లో పాటలు పాడడం వచ్చిన వారినే ముఖ్యంగా రంగస్థల నటులనే సినిమాల్లోకి తీసుకునే వారు. సమయానికి నటులు దొరకడం కష్టంగా ఉండేది. దాంతో చాలా ఇబ్బందులు ఉండేవి. అప్పట్లో కలకత్తాలో న్యూథియే టర్స్ అనే కంపెనీ ఉండింది. నితిన్ బోస్ దానికి యజమాని. సైగల్ పాడింది కూడా వారి దగ్గరే. నితిన్ బోస్ స్క్రిప్ట్ రైటర్, డైరెక్టర్. ఒక రోజు ఆయన రోడ్డు పై వెళ్తుంటే ఒక చోట ఇంపుగా ఓ పాట వి

**ప్రముఖ నటులంతా కూడా ఈ విధమైన ప్లే బ్యాక్ విధానం ద్వారానే, తమ కెరీర్ మొదట్లో సినిమాల్లో అవకాశాలు పొందగలిగారు. ప్లేబ్యాక్ విధానం లేకుంటే రంగస్థల నటులే సినిమాల్లో కొనసాగేవారు. ఇతరులకు అవకాశమే లభించేది కాదు. దక్షిణ భారతదేశం విషయానికి వస్తే ఏవీఎం సంస్థ 1938లో ఒక మహిళా పాత్రకు మరాఠీగాయని లలితా తెవాల్కర్‌తో పాటపాడించారు. అలా ఇక దేశంలో సినిమా ప్రస్థానం మొదలైంది. దేశీసంగీతం ఎంతో గొప్పదని ఘంటసాల వారు అంటుండేవారు.**

న్పించి ఆగిపోయాడు. ఇంట్లోకి వెళ్ళి పాడుతున్నది ఎవరని అక్కడ ఉన్న వ్యక్తిని అడిగాడు. అందుకా వ్యక్తి అలా పాడుతున్నది తన కుమారుడేనని, స్నానం చేస్తూ బాత్‌రూమ్‌లో పాడుతున్నాడని తెలిపారు. దాంతో నితిన్ ఆ స్వరం చాలా బాగా ఉందని తాను కాసేపు వేచి ఉండి మీ అబ్బాయిని కలుసుకుంటానని చెబుతాడు. ఎంతకీ ఆ యువకుడు బాత్‌రూమ్‌లో నుంచి బయటకు రాడు. అయినా నితిన్ ఓపిగ్గా వేచి ఉండి ఆ యువకుడిని కలుసుకొని తన స్టూడియోకు రావాల్సిందిగా ఆహ్వానించాడు. ఆ యువకుడే ప్రఖ్యాత గాయకుడు పంకజ్ మల్లిక్."

"తరువాతి కాలానికి వస్తే అప్పట్లో న్యూథియేటర్స్‌లో రాయ్‌చంద్ బొరాల్ అని మ్యూజిక్ డైరెక్టర్ ఉండేవాడు. ఆయన సోదరుడి కుమారుడు ప్రఖ్యాత గాయకుడు మన్నాడే. బొరాల్, పంకజ్ మల్లిక్‌ను పిలిచి మన్నాడేతో కలసి ఓ సినిమాకు పాటలు పాడాల్సిందిగా కోరాడు. అలా 1935లో ధూప్ చావోమ్ పేరిట ఒక హిందీ సినిమా తీశారు. బెంగాలీలో కూడా దాన్ని తీశారు. కలకత్తాలో నిర్మించారు. నితిన్ బోస్ పంకజ్ మల్లిక్‌ను నటించాల్సిందిగా కోరితే, తనకు నటన రాదని, పాటలు మాత్రం పాడుతానని అన్నారు. ఆ సమయంలో నితిన్‌కు ప్లేబ్యాక్ సింగింగ్ ఆలోచన వచ్చింది. ధూప్ చావోమ్‌లో ఒక బృంద నృత్యానికి ప్లే బ్యాక్ పాడించారు. దాంతో ఒక కొత్త విధానం వచ్చింది. అందమైన నటులకు పాడడం రాకున్నా ఇబ్బంది లేకుండా పోయింది. ప్రముఖ నటులంతా కూడా ఈ విధమైన ప్లే బ్యాక్ విధానం ద్వారానే, తమ కెరీర్ మొదట్లో సినిమాల్లో అవకాశాలు పొందగలిగారు. ప్లేబ్యాక్ విధానం లేకుంటే రంగస్థల నటులే సినిమాల్లో కొనసాగేవారు. ఇతరులకు అవకాశమే లభించేది కాదు. దక్షిణ భారతదేశం విషయానికి వస్తే ఏవీఎం సంస్థ 1938లో ఒక మహిళా పాత్రకు మరాఠీగాయని లలితా తెవాల్కర్‌తో పాట పాడించారు. అలా ఇక దేశంలో సినిమా ప్రస్థానం మొదలైంది. దేశీసంగీతం ఎంతో గొప్పదని ఘంటసాల వారు అంటుండేవారు. ఒగ్గు కథలు, గొల్లసుద్దులు, హరికథలు, బుర్రకథలు, దంపుళ్ళ పాటలు లాంటివన్నీ ఈ కోవకు చెందినవే. తదనంతర కాలంలో పద్యాల స్థానంలో సులువుగా ఉండే పాటలు వచ్చాయి. సంగీత దర్శకులకు అవకాశాలు లభించాయి."

"సినిమాల రూపకల్పనలో మొదట్లో గ్రామ్‌ఫోన్ రికార్డులపై పాటలు రికార్డు చేసే వారు. అప్పట్లో ఒక్కో పాట మూడు నిమిషాలకు మించేది

అంగడి బియ్యం తంగెడి కట్టెలు

కాదు. కారణం గ్రామఫోన్ రికార్డులో స్పేస్ తక్కువగా ఉండేది. ఆ విధానంలో ఎన్నో సమస్యలు వచ్చాయి. దాంతో ఫిల్మ్‌పైనే సౌండ్ రికార్డింగ్ మొదలైంది. ఈ విధానంలో ఎంతో ఫిల్మ్ వృథా అయ్యేది. అప్పట్లో అమెరికాలో రెండు కంపెనీల వారు రెండు ఫిల్ములు తీసుకునే వారు. ఒకటి ఆడియోకు, మరొకటి వీడియోకు. ఆ తరువాత వాటిని కలిపి సూపర్ ఇంపోజ్ చేసే వారు. అలా ఆడియో ట్రాక్ సెపరేట్ అయింది. గాయకులకు మరెంతో సౌలభ్యం చేకూరింది" అన్నారు.

రచయిత, విమర్శకులు కస్తూరి మురళీకృష్ణ మాట్లాడుతూ, విభిన్న స్వరాలను వినిపించిన కృష్ణకుమార్ కృషి అభినందనీయమన్నారు. కృష్ణ కుమార్‌కు శాస్త్రీయసంగీతం రాకపోవడం కొంత లోపమే అయినప్పటికీ తన ప్రతిభతో ఆయన దాన్ని దూరం చేసుకున్నారన్నారు. శాస్త్రీయ సంగీతం రాకున్నా ప్రఖ్యాతి చెందిన గాయకులు ఎందరో ఉన్నారన్నారు. సైగల్, కిశోర్ కుమార్, ముకేష్‌కు కూడా శాస్త్రీయ సంగీతం రాదన్నారు.

ఈ సందర్భంగా కృష్ణ కుమార్ మాట్లాడుతూ, తన బాల్యం నుంచి ఇప్పటి వరకూ తన జీవితంలో చోటు చేసుకున్న సంఘటనలను గుర్తు చేసుకున్నారు. నాలుగు సంవత్సరాల వయస్సులోనే రిక్షా ప్రమాదంలో ఒక కాలును పోగొట్టుకున్నానని, ఎంతగా వైద్యం చేయించుకున్నప్పటికీ ఫలితం లేకపోయిందన్నారు. ప్రమాదం జరిగిన తరువాత పదేళ్ళ పాటు ఇంటికే పరిమితమైపోయానని తెలిపారు. ఆ సమయంలో రేడియోలో వచ్చే పాటలను వింటూ, వాటిని అనుకరిస్తూ పాటలు పాడేవాడినని తెలిపారు. అప్పటి నుంచే తనకు సంగీతం పట్ల మక్కువ పెరిగిందన్నారు. తాను ఘంటసాల పాటలను అనుకరిస్తూ అనేక ప్రదర్శనలు ఇచ్చినట్లు తెలిపారు. 1969లో కాలేజీ ఆవరణలో దీక్షా శిబిరం నిర్వహించారని, ఆసక్తితో అక్కడికి వెళ్ళి, అక్కడ జరిగిన లాఠీఛార్జీ సందర్భంగా అక్కడి నుంచి దూరంగా వెళ్ళే ప్రయత్నంలో తిరిగి గాయపడినట్లు తెలిపారు.

**సమావేశానికి అధ్యక్షత వహించిన మధు మ్యూజిక్ అకాడమీ చైర్మన్ ఎం.ఎల్.కాంతారావు మాట్లాడుతూ సంగీత ప్రపంచంలో ఉన్నత శిఖరాలను అందుకోవడంలో కృష్ణకుమార్ చేసిన కృషిని ప్రశంసించారు. అంగవైకల్యం వెంటాడినా, ఆ అడ్డంకిని అధిగమిస్తూ జీవితంలోనే గాకుండా సంగీతంలోనూ కృష్ణకుమార్ రాణించారని అభినందించారు. కృష్ణకుమార్ రిటైర్ అయిన సమయంలో తమ అకాడమీ నుంచే ఆయనకు మ్యాన్ ఆఫ్ పాలి వాయిస్ అవార్డు ఇచ్చామని తెలిపారు.**

పాఠశాల చదువు లేకుండా నేరుగా పదో తరగతి పరీక్షలకు హాజరై ఆ తరువాత ఇంజినీరింగ్ విద్య పూర్తి చేసినట్లు కృష్ణకుమార్ తెలిపారు. అరుణా ఇరానీ, మహమూద్ నటించిన కంగనా అనే సినిమా షూటింగ్‌లో పాటలు పాడడానికి వెళ్ళేవాడినని గుర్తు చేసుకున్నారు. ఎం.ఎల్. కాంతారావు, నర్సింగరావులతో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. పాటలు పాడాలనే ఆసక్తితో అనేక కార్యక్రమాలకు పారితోషికం తీసుకోకుండానే ప్రదర్శనలు ఇచ్చినట్లు తెలిపారు. శాస్త్రీయ సంగీతం నేర్చుకునేందుకు తాను చేసిన ప్రయత్నాలు ఎలా విఫలమయ్యాయో వివరించారు. బి. నర్సింగరావు వివిధ అంశాలపై గ్రామఫోన్ రికార్డులు సేకరించే సమయంలో తాను సహకరించినట్లు చెప్పారు. కృష్ణ కుమార్ పాడిన పాటలు సభికులను అలరించాయి. రాము, భాస్కర్ వాద్య సహకారం అందించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన మధు మ్యూజిక్ అకాడమీ చైర్మన్ ఎం.ఎల్.కాంతారావు మాట్లాడుతూ సంగీత ప్రపంచంలో ఉన్నత శిఖరాలను అందుకోవడంలో కృష్ణకుమార్ చేసిన కృషిని ప్రశంసించారు. అంగవైకల్యం వెంటాడినా, ఆ అడ్డంకిని అధిగమిస్తూ జీవితంలోనే గాకుండా సంగీతంలోనూ కృష్ణకుమార్ రాణించారని అభినందించారు. కృష్ణ కుమార్ రిటైర్ అయిన సమయంలో తమ అకాడమీ నుంచే ఆయనకు మ్యాన్ ఆఫ్ పాలి వాయిస్ అవార్డు ఇచ్చామని తెలిపారు.

కార్యక్రమంలో టీఆర్‌సీ చైర్మన్ యం. వేదకుమార్, బి.కేశవులు, గోలి రవీందర్, కె.రాజేందర్ రెడ్డి, బాలరాజ్ గౌడ్, జంగారెడ్డి, ఆర్.పి. రెడ్డి, శ్రీరాముల శ్రీనివాస్, ఎం.సుధాకర్, రాంగోపాల్ రావు, సయ్యద్ సాబీర్, భగవాన్ రావు, జగన్ రెడ్డి, శ్యాంప్రసాద్ రెడ్డి, నీలం జానయ్య తదితరులు పాల్గొన్నారు.

**- దక్కన్ న్యూస్ ద**

## మీ అభిప్రాయాలకు, రచనలకు ఆహ్వానం

పత్రికలో వెలువడుతున్న రచనలపై మీ అభిప్రాయాలను ఆహ్వానిస్తున్నాం. పత్రిక అభివృద్ధికి తీసుకోవలసిన చర్యలపై మీ సలహాలు, సూచనలు కోరుతున్నాం. మీ అభిప్రాయాలు, సలహాలు, సూచనలు, రచనలు పంపించాల్సిన చిరునామా

TRC
TELANGANA
RESOURCE CENTRE

DECCAN LAND
**"CHANDRAM"** 490, St.No. 12, Himayatnagar,
Hyderabad - 500 029. Fax: 040-27635644,
Mobile: 9030626288; deccanlandindia@gmail.com
కు కూడా మీ రచనలను, లేఖలను ఇ-మెయిల్ చేయవచ్చు.

అంగడిలో అమ్మి గొంగడి కొన్నట్టు

# వనభోజనాలు కాదు - వన ఉద్యమాలు రావాలి

ఒక స్పష్టమైన ఆలోచనా విధానాన్ని, ఆచరణ ద్వారా తెలియచేసేదే ఆచారం. మానవుల నిత్య జీవితంలో అలవాటుగా తరతరాలుగా ఆచరించుట ద్వారా భావితరాలకు అందజేయటమే సాంస్కృతిక సంపదగా భావించాలి. గతంలోని మూలాల్ని, అందులోని విశిష్టతల్ని, ప్రత్యేకతల్ని ముందు తరాలకు తెలియజేయాలి. ప్రతి జాతికి, సంస్కృతి సంప్రదాయాలు మూలాధారాలు. ఇవి ఒక తరం నుండి ఇంకొక తరానికి సంక్రమిస్తూ, సామాజిక బాధ్యతను తెలియజేస్తాయి. పూర్వీకుల నుండి వచ్చే ఆచార పద్ధతులు, మంచి, చెడు, పాప పుణ్యాలుగా మేళవించి ఉంటాయి. ఒక జాతి ఆచార వ్యవహార పద్ధతి ప్రపంచ మానవాళిని ఒక విపత్కర పరిస్థితుల నుండి రక్షించడానికి ఆధునిక కాలంలో సైతం ఉపయోగపడే విధంగా ఉంటే, ఒక 'దశ-దిశ'ను నిర్దేశించే బాధ్యత ఆ జాతిలోని భావి తరాలకు ఉంటుంది.

ముఖ్యంగా ప్రతి సంవత్సరం వనభోజనాల పేరిట పట్టణాల్లో, గ్రామీణ ప్రాంతాల్లో చెట్లకిందికి పోవడం సంప్రదాయంగా వస్తుంది. వనభోజనాల పేరిట చెట్ల కిందికి పోయే సంప్రదాయం అనేది చెట్లను ఆరాధించే పండుగ. తెలంగాణ పల్లెల్లో ఒకనాడు చెట్లకిందికి పోతే ఎంతో ఉల్లాసంగా ఉండేది. పెద్ద పెద్ద చింత, రాగి, మర్రి, వేప చెట్ల కింద వంటలు చేసుకొని తినే రోజులు ఎంతో ఆహ్లాదంగా ఉండేవి. చుట్టూ పక్షులు, పశువుల దొడ్లు, కుంటలు, చెరువులు, నీటి వ్యవసాయ బావులు, ఒకరోజు అడవి తల్లి నీడలో సేదతీరేవారు. ముఖ్యంగా వనం మైసమ్మ, వనం దుర్గమ్మ, కంతమేశ్వరుడు, బీరప్ప, మల్లన్న, కట్టమైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ మొదలగు ప్రకృతి దేవతలకు పూజలు చేసి ఆరాధించేవారు. నేడు తెలంగాణ పల్లెల్లో అలాంటి పరిస్థితి లేదు. ఒకవేళ వెళదామన్నా అడవికి పోతే చెట్లు లేని పరిస్థితి ఏర్పడింది. పట్టణ ప్రాంతాల్లో మాత్రం వనభోజనాల కల్చర్ రోజు రోజుకూ పెరుగుతుంది. అక్కడి పార్కులు ఈ వేడుకలకు కేంద్రాలవుతున్నాయి.

ప్రతీ కుల సంఘం వారు ప్రతి సంవత్సరం వన భోజనాల పేరిట పట్టణాల్లో పార్కులకు వెళ్ళి పిల్లా పాపలతో ఆటలు-పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేస్తూ ఆహ్లాదంగా గడుపుతున్నారు. అయితే ఇక్కడి నుండే ప్రజల్లో మార్పు రావాలి. ప్రతి ఒక్కరు వనభోజనాల కార్యక్రమాన్ని చేస్తూనే వన ఉద్యమ కార్యక్రమం చేపట్టి పల్లె, పట్టణ ప్రజల్లో ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటే కార్యక్రమం చేపట్టాలి.నేడు తెలంగాణ ప్రభుత్వం రెండు కోట్ల ముప్పై లక్షల మొక్కలు పెంచే కార్యక్రమం చేపట్టింది. ఇది నిజంగా ఒక మహా ఉద్యమం. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ముఖ్యంగా పాఠశాల, కళాశాల విద్యార్థులు ప్రభుత్వ, ప్రయివేటు రంగాల ఉద్యోగులు, సామాజిక శ్రేణులు ఇలా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. మొక్కలు పెంచే కార్యక్రమం ఒక సామాజిక విప్లవంగా రావాలి.

**తెలంగాణ పల్లెల్లో ముఖ్యంగా ఒకనాడు చెట్లకిందికి పోతే ఎంతో ఉల్లాసంగా ఉండేది. పెద్ద పెద్ద చింత, రాగి, మర్రి, వేప చెట్ల కింద వంటలు చేసుకొని తినే రోజులు ఎంతో ఆహ్లాదంగా ఉండేవి. చుట్టూ పక్షులు, పశువుల దొడ్లు, కుంటలు, చెరువులు, నీటి వ్యవసాయ బావులు, ఒకరోజు అడవి తల్లి నీడలో సేదతీరేవారు. ముఖ్యంగా వనం మైసమ్మ, వనం దుర్గమ్మ, కంతమేశ్వరుడు, బీరప్ప, మల్లన్న, కట్టమైసమ్మ, పోచమ్మ, ఎల్లమ్మ మొదలగు ప్రకృతి దేవతలకు పూజలు చేసి ఆరాదించేవారు.**

ఈ సందర్భంగా మూలవాసుల చరిత్రలోకి వెళితే కొందరు వ్యక్తులు దేవుళ్ళుగా మారారు. వారు చేసిన కృషిని వారిని దేవుళ్ళుగా చేసింది.

తెలంగాణ ప్రాంతంలో కంతమహేశ్వరుని గుడి ప్రతి తాటి వనంలో ఉంటుంది. కంతమహేశ్వరుడు దేవుడు కాదు ఒక వ్యక్తి. వెంగమాంబ-గోపాలగౌడ్ దంపతులకు జన్మించిన ఇతను వృక్షజాతి రక్షణ కోసం కృషి చేసినట్లు చరిత్ర చెబుతుంది. ఇతడు తాళపత్ర వృక్షాలు, కందమూల వృక్షాలు, ఫల వృక్షాలు, గౌరీవనాలు, తపోవృక్షాలు పెంచినట్లు చరిత్రలో ఆధారాలు ఉన్నాయి. వృక్ష జాతి రక్షణ కోసం ఇతను చేసిన సేవలకు గుర్తింపుగా తెలంగాణలోని పల్లెల్లోని తాటి వనాల్లో కంతమహేశ్వరుని గుడి ఉంటుంది. వనాలు చల్లగా ఉండాలని ప్రతి సంవత్సరం గ్రామీణ ప్రాంతాల్లో కంతమహేశ్వర పండుగలు జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. అదే కోవకు చెందిన పండుగలు ముదిరాజులకు వనం మైసమ్మ, వనం దుర్గమ్మ, యాదవులు మల్లన్న, కుర్మలు-బీరప్ప, ఆదివాసులు - సమ్మక్క సారలక్కలు, ఎరుకల-నాంచారమ్మ ఇలా ఒక్కో వాసికి ఒక్కో దేవతను ఆరాధించడం ఆనవాయితీ. వీరంతా కూడా ప్రకృతి, పశు సంరక్షణ కోసం కృషి చేసిన వ్యక్తులే. వీటి నుండి ఆధునిక మానవుడు ఎంతో నేర్చుకొనవలసి ఉంది. అడవులు అంతరిస్తున్నాయి. జీవ వైవిధ్యం దెబ్బ తింటున్నది. విపరీతమైన వాతావరణ మార్పులు, భూకంపాలు రావడం, అడవులు అంతరించడంతో అడవి జంతువులు జనవాసాల్లోకి రావడం జరుగుతున్నది. వీటన్నింటి నివారణకు తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న హరిత విప్లవం కార్యక్రమం మహత్తరమైనది. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 2 కోట్ల 30 లక్షల మొక్కలు నాటించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం హర్షణీయమైనది. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, పచ్చని చెట్లతో తెలంగాణ పల్లె, పట్నం హరితవనం కావాలని ఆశిద్దాం.

**- అంబాల నారాయణ గౌడ్**
**గౌడ ఐక్య సాధన సమితి, రాష్ట్ర కన్వీనర్**
**సెల్: 9949652024**

అంగడివీధిలో అబ్బా అంటే, ఎవరికి పుట్టినావురా కొడకా అన్నట్లు



అశేష జన సమూహం మధ్య అరంభమైన గోదావరి పుష్కరాల్లో పాల్గొన్న చిన్నజీయర్‌స్వామి



గోదావరి పుష్కరాలలో పాల్గొన్న గవర్నర్ దంపతులు



పుష్కర స్నానాల్లో ముఖ్యమంత్రి కుటుంబసభ్యులు



మంత్రులు ఈటెల, తలసాని పుష్కర స్నానం




అన్ని దారులూ గోదావరి వైపే... భద్రాచలంలో ట్రాఫిక్ రద్దీ



ధర్మపురిలో కళాకారులతో మంత్రులు హరీశ్, ఈటెల

అంగిట బెల్లం ఆత్మలో విషం


హరితహారంలో భాగంగా చిలుకూరులో మొక్కలు నాటుతున్న సీఎం కేసీఆర్


గోల్కొండ బోనాలులో పోతురాజుల విన్యాసాలు


జగద్గిరిగుట్టలో స్వచ్ఛ హైదరాబాద్‌లో పాల్గొన్న మంత్రులు


గోల్కొండ బోనాలులో పోతురాజుల విన్యాసాలు


బోనాలు పండుగ సందర్భంగా గోల్కొండ కోటలో పోటెత్తిన జనం


గోల్కొండ బోనాల రథం

అంచు డాబేగాని, పంచె డాబులేదు

# తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బోనాలు



వలస పాలకుల పరిపాలనలో మనం పోగొట్టుకున్న తెలంగాణ అస్తిత్వాన్ని పునరుద్ధరించుకునే సమయం ఆసన్నమైంది. బంగారు తెలంగాణ సాధన దిశగా మనవైపు పునాదులు, పాదులు వేసుకుంటున్నాం. అందులో భాగంగానే వల్లె పట్టులతో దళితులు, బహుజనులు సంతోషంగా జరుపుకునే బతుకమ్మ, బోనాలు పండుగలను రాష్ట్ర పండుగలుగా మన ప్రభుత్వం ప్రకటించడం ఆనందదాయకం. ఈ విషయంలో సీఎం కేసీఆర్ చొరవ అభినందనీయం.

తెలంగాణ మేధావులు, వైతాళికులైన దాశరథి, కాళోజీ, జయశంకర్ ల అవిరళ కృషి, 1969 నుండి 2014 వరకు జరిగిన తెలంగాణ తొలి, మలి ఉద్యమాలలో తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాల ఫలితంగా తెలంగాణ ప్రజల కల సాకారమైంది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించింది. విస్మరించబడిన తెలంగాణ సంస్కృతిని, అస్తిత్వాన్ని తవ్వి తీసి ప్రతి రంగంలో తెలంగాణ ఔనత్యాన్ని చాటి చెప్పడానికి ప్రతి రచయిత, కళాకారుడు, విద్యావేత్త నడుంబిగించవలసి ఉంది. మన పండుగలనీ, పబ్బాలను మహోన్నతంగా జరుపుకోవలసి ఉంది. అప్పుడే కాళోజీ వంటి వారంతా కన్న కలలు, సామాజిక తెలంగాణ, బంగారు తెలంగాణ సాధ్యమవుతాయి.

తెలంగాణ ప్రజలకు ఆయువుపట్టు గ్రామదేవతలే. పల్లె సీమలలో వెలసిన గ్రామ దేవతలను అన్ని వర్గాల ప్రజలు పూజిస్తారు. పౌరాణిక దేవతల విగ్రహాలను గుళ్ళు, గోపురాలతో ఆడంబరంగా ఆరాధిస్తుంటే గ్రామ దేవతల విగ్రహాలు మాత్రం చెట్టు కిందనో, గుట్టపైననో, పుట్టలోనో రాళ్ల మధ్యన వెలుస్తుంటాయి. గ్రామదేవతలు పంటలను, పశువులను, ప్రజలందరినీ కాపాడుతారు. ప్రత్యేకంగా గ్రామంలో అన్ని కులాల వారు ఆరాధించే దేవతలు గ్రామదేవతలు.

ఈ గ్రామదేవతల్లో ఎక్కువగా స్త్రీ దేవతలే ఉంటరు. వారి పూజలను నిర్వహించేవారు కూడా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన కులాల వారే ఉంటరు. ఉదా: రజక, నాయీబ్రాహ్మణ, కుమ్మరి, విశ్వబ్రాహ్మణ, కురుమ, గొల్ల మొదలైనవాళ్లు. గ్రామదేవతల ఉత్సవాలతో జానపద కళలను ప్రదర్శించే వారు బైండ్ల, కొమ్ము, దేవర, ఒగ్గు, మొడి వంటివారు, ఒగ్గు కథకులు తదితరులు ఉన్నరు. అంటే ప్రతి గ్రామంలో అన్ని సామాజిక వర్గాల ప్రజలు అన్యోన్యంగా, ఆత్మీయంగా ఐకమత్యంతో జరుపుకునే వినోదం, పండుగ గ్రామ దేవతల ఉత్సవం.

పల్లెవాసుల విశ్వాసాలకు, నమ్మకాలకు ప్రతీకలుగా వెలసినవారే గ్రామదేవతలు. వీరు పల్లెలలోని దుష్టశక్తులను శిక్షించి, ప్రజలను రక్షిస్తారన్నది అనుభవ సత్యం. మాతృారాధన ఆధారంగా పుట్టిన గ్రామదేవతలు పశు సంపదను, ధ్యాన సంపదను అభివృద్ధి చేస్తారనీ, ఆగ్రహిస్తే పశు

అంతా అయినవాళ్లే, మంచినీళ్లు పుట్టవు

నష్టం, ప్రాణనష్టం, ధననష్టం, ధాన్యనష్టం, అతివృష్టి, అనావృష్టి, కరువు కాటకాలు సృష్టిస్తారని జానపదుల విశ్వాసం. అందువల్ల గ్రామదేవతల అనుగ్రహం కోసం బలులను, నైవేద్యాలను అర్పించి ఉత్సవాలు జరుపుకోవడం జానపదులకు ఆనవాయితీగా వస్తోంది. తెలంగాణలో ఎక్కువగా వినిపించే గ్రామదేవతల పేర్లు పోశమ్మ, మైసమ్మ, పెద్దమ్మ, ఎల్లమ్మ, సవారమ్మ, చేదమ్మ, గండమ్మ, వీరనాగమ్మ, ఈదెమ్మ, జమ్ములమ్మ, ముత్యాలమ్మ, కర్రెమ్మ మొదలైనయి.

**అమ్మవార్లను శాంతింపజేయడం ఎలా ?**

గ్రామదేవతలను శాంతింపజేయడానికి సాక పెట్టుట, బలిచ్చుట పరిపాటి. గ్రామంలో సంవత్సరానికి ఒకసారి గ్రామదేవతలను అర్చించడానికి బోనాలు తీయడాన్ని ఒక జాతరగా జరుపుకుంటారు. గ్రామ ప్రజలందరూ ఇందులో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఇంటి ఆడపడుచులను, అల్లుండ్లను, బంధువులను తమ ఇండ్లకు పిలిపించుకొని సంతోషాన్ని పంచుకుంటరు. గ్రామదేవతల జాతరలో ప్రధానమైంది బలి. ఇందులో దున్నపోతులు, పొట్టేళ్లు, మేకపోతులు, కోళ్లు సమర్పిస్తారు. ప్రభుత్వం బలులను నిషేధించినప్పటికీ జానపదులు దొంగచాటుగా ఈ ఆచారాన్ని పాటిస్తారు. శాకాహారులు అమ్మవార్లకు తీపి వంటకాలు నైవేద్యంగా పెట్టి బెల్లం సాకను పోస్తరు. తాము తినబోయే పదార్థాన్ని మొదట దేవతలకు సమర్పించిన తర్వాతే భుజించాలనే నమ్మకం ఈ బలి, సాకల వెనుకగల అసలు తత్వం.

**బడుగు వర్గాల వారే పూజారులు**

గ్రామదేవతల పూజారులు ఎక్కువ శాతం బడుగు, బలహీన వర్గాల ప్రజలే. వీరు అమ్మవారికి హారతి మాత్రం ఇస్తారు. టెంకాయలు గుడి బయటే కొట్టాలి. బలిచ్చే జంతువును మేళతాళాలతో దేవతచుట్టూ తిప్పుతారు. ముందు బోనం, ఆ తర్వాత బలి పశువుతో ఐదుసార్లు గుడికి ప్రదక్షిణలు చేసి బలిస్తారు. ఈ ఉత్సవాలో వినోదం కలిగించే జానపద కళాకారులు, పోతురాజులు, శివసత్తులు, ఫలారం బండ్లు ప్రజలకు కనువిందును చేస్తయి.



**తెలంగాణ రాష్ట్రంలోనే మొదటగా గోల్కొండ (ఎల్లమ్మ) జగదాంబిక అమ్మవారి ఆలయంలో ఈ పండుగ జరుపుకోవడం ఆచారం. ఇక్కడ ప్రారంభమయ్యాక దశలవారీగా తెలంగాణలోని మొత్తం పది జిల్లాల్లో బోనాలు జరుగుతయి. గోల్కొండలో ప్రారంభమైన బోనాల సంబురాల తర్వాతే సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళీ అమ్మవారు. చార్మినార్, లాల్ దర్వాజా, కార్వాన్ అమ్మవారితో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్‌లలోని అన్ని అమ్మవార్ల ఆలయాలలో ప్రజలు ఎంతో వైభవంగా జరుపుకుంటరు.**

**మొదలైన మన సంబురాలు**

ఆషాఢమాసంలో తెలంగాణలో అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకునే బోనాల జాతర సంబురాలు ప్రారంభమయ్యాయి. తెలంగాణ రాష్ట్రంలోనే మొదటగా గోల్కొండ (ఎల్లమ్మ) జగదాంబిక అమ్మ వారి ఆలయంలో ఈ పండుగ జరుపుకోవడం ఆచారం. ఇక్కడ ప్రారంభమయ్యాక దశల వారీగా తెలంగాణలోని మొత్తం పది జిల్లాల్లో బోనాలు జరుగుతయి. గోల్కొండలో ప్రారంభమైన బోనాల సంబురాల తర్వాతే సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళీ అమ్మవారు. చార్మినార్, లాల్ దర్వాజా, కార్వాన్ అమ్మవారితో పాటు హైదరాబాద్, సికింద్రాబాద్‌లలోని అన్ని అమ్మవార్ల ఆలయాలలో ప్రజలు ఎంతో వైభవంగా జరుపుకుంటరు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వ అధికారిక పండుగగా మొట్టమొదటిసారిగా జరుగుతున్న బోనాల పండుగ ఇది. సకలజనుల సంబురాలు అంబరాన్నంటే సందర్భం.

**జగదాంబిక ఆలయంలో పూజలు..**

గోల్కొండ కోటమీది శ్రీజగదాంబిక (గోల్కొండ ఎల్లమ్మ) గుడిలో పూజ జరిగిన తర్వాతే తెలంగాణలోని ఇతర జిల్లాలలోని గుడులలో బోనాల ఉత్సవాలు ప్రారంభమవుతయి. ఆ తర్వాతే సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళీ, లాల్ దర్వాజా, చార్మినార్, కార్వన్ అమ్మవారి గుడులలో పూజలు జరుగుతయి. ఆషాడమాసం చివరిరోజు మళ్లీ గోల్కొండ కోట లోనే బోనాల పండుగ జరుగుతది. గోల్కొండ కోటలో బోనాలు ప్రారంభించే సంప్రదాయం మహమ్మద్ కులీకుతుబ్‌షా కాలం నుంచే ప్రభుత్వపరంగా వస్తున్నది. నగరంలోని ప్రతి అమ్మవారి ఆలయానికి ప్రాచీనమైన చరిత్ర ఉంది. దాన్ని వెలికి తీయవలసిన అవసరం ఇప్పుడు మనందరి పైనా ఉంది.

**వేడుక జరుపుకునే తీరు ఇదీ..**

బోనం అంటే అన్నం. దేవత కోసం నైవేద్యంగా వండుకొని అమ్మ వారికి సమర్పించడానికి తీసుకువెళ్లే కుండను బోనం కుండ అంటారు. కుమ్మరి ఇంటి నుండి కొత్తకుండ తెచ్చి వంట చేస్తారు. ఎండిన కుండను అడుగున, మూతికి సున్నం పూసి కడుపుపై నూనె రాసి పసుపు, కుంకుమతో గుండ్రంగా బొట్లు పెడతరు. తర్వాత దానిని ఇంటిలోని ఒక ముత్తైదువ తలపై ఎత్తుకొని దేవత సన్నిధికి తీసుకొని పోతది. ప్రతి ఇంటి నుంచి

అంతా మావాళ్లేగానీ, అన్నానికి రమ్మనేవాళ్లులేరు.

బోనం ఎత్తుకున్న వారు బయలుదేరి ఒక చోట కులుసుకొని డప్పుల చప్పుల్లతో పోతరాజుల విన్యాసాలతో దేవత దగ్గరకు పోతరు. బోనం కుండలన్నీ దేవతకు నైవేద్యంగా సమర్పించి ఇంటికి వచ్చిన పిమ్మట ఇంటిల్లిపాది బోనం కుండలోని అన్నాన్ని ప్రసాదంగా స్వీకరిస్తరు.

ఆషాఢమాసమంతా ప్రతి ఆదివారం ఆయా ప్రాంతంలో జరిగే అమ్మవారి బోనాల ఉత్సవాలలో బోనాలు, ఫలారం బండ్ల ఊరేగింపులు, రంగురంగులతో వలకరించిన తొట్టెలతో, రంగం, ఘటాల ఊరేగింపులతో పోతరాజుల విన్యాసాలతో గ్రామాలతోపాటు, భాగ్యనగరమంతా పండుగ వాతావరణం నిండుకుంటది. గండి మైసమ్మ, ఆరె మైసమ్మ, కోట మైసమ్మ, కట్ట మైసమ్మ మొదలైన పేరల్లతో ఉన్న అమ్మవార్లందరికీ పూజలు జరుపుతారు. తెలంగాణ ప్రజలంతా ఒక గొప్ప వేడుకగా ఈ బోనాల పండుగను జరుపుకుంటరు. అందుకే ఇది తెలంగాణలోని సబ్బండ వర్గాల జరుపుకునే విలువైన పండుగగా పేరొందింది.

**అమ్మా! నీ బోనం సాక్షిగా...**

- ☞ బహుశా ప్రపంచంలో ఏ పండుగ నెలరోజుల పాటు జరుగుదు. కానీ తెలంగాణ బోనాలు మాత్రం ఆషాడమాసం నుంచి శ్రావణం చివరి దాక జరుపుకుంటరు.
- ☞ బోనం అంటే భోజనం. అమ్మతల్లికి పెట్టే నైవేద్యం (భోజనం). బువ్వ, సబ్బండ వర్ణాలవారు అత్యంత భక్తిశ్రద్ధలతో, ఊరేగింపుగా ఊరుమ్మడిగా కలసి వెళ్లి ఊరి బయటగల గ్రామదేవతలకు సమర్పిస్తరు.
- ☞ అమ్మవార్లుగా పిలిచే ఏడుగురు గ్రామదేవతల్లో బాలమ్మ పిల్లలను సంరక్షించే దేవత. ఈ దేవత బాలారిష్టాల నుంచి పిల్లలను సంరక్షిస్తుందని నమ్ముతారు. అందుకే, తమ పిల్లా, పాపా, గొడ్డు గోదా, పాడిపంటా అన్నీ చల్లగా కాపాడు తల్లీ అంటూ మొక్కులు తీర్చుకుంటరు.
- ☞ ఆ ఏటి పూనగాన్ (రాగన్) పుబ్బలో పుట్టి ముఖలో మాడిపోయే రకరకాల పురుగులు ఈ ఋతువులో భూమినుంచి పుడ్తయి. అందుకే ఈ కాలాన్ని ఈగకాలం అంటరు.
- ☞ ఉసిళ్లు, గొంగడి పురుగులు, అప్పడాల గుర్రాలు, ఆరుద్ర పురుగులు ఈ కార్తెలో మాత్రమే కనిపిస్తయి.
- ☞ పిల్లలకు, పెద్దలకు కళ్లకలక, పసికలు, కక్కుడు పారుడు, చలిజ్వరాలు ఎక్కువగా వస్తాయి. మనుషులకే కాక కోళ్లకు, గొడ్లకు, బర్లకు, దుడ్డెలకు గాలిరోగం పట్టుకుంటుంది.
- ☞ ఈ జ్వరాల బారిన పడిన పిల్లలైనా, పశువులనైనా, బతికి బయటపడటం అంత సులభం కాదు. ముఖానికి పోశమ్మైనా గత్తరైనా (విరోచనాలు) చల్లాదాదులైనా, ఆటలమ్మ పోసినా ఏ వైద్యుడు ఏమీ చేయలేని స్థితి.
- ☞ వేపాకులతో నెమ్మదిగా గోకి, పసుపు నీళ్లు తాగిస్తే ఉపశమనమే తప్ప మందులు వాడితే తిప్పికొడ్తది. ఎక్కువైతదన్న నమ్మకం ఉంది. ఏదో ఒక అద్భుత శక్తి మాత్రమే కాపాడగలదని ప్రజల ప్రగాఢ విశ్వాసం.
- ☞ అనారోగ్యాల బారిన పడకుండా కాపాడే భారం తల్లిదే కనుక ఆమెను మైసమ్మ, పోశమ్మ, ముత్యాలమ్మ, ఎల్లమ్మ పేర్లతో పూజిస్తరు.
- ☞ పిల్లలు పుడ్తే, బాలారిష్టాలు లేకుండా బావుంటే తొట్టె కడ్తామని మొక్కుకున్న వారు 5 అంతరాల, 7 అంతరాల తొట్టెలను వెదురు కర్రలతో, కాగితాలతో తయారు చేసి అమ్మవార్లకు సమర్పించుకుంటరు.



అంతా వట్టిది పట్టుతెగలే

**ప్రజలందరు కుల, మత, వర్గ బేధాలు లేకుండా కలసి మెలసి చేసుకునే పండుగనే బోనాల. ఇదీ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ఘనమైన ప్రతీక. సమాజిక సమన్యాయంతో తెలంగాణమంతటా పల్లీయులు, సకలజనులు జరుపుకునే బోనాల పండగను అధికారికంగా రాష్ట్ర పండుగగా ప్రకటించడం ద్వారా తెలంగాణ ప్రత్యేకతను, అస్తిత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పినట్టయ్యింది.**

**మన అస్తిత్వానికి ఘనమైన ప్రతీక**

ప్రజలందరు కుల, మత, వర్గ బేధాలు లేకుండా కలసి మెలసి చేసుకునే పండుగనే బోనాల. ఇదీ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ఘనమైన ప్రతీక. సమాజిక సమన్యాయంతో తెలంగాణమంతటా పల్లీయులు, సకలజనులు జరుపుకునే బోనాల పండగను అధికారికంగా రాష్ట్ర పండుగగా ప్రకటించడం ద్వారా తెలంగాణ ప్రత్యేకతను, అస్తిత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పినట్టయ్యింది.

**ఆషాఢమాసంలోనే ఎందుకు ?**

ఈ మాసంలో వర్షాకాలం ప్రారంభం కావడం వల్ల మారిన వాతావరణంతో పిల్లలు, పెద్దలు అనేక రోగాల బారిన పడే అవకాశముంటుంది. గ్రామదేవతలను ఆరాధిస్తే ఆ ఈతిబాధలు నుండి రక్షిస్తారని ప్రజల ప్రగాఢ నమ్మకం.

**ఎక్కడ ? ఎందుకు ?**

**సికింద్రాబాద్ ఉజ్జయినీ మహంకాళి:** సికింద్రాబాద్ వాస్తవ్యుడైన మారటి అప్పయ్యకు మధ్యప్రదేశ్‌లోని ఉజ్జయినీలో కలరా సోకింది. ఈ వ్యాధి నుండి కాపాడాలని మాంకాళమ్మకు మొక్కుకున్నడు. అమ్మవారు కరుణించడంతోనే అతను ఆ వ్యాధి నుంచి విముక్తి పొందాడంటరు. దీనికి ప్రతీక



గానే క్రీ.శ. 1815లో మహంకాళీ అమ్మవారి విగ్రహం చేయించి ప్రతిష్టించారంటరు. ఆమెకే ఉజ్జయినీ మహంకాళి అని పేరు పెట్టారు. ఇక, అప్పటి నుండి ఈ మహంకాళి అమ్మవారికి ప్రతి సంవత్సరం అషాడ మాసంలో బోనాలు సమర్పిస్తున్నరు.

**గోల్కొండ ఎల్లమ్మ:** గోల్కొండ కోట నిర్మించడానికి ముందు గొల్లవారు ఈ కొండ (గుట్ట) మీద మేకలు, గొఱ్ఱెలు మేపేటోళ్లు. అప్పటికే ఆ గుట్ట మీద గుడి ఉండడం వల్ల గొల్లలు బోనాలు సమర్పించేది. కాలక్రమంలో కాకతీయులు ఆ కొండపై కోట నిర్మించి గొల్లకొండగా పేరు పెట్టిండ్రు. తర్వాత బహుమనీలు, కుతుబ్‌షాహీలు ఈ కోటను గోలకొండగా మార్చి, పరిపాలన చేశిండ్రు. కులీ కుతుబ్‌షా కాలం నుంచే గోల్కొండలోని అమ్మవారికి బోనాలు సమర్పించే సంబురాలు ప్రభుత్వపరంగా కొనసాగుతున్నయి.

**చార్మినార్‌అమ్మవారు:** హైదరాబాద్‌కు మూసీనదిలో వరదలు వ చ్చినప్పుడు చార్మినార్ మునిగిపోయేంత నీళ్లు వచ్చినయట. అప్పుడు అమ్మవారు నవాబుకు కలలో కనిపించి బంగారు చేటలో పసుపు, కుంకుమ మొదలైన పూజా ద్రవ్యాలు నీటిలో వదిలితే వరద తగ్గుతుందని చెప్పిందట. నవాబు అదే విధంగా బంగారు చేటలో పూలు, పండ్లు, పసుపు, కుంకుమ పూజాద్రవ్యాలతో నదిలో వదలగానే వరదలు తగ్గుముఖం పట్టినయని చెబుతరు.

ఆయా గ్రామదేవతల ప్రతిష్టాత్మక ప్రతిమలు, బోనాల ఆచారాలపై మరింత సమగ్రమైన చారిత్రిక పరిశోధన జరగాలి. ప్రచారంలో ఉన్న వివిధ అంశాలను ఆధారంగా చేసుకుని మరిన్ని వాస్తవాలను వెలికితీయాల్సి ఉంది. వీటికి సంబంధించిన రికార్డులు సంపాదించి మన తెలంగాణ ఆస్తిత్వాన్ని కాపాడుకోవలిసిన అవసరం ఎంతైన ఉంది. వలస పాలకుల అణచివేతకు గురైన మన సంస్కృతి, సంప్రదాయాల్ని ఈ రకంగా పునర్నిర్మించుకోవలసిన బాధ్యత మనదే.

**– డా: బుక్కా బాలస్వామి, 9441477699**

అంత్య నిష్ఠురం కన్నా ఆది నిష్ఠురం మేలు

## మన టీవీ... దక్కన్ టీవీ!

DECCAN tv

తెలంగాణ ప్రసార మాధ్యమాల్లో సరికొత్త ఆశా కిరణంగా తెలంగాణ ప్రజానీకం ముందుకు వచ్చింది దక్కన్ టీవీ. తెలంగాణ నూతన రాష్ట్రంగా ఆవిర్భవిస్తున్న సమయానికి కాస్త అటూ ఇటూగా తన కార్యకలాపాలను ముమ్మరం చేసింది దక్కన్ టీవీ.

మీడియా అంటే పాలకవర్గాలకు వంత పలకడం కాదు. అదే సమయంలో మీడియా అంటే అయినదానికీ, కానిదానికీ ప్రభుత్వంపై దుమ్మెత్తి పోయడం కూడా కాదు. ప్రజల పక్షం వహిస్తూ అభివృద్ధికి ఊతం ఇవ్వాల్సిన బాధ్యత మీడియాపై ఉంది.

ఆరు దశాబ్దాలుగా, అరవై ఏళ్ళుగా తెలంగాణపై కొనసాగిన వివక్ష కారణంగా చోటు చేసుకున్న అన్యాయం, అక్రమం ఒక్కరోజులో చెరిగిపోయేది కాదు. ఒక్క ఏడాదిలో కానరాకుండా పోయేది కాదు. అందుకే తెలంగాణ పునర్ నిర్మాణంలో తన వంతు పాత్ర పోషించాలని దక్కన్ టీవీ భావిస్తోంది.

ప్రజా ఉద్యమాలకు అండగా నిలుస్తూ, ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తూ, అన్యాయాలను, అక్రమాలను ఎదిరిస్తూ.. యావత్ ప్రపంచానికి తెలంగాణ గొంతుక వినిపించడమే దక్కన్ టీవీ లక్ష్యం.

మీడియాను మీడియాగానే చూస్తూ దాన్ని ప్రజల మనోభావాలకు వేదికగా మారుస్తూ తెలంగాణ ప్రజానీకం ముందుకు వస్తోంది దక్కన్ టీవీ.

ఈ నేపథ్యంలో దక్కన్ టీవీని ఆదరిస్తూ మన టీవీగా దాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత యావత్ తెలంగాణ సమాజంపై ఉందని మేము విశ్వసిస్తున్నాం. వార్తలు, వాణిజ్య ప్రకటనలు.. ఇలా ప్రతి అంశలో దక్కన్ టీవీకి సహకరించాల్సిందిగా అభ్యర్థిస్తున్నాం. ప్రజల సమస్యలను మా దృష్టికి తీసుకు రావాల్సిందిగా కోరుతున్నాం.

మా చిరునామా :

**DECCAN tv**

Burri Residency, 8-2-624,
Road No. 10, Near City Center Mall,
Banjara Hills, Hyderabad - 500 034,
Email : featuresdeccantv@gmail.com,
Ph : 040-30044042, Cell : 9505322295

DECCAN tv
Voice of Telangana
www.deccantv.com
Telugu News Channel

# కార్మిక చట్టాలను పరిరక్షించుకోవాలి

## టీఆర్‌సీ చర్చలో వక్తల పిలుపు



ఉదయ్ భాస్కర్ (హెచ్ఎంఎస్), సాయిబాబు (సీఐటీయూ), జి.సంజీవ రెడ్డి (ఐఎన్‌టియుసి), మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నరసింహారెడ్డి
పి.నారాయణ (కనీస వేతన సలహా మండలి సభ్యుడు), జి.రాంబాబు (టీఆర్ఎస్ కార్మిక విభాగం)

తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో 2015 మే 2వ తేదీన 'చంద్రం' భవన్‌లో '2015 మే డే-తెలంగాణలో కార్మిక చట్టాల అమలు మరియు వాటి పరిరక్షణ' అంశంపై చర్చా కార్యక్రమం జరిగింది.

వివిధ కార్మిక సంఘాల నాయకులు జి.సంజీవ రెడ్డి (ఐఎన్‌టియుసి), సాయిబాబు (సీఐటీయూ), జి.రాంబాబు (టీఆర్ఎస్ కార్మిక విభాగం), ఉదయ్ భాస్కర్ (హెచ్ఎంఎస్), పి.నారాయణ (కనీస వేతన సలహా మండలి సభ్యుడు) తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నరసింహారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో వక్తల ప్రసంగ సారాంశం వారి మాటల్లోనే...

**వీరుల త్యాగఫలితంగానే కనీస హక్కులు**

**టిఆర్‌సి చైర్మన్ యం.వేదకుమార్**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తరువాత మొదటి మే దినోత్సవాన్ని మనం నిర్వహించుకుంటున్నాం. ప్రపంచవ్యాప్తంగా కూడా కార్మికుల హక్కుల కోసం ఎన్నో పోరాటాలు జరిగాయి. ఈ హక్కుల సాధనలో ఎంతో మంది అమరులు అయ్యారు. వారి త్యాగఫలితంగానే కార్మికులకు కనీస హక్కులు సమకూరాయి. ప్రపంచవ్యాప్తంగా జరిగిన శ్రామిక పోరాటాలతో తెలంగాణ కూడా గొంతు కలిపింది. ఏడో నిజాం హయాంలో తెలంగాణలో ఎన్నో పరిశ్రమలు నెలకొన్నాయి. తెలంగాణ ఉద్యమంలో జెండాలను అజెండాలను పక్కనబెట్టి ఉద్యమించిన రీతిగానే ఇప్పుడు కార్మిక సంఘాలు కూడా ఐక్యపోరాటాలు చేయాల్సిన అవసరం ఉంది. అసంఘటిత కార్మికులు, బాల కార్మికుల గురించి కూడా కార్మిక సంఘాలు పట్టించుకోవాలి.

**బీడీ కార్మికులకు నేటికీ అన్యాయం: సాయిబాబు (సీఐటీయూ)**

కార్మికుల ఐక్యతకు మేడే నాంది పలికింది. అంతర్జాతీయంగా సంఘీభావ, ఐక్యతా దినోత్సవంగా మేడేను నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ప్రపంచవ్యాప్తంగా వివిధ అంశాలపై కార్మికులు పోరాటాలు చేస్తున్న నేపథ్యంలో టీఆర్‌సీ ఈ చర్చను నిర్వహించడం అభినందనీయం. కార్మిక సంఘాలపై, కార్మికుల పోరాటంపై సమాజంలో కొన్ని వర్గాల వారికి దురభిప్రాయం ఉంది. ఈ సమాజం సహజంగానే అంతరాల సమాజం. ఆస్తి, కులం, వర్గం... ఇలా వివిధ రకాల వ్యత్యాసాలు ఉన్నాయి. తక్కువ ఆదాయం పొందే వారి పట్ల ఎక్కువ ఆదాయం పొందే వారు చిన్నచూపు చూస్తుంటారు. హక్కుల కోసం కార్మికులు రోడ్డెక్కితే ఉపయోగం లేని అరాచకం అంటున్నారు. ఈవిధమైన చిన్నచూపు తగదు. నెలకు రూ. 20 వేలు, రూ.30 వేలు వస్తున్నాయి కదా...అది సరిపోవడం లేదా అని వ్యాఖ్యానిస్తున్నారు. ఉద్యోగం ఉంది కదా..అది కూడా లేని వారు మరెంతో మంది ఉన్నారు కదా... అని వ్యాఖ్యానిస్తుంటారు. అది సరి కాదు.

అందని పండ్లకు అఱ్ఱులు చాచినట్లు

కార్మికుల శ్రమ పట్ల గల చులకన భావం తొలగిపోవాలి. శ్రమే జగత్తుకు మూలం. అది లేకపోతే మానవ మనుగడ లేదు. మాట లేదు, ఆట లేదు, పాట లేదు, ఉత్పత్తి లేదు, సంపద లేదు. సుఖం లేదు. ఒక్కముక్కలో చెప్పాలంటే ఉత్పత్తి, వినోదం, విజ్ఞానం, వికాసం... అన్నింటిలోనూ శ్రమ ఉంది. తాను సృష్టించిన సంపదపై కార్మికులకు ఎలాంటి హక్కు లేదు. పైగా ఎన్నో వెతలకు గురవుతున్నారు. సంపదపై కొద్ది మందికే ఆధిపత్యం ఉంటుంది. దీనిపై కూడా ఎన్నో సిద్ధాంతాలు వచ్చాయి. పోగుపడిన సంపద పన్నులు తదితరాల రూపంలో తిరిగి సామాన్య ప్రజానీకం సంక్షేమానికి వ్యయమవుతోందని ఆ సిద్ధాంతాలు చెబుతుంటాయి. అంటే కనీస వేతనాల గురించి అడగొద్దు.. భద్రత గురించి, బోనస్ గురించి మాట్లాడొద్దు... పని గంటలు, కనీస సౌకర్యాలు అడగొద్దు... ఇదీ ఈ సిద్ధాంతాల సారాంశం. ఇక పోరాటాల విషయానికి వస్తే, గత రెండు దశాబ్దాల కాలంలో కార్మికులు చేస్తున్న పోరాటాల్లో ఎన్నోమార్పులు వచ్చాయి. యాజమాన్యం, కార్మిక వర్గాలకు మధ్య నెలకొంటున్న తగాదాలు ఏంటీ అని చూస్తే... నూటికి 90శాతం కార్మిక చట్టాలను ఉల్లంఘించడం వల్ల వచ్చేవి. కార్మిక చట్టాలను చేసిందెవరు? పార్లమెంట్, అసెంబ్లీ. ఈ చట్టాలను అమలు చేయాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. మరో వైపున వాటిని ఉల్లంఘించడం తమ హక్కుగా యాజమాన్యాలు భావిస్తున్నాయి. రెండు దశాబ్దాల క్రితం కార్మికులు జీతభత్యాలు పెంచాలని, బోనస్ ఇవ్వాలని అంటూ సమ్మెలు చేశారని, ఇప్పుడు తమను ఉద్యోగాల్లోంచి తొలగించవద్దని కోరుతూ రోడ్డెక్కుతున్నారు. రిట్రెంచ్‌మెంట్, అక్రమంగా తొలగించడం లాంటివి యధేచ్ఛగా చోటు చేసుకుంటున్నా యి. తెలంగాణ ఏర్పడి పదకొండు నెలలే అయింది. ఇంత స్వల్ప వ్యవధి లోనే భారీ మార్పులను మేము కోరుకోవడం లేదు. అది సాధ్యం కాదని కూడా మాకు తెలుసు. కార్మిక చట్టాల పట్ల ప్రభుత్వాల ధోరణి ఎలా ఉంటున్నదనే అంశాన్ని మాత్రం ఇక్కడ గమనించాలి. ఇది చాలా ముఖ్యమైంది. రాష్ట్రంలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఎంప్లాయీ ఫ్రెండ్లీగా మాత్రమే గాకుండా కార్మిక వర్గ స్నేహ పూర్వకంగా కూడా ఉండాలి.

తెలంగాణ కోసం అంతా పోరాడాం. కార్మికులు కూడా తమ వంతుగా ఇందులో కీలకపాత్ర వహించారు. సమాజంలోని ఇతర వర్గాల పోరాటాలకు, శ్రామిక వర్గ పోరాటాలకు మధ్య ఎంతో తేడా ఉంది. ఉత్పత్తిని, సేవలను స్తంభింపజేసే సత్తా శ్రామికులకు ఉంది. ఆర్టీసీ సమ్మె లాంటి వాటిని ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. ఈ కారణంగానే తెలంగాణ ఉద్యమంలో సైతం శ్రామికులు కీలకపాత్ర పోషించారు. రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం ఇవ్వడం మంచిదే. దేశంలో వ్యవసాయంపై ఆధారపడడం తగ్గి పారిశ్రామికీకరణ పెరగాలని మేము కూడా కోరుకుంటున్నాం. అదే సందర్భంలో కార్మికులకు చక్కటి జీతభత్యాలు అందేలా చూడాలి. కార్మిక చట్టాల అమలు సరిగా ఉండాలి. తెలంగాణ పునర్ నిర్మాణంలో వారిని కూడా భాగస్వాములుగా చేయాలి. కార్మిక సంఘాల సూచనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. రాష్ట్రంలో స్వతహాగా కార్మిక నాయకుడైన కార్మిక శాఖ మంత్రి ఈ విషయంలో చొరవ తీసుకోవాలి. కార్మికుల ఆత్మహత్యలను నివారించాలి. తెలంగాణలో ఉన్న

**గత రెండు దశాబ్దాల కాలంలో కార్మికులు చేస్తున్న పోరాటాల్లో ఎన్నోమార్పులు వచ్చాయి. యాజమాన్యం, కార్మిక వర్గాలకు మధ్య నెలకొంటున్న తగాదాలు ఏంటీ అని చూస్తే... నూటికి 90 శాతం కార్మిక చట్టాలను ఉల్లంఘించడం వల్ల వచ్చేవి. కార్మిక చట్టాలను చేసిందెవరు? పార్లమెంట్, అసెంబ్లీ. ఈ చట్టాలను అమలు చేయాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి. మరోవైపున వాటిని ఉల్లంఘించడం తమ హక్కుగా యాజమాన్యాలు భావిస్తున్నాయి.**

ఆరు లక్షల మంది బీడీ కార్మికులకు కనీసవేతనాలు అందడం లేదు. ఆ కార్మికులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉంది. ఈ విషయంలో చట్టాలున్నా అమలు కావడం లేదు. కార్మిక శాఖ ఈ విషయంలో కార్మిక పక్షపాతంగా ఉంటూ క్రియాశీలక పాత్ర పోషించాలి. బీడీ కార్మికుల వేతనాలు చాలా తక్కువగా ఉన్నాయి. 2011 నుంచి కొత్త కనీస వేతనాలు అమలు కావాల్సి ఉండగా, అదింకా అమల్లోకి రాలేదు. ప్రస్తుతం వెయ్యి బీడీలు చుడితే రూ.110 వరకు మాత్రమే ఇస్తున్నారు. చట్టం అమల్లోకి వస్తే వారికి రూ.200 దాకా లభిస్తుంది. ప్రభుత్వం ఈ విషయంలో చొరవ తీసుకోవాలి. కనీస వేతనాల చట్టం అమలు చేయాలని కోరితే ఉద్యోగులను తీసివేయడంతో పాటుగా పరిశ్రమలను మూసివేసేందుకు కూడా యాజమాన్యాలు వెనుకాడడం లేదు. ఇలా మూసివేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించినా యాజమాన్యాలు పట్టించుకోవడం లేదు. సింగరేణి సంస్థలో కూడా వేతనాలు పెంచకుండా వేధిస్తున్నారు. కాంట్రాక్టు కార్మికులకు బోనస్ ఇవ్వడం లేదు. విద్యుత్ శాఖలో కూడా కాంట్రాక్టు సిబ్బంది వేతనాలు, బోనస్ లాంటి అంశాల్లో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పలు సంస్థల్లో యూనియన్ నాయకులను బదిలీల పేరుతో వేధిస్తున్నారు. ఈ నేపథ్యంలో యూనియన్‌ను ఏర్పాటు చేసుకునే హక్కు అపహాస్యం పాలవుతోంది.

అడ్డాకూలీల సంక్షేమానికి కృషి చేస్తున్నామని పాలక వర్గాలు ప్రచారం చేసుకుంటున్నప్పటికీ, సంక్షేమ ఫలితాలు మాత్రం ఇవ్వడం లేదు. మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షలు పరిహారంగా ఇస్తామని చెప్పడం బానే ఉంది గానీ, అసలు అలాంటి మరణాలు చోటు చేసుకోకుండా కనీస వేతన చట్టాలు అమలు చేయడం లాంటి చర్యలు తీసుకోవాలి. కొన్ని సందర్భాల్లో నష్టాల పేరు చెప్పి యాజమాన్యాలు ఆయా కంపెనీలను మూసివేస్తున్నాయి. యూనియన్లు ఏర్పాటు చేసుకున్న వారిని పలు సంస్థల్లో యాజమాన్యాలు వేధిస్తున్నాయి. చాలా సంస్థల్లో 12 గంటల డ్యూటీ సాధారణమైపోతోంది. కార్మికులకు జరిగే నష్టాలు యావత్ సమాజంపై కూడా ప్రభావం కనబరుస్తాయి. కార్మికులు కొనుగోలు శక్తి లేక పోతే ఆర్థిక వ్యవస్థ ముందుకు సాగదు. తయారైన వస్తువులను కొనేదెవరు? కనీస వేతనాలు తప్పనిసరిగా ఇవ్వాలని సుప్రీంకోర్టు కూడా స్పష్టం చేసిం

అందని ద్రాక్షపళ్లు పుల్లన

ది.యాజమాన్యాలకు ఎన్ని సబ్సిడీలు ఇచ్చినా సరే... కార్మికులకు జీతభత్యాలు చక్కగా ఉండేవిధంగా ప్రభుత్వం చూడాలి. కార్మిక వర్గాలతో చర్చించే ప్రజాస్వామిక వాతావరణం నెలకొనాలి. లేబర్ కోర్టుల్లో సత్వర న్యాయం జరిగేలా చూడాలి. కార్మికశాఖకు జవ సత్వాలు అందించాలి.

**సరళీకృత విధానాలతో ఇక్కట్లు ప్రారంభం**

**రాంబాబు (టీఆర్ఎస్ కార్మిక విభాగం)**

కార్మిక చట్టాల అమలుకు సంబంధించి చూస్తే... ఆరేడు దశాబ్దాల నుంచి కార్మిక చట్టాలు అమల్లో ఉన్నాయి. రాష్ట్రం ఏర్పడిన పదుకొండు నెలల కాలంలో పాలన తీరు చూస్తుంటే, కార్మికులను ప్రభుత్వం వేధిస్తున్నట్లుగా కన్పించదు. మే డే పోరాట భావన అత్యున్నతస్థాయికి చెందింది అయినందువల్లే ఇన్నేళ్ళుగా దాన్ని నిర్వహించుకుంటూ వస్తున్నాం. దేశంలో కేంద్ర ప్రభుత్వం సరళీకృత విధానాలను అమలు చేయడం మూలంగా కార్మిక చట్టాలు బలహీనం కావడం మొదలైంది. పారిశ్రామిక రంగ అభివృద్ధికి కార్మిక చట్టాలు విఘాతం కల్పిస్తున్నాయని పారిశ్రామికవేత్తలు భావించడం, ప్రభుత్వం కూడా అందుకు తలఊపడం ఆందోళన కలిగిస్తోంది. అందువల్లే ఉద్యోగాలు పోవడం, కార్మికశాఖ సరిగా పని చేయకపోవడం వంటివి చోటు చేసుకుంటున్నాయి. రాష్ట్రంలో టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తరువాత కేసీఆర్ కార్మిక సంక్షేమంపై దృష్టి పెట్టారు. రూ. రెండు లక్షల పరిహారం డిమాండ్ చేయాలని కార్మిక సంఘాలు భావిస్తే, ఆ మొత్తాన్ని రూ.5లక్షలుగా కేసీఆర్ ప్రకటించారు. వీలైనంత వరకూ కార్మికులకు ప్రయోజనం చేకూర్చాలనే ప్రభుత్వం భావిస్తోంది.

**ఆర్థిక సరళీకరణతో మరింత పెరిగిన దోపిడీ**

**ఉదయభాస్కర్ (హెచ్ఎంఎస్)**

ప్రపంచవ్యాప్తంగా, దేశవ్యాప్తంగా కూడా చట్టాలు అంతంతమాత్రంగానే అమలవుతున్నాయి. దేశానికి నెహ్రూ అందించిన మిశ్రమ ఆర్థిక వ్యవస్థ విధానం కారణంగా మన ఆర్థిక వ్యవస్థ ఇప్పటి వరకు కూడా ఎన్నో ఒడిదొడుకులను తట్టుకొని నిలబడగలిగింది. బ్యాంకింగ్ రంగం మనవద్ద ప్రభుత్వ రంగంలో ఉన్నందున నాలుగైదేళ్ళ క్రితం వచ్చిన సంక్షోభాన్ని తట్టుకోగలిగింది. 1990ల నాటి ఆర్థిక సరళీకరణతో దోపిడీ మరింత పెరిగింది. అప్పట్లో హైదరాబాద్‌లో ఎన్నో కంపెనీలు ప్రభుత్వరంగంలో చక్కగా పని చేసేవి. అవన్నీ కుప్పకూలాయి. తదనంతర కాలంలో అన్ని పార్టీలు కూడా అవే విధానాలను అనుసరించాయి. చట్టాల అమలు విషయానికి వస్తే, పార్టీలతో సంబంధం లేకుండా ఈనాటి పాలక వ్యవస్థ కార్మిక దోపిడీకి పాల్పడుతోంది. ఖాయిలా అని చెప్పి పరిశ్రమలు మూసి వేస్తున్న పారిశ్రామికవేత్తలు తిరిగి కొత్త పరిశ్రమలు ఎలా స్థాపించగలుగుతున్నారో ఆలోచించాలి. బ్యాంకులు వారికి అంత ఉదారంగా రుణాలు ఎందుకు ఇస్తున్నాయో చూడాలి. పారిశ్రామికవేత్తలతో సమావేశమవుతున్న నాయకులు కార్మికులతో ఎందుకు సమావేశం కావడం లేదు? కారణం పారిశ్రామికవేత్తల మధ్య ఉన్న ఐక్యత కార్మికవర్గాల్లో లేదు. రాజకీయ దృక్పథాలను పక్కనబెట్టి అంతా ఐక్యపోరాటం చేస్తే ఆశించిన మార్పు తీసుకువచ్చే అవకాశం ఉంటుంది. అప్పుడు కార్మికులు తమకు అనుకూలమైన రీతిలో చట్టాలు చేసేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి అధికం చేసేందుకు వీలుంటుంది.

**అప్పట్లో హైదరాబాద్‌లో ఎన్నో కంపెనీలు ప్రభుత్వరంగంలో చక్కగా పని చేసేవి. అవన్నీ కుప్పకూలాయి. తదనంతర కాలంలో అన్ని పార్టీలు కూడా అవే విధానాలను అనుసరించాయి. చట్టాల అమలు విషయానికి వస్తే, పార్టీలతో సంబంధం లేకుండా ఈనాటి పాలక వ్యవస్థ కార్మిక దోపిడీకి పాల్పడుతోంది. ఖాయిలా అని చెప్పి పరిశ్రమలు మూసివేస్తున్న పారిశ్రామికవేత్తలు తిరిగి కొత్తవి ఎలా స్థాపించగలుగుతున్నారో ఆలోచించాలి.**

**కార్మిక పక్షపాతిగానే ప్రభుత్వం**

**పి.నారాయణ (బోర్డు సభ్యుడు, కనీసవేతన సలహా మండలి)**

తెలంగాణ ప్రభుత్వం కార్మిక పక్షపాతిగానే ముందుకు వెళ్తోంది. గత ప్రభుత్వాలు కార్మిక చట్టాల అమలులో నిర్లక్ష్యం వహించాయి. అవి యాజమాన్యాలకే తోడ్పడ్డాయి. టీఆర్ఎస్ ప్రభుత్వం కనీస వేతనాల సలహా మండలిని ఏర్పరిచింది. గత ప్రభుత్వాలు ఈ మండలిలో తమకిష్టమైన వారిని నియమించాయి. నూతన ప్రభుత్వం మాత్రం కార్మిక రంగం నుంచే ఇందులో సభ్యుల్ని నియమించింది. బీడీ కార్మికులకు వరాలు ప్రకటించింది. అంగన్‌వాడీ సిబ్బందికి ప్రభుత్వం వేతనాలు పెంచింది. కాంట్రాక్టు కార్మికులకు జీతాలు సరిగా వచ్చేవి కావు. ఆ పరిస్థితిని నూతన ప్రభుత్వం మార్చింది. ఆటో డ్రైవర్లుకు పన్ను మినహాయింపు ప్రకటించింది. మేడే నాడు ప్రభుత్వం బీమా సదుపాయాన్ని ప్రకటించింది.

**కార్మికోద్యమ లోపాలను సవరించుకోవాలి**

**జి.సంజీవరెడ్డి (ఐఎన్‌టీయూసీ)**

ట్రేడ్ యూనియన్, కార్మిక చట్టాల్లో సంస్కరణలు రావాలి. కొన్ని చట్టాలకు కాలం చెల్లింది. కొన్ని అమలు చేసే పరిస్థితి లేదు. ప్రభుత్వం కాంట్రాక్ట్ లేబర్ రద్దు చట్టం తీసుకువచ్చింది. కానీ దాన్ని అమలు చేయలేకపోయింది. చట్టాల అమలు ఒక ఎత్తు అయితే, కొత్త చట్టాలు తీసుకురావడం మరో ఎత్తు. కార్మికులకు అనుకూలంగా కొత్త చట్టాలు తీసుకురావాలని మనం కోరుతున్నాం. కనీసం రూ.15,000 కనీస వేతనం ఉండాలి. ఇలా జరగాలంటే కార్మిక సంఘాలు బలపడాలి. కార్మిక ఐక్యత రావాలని అంతా కోరుకుంటున్నారు. ఇన్ని చీలికలెందుకు వచ్చాయి? కార్మికోద్యమంలో ఉన్న లోపాలను సరిదిద్దుకోకపోతే, ప్రభావపూరితంగా చట్టాలను అమలు చేయించుకోలేం. ఈ విషయంలో మనం విఫలమవుతున్నాం. ఒక్క పర్మినెంట్ ఎంప్లాయి ఉంటే ఆరు మంది కాంట్రాక్టు సిబ్బంది ఉంటున్నారు. జీతభత్యాల్లో విపరీతమైన తేడాలున్నాయి. కనీస వేతనమే రాకుంటే న్యాయమైన వేతనం ఇంకెప్పుడు వస్తుందో ? డైరెక్టర్ల బోర్డుల్లో అసలైన కార్మిక ప్రతినిధులకు స్థానం కల్పించాలి. కార్మికులు బాగా ఉంటేనే పరిశ్రమ వృద్ధి చెందుతుంది. అప్పుడే తెలంగాణ అభివృద్ధి చెందుతుంది.

- దక్కన్ న్యూస్ ద

అందని పూలు దేవికర్పణ

# మీతో మేము...

**యాల పెద్దర్కిం నాశనంగాను, నా బతుకు నన్ను బత్క నియ్యరా.. వద్దనంగ పెండ్లిజేసింద్రు.. నేనేంజెయ్యను. వాల్ల జోలికి బోతలేను, వార్తకు బోతలేను నాయింటిమిదికొచ్చి కొట్టుడు తిట్టుడేంది ?. ఎవ్వరూ న్యాయం జెప్పరా.. న్యాయం పాడువడ, దేవుడు లేడా! అని ఏడ్చేది రాజన్న. అట్లా రాజన్నకు జరిగిన అవమానం, హింస, గేలి చేయడం ఎందుకో తెలుపకున్నా అట్లా చేసిన వాల్లపట్ల విపరీతంగా ద్వేషించేది. తర్వాత రాజన్న ఎటో వెళ్లిపోయిండు.**

తెలంగాణ హిజ్రా, ఇంటర్ సెక్స్, ట్రాన్స్‌జెండర్ సమితి నుంచి రచన, బిట్టు, వైజయంతి ఫోన్స్ చేసి 10-10-14 ఇందిరా పార్క్‌లో మా సమావేశముంది రావాలి అని చెప్పంగనే చిన్నప్పట్నించి వాళ్లతో ఉన్న యాదులన్ని గుప్పుమన్నయి. సమాజంలో అంటరాని వాళ్ల కన్న అంటరానివాల్లు వీల్లు.

బెల్లంపల్లి సింగరేణి కాలరీ బస్తీల పక్కనే హిజ్రాల బస్తి వుండేది. అప్పుడు (40 సం. కింద) కొజ్జోల బస్తీ అనేటోల్లు. యిప్పుడు ఆ పదము అవమానించేదని వాడటము లేదు. నాకు వాల్లందరు పేర్లతో సహా యింకా గుర్తే. చాలా గౌరవంగా మర్యాదగా వుండేటోల్లు, ప్రేమగా వాల్లు, చిన్ని పిల్లల పట్ల చాలా ముద్దు చేసేవాల్లు. వాళ్లంటే చాలా ప్రేముండేది. ఆడవాల్లందర్ని అక్కా, మగ వాల్లను బావా అనే వాల్లు. వాల్లతో వుండడం వాల్ల సమక్షంలో వుండడం మంచిగనిపించేది. అపురూపమనిపించింది. కొంత మంది మగవాల్లు జట్టు పెంచుకొని చీరలు కట్టుకున్నట్లు తెలిసేది. కొంత మంది అట్లా తెలువకపోయేది.

నా చిన్నప్పుడు నన్నుబాగా ఏడిపించిన అనుభవం యిప్పటికి మెలి పెడ్తుంటది. రాజన్న అని ఒకతను మాయింటి పక్కన గుడిసెలో వుండేది. దోతి మోకాల్లదాక టైట్‌గా వుండేది. రెక్కల బనీను కూడా గుత్తెంగా యేసుకొని కాటిక బొట్టు పెట్టుకొని నాజూకు, నాజూగ్గా మాట్లాడేది. ఉప్పరి పనికి పొయేది. చిన్న పిల్లల్ని ఎవర్నిగొట్టినా ఎత్తుకొచ్చుకొని ఆడిపిచ్చుకొని బిస్కిట్లు. పిప్పరమెట్లు కొనిచ్చేగి. అట్లా నన్ను మాయింట్లవాల్లు కొట్టినప్పుడల్లా ఎత్తుకొని అటీటు తిప్పి ముద్దుజేసేది. తినేవి కొనిచ్చేది. రాజన్న దగ్గరే వుంటే బాగుండు. అట్లాంటి ప్రేమ కుటుంబంలో దొర్కక పొయేది. అందుకే రాజన్నతోనే వుండాలనిపిచ్చేది. రాజన్నను ఆడోల్లు రాజన్నంటే, మగోల్లు 'రాజాలు' అని పిలిచేది. రాజన్న బతుకు రాజన్న బతుకుతున్నా తమ్ముల్లు, చుట్టాల మొగవాల్లు తిట్టిపొయేది కొట్టి పొయేది. యీ ఆడబుద్ది మార్చుకో, బట్టబాత మంచిగ గట్టుకో యీ ఆడిసెకలేంది అనీ పెండ్లాన్ని తీసుకొచ్చుకో.. యాడికి బొయినా వచ్చినా.. నీవల్ల తలెత్తుకోలేకపోతున్నమని కొట్టేటోల్లు. రాజన్న బాగా ఏడ్చేది. అసహాయంగ నా కేమి అర్తం కాక రాజన్నతోపాటు నేంగూడ ఏడ్చేది. యీల పెద్దర్కిం నాశనం గాను, నా బతుకు నన్ను బత్క నియ్యరా.. వద్దనంగ పెండ్లిజేసింద్రు.. నేనేంజెయ్యను. వాల్ల జోలికి బోతలేను, వార్తకు బోతలేను నాయింటి మిది కొచ్చి కొట్టుడు తిట్టుడేంది?. ఎవ్వరూ న్యాయం జెప్పరా.. న్యాయం పాడు వడ, దేవుడు లేడా! అని ఏడ్చేది రాజన్న.

అట్లా రాజన్నకు జరిగిన అవమానం, హింస, గేలి చేయడం ఎందుకో తెలుపకున్నా అట్లా చేసిన వాల్లపట్ల విపరీతంగా ద్వేషించేది. తర్వాత రాజన్న ఎటో వెళ్లిపోయిండు. యింకా కొన్నాల్లకు ఏదో అయి చనిపోయినట్లు తెలుసుగానీ పూర్తి వివరాలు తెలువలే. యాదొచ్చినప్పుడల్లా ఆ ప్రాణిని అట్లా హింసపెట్టాల్నా ఎట్లోకట్ల బత్కనిస్తే ఏంబొయింది అనుకునేది. రాజన్నను తన యిష్టమొచ్చినట్లుగా బత్కనియ్యలే... ఎక్కడికక్కడ గాయాలు జేసి చంపేసింది కుటుంబము, సమాజము.

అట్లా మా బస్తీ పక్కన హిజ్రాల బస్తీ వుండడం వల్ల రాజన్నతో వున్న అనుబంధం ప్రేమ వల్ల, రాజన్న మీద జరిగిన హింస, దౌర్జన్యాలు దగ్గరి నుండి చూసినందువల్ల వాల్లంటే గౌరవం, ప్రేమ. తర్వాత్తర్వాత కేరళ, తమిళనాడు, కర్నాటకల్లో సంఘాలు ఏర్పడ్డం, ఆత్మగౌరవ పోరాటాలు, వాల్ల సభలు, చర్చలు యింకా వాల్లకు దగ్గర జేసినయి.

సమాజంలో ఆడ, మగనే కాదు యింకా అనేక జెండర్ వైవిధ్యాలున్నయి. అగ్రకుల మగస్వామ్యం ట్రాన్స్‌జెండర్, హిజ్రాల పట్ల చాలా క్రూరంగా హీనంగా చూసింది. వాల్ల మీద అనేక దాడులు, దౌర్జన్యాలు చేసింది. మిగతా కింది కులాల మగవాల్లు, అడవాల్లు వాల్లపట్ల ద్వేషమున్నా అది ఆధిపత్య పితృస్వామ్య భావజాలం నుండే వచ్చిందనుకోవాలి.

పురాణాల్లో, చరిత్రల్లో చూస్తే అంతపురం ఆడవాల్ల రక్షణకోసం హిజ్రాల నుపయోగించే వాల్లని, ఆ కాపలా కోసం పెద్ద ఎత్తున బలి దానాలు జరిగేవని తెలుస్తది. హిందూ పురాణాల్లోనూ వీరికి సంబంధించిన అనేక ఉదంతాలున్నాయి. మరి, అదే హిజ్రాలను మానవత్వం లేకుండా మనుషులుగా గుర్తించకుండా అనేక దాడులు, అవమానాలు, ఎలాంటి మానవ హక్కులు, మానవచట్టాలు అమలుచేయని దమననీతి అమలు చేయడం దుర్మార్గం. సమాజంలో మనుషులుగా బతకగలిగే పరిస్థితిలేదు.

స్వతంత్ర తెలంగాణలో హిజ్రా, ట్రాన్స్‌జెండర్, ఇంటర్‌సెక్స్ సమితిగా ఏర్పడడం స్వాగతించాల్సిన అంశం. తెలంగాణ ప్రభుత్వం వారు కోరుతున్నట్లు వారికోసం సంక్షేమ మండలిని ఏర్పాటు చేయాలి. సుప్రీంకోర్టు యిచ్చిన నాల్సా తీర్పుననుసరించి రిజర్వేషన్లు ఉద్యోగరంగంలో కల్పించాలి. అమలు చేయాలి. వీరి మీద జరిగే దాడులను నేరాలుగా గుర్తిస్తూ ప్రత్యేక అత్యాచార నిరోధక చట్టం రూపొందించాలి. మహిళలకోసం అమలవుతున్న చట్టాల్ని హిజ్రాలక్కూడా వర్తింపజేయాలి. పబ్లిక్ ప్రదేశాల్లో ప్రత్యేక టాయిలెట్లు ఏర్పాటు చేయాలి. యింకా అనేక డిమాండ్స్ సమాజమ్ముందు పెట్టారు. వారి పోరాటానికి భుజం కలుపుదాము.

**– జూపాక సుభద్ర**

అందని మానిపళ్లకు ఆశపడ్డట్లు

# తెలంగాణలో చేనేత రంగ అభివృద్ధి



చేనేత రంగం భారత దేశ సంస్కృతిలో విశిష్టమైనది. భారతీయతకు రూపం అర్థం కల్పించింది చేనేత కళ. ప్రపంచవ్యాప్తంగా, ఎక్కడ లేని విధంగా, చేనేతకు ఆదరణ లభించిన దేశం భారతదేశం. అనేక దేశాలలో, ఈ వస్త్రాలను చేతితో నేయగల నైపుణ్యం కేవలం పర్యటన ప్రాంతాలకే పరిమితం అయినా, మన దేశంలో 13శాతం జౌళి ఉత్పత్తులు చేనేత ద్వార వస్తున్నాయి. భారతీయులు అవకాశం ఉంటె, వీలు అయితే, డబ్బులుంటె, చేనేత వస్త్రాల వైపే మోజు చూపుతారు. ఈ కళను, ఈ నైపుణ్యాన్ని ఆదరించే భారతీయులు అనేక మంది ఉన్నారు. తెలంగాణాలో కూడా చేనేత రంగం సజీవంగా ఉంది.

తెలంగాణాలో చేనేత రంగం విస్తృత స్థాయిలో ఉన్నది. అనేక వేల కుటుంబాలు దీని మీద ఆధారపడి బ్రతుకుతున్నాయి. నిజామాబాదు, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలలో మిణుకు మిణుకుంటున్న చేనేత, మిగతా జిల్లాలలో పూర్తిస్థాయిలో ఉన్నది. హైదరాబాదులో పాతపట్నం, కాటేదాన్ ప్రాంతంలో చేనేత కుటుంబాలూ ఉండేవి. తక్కువ సంఖ్యలో ఇప్పటికి ఉన్నారు. హైదరాబాద్ శివారు ప్రాంతాలలో ఆయా జిల్లాలకు అనుబంధంగా ఉన్న దిక్కుకు, చేనేత వలస వచ్చి కొందరు వృత్తిని కొనసాగిస్తున్నారు. మెదక్, కరీంనగర్ జిల్లాలలో పోలిస్తే పరిస్థితి కొంత దయనీయంగా ఉంది. మహబూబ్‌నగర్, నల్గొండ, వరంగల్ జిల్లాలలో 2005 వరకు పరిస్థితి బాగానే ఉన్నా, ఆ తరువాత క్రమంగా, ప్రత్యేకంగా 2009 నుంచి పరిస్థితి దిగజారింది.

ఇక్కడి చేనేత వస్త్రాలలో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన చిటికి, గద్వాల్, నారాయణపేట, వరంగల్, గొల్లభామ నేతలే గాక, తేలియా, హిమ్రూ తదితర నేత రకాలకు కూడా ప్రసిద్ధి. గద్వాల అనేది ఒక రకమైన నేతకు ప్రసిద్ధి. ఇది కేవలం మహబూబ్‌నగర్ మాత్రమే కాకుండా, కర్నూల్ జిల్లాలో కూడా అనేక గ్రామాలలో నేస్తారు. అట్లాగే, పోచంపల్లి వెరైటీగా ప్రసిద్ధి చెందిన చిటికి, టై అండ్ డై చేనేత నల్గొండ జిల్లాలోనే కాక, వరంగల్ జిల్లాలోని అనేక గ్రామాలలో నేస్తారు. సాధారణంగా చేనేత అంటే పత్తి, పట్టు వస్త్రాలే మదిలోకి వస్తాయి. తెలంగాణాలో ఉన్ని ఉత్పత్తులకు కూడా ప్రసిద్ధి. చీరలు, ధోవతులు, తువ్వాళ్లు, దుప్పట్లు, తివాచీలు, లుంగీలు, ఉత్త బట్ట కూడా చేనేత రంగం నుంచి వస్తున్న వస్త్రాలు. గొంగల్లు చాలా ప్రాంతాలలో నేసేవారు. ఇప్పటికి, జనగామ, మహబూబ్‌నగర్ వంటి ప్రాంతాలలో ఉన్ని సహకార సంఘాలు సజీవంగా ఉన్నాయి. చేనేతలో వస్త్రాల ఉత్పత్తిలో పూర్తిగా పద్మశాలి కులస్తులు తరతరాలనుంచి జీవనోపాధి పొందుతున్నారు. ఉన్నిలో కుర్మకులస్తులు ఉంటారు. ఇందులో ఇది వరకటి వైభవం లేక, ఆదాయం లేక, ఇతర వృత్తులలో ఉన్న ఆకర్షణ వల్ల గత ముప్పై సంవత్సరాలలో అనేక కుటుంబాలు ఈ ఉపాధి నుంచి, వృత్తి నుంచి, ప్రాంతం నుంచి వలస వెళ్ళిపోయారు. పోతున్నారు. బహుశ, తెలంగాణాలో వలస వెళ్ళిన మొట్ట మొదటి కుటుంబాలు చేనేత రంగం నుంచే. వీళ్ళు గుజరాత్, మహారాష్ట్ర వంటి ప్రాంతాలకు వలస వెళ్ళినారు. కొన్ని కుటుంబాలు, కోస్తాంధ్ర ప్రాంతాలకు కూడా వెళ్ళినాయి. అనేక మంది పద్మశాలి యువకులు మహారాష్ట్రలోని భివండి వెళ్ళి పవర్లూం పరిశ్రమలలో కార్మికులుగా చేరి, పని నేర్చుకుని, మళ్ళీ ఇంటికి వచ్చి ఇక్కడ మరమగ్గాలు ఏర్పాటు చేసుకున్న వారున్నారు. అనేక మంది సూరత్ వెళ్ళి, అక్కడ ఇతర వృత్తులకు మారి జీవిస్తున్నారు. కరీంనగర్, వరంగల్, నిజామాబాదు జిల్లాలలోని అనేక గ్రామాల నుంచి గల్ఫ్ దేశాలకు, లేదా పైన చెప్పిన రాష్ట్రాలకు వెళ్లి మెరుగైన జీవితం సాధించిన కుటుంబాలు ఉన్నాయి. నష్టపోయిన వాళ్ళు అధికులు. ఆరోగ్యం చెడిపోయి, చెడు అలవాట్లకు బానిసలు అయ్యి, మోసపోయి, ఉన్నది పోగొట్టుకుని, అప్పులు చేసి

అందరికన్న తాడిచెట్టు పెద్ద

మళ్ళి పోగొట్టుకుని చితికిపోయిన కుటుంబాలు అనేకం. వలస వెళ్ళిన ప్రాంతం లోనే ప్రాణాలు కోల్పోయి కుటుంబ సభ్యుల ఆఖరి చూపుకు నోచుకోని అభాగ్యులు కూడా ఉన్నారు. ఇక్కడనే ఉంది, వారసత్వ వృత్తిని వదిలిపెట్టి చదువుకుని విజ్ఞులై, ఉపాధ్యాయులు, ప్రభుత్వ ఉద్యోగులు, రచయితలు, విలేకరులు, ఇతర 'సృజన' పోషించే వృత్తులకు మళ్ళిన చేనేత కుటుంబాలు ఉన్నాయి. నిజామాబాదు, కరీంనగర్, వరంగల్ జిల్లాలలో మహిళలు ఎక్కువగా బీడీ కార్మికులుగా మారారు.

తెలంగాణాలో ఈ పరిస్థితి రావడానికి అనేక కారణాలున్నాయి. అందులో ఎక్కువగా ఆయా ప్రభుత్వాలు తీస్కున్న నిర్ణయాలు, అవసరానికి సరి అయిన నిర్ణయాలు తీసుకొని కారణంగానే, చేనేత కుటుంబాలూ తమకు ఇష్టమైన, అనుకూలమైన వృత్తిని వదిలిపోవాల్సి వచ్చింది. మంచి పరిస్థితులు ఉంటె అనేక మంది, తమ ఊర్లో, తమ బంధువర్గం మధ్య, తమకిష్టమైన వృత్తి చేసుకుంటూ జీవించే అవకాశం కోసం ఎదురు చూస్తున్నారు. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం ఆ పరిస్థితిని కల్పిస్తుంది అని ఆశిస్తూ, ఆ పరిస్థితి కల్పనకు అవసరమైన విధాన మార్పులు ఇక్కడ ప్రస్తావిస్తున్నాను. ముందుగా, సమస్యను కూడా అర్థం చేసుకోవాలి. ఆధునిక కాలంలో చేనేత నుంచి భవిష్యత్తు ఉంది. దానిని అందుకోవాల్సిన బాధ్యత తెలంగాణ సమాజం మీద ఉంది.

**దయనీయ స్థితి:** చేనేత కుటుంబాల ఆదాయం. దేశంలోని ఇతర ప్రాంతాల వలె, సరిపోయినంత లేకపోవడం ప్రధాన సమస్య.

**తగ్గుతున్న వైవిధ్యం:** తెలంగాణ చేనేత రంగం అనేక రకాల ఉత్పత్తులను అందించే స్తోమత ఉన్నా, క్రమంగా, కొన్ని రకాలు కనుమరుగు అవుతున్నాయి.

**పెరుగుతున్న పోటీ:** చేనేతకు మొదటి నుంచి కూడా పోటీ యాంత్రీకరణ వల్లనే. చేనేత పరిశ్రమ అనైతిక పోటి వల్ల, ప్రభుత్వ వివక్ష వల్ల నష్టపోతున్నది. కృత్రిమ నూలుతో చేసిన వస్త్రాలకు కూడా, ధర తక్కువ కావడంతో, మార్కెట్ పెరిగింది. కృత్రిమ నూలు వస్త్రాల దిగుమతి పెరిగింది. ఉపయోగించే నూలు ధరల మధ్య విపరీత భేదం ఉండడం వల్ల కూడా, చేనేత వస్త్రాల ధర ఎక్కువ అయ్యి, వినియోగదారుల ఆదరణ తగ్గుతున్నది.

**కుటుంబాలలో మార్పులు:** చేనేత వృత్తి ఒక కుటుంబ వృత్తి. కనీసంగా ఇద్దరు. సాధారణంగా భార్య భర్త కలిసి పనిచేస్తే కానీ ఉత్పత్తి బయటకు రాదు. ఒకప్పుడు, ఉమ్మడి కుటుంబాలు ఉన్నప్పుడు, చేనేత ఉత్పత్తి చాలా సులభంగా జరిగేది. ఆదాయం తగ్గిన కొద్ది, ఆధునికత పెరుగుతున్న కొద్ది, కుటుంబంలో సభ్యుల తగ్గడంతో, భార్యాభర్తల మీద పని ఒత్తిడి పెరిగింది. ముఖ్యంగా మహిళల మీద ఇంటి పని, పిల్లల పనితో పాటు వృత్తి పని పెరగడంతో అనేక సమస్యలు వచ్చిన్నాయి. ఒకప్పుడు పిల్లలు కూడా సహాయపడే వాళ్ళు. చదువుల పేరిట, ఇతర వ్యాపకాల వల్ల పిల్లలకు ఈ పని పట్ల ఆసక్తి లేకపోవటం, వారసత్వంగా అదే పని ఇవ్వలేక తల్లితండ్రుల వత్తిడి కూడా తగ్గింది.

ఆదాయం ఎక్కువ లేకపోవడంతో, కొన్ని ఇండ్లల్లో భర్త వేరే పనికి పోతే, భార్య నేత పనిచేయడం, భర్త ఇంటికి వచ్చినాక సహాయం చేయడం కూడా కనిపిస్తుంది. భర్త ఆత్మహత్య చేసుకుంటే, పూర్తిగా మహిళనే చేనేత పని చేసుకోవాల్సి వస్తుంది. ఒంటరి మహిళలు, లేదా మహిళలు మాత్రమే ఉన్న కుటుంబాలూ కూడా ఉన్నాయి.

**ఆదాయం ఎక్కువ లేకపోవడంతో, కొన్ని ఇండ్లల్లో భర్త వేరే పనికి పోతే, భార్య నేత పనిచేయడం, భర్త ఇంటికి వచ్చినాక సహాయం చేయడం కూడా కనిపిస్తుంది. భర్త ఆత్మహత్య చేసుకుంటే, పూర్తిగా మహిళనే చేనేత పని చేసుకోవాల్సి వస్తుంది. ఒంటరి మహిళలు, లేదా మహిళలు మాత్రమే ఉన్న కుటుంబాలూ కూడా ఉన్నాయి. ఇన్ని కష్టాలు వచ్చినా, చేనేత వృత్తి అనేక రకాలుగా కొనసాగిస్తున్న కుటుంబాలూ, వ్యక్తులు అనేకం.**

ఇన్ని కష్టాలు వచ్చినా, చేనేత వృత్తి అనేక రకాలుగా కొనసాగిస్తున్న కుటుంబాలూ, వ్యక్తులు అనేకం. వారికి ఈ వృత్తి పట్ల ఉన్న మక్కువ అనీర్వచనీయం. నీడ పట్టున, గౌరవం, కళ వచ్చి సంతృప్తి కలిగించే వృత్తి కాబట్టి చాల గ్రామీణ కుటుంబాలకు ఇదే ఆధారం. వారికి ఆదాయం పెరిగే మార్గం ఉంటె, అంతకంటే భాగ్యం ఉండదు.

**చేనేత రక్షణ మృగ్యం:** నిధుల లేమి, లోపించిన చిత్తశుద్ధి, సమన్వయ లేమి, అవగాహన లోపం, వివక్ష, కొరవడిన సానుభూతి, చట్టాలలో లొసుగులు వంటి కారణాల వల్ల చేనేత రక్షణ ఉద్దేశించిన చట్టాలు, ప్రభుత్వ విధి విధానాలు, చేనేత ఉపయోగం లేకుండా 'ఉత్సవ విగ్రహ' పాత్రకు మిగిలిపోయినాయి. కాని ఆధునిక 'బకాసుర' యంత్ర-ఆధార వస్త్ర ఉత్పత్తి ప్రభుత్వ సబ్సిడీల సహకారంతో, అధికారుల అవాజ్య ప్రేమ తోడుగా, 'నకిలి' చేనేత వస్త్రాలను మార్కెట్లో ప్రవేశపెట్టి అనైతిక పోటి నెరుపుతూ చేనేత ఉపాధి దెబ్బ తీస్తున్నారు.

**వివక్ష మీద వివక్ష:** స్వర్ణాంధ్రప్రదేశ్ పేరిట, విజన్ 2020 పేరుతో అప్పటి ప్రభుత్వం, చేనేత రంగాన్ని నిర్లక్ష్యం చేయడంతో చేనేత కార్మికుల ఆత్మహత్యలు పెరిగాయి. 1997లో చేనేత రంగానికి ప్రణాళిక వ్యయం కేవలం రూ.26 కోట్లే. ఈ రాజకీయ, పాలక నిర్లక్ష్యం యొక్క పరిణామ స్వరూపం, చేనేత కార్మికుల ఆత్మహత్యలు, దాదాపు ఏడు ఏళ్ళ దాక కన పడుతుంది. మన రాష్ట్రంలో 1999-2000 నుంచి 2002-03 మధ్య నాల్గు సంవత్సరాలకి గాను రూ.254.49 కోట్లు కేటాయిస్తే, 2005-06 నుంచి 2008-09 మధ్య నాల్గు సంవత్సరాలకు రూ.491.62 కోట్ల కేటాయింపు జరిగింది. రాజకీయంగా సాధించలేనిది. ఆత్మహత్యల ద్వార తమ గోడు ప్రభుత్వానికి, ప్రపంచానికి వినిపించగలిగారు. దాని పర్యవసానమే 2009-10లో, చేనేత కేటాయింపు రుణమాఫీ పథకంతో కలిపి రూ.391.94 కోట్లకు పెరిగింది. కేటాయింపులు ఎన్ని ఉన్నా, రాజకీయంగా పోరాడి, సాధించుకున్నా, అధికారుల నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం వల్ల ఈపాటి కేటాయింపులు సరిగ్గా ఖర్చు కాకపోవడం చేనేత రంగాన్ని పీడిస్తున్న ఇంకొక అంశం. 1997-98లో రూ.57.26 కోట్లు

అందరికి శకునం చెప్పే బల్లి, తానుపోయి కుడితిలో పడ్డట్లు

మాత్రమే కేటాయిస్తే, రూ.26.41 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు - దాదాపు యాభై శాతం మాత్రమే ఖర్చు జరిగింది. ఆరు సంవత్సరాల కా లంలో ఖర్చు కేటాయింపు కంటే తక్కువగానే ఉంది. 2004 ఎన్నికల తరువాత, చేనేత కార్మికుల ఆత్మహత్యల నేపథ్యంలో, పరిస్థితిలో కొంత మార్పు వచ్చింది. 2005-06, 2006-07 సంవత్సరాలలో చేనేత రంగం మీద ఖర్చు కేటాయింపుల కంటే ఎక్కువగా ఉంది. 2005-06లో రూ. 76.68 కోట్లు కేటాయిస్తే, రూ.80.27 కోట్లు ఖర్చు అయింది. 2006-07లో రూ.99.52 కోట్లు కేటాయిస్తే, రూ.136.25 కోట్లు ఖర్చు అయింది. ఖర్చు పెంచడమే కాకుండా, ఈ కాలంలో చేనేత కుటుంబాలకు అవసరమైన ఇల్లు, పింఛను పథకాలు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది. తదుపరి, 2009లో వోట్ ఆన్ ఎకౌంటులో పెట్టి, ఎన్నికల తరువాత ఆమోదించిన చేనేత రంగానికి రుణమాఫి పథకం, చేనేత కుటుంబాలలో కొత్త ఆశలు నింపింది. 2009-10లో దీని అమలు సరిగ్గా చేయకపోవడంతో ఖర్చు అయింది కేవలం రూ.44.38 కోట్లు మాత్రమే. రాజకీయంగా పోరాడడం, ఒక ఎత్తు అయితే, అధికారులు, ప్రభుత్వ యంత్రాంగ నిర్లక్ష్యం కూడా చేనేత కుటుంబాలకు ఒక సవాలుగా మారింది.

రాష్ట్రంలో చేనేత బడ్జెట్ చాల తక్కువ. ఇంకా, అది తగ్గుతూ వస్తుంది. పెరగాల్సింది పోయి కేటాయించిన నిధులలో కూడా జౌళి రంగానికి, పవరలూం రంగానికి, జీతాలకు పోను, నికరంగా చేనేత రంగానికి మిగిలేది చాల తక్కువ. అనేకసార్లు, కేంద్రం ఇచ్చే నిధులను అడగక నిధులు మురిగి పోయినాయి. పథకాల సంఖ్య తగ్గించేవారు. పథకాల అమలులో అనేక లోపాలు. అవినీతి ఉంది. ఇవన్ని కాక, తెలంగాణ ప్రాంతానికి వచ్చే నిధులు ఇంకా తక్కువ. ఆప్కో సంస్థలో కూడా అంతే. పేరుకు అన్ని జిల్లాలకు డైరెక్టర్లు ఉన్నా, తెలంగాణ సహకార సంఘాలకు అవసరమైన నిధుల మంజూరులో సమస్యలు. అందునా, అవసరమైన జిల్లాలకు కాకుండా పలుకుబడి కలిగిన జిల్లాల మీద ఎక్కువ ప్రేమ కనపడుతుంది.

**నూలు కొరత:** చేనేత రంగానికి కావాల్సిన ముడి నూలును ఉత్పత్తి చేసేది రైతులు. కానీ, పత్తి నూలు తెలంగాణలోని అన్ని జిల్లాలలో దొరకదు. హైదరాబాద్ రావాల్సిందే. అనేక గ్రామాలలో చేనేత ఉత్పత్తి జరుగుతున్నా, వారికి కావాల్సిన నూలు (పత్తికానీ, పట్టుకానీ) దొరికే అవకాశాలు తక్కువ. దగ్గర్లో సహకార సంఘం ఉంటె కొంత మేలు, లేదంట శూన్యం. పత్తి, పట్టు నూలు ధరలు విపరీతంగా, అడ్డగోలుగా పెరగడం ఇంకొక సమస్య. చేనేత కార్మికులు వారికి కావాల్సిన నూలు అధిక ధరలకు, దూర ప్రాంతాలకు పోయి తీసుకురావడంతో ఖర్చులు పెరిగి ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ జిల్లాలలోనే ప్రత్తి విస్తృతంగా పండుతుంది. కానీ, నూలు మిల్లులు కూడా ఇక్కడ లేవు. ఒక్కప్పటి సహకార నూలు మిల్లులను ప్రభుత్వం మూసేయడం వల్ల ఉన్న ఆసరా పోయింది. అట్లాగే పట్టు ఉత్పత్తి పరిశ్రమ కూడా తగ్గిపోయింది. దానితో, పట్టు నూలు ఎక్కడి నుంచో వస్తుంది. ధర ఎక్కువ. చేనేత పరిశ్రమకు అనుబంధంగా ఉన్న ప్రత్తి ఉత్పత్తి ప్రక్రియలను మళ్లీ పునర్ జీవింప చేయాలి.

**తెలంగాణలో చేనేత అభివృద్ధికి మార్గాలు:** పైన పేర్కొన్న పరిస్థితి దృష్ట్యా, పర్యావరణ, దేశ, స్వావలంబన ప్రేమికులు చేనేత రంగాన్ని ప్రోత్సహించాలి. చేనేత రంగాన్ని ప్రోత్సహిస్తే మంచి రంగులతో కూడిన, మంచి డిజైన్ కలిగిన వస్త్రాలు, సహజ నూలుతో నేసిన వస్త్రాలు ధరించే అవకాశం వినియోగదారులకు కలుగుతుంది. అనేక కుటుంబాల ఉపాధి కొనసాగుతుంది. ఇంకా చాల కుటుంబాలు సుస్థిరమైన ఉపాధి పొంద వచ్చు. పర్యావరణ వనరులను కాపాడుకోవచ్చు. ప్రభుత్వ నిధుల మీద అనవసర భారం తగ్గించవచ్చు. పర్యావరణాన్ని కాపాడుతూ, గ్రామీణ స్థాయిలో ఉపాధి కల్పిస్తూ, ఆర్థిక రంగం మీద భారం పడకుండా మనగలిగే సామర్థ్యం కేవలం చేనేత రంగానికి ఉంది.

**రాజకీయంగా పోరాడడం ఒక ఎత్తు అయితే, అధికారులు, ప్రభుత్వ యంత్రాంగ నిర్లక్ష్యం కూడా చేనేత కుటుంబాలకు ఒక సవాలుగా మారింది. రాష్ట్రంలో చేనేత బడ్జెట్ చాల తక్కువ. ఇంకా, అది తగ్గుతూ వస్తుంది. పెరగాల్సిందిపోయి కేటాయించిన నిధులలో కూడా జౌళి రంగానికి, పవర్ లూం రంగానికి, జీతాలకు పోను, నికరంగా చేనేత రంగానికి మిగిలేది చాల తక్కువ. అనేకసార్లు, కేంద్రం ఇచ్చే నిధులను అడగక నిధులు మురిగిపోయినాయి.**

చేనేత రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు పెరగాలి. కనీసం రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయింపులు జరగాలి. చేనేతకు అవసరమైన రుణాలు బ్యాంకుల ద్వార పావల వడ్డీకి అందించాలి. ఒక ప్రత్యేక బ్యాంకు ఏర్పాటు చేస్తే ఇంకా మంచిది. సహకార ఉత్పత్తి విధానాలకు ప్రథమ స్థానం కల్పిస్తూనే, ప్రోత్సహమిస్తునే, ఇతర ఉత్పత్తి పద్ధతులకు సరి అయిన మద్దతు ప్రభుత్వం ఇవ్వాలి. సమస్యలలో ఉన్న సహకార సంఘాలకు తగిన వసతులు కల్పించి, వాటిని చిగురింపచేయాలి. కొత్త సహకార సంఘాలకు ప్రోత్సహమివ్వాలి. మహిళా సహకార సంఘాల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి.

తెలంగాణాలో పత్తి నూలు మిల్లుల కొరకు ప్రభుత్వం తగిన విధానం ప్రకటించాలి. వికేంద్రీకృత టెక్నాలజీ ద్వార, చిన్న నూలు మిల్లులకు ప్రాధ్యానత ఇవ్వాలి. ప్రత్తి రైతుకు, చేనేత కార్మికులకు నేరుగా సంబంధం ఏర్పరచాలి. పట్టు రీలింగ్ పరిశ్రమకు ప్రోత్సహమివ్వాలి.

చేనేత ఉత్పత్తుల మార్కెట్లను కాపాడడానికి చేనేత రక్షణ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలి. మార్కెట్ వసతులు, సౌకర్యాలు కల్పించాలి. ఎగుమతులకు అవకాశం కల్పించాలి.

చేనేత సంక్షేమ పథకాలు చేపట్టి, వృద్ధులకు, ఒంటరి మహిళలకు, పిల్లలకు అవసరమైన సంక్షేమ పథకాలు చేపట్టి, నిధులు చేకూర్చి, పారదర్శకంగా అమలు చేయాలి. విద్య,వైద్యం సౌకర్యాలు కల్పించాలి.

తెలంగాణకు ప్రత్యేక అపెక్స్ సహకార సంస్థ ఏర్పాటు చేసి ఈ ప్రాంత సహకార సంఘాలకు తగిన వనరులు అందించాలి. ఉత్పత్తుల మార్కెటింగ్ చేయాలి.చేనేత కార్మికులకు కనీస రోజు కూలి వచ్చే విధంగా కనీస వేతనాల చట్టం అమలు చేయాలి. **- డి.నరసింహారెడ్డి**

అందరికి నేను లోకువ నాకు సంబి లోకువ

# తెలంగాణా చరిత్ర పునర్ మూల్యాంకనం జరగాలి



'తెలంగాణలో కొత్త చారిత్రిక స్థలాలు' పుస్తకాన్ని కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో అవిష్కరిస్తున్న ప్రముఖులు. చిత్రంలో సంకేపల్లి నాగేంద్ర శర్మ, డా.మలయశ్రీ, పుస్తక రచయిత డా.ద్యావనపల్లి సత్యనారాయణ, గాజోజు నాగభూషణం, యం.వేదకుమార్, అన్నవరం దేవేందర్, బూర్ల వేంకటేశ్వర్లు

తెలంగాణా చరిత్ర, సంస్కృతి ఎంతో గొప్పదని, జైన తీర్థంకరుని కుమారుడైన బాహుబలి తెలంగాణా వాడేనని, నిజామాబాద్ జిల్లా బోధన్ కేంద్రంగా దక్షిణాపథాన్ని పాలించిన అస్మక రాజ్యరాజు అని ప్రముఖ చరిత్రకారుడు, తెలంగాణ పర్యాటక, చరిత్ర పరిశోధకులైన డాక్టర్ ద్యావనపల్లి సత్యనారాయణ రాసిన 'తెలంగాణాలో కొత్త చారిత్రిక స్థలాలు' అనే గ్రంథావిష్కరణ సభలో ప్రసంగించిన వక్తలు అన్నారు. ఇంతటి గొప్ప విశిష్ట చరిత్ర వున్న తెలంగాణా సంస్కృతి, చరిత్ర పునర్ మూల్యాంకనం జరగాలని, వలసవాదుల చరిత్ర వక్రీకరణల్ని తిప్పికొట్టాల్సిన సమయం వచ్చిందని, తెలంగాణా చరిత్ర, సాహిత్యాలను పునర్ నిర్మించుకోవాలని పేర్కొన్నారు. డా. ద్యావనపల్లి రాసిన ఈ గ్రంథాన్ని ప్రముఖ చరిత్రకారులు, శతాధిక గ్రంథకర్త డా.మలయశ్రీ జూలై 18న కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో లాంఛనంగా ఆవిష్కరించారు. రచయిత సత్యనారాయణ కాలక్షేపానికి తెలంగాణా టూరిజం అంశాలపై పరిశోధన చేయలేదని, ఎంతగానో డబ్బును, శ్రమను ఖర్చుచేసి నిగ్గదీసి పరిశోధించి విలువైన అంశాలను మనకందించాడని, ఈ పుస్తకంలోని అంశాలు వివిధ పత్రికల్లో వచ్చాయని, కొత్త అంశాలను ఎన్నింటినో ఇందులో చేర్చాడని డా. మలయశ్రీ అన్నారు. 'ఈ చారిత్రిక పుస్తకం నాచే ఆవిష్కరింపబడటం ఆనందంగా వుందని' అన్నారు. యువ పరిశోధకుడైన డా. ద్యావనపల్లికి ఎంతో భవిష్యత్తు వుందని, పెద్దల పట్ల గౌరవం వుందని కితాబు ఇచ్చారు. కరీంనగర్ జిల్లాకు చెందిన డా. ద్యావనపల్లి జిల్లాలోని కాకతీయులు కట్టించిన నగునూర్ దేవాలయాలపై పరిశోధించాలని, రామప్పకంటే ఇవి పాత దేవాలయాలని అన్నారు. పరిశోధనాంశాలను తెచ్చేటప్పుడు పురాణాలతో ముడిపెట్టాల్సిన అవసరం లేదని డా.మలయశ్రీ తెలిపారు. తెలంగాణ రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సభకు అధ్యక్షత వహించిన తెలంగాణా రచయితల వేదిక ప్రధాన కార్యదర్శి గాజోజు నాగభూషణం మాట్లాడుతూ.. తెలంగాణలోని సహజ వనరులైన గుట్టలను, పాత దేవాలయాలను కాపాడుకోవాల్సిన అవసరం వుందని, గ్రానైట్ పేరిట వీటిని విధ్వంసం చేయడం సరికాదని అన్నారు. అందమైన భవంతుల నగిషీలకై విదేశాలకు ఈ గుట్టల్ని గ్రానైట్‌గా మార్చి చేరవేయడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. జిల్లావాసియైన డా. ద్యావనపల్లి చక్కటి చరిత్ర పరిశోధకుడని, గిరిజన సంక్షేమశాఖలో డిప్యూటీ డైరక్టర్‌గా పనిచేస్తూనే, తెలంగాణా కోసం తన వంతుగా చారిత్రిక పరిశోధనలు చేయడం అపూర్వమని శ్లాఘించారు. తెలంగాణ రిసోర్స్ సెంటర్ చైర్మన్ ఎం.వేదకుమార్ మాట్లాడుతూ..తెలంగాణాలో అనేక చారిత్రక, టూరిజం ఆవిష్కరణ చేస్తూ పరిశోధనల ద్వారా తన సత్తాచాటుకుంటున్న డా. ద్యావనపల్లి అభినందనీయుడన్నారు. శాస్త్రీయ కోణంలో చారిత్రిక పరిశోధనలుండటం వల్లే, తాను వీరి పుస్తకాల ముద్రణకు ముందుకు వస్తున్నట్లు తెలిపారు. మన తెలంగాణా ప్రాంత సంస్కృతిని, నాగరికతను సంరక్షించుకోవాలని, చారిత్రికమైన గుట్టలను, సహజ వనరులను దోపిడి కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, ఇందుకు అవసరమైతే మరో ఉద్యమం చేయడానికి తెలంగాణా వాదులు సిద్ధంగా వుండాలని పిలుపునిచ్చారు. డా.ద్యావనపల్లి చారిత్రిక పరిశోధనలు తెలంగాణా అస్తిత్వానికి చక్కటి సంపదలని అన్నారు. చారిత్రిక అంశాలు కనుమరుగుకాకుండా చూసుకోవాలని, వనరుల సంరక్షణ ప్రస్తుతం ముఖ్యమైందని అన్నారు. వారం వారం తెలంగాణా రిసోర్స్ సెంటర్ కార్యాలయంలో జరుగుతున్న చర్చావేదికలపై మేధావుల ఆసక్తి పెరిగిందని అన్నారు. తెలంగాణా చారిత్రికాంశాలు, సాంస్కృతికాంశాల పరిరక్షణపై ఒక చట్టం తేవాలని ఆయన సూచించారు. తెలంగాణ చారిత్రికాంశాలు, సాంస్కృతికాంశాల పరిరక్షణపై ఒక చట్టం తేవాలని ఆయన సూచించారు. ఇందులకై మేధావులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణా లోని చారిత్రిక, టూరిజం అంశాల్ని గుర్తించి, డాక్యుమెంటేషన్ చేయా

ల్సి వుందని అన్నారు. చెట్లను కాపాడుకోవాలని, ఇసుక మాఫియా ఆగడాలను ఆపేయాలని ఆయన అన్నారు. దక్కన్ సంస్కృతిలో భాగమైన గుట్టలను సంరక్షణ ఆవశ్యకతను వివరించారు. చరిత్రకారుడైన సంకేపల్లి నాగేంద్రశర్మ మాట్లాడుతూ.. తెలంగాణాను ఇసుక, గ్రానైట్ మాఫియాలు దోచుకుంటున్నాయని, ఈ మాఫీయాలను అరికట్టకపోతే తెలంగాణా చారిత్రికంగా, భౌగోళికంగా, సాంస్కృతికంగా బలహీనమవుతుందని అన్నారు. వనరుల పరిరక్షణకై ఉద్యమించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు. సాహితీవేత్త అన్నవరం దేవేందర్ మాట్లాడుతూ.. గ్రానైట్ మాఫియా దందాపై మౌనం సరికాదని అన్నారు. మేధావులు స్పందించాలని, పాలకులు మేల్కొనాలని అన్నారు. వనరుల పరిరక్షణ ముఖ్యమని, యువకుడైన డా. ద్యావనపల్లి పరిశోధనలు అద్భుతమని తెలిపారు. సమాజం కోసం జాతి చరిత్రను మూలాలను మరువరాదని, తెలంగాణ కోసం పనిచేస్తున్న డా. ద్యావనపల్లి అభినందనీయుడని తెలంగాణా రచయితల వేదిక జిల్లా అధ్యక్షుడు బూర్ల వేంకటేశ్వర్లు అన్నారు. గ్రంథ రచయిత డా. ద్యావనపల్లి మాట్లాడుతూ, పుష్కరాల సందర్భంగా కోటిలింగాల పుష్కర క్షేత్రంలో ఆవిష్కరింపబడాల్సిన ఈ గ్రంథం ట్రాఫిక్ జాం వల్ల కరీంనగర్ ప్రెస్ భవన్‌కు మారిందని, తన సొంత జిల్లా కేంద్రంలో ఆవిష్కరింపబడటం ఆనందంగా వుందని అన్నారు. తెలంగాణా చరిత్ర, టూరిజం అభివృద్ధికై తాను వ్యయ ప్రయాసలకోర్చి పర్యటనలు చేస్తు, పుస్తకాలు రాస్తున్నానని తెలిపారు. తాను ఉన్నతాధికారియైనా నిజాయితీగా పనిచేస్తూనే తన జీతంలో కొంత మొత్తాన్ని పరిశోధనలకు వెచ్చిస్తున్నట్లు చెప్పారు. తాను ఇంతవరకు 18 పుస్తకాలు రాసినట్లు, ఇందులో 10 సొంతంగా రాశానని, మిగతావి సంపాదకత్వం వహించినవని అన్నారు. తన గ్రంథాలు తెలంగాణా టూరిజం శాఖకు వరాలని, ఇందులోని కొన్ని అంశాల అభివృద్ధికి టూరిజం శాఖ ముందుకు వచ్చిందని అన్నారు. తన గ్రంథాలు వివిధ విశ్వవిద్యాలయాలకు పాఠ్యాంశాలుగా వున్నాయని అన్నారు. తాను రాసిన విహార స్థలాల గ్రంథం వల్ల టూరిస్టులు వాటిని సందర్శిస్తూ, టూరిజం, ట్రాన్సుపోర్టు శాఖకు ఆదాయం తెచ్చిపెడుతున్నారని అన్నారు. తనకు ఆత్మవిశ్వాసం ముఖ్యమని అంటూ, తెలంగాణా చారిత్రిక పర్యాటకం కోసం పని చేస్తున్నట్లు తెలిపారు. తన పరిశోధనల్లో శాస్త్రీయ కోణం వుంటుందని, అలాగే ముఖ్యమైతే పురాణ అంశాలను పాఠకుల ముందుంచుతున్నట్లు తెలిపారు. ఏవీ వందశాతం శాస్త్రీయతగా వుండవని అన్నారు. ఆత్మవిశ్వాసంతో రాస్తేనే పరిశోధక రచనలపై పాఠకుల ఆదరణ వుండి తీరుతుందని అన్నారు. తెలంగాణా పుష్కరాలపై తాను పరిశోధనలు చేసినట్లు తెలిపారు. తెలంగాణ సంస్కృతిని అభివృద్ధి చేయడానికి పరిశోధనలు ముందు ముందు జరగడానికి తన రచనలు ఉపకరిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు, రచయితలు పాల్గొన్నారు.

**– సంకేపల్లి నాగేంద్రశర్మ, కరీంనగర్**

(ఈ పుస్తకం కొనుగోలు చేయదల్చిన వారు దక్కన్‌ల్యాండ్ చిరునామా, మెయిల్ఐడీ, ఫోన్ నెంబర్‌లలో టీఆర్‌సీని సంప్రదించవచ్చు. వెల రూ. 150)

## విప్లవ తార చలసాని ప్రసాద్



అలసట మాటే తెలియని చైతన్య సమన్వితుడు ఇక సెలవని చిరునవ్వుతో నిష్క్రమించాడు. కమ్యూనిస్టు ఉద్యమాన్ని తిలకించి, వామపక్ష భావజాలాన్ని మనసారా విశ్వసించి, సకలలోక కల్యాణమే సమ్మతమని, అదే తన మతమని మనసా వాచా నమ్మిన కమ్యూనిస్టాగరిష్టుడు.. విప్లవ రచయితల సంఘం వ్యవస్థాపకుడు, ప్రముఖ సామాజిక ఉద్యమకర్త చలసాని ప్రసాద్ ఇకలేరు. ఏపీ రాష్ట్రంలోని విశాఖపట్నం సీతమ్మధారలోని స్వగృహంలో ఆయన తీవ్ర గుండెపోటుకు గురై తుదిశ్వాస విడిచారు. విప్లవ యోధులు ఎక్కడ నేల కొరిగినా, అడవి బిడ్డలకు ఎక్కడ అన్యాయం జరిగినా నేనున్నాననే ఆ సమరోత్సాహవంతుడు పడమటి కొండల దిశగా సాగిపోయాడు. సాహితీరథాన్ని విప్లవమార్గం పట్టించి, విరసం అవతరణలో కీలక పాత్ర ధరించి, సముద్రమంత ఉత్సాహానికి ప్రతిరూపమైన ఆ పుస్తకాల ఆస్తిపరుడు విశాఖకు తుది వీడ్కోలు పలికాడు.

ఆయనో కాకలు తీరిన కమ్యూనిస్టు యోధుడు. రేపటి తరానికి దిక్సూచీగా వెలుగొందే అరుణతార.. ఉద్యమాలే ఊపిరి. అన్నింటికీ మించి నిబద్ధత కలిగిన మానవతావాది. పెన్ను గన్నుగా గర్జించిన ఓ విప్లవకారుడు కృష్ణా జిల్లా భట్ల పెనమర్రు గ్రామంలో కమ్యూనిస్టు కుటుంబం బసవయ్య, వెంకటనర్సమ్మలకు 1932 డిసెంబరు 8 వ తేదీన చలసాని జన్మించారు. కమ్యూనిస్టు కుటుంబంలో పుట్టి మార్క్సిజాన్ని అవపోసనపట్టి మావోయిస్టు పంధాను ఎంచుకున్న చలసాని ఎనిమిది పదుల వయస్సులో కూడా కలమే ఆయుధంగా వ్యవస్థలో లోపాలను ఎత్తిచూపారు. సోదరునితో సహా ముగ్గురు కుటుంబసభ్యులు తెలంగాణ సాయుధ పోరాటంలో సమిధలు కావటమే ఆయనను సైద్ధాంతిక దృక్పథం దిశగా ఆలోచింపచేసింది. కుల, మత, వర్గ రాజకీయాలకు వ్యతిరేకంగా సాహిత్యోద్యమ ప్రస్థానం సాగించారు. తుదిశ్వాస వరకు నమ్ముకున్న సిద్ధాంతమే ఊపిరిగా కలాన్ని ఎక్కుపెట్టి విప్లవోద్యమానికి వెన్నుదన్నుగా నిలిచారు. ఓ వైపు అధ్యాపకునిగా మరోవైపు సాహితీవేత్తగా యువతరాన్ని మేల్కొలిపేందుకు చలసాని అనేక రచనలు చేశారు. మహాకవి శ్రీశ్రీ కవితా ప్రస్థానాన్ని సంకలనంగా ముద్రించారు. సామాజిక రచయితలైన కొడవటిగంటి కుటుంబరావు, రావిశాస్త్రి రచనలను కూడా ముద్రించారు. చలసాని అనువాదంతో తెలుగుతనాన్ని సంతరించుకున్న చైనీస్ కథల్లో బాసిన బ్రతుకు, దోపిడీ, నాకో పిస్తోల్ కావాలి, విముక్తి, ప్రతీకారం, దేవతల విందు, ఏడు అగ్నికణాలు, ఉక్కు గోడలు, పసిదాని ప్రాణం తదితరాలు ఉన్నాయి.

అందరికి అన్ని రోగాలు, అడ్డెడు తప్పలాకు ఏ రోగములేదు.

# సామాన్యుడి నుంచి అసామాన్యుడి వరకు...

ఆవుల్ పకీర్ జైను లబ్దీన్ అబ్దుల్ కలాం... సామాన్యుల కుటుంబంలో జన్మించి, పేపర్ బాయ్‌గా పనిచేసి, కష్టపడి ఉన్నత చదువులు అభ్యసించి, సైంటిస్టుగా కెరీర్ ఆరంభించి, దేశం గర్వించదగ్గస్థాయికి చేరి, దేశానికి వెలకట్టలేని సేవలు అందించారు. రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ దాకా ఆయన ప్రస్థానం సాగింది.. కోట్లాది మంది స్ఫూర్తిగా నిలిచిన ఏ. పి.జె అబ్దుల్ కలాం ఇకలేరు. మేఘాలయలోని షిల్లాంగ్‌లో 27.07.15 న అబ్దుల్ కలాం తుదిశ్వాస విడిచారు. కానీ,ఆయన ఆశయాలు, కలలు ఎప్పటికీ బతికే ఉంటాయి.

అబ్దుల్ కలాం పూర్తిపేరు ఆవుల్ పకీర్ జైను లబ్దీన్ అబ్దుల్ కలాం. 1931 అక్టోబర్ 15న తమిళనాడులోని రామేశ్వరంలో ఆయన జన్మించారు. కలాం తల్లి అషియమ్మ, తండ్రి జైనుల బుద్దీన్. రామనంతపురం లోని స్క్వార్జ్ మెట్రిక్యులేషన్ స్కూల్‌లో విద్యాభ్యాసం ప్రారంభించారు. తిరుచిరాపల్లి సెయింట్ జోసెఫ్ కాలేజీలో ఫిజిక్స్లో డిగ్రీ, మద్రాసులో ఏరోస్పేస్ ఇంజినీరింగ్ చేసి, సైంటిస్టుగా కెరీర్ ప్రారంభించారు. 1960లో డీఆర్డీఓలో సైంటిస్టుగా కలాం చేరారు. 1969లో ఇస్రోకు బదిలీ, ఎస్ ఎల్వీ-3 ప్రాజెక్టు డైరెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించారు. 1990 వరకు అబ్దుల్ కలాం వివిధ హోదాలో బాధ్యతలు చేపట్టారు. పీఎస్ఎల్వీ, ఎస్ఎల్వీ ప్రాజెక్టుల అభివృద్ధిలో కీలకపాత్ర పోషించారు. 1992 – 99 మధ్య డీఆర్డీఓ సెక్రటరీగా భాధ్యతలు స్వీకరించారు. ప్రధాని సాంకేతిక సలహాదారుగా కలాం సారథ్యంలో ప్రోక్రాన్-2 అణుపరీక్షలను నిర్వహించారు. 2002 జూలై 25 నుంచి 2007 జూలై 25 వరకు దేశానికి 11వ రాష్ట్రపతిగా అబ్దుల్ కలాం జనాదరణ కల దేశాధినేతగా విశిష్ట సేవలు అందించారు.

ప్రపంచ దేశాల్లోని దాదాపు 40 ప్రఖ్యాత యూనివర్సిటీలు కలాంకు గౌరవ డాక్టరేట్లు ప్రదానం చేశాయి. విద్యార్థులకు గొప్ప ప్రేరణ అందించినందుకు ఐక్యరాజ్యసమితి కలాం జన్మదినాన్ని 'వరల్డ్ స్టూడెంట్స్ డే'గా ప్రకటించింది. స్విట్జర్లాండ్ అయితే, కలాం తమ దేశాన్ని సందర్శించిన రోజునే 'సైన్స్‌డే'గా ప్రకటించింది. 1981లో పద్మభూషణ్, 1990లో పద్మ విభూషణ్, 1997లో భారతరత్న, 1997లో నేషనల్ ఇంటిగ్రేషన్ ఇందిరా గాంధీ పురస్కారం ఆయనను వరించింది. 1998లో వీర సావర్కర్ అవార్డులను అందుకున్నారు. 2000లో రామానుజన్ అవార్డులను అందుకున్నారు. 2008లో సింగపూర్ నాణ్యంగ్ టెక్నలాజికల్ విశ్వవిద్యాలయం నుంచి ఇంజనీరింగ్ డాక్టర్ అవార్డు అందుకున్నారు. 2009లో ఓక్లాండ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్‌తో సత్కరించింది. అదే ఏడాది ఎఎస్ఎంఈ ఫౌండేషన్, అమెరికా హూవర్ పతకంతో పాటు కాలిఫోర్నియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, అమెరికా నుంచి ఇంటర్నేషనల్ వాన్ కర్మాన్ వింగ్స్ అవార్డు అందుకున్నారు. 2010 లో వాటర్లూ వర్సిటీ నుంచి ఇంజనీరింగ్ డాక్టర్... 2011 లో ఐఈఈఈ గౌరవ సభ్యత్వం అవార్డులు కలాంను వరించాయి. 2012లో సైమన్ ఫ్రేజర్ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ ప్రదానం చేయగా.. 2014లో ఎడిన్‌బర్గ్ యూని వర్సిటీ సైన్స్ డాక్టరేట్‌తో సత్కరిం చింది.



అణు శాస్త్రవేత్తగా ప్రస్థానం.. వైద్య రంగంలో అత్యాధునిక పరికరాల సృష్టి కర్తగా గుర్తింపు.. రాష్ట్రపతిగా అరుదైన గౌరవం.. సామాజిక సేవతో చైతన్యం.. వ్యక్తిత్వ వికాస నిపుణునిగా స్ఫూర్తిదాయకం.. ఇలా జీవితపు ప్రతి మలుపులోనూ భాగ్యనగరితో అబ్దుల్ కలాంకు మరువలేని అనుబంధం ఉంది. హైదరాబాదును ఆయన అమితంగా ఇష్టపడేవారు. తన ఆత్మకథలోనూ భాగ్యన గరం గురించి కలాం గొప్పగా రాశారు.. హైదరాబాద్ ఎంతో అందమైన నగరం.. ఇక్కడి రాక్ గార్డెన్స్ అద్భుతంగా ఉంటాయి... నగర శివార్లలో కనిపించే గుట్టలు, కొండలు చూస్తుంటే కదలాలనిపించదు.. రాళ్లు చాలా అందంగా కనిపిస్తాయంటూ హైదరాబాదుపై తన ఇష్టాన్ని రాసుకున్నారు. శాస్త్రవేత్తగా కాక పరిశోధకుడిగా, తత్వవేత్తగా కలాం హైదరాబాద్‌వాసు ల మనస్సు దోచుకున్నారు. హైదరాబాద్ సెంట్రల్ వర్సిటీ లేబోరేటరీలో విధులు నిర్వహించే రోజుల్లోనే క్రమం తప్పకుండా సెంట్రల్ యూనివర్సిటీకి వెళ్లేవారు. విద్యార్థులతో ఇష్టాగోష్టులు నిర్వహించేవారు. వారితో మమేకమయ్యేవారు. హైదరాబాద్‌లో ఓ స్కూల్ కూడా పెట్టాలనుకున్నారు. చదువులో వెనకబడిన విద్యార్థులను మాత్రమే అందులో చేర్చుకుని ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని ఆయన భావించారు. స్కూల్ కోసం హైటెక్ సిటీలో స్థలం కూడా కొనుగోలు చేశారు. అయితే అది ఎందుకో కార్యరూపం దాల్చలేదు. కోట హరినారాయణ సెంట్రల్ వర్సిటీ వీసిగా ఉండగా ఎన్నో కీలక ప్రాజెక్టుల్లో కలాం పాలుపంచుకున్నారు. విద్యార్థి సంఘాలతోనూ ఆయనకు పరిచయముంది. ప్రాణాంతక పొగాకు ఉత్పత్తు లకు వ్యతిరేకంగా స్కోప్ అనే స్వచ్ఛంద సంస్థ చేపట్టిన ప్రచారోద్యమానికి కూడా కలాం స్ఫూర్తిగా నిలిచారు. వంద కోట్ల సంతకాల సేకరణలో తొలి సంతకం తానే చేశారు. లీడ్ ఇండియా సంస్థతో కలిసి నగరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. రాష్ట్రపతిగా భారతీయ విద్యాభవన్‌లో ఒక కార్యక్రమంలో కలాం పాల్గొన్నారు. టెక్ మహేంద్ర కార్యక్రమంలో పాల్గొ నేందుకు 2015 మే 14న వచ్చిందే హైదరాబాద్‌లో కలాం చివరి కార్యక్రమం..

అన్ని విశిష్టతలతో విలక్షణమూర్తి.. మిస్సైల్ మ్యాన్ అబ్దుల్ కలాం ఇక లేరన్న నిజాన్ని తట్టుకోలేక మహానగరం శోకసంద్రంలో మునిగి పోయింది. 'కలలు కనండి... వాటిని సాకారం చేసుకోండి' అంటూ కర్తవ్య బోధ చేసిన స్ఫూర్తి ప్రదాతను మళ్లీ చూడలేమంటూ యువలోకం చిన్నబోయింది.

అందరూ అయ్యోరులైతే చదివేదెవరు

# తెలంగాణ సాంస్కృతిక వారసత్వం - విహంగవీక్షణం

తెలంగాణ రిసోర్స్ సెంటర్, హైదరాబాద్ వారు వారం వారం నిర్వహిస్తున్న 'చర్చ' కార్యక్రమంలో భాగంగా ప్రపంచ వారసత్వ దినోత్సవం సందర్భంగా 2015 ఏప్రిల్ 18 నాడు ప్రముఖ చరిత్రకారుడు డా॥ ద్యావనపల్లి సత్యనారాయణతో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. అందులో ఆయన తెలంగాణ వారసత్వంపై ప్రసంగించారు. ఆయన ప్రసంగంలోని ముఖ్యాంశాలు ఇవి.

**ముఖ్యాంశాలు**

ఒకప్పుడు 'ఆంధ్ర' అంటే మనమే
ఇప్పటికీ ఆదిలాబాద్‌లో 'అంధ్' తెగ
తిలింగ ప్రస్తావన చేసిన ప్రాచీన విదేశీ యాత్రికులు
ఆంధ్ర శాతవాహనుడు తెలంగాణ వాడే!
నేటి ఆంధ్ర - అప్పట్లో గృధ్రక, దగ్ధ రాష్ట్రం
నేటి కోస్తా ప్రాంతం ఒకప్పుడు కీకారణ్యం
ఆ అడవులు నరికిన గొడ్డళ్ళు తెలంగాణవే
నేటి ఆంధ్రాకు నాగరికత నేర్పింది తెలంగాణ
ప్రవాహాలకు అడ్డుకట్ట వేసి చెరువులు చేసింది మనమే
కవయిత్రి మొల్ల మన ఆడపడుచు
హైదరాబాద్‌కు 1600 వందల ఏళ్ళ చరిత్ర
బమ్మెరగా మారిన బొమ్మరిగె
భారత అధికారిక శాలివాహన శకం మనదే!
నన్నయ్య చదువుకున్నది తెలంగాణలోనే!
పెంకులు దొరికినా, నిధులు దొరికినా ప్రభుత్వానికి అందిద్దాం
చైనా గ్రేట్ వాల్ తరువాత మనమే గ్రేట్!


ప్రముఖ చరిత్రకారుడు డా॥ ద్యావనపల్లి సత్యనారాయణ

తెలంగాణ సాంస్కృతిక వారసత్వ సంపద–దాని పరిరక్షణ అనే చర్చనీయాంశంలో ప్రధానంగా నాలుగు పదాలున్నాయి. అవేమిటంటే... తెలంగాణ, సంస్కృతి, వారసత్వం, పరిరక్షణ. వీటిని ఒక్కసారి నిర్వచించుకుందాం. తెలంగాణ అనే పదం కొత్తగా ఏర్పడింది కాదు...ఈ రోజున మనం దాన్ని ఒక భౌగోళిక ప్రాంతంగా గుర్తించాం. ఈ పదం ఎప్పుడు మనుగడలోకి వచ్చిందో చూడాలి. తెలంగాణ కోసం 60 ఏళ్ళ నుంచి కొట్లాడినాం. అప్పట్లో నిజాం రాష్ట్రం ఉండేది. హైదరాబాద్ రాష్ట్రం అని కూడా అనేవారు. ఆ రాష్ట్రంలో మరత్వాడా (మహారాష్ట్ర), రాయచూరు (కర్నాటక), తెలంగాణ అని మూడు ప్రాంతాలు ఉండేవి. కారణాలు ఏవైనప్పటికీ, 1948లో నిజాం రాష్ట్రాన్ని భారతదేశంలో కలిపేసుకున్నారు. 1956లో ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా చేశారు. అప్పుడే ప్రజలు, నాయకులు వ్యతిరేకించారు. 'ఆంధ్ర సంస్కృతి వేరు. మా వారసత్వం వేరు, వారి వారసత్వం వేరు. అప్పటికే రెండు వందల ఏళ్ళుగా వారు బ్రిటిష్ పాలనలో ఉన్నారు. ఆ తరువాత మద్రాసు రాష్ట్రంలో భాగంగా ఉన్నారు. మేము వందల ఏళ్ళుగా నిజాంల పాలనలో ఉన్నాం. ఇలాంటి నేపథ్యంలో ఎలా కలుస్తాము అని ప్రశ్నించారు. అప్పుడు ప్రధాని నెహ్రూ ఏమన్నారంటే, ఇప్పుడు అమాయకురాలైన తెలంగాణ అనే అమ్మాయిని ఆంధ్ర అనే గడసరి అబ్బాయికి ఇచ్చి పెళ్ళి చేస్తున్నాం... అన్ని పెళ్ళిళ్ళు నిలవొచ్చు... నిలవొకపోవచ్చు. పొసగకపోతే విడాకులు తీసుకోవచ్చు' అని.

అలానే విడిపోయాం కూడా.

తెలంగాణ పదం అంతకు ముందునుంచే ఉంది. కాకతీయులు వరంగల్ నుంచి తెలంగాణను మాత్రమే గాకుండా ఆంధ్రప్రదేశ్ మొత్తాన్ని కూడా పాలించారు. వారి పాలనాకాలంలో అంటే ఏడు వందల ఏళ్ళ క్రితం ఈ పదం లేదు. ఇప్పుడు మనం అనుకుంటున్న ఐడెంటిటీ (అస్తిత్వ) వాదన అప్పుడు లేదు. అప్పుడు వారి రాజధాని వరంగల్‌ను అంధ్రనగరి అనే అన్నారు. తెలంగాణతో పాటుగా ఏపీని కూడా కలుపుకొని తెలుగు వారందరినీ ఆంధ్రశాత వాహనులు పాలించారు. మరి ఈ ఆంధ్ర జాతి ఎక్కడుంది? అది ఉంది. ఇప్పుడు కూడా ఉంది.

అయితే అది నేటి ఆంధ్రా లో కాకుండా తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాలో మాత్రమే 'అంధ్' అనే గిరిజన తెగ ఇప్పటికీ ఉంది. ఇది మొదట్లో అంధక జాతిగా ఉండేది. రెం దున్నర వేల ఏళ్ళ క్రితం నాటి బౌద్ధసాహిత్యంలో అంధక రట్ట, అంధక జాతి ప్రస్తావనలు ఉన్నాయి. ఈ అంధక అనేది ప్రాకృత లేదా పాళీ భాషా పదం. సంస్కృతంలో అది అంధ్రగా, ఆ తరువాత ఆంధ్రగా మారింది. మొట్టమొదట ఆంధ్ర జాతి లేదా అంధ జాతి ప్రజలు ఇప్పటి తెలంగాణ లోనే ఉండేవారు అనడానికి నిదర్శనంగా పశ్చిమ ఆదిలాబాద్ జిల్లాలో అంధ్ జాతి ఇప్పటికి కూడా కనిపిస్తోంది. నిజాం ప్రభుత్వం గిరిజనులకు ప్రత్యేక హోదా ఇస్తున్నప్పుడు మొట్టమొదటగా గుర్తించింది ఈ తెగ వా రినే. ఈ ఆంధ్రులు ఉన్న ప్రాంతం అప్పుడూ, ఇప్పుడూ ఇప్పటి తెలంగా ణ ప్రాంతానిదే.

అందరూ ఘనులైన హరునకు తావేది?

**మనం పుట్టగానే మనకు ఆస్తి వస్తుంది. ఐదారేళ్ళకే వృత్తిపై అవగాహన ఏర్పడుతుంది. అది మనకు మన పూర్వీకుల నుంచి వారసత్వంగా లభిస్తుంది. మిగతా జంతు జాలానికి అది లేదు. మరి ఈ వారసత్వం వల్ల ఒరిగేది ఏమిటంటే, ఇది జ్ఞానాన్ని అందించడం ద్వారా మన జీవన విధానాన్ని సులభతరం చేస్తుంది. స్థిర ఆర్థిక వ్యవస్థను అందిస్తుంది. వారసత్వం ద్వారా వినోదాన్ని పొందుతాం. అభివృద్ధికి అవకాశం ఉంటుంది.**

### పురాణాల్లో తిలింగ జాతి ప్రస్తావన

ఆంధ్ర శాతవాహనులు కరీంనగర్ జిల్లా వెల్లటూరు మండలం కోటిలింగాల నుంచి పాలించారు. బౌద్ధ మతసాహిత్యంలో ఈ కోటిలింగాల గోదావరి దక్షిణ ఒడ్డున ఉన్న 'ఆంధ్రనగరి'గా పేర్కొనబడింది. తెలింగ నగరిగా కాదు. మరి తెలంగాణ ఎక్కడి నుంచి వచ్చింది? ఈ తెలింగ, తెలంగాణ పదాలను పోలి ఉన్న పదాలు కూడా అప్పటి నుంచే వాడుకలో ఉన్నాయి. పురాణాల్లో కూడా తిలింగ జాతి ప్రస్తావన ఉంది. మనం మన వారి కన్నా విదేశీయులనే ఎక్కువగా విశ్వసిస్తాం. ప్లీని, టాలోమి లాంటి యూరప్ దేశాల యాత్రికులు తిలింగ జాతి గురించి పేర్కొన్నారు. ఈ తిలింగ జాతి ఉండే ప్రాంతాన్ని తిలింగగా వ్యవహరించారు. అదే తెలంగాణగా మారి ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌కు, తెలంగాణకు దక్షిణాన తమిళనాడు ఉంది. వారు మనల్ని వడుగర్ అంటారు. అంటే 'ఉత్తరాన ఉన్న వారు' అని అర్థం. ఉత్తర భారతీయులు మన ప్రాంతాన్ని 'దక్కన్' అని అంటారు. దానికి సమానఅర్థం ఇచ్చే తెన్ను అనే పదం ఉంది. దారీ తెన్నూ తెలియదు అని వాడుక. తెన్ను అంటే దక్షిణం అని అర్థం. అటు ఉత్తరాదికి, ఇటు దక్షిణాదికి మధ్యన తెలంగాణ ప్రాంతం ఉంది కాబట్టి వడుగర్, దక్కన్, తెన్ను పదాలు తెలంగాణను సూచిస్తాయి. ఆంధ్ర, తెలంగాణ మధ్య స్పష్టత ఎందుకు లేదు? దానికీ కారణం ఉంది. ఆంధ్రశాతవాహనుల రాజుల్లో ఒకరు గౌతమీపుత్ర శాతకర్ణ. ఒకటో శతాబ్దంలో ఇప్పటి ఆంధ్ర ప్రాంతాన్ని ఆక్రమించాడు. అక్కడ కృష్ణా జిల్లా శ్రీకాకుళంలో ఒక జ్ఞాపకంగా ఒక ఆలయం కట్టించాడు. ఆయన మరణించిన తరువాత విష్ణు విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈయన ఆంధ్ర శాతవాహన రాజు కాబట్టి...ఆ విగ్రహానికి ఆంధ్ర విష్ణు అని పేరు వచ్చింది. ఆంధ్ర జాతికి మూలపురుషుడు ఆంధ్ర విష్ణు అని చెప్పడం వెనుక ఈ ఆంధ్ర శాతవాహన రాజు గౌతమీపుత్ర శాతకర్ణి నేటి ఆంధ్ర ప్రాంతంలో తన పాలనను ప్రవేశపెట్టడం అనే చారిత్రక నేపథ్యం ఉంది.

### గద్దలు తిరుగాడిన నేల నేటి కోస్తాంధ్ర

అప్పటి ఆంధ్ర అంటే ఇప్పటి తెలంగాణ. అప్పట్లో ఇప్పటి కోస్తాంధ్ర ప్రాంతాన్ని గృధ్రక రాష్ట్రం లేదా దగ్ధ రాష్ట్రం అనే వారు. అంటే గద్దలు తిరిగే ప్రాంతం అని అర్థం. ఆ నేల అంతా సారవంతమైంది. దట్టమైన అడవులు ఉండేవి. తెలంగాణలో మూడు, నాలుగు వేల ఏళ్ళ క్రితమే లోహ వినియోగం ఉండేది. వారు గొడ్డలి తయారు చేసి అడవులను నరికేసి, అక్కడ నాగరికత ప్రవేశపెట్టారు. ఈ మొత్తం వ్యవహారంలో తెలుగు, ఆంధ్ర కలిసిపోయాయి. అంటే ఆంధ్రులు అన్నా, తిలింగులు అన్నా మనమే. తెలంగాణ నుంచే ఆంధ్ర ఏర్పడింది. ఇలా రెండు వేల ఏళ్ళ క్రితమే తిలింగ, తత్సంబంధ పదాలు వాడుకలోకి వచ్చాయి.

సంస్కృతి అంటే జీవన విధానం. సర్వేపల్లి రాధాకృష్ణన్ అమెరికా పర్యటన సందర్భంగా సహనమే సంస్కృతి అన్నారు. మనం మొట్టమొదట తెలంగులం. ఆంధ్రులు ఉత్తరాది నుంచి వచ్చి ఉంటారు. వారిని కలుపుకున్నాం. ఆ తరువాత మధ్యయుగాల్లో ముస్లింలు వచ్చారు. రెండు వందల ఏళ్ళ క్రితం క్రైస్తవులు వచ్చారు. వారినీ కలుపుకున్నాం. బౌద్ధులు ఉత్తర భారతం నుంచి వచ్చారు. జైన మతం కూడా. అలా అందరినీ కలిపేసుకున్నాం. దీన్నే మిశ్రమ సంస్కృతిగా వ్యవహరిస్తున్నాం.

### తెలంగాణకు ప్రత్యేక సంస్కృతి

తెలంగాణకు ప్రత్యేక సంస్కృతి ఎలా వచ్చిందో చూద్దాం. జీవన విధానానికి ఒక ప్రత్యేకత ఉంది. దీన్ని ఐదారు కోణాల్లో చూస్తాం. ఈ కోణాల్లో రాజకీయం, ఆర్థికం, సామాజికం, మతం, కళా సంస్కృతి, తత్వ సంస్కృతి విశేషాలు ఉంటాయి. వారసత్వం అంటే ఏమిటి? గతం నుంచి మనకు పరంపరగా వచ్చింది అని అర్థం. మొదట ఒక అంశాన్ని కనుగొన్నారు. అది తరువాత కొంతకాలానికి సంప్రదాయం అయ్యింది. ఆ తరువాత వారసత్వం అయ్యింది. దీనికి సాంకేతిక నిర్వచనం కూడా ఒకటుంది. ఏదైనా వస్తువు లేదా జ్ఞానం వంద సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సు కలదై ఉంటే అది వారసత్వం అవుతుంది. మిగతా జంతుజాలానికి, మనిషికి మధ్య తేడా కనబర్చేది ఈ వారసత్వమే. మనం పుట్టగానే మనకు ఆస్తి వస్తుంది. ఐదారేళ్ళకే వృత్తిపై అవగాహన ఏర్పడుతుంది. అది మనకు మన పూర్వీకుల నుంచి వారసత్వంగా లభిస్తుంది. మిగతా జంతుజాలానికి అది లేదు. మరి ఈ వారసత్వం వల్ల ఒరిగేది ఏమిటంటే, ఇది జ్ఞానాన్ని అందించడం ద్వారా మన జీవన విధానాన్ని సులభతరం చేస్తుంది. స్థిర ఆర్థిక వ్యవస్థను అందిస్తుంది. వారసత్వం ద్వారా వినోదాన్ని పొందుతాం. అభివృద్ధికి అవకాశం ఉంటుంది. సామాజిక స్థితి (నాగరికత) వస్తుంది.

ఈనాటి తెలంగాణ నాగరికత వేరు, ఆంధ్ర నాగరికత వేరు. తెలంగాణ భౌగోళిక పరంగా సమశీతోష్ణస్థితిని కలిగి ఉంటుంది. ఆంధ్ర ప్రాంతానికి వెళ్ళితే అక్కడ సముద్ర తీరం నేపథ్యంలో అక్కడ జీవన విధానం మరో రకంగా ఉంటుంది. సంస్కృతి, నాగరికత వేరుగా ఉంటాయి.

### వారసత్వంతో నాగరికత...

వారసత్వం వల్ల నాగరికత సంక్రమిస్తుంది. జంతువులకు, మనకు ఇంకో తేడా ఏమిటంటే, వినోదం అనేది మనకే ఉంటుంది. అంటే మనం 'మిగులు' కనిపెట్టాం. పంట పండించి మిగులు పెట్టుకుంటాం. అంటే జంతువుల లాగా ఏరోజుకా రోజు సంపాదించుకోవడం అని గాకుండా మిగులు నుంచి వాడుకుంటాం. దీని వల్ల మనకు సమయం మిగిలింది. అది వినోదానికి వినియోగించుకుంటున్నాం. వినోదం అంటే ఆటపాటలు, సాహిత్యం, కళలు...ఇవన్నీ. ఇవి మనకు వారసత్వంగా వచ్చాయి. అంటే

ఆర్థికవ్యవస్థ, నాగరికత, వినోదం... మూడింటినీ వారసత్వంగా పొందు తున్నాం.

**మన వారసత్వం చెరువుల నిర్మాణం**

వారసత్వం ప్రధానంగా మూడు రకాలు. నేచురల్ హెరిటేజ్, బిల్ట్ హెరిటేజ్, ఇంటాజిబుల్ హెరిటేజ్. నేచురల్ హెరిటేజ్ అంటే మన ప్రాంతానికి సంబంధించింది. ఒక గుట్ట, ఒక గుహ, ఒక నది.. ఇలా ఏదైనా సహజవనరు కావచ్చు. మన పూర్వీకులు వాటిని ఉపయోగించుకున్నారు. రూపురేఖలు మార్చారు. అలా అవి మనకు వారసత్వంగా మారాయి. ఆ ఫలాలను మనం పొందుతున్నాం. మనది పీఠ భూమి కావడంతో ఆ నదులతో మనం అంతగా ప్రయోజనం పొందలేక పోతున్నాం. బృహత్ శిలా యుగంలో ప్రజలు... రెండు గుట్టల మధ్య ఏదైనా ప్రవాహం ఉంటే, దానికి అడ్డంగా కట్ట కట్టడం నేర్చుకున్నారు. అలా కుంటలు అనేవి అందుబాటు లోకి వచ్చాయి. బృహత్ శిలాయుగం నాటి సమాధులకు చేరువలో మనకు ఆనాటి కుంటలు కనిపిస్తాయి. ఇక ఆ తరువాత చెరువులు కట్టడం నేర్చుకున్నారు. కుంట కట్టేందుకు పది మంది చాలు. పెద్దది కట్టడానికి వంద మంది కావాలి. అంటే అంత సమాజం అక్కడ ఉండాలి. ఒక గ్రామ ప్రజలు మొదట ఒక చిన్న కుంట కట్టారు. సమాజం పెరిగి అవసరాలు పెరగడంతో ఆ తరువాత చిన్న చిన్న వొర్రెలను వాగు లోకి మళ్ళించారు. రెండో కుంట కట్టారు. చాళుక్యులు ఇక్కడి వారే. వారు సప్త సంతానాల భావనను ప్రవేశపెట్టారు. పుత్ర సంతానం ఒకటైతే, చెరువులు నిర్మించడం కూడా సంతానంలో భాగమే. అది ఊరి సంతానానికి సంబంధించింది. కుంటలు, చెరువులు కట్టించడం ఇందులో భాగం. ఆ భావన పెరిగి కాకతీయుల కాలానికి గొలుసుకట్టు చెరువుల భావన వచ్చింది. చెరువు నిండి నీళ్ళు వృథా పోకుండా, ఇలా గొలుసుకట్టు చె రువులు కట్టాలనే భావన వచ్చింది. తద్వారా సహజవనరులైన వాగు వం కలు ...కుంటలు, చెరువులు, కాలువలుగా రూపాంతరం చెంది మనకు వారసత్వ సంపదగా అందాయి.

**గుహల్లో బొమ్మలూ మన వారసత్వమే!**

గుహలు ఏర్పడడం సహజంగా జరిగేది. ఈ గుహలు ఎప్పుడు వారసత్వంగా మారుతాయి అంటే... ఆ గుహల్లో మానవులు నివసించిన దాఖలాలు కనిపించినప్పుడు. మన వద్ద పదివేల ఏళ్ళ క్రితం నుంచే మనుషులు ప్రత్యేక గుహలను ఎంచుకున్నారు. వాటి గోడలపై పెయింటింగ్‌లు వేశారు. కాల నియమాలను గమనించి దాన్ని, భూమిని, రుతువులను, తమ జీవనాన్ని ఎవరో నడిపిస్తున్నారు అనుకొని దేవతలను ఏర్పరచుకున్నారు. అన్నం, ఆనందం ఇచ్చేది దేవుడు అనుకున్నారు. వారికి ప్రత్యక్షంగా కనిపించింది ఆవు. అది పాలు ఇస్తుంది. ఎరువునిస్తుంది. అది చనిపోతే చర్మం ఉపయోగపడుతుంది. అలా గోవు గోమాతగా రూపుదిద్దుకుంది. దాంతో రకరకాల రంగుల్లో, ప్రధానంగా ఎరుపు రంగులో గోమాతను చిత్రంగా వేశారు. గోమాత తరువాత ఇతర దేవతా పూజా చిత్రాలూ ప్రారంభమయ్యాయి. అవి ఈ రోజుకు కూడా గుహల్లో కనిపిస్తున్నాయి. మొదట గుహ గోడలను సున్నంతో పూసేవారు. ఆకుపసరుతో పెయింట్ వేసే వారు. సున్నంతో ఆకుపసరు కలిసి ఎరుపురంగు వచ్చేది. గుహలు ప్రకృతి

**రెండున్నర వేల ఏళ్ళకు పూర్వం గణరాజ్యాలు ఉండేవి. పశువుల మేతకు కావాల్సిన ప్రదేశం కోసం, మహిళల కోసం యుద్ధాలు జరిగేవి. గిరిజన ప్రాంతాల్లో సంత (శాండీలు) కు యువతీయువకులంతా వెళ్ళి ప్రేమలో పడడం జరుగుతుంది. ఒక ఊరి అమ్మాయి మరో ఊరి అబ్బాయికి నచ్చితే ఆ పెళ్ళికొడుకు తరపు వారు ఆ గ్రామానికి 'యుద్ధం' తరహాలో వెళ్తారు. అవతలి వారు అంగీకరించకపోతే అమ్మాయిని ఎత్తుకు వచ్చుకునే వారు.**

అయినప్పటికీ, వాటిల్లో చిత్రలేఖనాలు వేయడం వల్ల అవి మనకు వారసత్వంగా మారాయి.

**ఇంటాంజిబుల్ హెరిటేజ్...**

మరొక రకం వారసత్వాన్ని ఇంటాజిబుల్ హెరిటేజ్ అంటారు. ఇది కంటికి కన్పించదు. మనకు కలిగిన జ్ఞానానికి ఆధారాలు ఎలా చెప్పగలం? బతకడానికి లేదా ఆనందం పొందడంలో జ్ఞానం పాత్ర ఉంటుంది. వ్యవసాయాన్నే ఉదాహరణగా తీసుకుంటే, వివిధ ఉపకరణాలు, క్రిమికీటకాలను దూరం చేసుకోవడం, ఏ కాలంలో ఏ పనులు చేయాలి... ఇవన్నీ మనకు పరంపరగా వచ్చాయి. అలాగే విలువలు ఉన్నాయి. అవన్నీ ఇన్‌టాంజిబుల్ వారసత్వంలో భాగమే. విలువలే సంస్కృతికి పునాదిగా మారాయి. ఉదాహరణకు ఒక భర్తకి ఒక భార్య, ఒక భార్యకు ఒక భర్త ఉండడం లాంటివి. రెండున్నర వేల ఏళ్ళకు పూర్వం గణరాజ్యాలు ఉండేవి. పశువుల మేతకు కావాల్సిన ప్రదేశం కోసం, మహిళల కోసం యుద్ధాలు జరిగేవి. గిరిజన ప్రాంతాల్లో సంత (శాండీలు) కు యువతీయువకులంతా వెళ్ళి ప్రేమలో పడడం జరుగుతుంది. ఒక ఊరి అమ్మాయి మరో ఊరి అబ్బాయికి నచ్చితే ఆ పెళ్ళికొడుకు తరపు వారు ఆ గ్రామానికి 'యుద్ధం' తరహాలో వెళ్తారు. అవతలి వారు అంగీకరించకపోతే అమ్మాయిని ఎత్తుకు వచ్చుకునే వారు. పెళ్ళిల్లో జీలకర్ర, బెల్లం పెడతారు కదా! అందులో బాణపు ముల్లు ఉంటుంది. అంటే అబ్బాయి వీరత్వంతో అమ్మాయిని గెలుచుకున్నాడని అని అర్థం. మంగళసూత్రం, గాజులు, మెట్టెలు, ఉంగరాలు లాంటివి నిజానికి ఆభరణాలు కాదు, బలవంతంగా గుంజుకు పోయారనడానికి నిదర్శనాలు. గాజులు, కడియాలు బేడీల్లాంటివి. ఎద్దును ఎటూ పోకుండా చేసినట్లుగా చేస్తారు. అది ఆచారం, సంప్రదాయంగా మారిపోయింది. ఒకరి కంటే ఎక్కువ మందిని పెళ్ళి చేసుకోవడం యాభై ఏళ్ళ క్రితం దాకా కొనసాగింది. బలవంతులు అలా తమ బలప్రదర్శన చేసే వారు. మరి బలం లేని వారి సంగతేంటి? వారికి కూడా సుఖం కావాలి కదా! అందుకు సమన్యాయం, సంక్షేమం అవసరాలయ్యాయి. ఇక్కడే విలువలు, సంస్కృతి ఏర్పడ్డాయి.

**ధర్మం - నైతికత - విలువలకు పెద్దపీట**

తెలంగాణలో ఆపస్తంభుడు మొదటి ధర్మశాస్త్రవేత్త. 2800 ఏళ్ళ క్రితం గోదావరి తీరంలో ఉండేవాడు. అది కోటిలింగాల ప్రాంతమే అయి

అందరిని మెప్పించటం అలవిగానిపని

ఉంటుందని భావిస్తున్నారు. ఆ కాలంలో బోధన్ ప్రాంతంలో గణ రాజ్యం ఉండేది. ఆయన ధర్మశాస్త్రం రాశారు. ఒక భార్యకు ఒక భర్త అని నియమం పెట్టారు. ఎత్తుకుపోవడాన్ని 'కన్యాదానం'గా మార్చారు. ఇలా నైతికత అనేది ఏర్పడింది. అలా శ్రేయోరాజ్య భావన పుట్టింది. కులవృత్తులు ఏర్పడ్డాయి. విలువలు పుట్టడం, పతనం కావడం, సంస్కరణకు గురి కావడం ... ఇలా సంస్కృతి కొనసాగుతూ వచ్చింది. ఇదంతా ఇన్‌టాంజిబుల్ హెరిటేజ్.

ఇక వారసత్వ రక్షణ విషయానికి వస్తే... ఇప్పుడు మనం ఉన్న స్థితికి పునాదులు గతంలోనే ఉంటాయి. వారసత్వం, గతం మన జీవనశైలిని సరళీకృతం చేస్తాయి. దీన్ని రేపటి తరానికి అందించకపోతే వారు అయోమయంలో పడుతారు. ఉదాహరణకు గుడి అనే భావన కూడా వారసత్వ పరంపరలో భాగమే. వరాలు కావాలని ధనికులు గుడికి పోతారు. దానాలు చేస్తారు. ఆ దానాలు దొరికే గుడిని ఆశ్రయించి అనాథలు బతుకుతుంటారు. ఇలాంటి గుడిని భావి పౌరులకు మనం బాధ్యతగా వారసత్వ సంపదగా అందించాలి. క్రీడామైదానాలు కూడా అలాంటివే.

మనకు సహజంగా చరిత్ర పట్ల ప్రేమ ఉంటుంది. ఉదాహరణకు మనం డైరీ రాస్తాం. ప్రముఖులం కానప్పటికి, మన డైరీని మరెవరూ చదవకపోయినప్పటికీ, చదవాల్సిన అవసరం లేనప్పటికీ డైరీ రాస్తుంటాం. ఓ ముప్పై ఏళ్ళ తరువాత గతం మీది అభిమానంతో మనమే చదువుకుంటాం. ఒక్కోసారి ఇలాంటివే పెద్ద చారిత్రక అంశాలను వెల్లడిస్తాయి. ఉదాహరణకు శ్రీకృష్ణదేవరాయలు ఆస్థానంలో స్థానాపతి అనే ఉద్యోగి ఉండేవాడు. ఆయనకు ఒక రోజు పొద్దునే శ్రీకృష్ణదేవరాయలను చూసే అవకాశం లభించింది. అప్పుడు రాజు చిన్న అంగవస్త్రంతో వ్యాయామం చేస్తున్నాడు. ఆ విషయాన్ని ఆయన లిఖించాడు. అలా అప్పట్లో రాజులు వ్యాయామం చేసేవారనే లాంటి విషయాలు మనకు తెలిశాయి. అంటే, మనకు చరిత్ర పట్ల ఉండే సహజాతాన్ని సంతృప్తిపరుచుకోవడానికి కూడా మనం మన వారసత్వాన్ని కాపాడుకోవాలి అనేది చెప్పదగిన సారాంశం.

**శ్రేయోరాజ్య భావన ...**

ప్రతి జాతికి వినోదం కూడా అవసరమే. జాతి ప్రజలంతా ఆనందించాలి. అంటే శ్రేయోరాజ్యం ఏర్పడాలి. లేకుంటే ఉద్యమాలు వస్తాయి. ఆ వినోదం కూడా మనకు వారసత్వంగా వచ్చిందే. ఐడెంటిటీ అనేది మరో ముఖ్యమైన అంశం. మన ఐడెంటిటీ మనకు భోళాతనం ఎక్కువగా ఉండటం. అమాయకత్వం, నిరక్షరాస్యత కూడా. మనల్ని ముస్లింరాజులు సుమారు 6 శతాబ్దాలు పాలించారు. ఇక్కడ ఉర్దూలో బోధన జరిగేది. అదీ అందుబాటులో లేకపోవడంతో ప్రజలు చదువుకు దూరమైపోయారు. ఇది కూడా మొన్నటి వరకూ మన ఐడెంటిటీలో భాగంగానే ఉండింది. అమాయత్వాన్ని ఆసరాగా తీసుకొని మోసం చేయడాన్ని మాత్రం భరించలేక పోయాం. అలా తెలంగాణ తెచ్చుకున్నాం. ఈ వారసత్వాన్ని ఎవరు రక్షించాలి? ప్రభుత్వం అని అంటే... ప్రభుత్వం అంటే ఎవరు? ఆ బాధ్యత చేపట్టేది ఉద్యోగులే. అంటే ప్రజలే. ఇక సామాజిక కార్యకర్తలు కూడా ఈ బాధ్యత చేపట్టాలి. కుతుబ్‌షాహీ సమాధులను కాపాడుతున్నది ఎవరు?

**ఒక్కోసారి ఇలాంటివే పెద్ద చారిత్రక అంశాలను వెల్లడిస్తాయి. ఉదాహరణకు శ్రీకృష్ణదేవరాయలు ఆస్థానంలో స్థానాపతి అనే ఉద్యోగి ఉండేవాడు. ఆయనకు ఒక రోజు పొద్దునే శ్రీకృష్ణదేవరాయలను చూసే అవకాశం లభించింది. అప్పుడు రాజు చిన్న అంగవస్త్రంతో వ్యాయామం చేస్తున్నాడు. ఆ విషయాన్ని ఆయన లిఖించాడు. అలా అప్పట్లో రాజులు వ్యాయామం చేసేవారనే లాంటి విషయాలు మనకు తెలిశాయి.**

ఆగాఖాన్ ట్రస్ట్ వారు. వారు రూ.వంద కోట్లు వెచ్చించేందుకు ముందుకు వచ్చారు. నీకు నీవు సహాయం చేసుకోవాలని అంబేద్కర్ ప్రబోధించినట్లుగా మనమే మన వారసత్వా న్ని కాపాడుకోవాలి.

**హైదరాబాద్‌కు 1600 వందల ఏళ్ళ చరిత్ర**

మన హైదరాబాద్‌లో చైతన్యపురి ఉంది. అక్కడ మన హైదరాబాద్‌కు సంబంధించి 1600 ఏళ్ళ క్రితం నాటి శాసనం ఉంది. అప్పట్లో గోవింద రాజు అనే రాజు బౌద్ధ సన్యాసుల కోసం అక్కడ ఒక విహారం తన పేరిట కట్టించారు. అది మన వారసత్వ సంపద. దాన్ని కాపాడుకునేందుకు అక్కడి ప్రాంతీయులే ముందుకు వచ్చారు. 1978లో అక్కడ ఉండే కొమందూరు శేషాచార్యులు దీన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చారు. పురావస్తు శాఖ అధికారులు అంతగా పట్టించుకోలేదు. దాంతో ఆయన స్థానిక నాయకులతో కలసి ఒత్తిడి చేస్తే ప్రభుత్వం దిగివచ్చింది. ఫలితంగా హైదరాబాద్ చరిత్ర 1600 ఏళ్ళ క్రితం నాటిదని తెలిసింది.

**రాజకీయ వారసత్వం**

ఇక వారసత్వం విషయానికి వస్తే మొదటగా రాజకీయం గుర్తుకు వస్తుంది. రాజకీయ వారసత్వం గణరాజ్యాలతో ప్రారంభమైంది. కొత్తరాతి యుగం నుంచి సామూహిక నివాసాల భావన మొదలైంది. అప్పుడే చక్రం కనిపెట్టారు. దీంతో దూరాలకు వస్తువులను తీసుకెళ్ళడం, కుండల్లో మిగులు దాచుకోవడం అనే భావన ఏర్పడడం, ఆర్థికవ్యవస్థ, రాజకీయ వ్యవస్థ ఏర్పడడం చోటు చేసుకున్నాయి. అలా గ్రామ పెద్ద వచ్చాడు. అప్పట్లో గ్రామణి అని వ్యవహరించే వారు. ఆలమందలు ఉన్న చోట ఊరు ఏర్పడింది. ఆలేరు, ఆలంపురం, ఆలగడప పేర్లు ఇలా పుట్టుకొచ్చాయి. ఆవులను, పిల్లలను, మహిళలను, ఆస్తులను కాపాడేందుకు రక్షణ వ్యవస్థ ఏర్పడింది. ఈ సైనికులకు నాయకుడు ఉండేవాడు. వాడే పాలకుడయ్యేవాడు. కల్, తొర్రు, కుర్రు లాంటివి ఈ సామూహిక ఆవాసాలకు పేర్లుగా ఏర్పడ్డాయి. ఇవి గుట్టల దిగువన ఉండేవి. ఇవన్నీ కొత్త రాతియుగం నాటి సంస్కృతికి నిదర్శనాలు. గుట్టల్లో గుహలు ఉండేవి. వాటిలో చిత్ర లేఖనాలు ఉండేవి. దైవం (గోమాత) వెలిసింది కూడా అక్కడే. బొమ్మ పేరుతో ఏర్పడిన గ్రామాలు కూడా చాలా పాతవి. బొమ్మకల్, బొమ్మపల్లి లాంటివి ఇందుకు నిదర్శనం.

అందరు అందలమెక్కితే, మోసేదెవరూ?

## నాటి బొమ్మరిగె... నేటి బమ్మెర

మనకు బమ్మెర పోతన తెలుసు. ఆయన గ్రామానికి వెళ్తే, పక్కనే ఉన్న గూడూరులో ఉన్న ఒక శాసనం గుర్తుకువచ్చింది. క్రీ.శ.1124లో విరియాల మల్లుడు ఆ శాసనం వేయించాడు. బొమ్మరిగె అనే ఊరిని తాను కట్టించిన మల్లేశ్వర దేవాలయం పోషణ కోసం చెరువుతో సహా దానం చేసినట్లు అందులో ఉంది. బొమ్మరిగె క్రమంగా బమ్మెర అయింది. మరి బొమ్మ ఉండాలి కదా! అందుకోసం అన్వేషిస్తే రెండు బావులు కన్పించాయి. ఒకదాన్ని నర్సింబావి, రెండో దాన్ని కురుం బావి అంటున్నారు. నర్సింబావి కింద ఒక గుహ ఉంది. దానిలో ఒకప్పుడు బొమ్మలుండేవని పిస్తోంది – పురావస్తు అనుభవం ప్రకారం. ఇలాంటివన్నీ ఎంతో పాతవి. రాజకీయ సంస్కృతి అక్కడ పుట్టింది అనడానికి అవి నిదర్శనాలు. ఉత్తరాదికి, దక్షిణాదికి మధ్య మనం ఉన్నాం. ఈ ప్రాంతాన్ని దక్కన్ అంటున్నారు. మనది దక్కన్ సంస్కృతి. మిశ్రమ సంస్కృతి. ఇది మన రాజకీయ వారసత్వ ప్రత్యేకత.

## మన పాలకులదే ఎంతో ఘనత... దక్షిణాదిన మనదే ఏకైక సామ్రాజ్యం

రాజవంశాల వారీగా మన వారసత్వాన్ని చూస్తే... దేశంలో 2,600 సంవత్సరాల నుంచి రాజరికాలు కొనసాగుతున్నాయి. బౌద్ధ సాహిత్యంలో వాటిని జనపదాలు అన్నారు. అవి మొత్తం పదహారు అయితే, ఉత్తర భారతంలో పదిహేను ఉన్నాయి. దక్షిణాదిలో ఒక్కటే ఉంది. అది అస్మక దేశం. అది తెలంగాణలో భాగం. అది తెలంగాణ రాజ్యంగా ఉన్నప్పుడు, కర్నాటక, తమిళనాడు, కేరళలో అలాంటి రాజ్యాలు లేవు. ఈ అస్మక రాజ్యపు రాజధాని బోధన్. అప్పట్లో దాన్ని పోతలి అనే వారు. పోత (పని ప్రారంభించే ముందు ముగ్గు పోయడం) అనే పదం నుంచి అది వచ్చింది. పెళ్ళి చేసేటప్పుడు, దేవుడిని ఆవాహన చేసేటప్పుడు పోత పోస్తారు. దీన్నే పటం లేదా పట్నం అంటారు. మన మొదటి పట్నం పోతలి. అందుకు పోత పోయడాన్ని పట్నం అని కూడా వ్యవహరించడాన్ని నిదర్శనంగా చూపవచ్చు. ఇంతకీ అస్మకం అంటే రాయి. అన్ని రాజ్యాల్లోనూ రాళ్ళుంటాయి కదా... మరి ప్రత్యేకించి తెలంగాణనే అస్మక రాజ్యం అని ఎందుకన్నారంటే... లోహం ఉన్న ప్రత్యేక రాయి ఇక్కడ ఉంది. అది మన ప్రాంత ప్రత్యేకత. ఈ రాజ్యంలో బావరి గోత్రానికి చెందిన బ్రాహ్మణుడు ఉండేవాడు. ఆయన అశ్మక రాజగురువు. రాజుకు మార్గదర్శకుడు. అతడి కోట మూడు తాటిచెట్ల ఎత్తు అంత ఉండేది. దీని ఒక మూల ఇంకా బోధన్‌లో మిగిలి ఉంది.

## ప్రభుత్వ శాలివాహన శకం మనదే!

ఇక ఆ తరువాతి వంశాల్లో శాతవాహన వంశం ముఖ్యమైంది. వారి ద్వారా దక్షిణ భారతదేశంలోనే మొట్ట మొదటి రాజ్యం, మొదటి సామ్రాజ్యం తెలంగాణలో ఏర్పడ్డాయి. కోటిలింగాల రాజధానిగా శాతవాహన సామ్రాజ్యం ఏర్పడింది. ఆ తరువాత వచ్చిన రాజ్యం ఇక్ష్వాకులది. అప్పట్లో వారికి నాగార్జున కొండ (విజయపురి) రాజధానిగా ఉండింది. శాతవాహన వంశపు విజయశాతకర్ణి ఈ విజయపురిని కట్టించాడు. శాతవాహనులు క్రీ.పూ. 78 నుంచి క్రీ.శ.230 వరకు పాలించారు. సుమారుగా

ఈ అస్మక రాజ్యపు రాజధాని బోధన్. అప్పట్లో దాన్ని పోతలి అనే వారు. పోత (పని ప్రారంభించే ముందు ముగ్గు పోయడం) అనే పదం నుంచి అది వచ్చింది. పెళ్ళి చేసేటప్పుడు, దేవుడిని ఆవాహన చేసేటప్పుడు పోత పోస్తారు. దీన్నే పటం లేదా పట్నం అంటారు. మన మొదటి పట్నం పోతలి. అందుకు పోత పోయడాన్ని పట్నం అని కూడా వ్యవహరించడాన్ని నిదర్శనంగా చూపవచ్చు.

300 ఏళ్ళ పాటు శాతవాహనులు దక్షిణభారతాన్ని పాలించారు. భారత ప్రభుత్వం అనుసరించే కాలమానం శాలివాహన (శాతవాహన) శకం, మన శాతవాహనుల పాలన ప్రారంభమైన సంవత్సరం (క్రీ.పూ.48)తో ప్రారంభమవుతుంది. భారతదేశానికి కాలగణన అందించింది మన తెలంగాణ రాజు.

## మనకూ ఉందొక అమరావతి... అదే అసలైంది... ఎంతో పాతది!

శాతవాహనుల తర్వాత ఇక్ష్వాకులు వందేళ్ళ పాటు పాలించారు. నల్గొండ, గుంటూరు, కృష్ణ, ఖమ్మం జిల్లాల్లో వారి రాజ్యం ఉండేది. ఆ తరువాత విష్ణుకుండి రాజులు అధికారంలోకి వచ్చారు. వారిది పెద్ద సామ్రాజ్యం కాబట్టి వారు ఎక్కడికక్కడ చిన్న చిన్న నగరాలు ఏర్పరిచారు. వారి మొదటి రాజధాని మహబూబ్‌నగర్ జిల్లా అమ్రాబాద్. శాసనాల్లో అది అమరావతి (గుంటూరు జిల్లా కు చెందిన మూడువందల ఏళ్ళ క్రితం నాటి అమరావతి కాదు). ఈ అమరావతి పదహారు వందల ఏళ్ళ క్రితంది. శ్రీశైలం అడవుల్లో అంటే నల్లమల అడవుల్లో ఇది ఉంది. శ్రీపర్వతంలో ఉన్న దైవం పాదాల చెంత నుంచి తాము ఎదిగినట్లు ఆ రాజులు చెప్పుకున్నారు.

## చంద్రగుప్తుడినీ ఆకట్టుకున్న తెలంగాణ

రెండువేల మూడు వందల ఏళ్ళ క్రితం దేశంలో ప్రఖ్యాతి చెందిన రాజు చంద్రగుప్త మౌర్యుడు. యావత్ భారతదేశం ఆయన నియంత్రణలో ఉండేది. ఆయన చరమాంకంలో జైనమతం స్వీకరించి, దక్షిణ భారతదేశానికి వచ్చాడు. అలా వస్తూ వస్తూ మహబూబ్‌నగర్ జిల్లాలో కృష్ణానది ఒడ్డున నిలబడి చూస్తే పరిసరాలు అందంగా కనిపించాయి. ఈనాటి ఆక్టోపస్ వ్యూ పాయింట్ వద్ద ఆగి చంద్రగుప్త పట్టణం కట్టించాడు. అది 5 చ.కి.మీ. విస్తీర్ణంతో ఉంటుంది. కొన్నాళ్ళకు ఆయన కర్నాటకలోని శ్రావణ బెళగొళకు వెళ్ళిపోయాడు. ఆ పట్టణం శిథిలమైపోయింది.

## చట్టబండలైపోతావు...

ఇక్ష్వాకులను, వారి కాలీనపు ఇతర తెలుగు రాజులను క్రీ.శ. 4వ శతాబ్దంలో ఉత్తర భారతానికి చెందిన సముద్ర గుప్తుడు ఓడించాడు. అలహాబాద్‌లో ఈ మేరకు శాసనం వేయించాడు. ఆయన కుమారుడి పేరు కూడా చంద్రగుప్తుడు. యుద్ధం చేసేందుకు ఆయన తండ్రి వెంట తెలంగాణకు వచ్చి, స్థానిక గిరిజన అమ్మాయిని (చంద్రవతి) ఇష్టపడ్డాడు.

అందలంలో పెట్టినా, కుక్క ఎంగిలాకులు నాక ఇలకుదూకు

కొంత బలవంతం చేశాడు. ఆమె కృష్ణానదిలో దూకి చనిపోయిందని, ఆమె శపిస్తే రాజు చనిపోయాడని, కృష్ణా నదిలోని పచ్చల బండ వద్ద ఈ ఘటన జరిగిందని అంటారు. రాజ్యానికి తండ్రిలాంటి వాడు రాజు... బిడ్డను బలాత్కరించడం తగదు. ఆ పాపానికి పాల్పడినందుకు చట్టుబండలైపోతావని అనడం అలా వచ్చిందే. చంద్రవతి కొండ మల్లెపూలతో శివుడిని పూజించేదట. మొదట రాళ్ళను కాకుండా చెట్లను మరీ ముఖ్యంగా మద్ది చెట్టు మొదలును పూజించేవారు. మద్దిలేటివాగు, మద్దిమడుగు, మద్దికుంట, మద్ది చెరువు లాంటి ఊర్లపేర్లు అక్కడ ఉన్నాయి.

**విష్ణుకుండిన రాజులు... నాలుగు రాజధానులు**

చంద్రగుప్తుడి తరువాత ఇక్కడ బ్రాహ్మణ మతం బలపడింది. మల్లెలు, మద్ది చెట్టు సంస్కృతీకరించబడ్డాయి. మద్ది చెట్టును సంస్కృతంలో అర్జున వృక్షం అంటారు. అలా మల్లెపూలతో పూజింపబడిన మద్ది చెట్టు మొదలుతో చేసిన శివలింగం నుంచి మల్లికార్జున అనేపదం వచ్చింది. శ్రీశైల మల్లికార్జునుడి నేపథ్యం ఇది. శ్రీశైలంలో ఇప్పటికీ వృద్ధ మల్లికార్జునుడి ఆలయంలో మద్ది చెట్టు మొదలు ఉంది. విష్ణుకుండిన రాజులు పూజించింది మద్ది చెట్టు మొదలునే. ఆ తరువాత వారు హైదరాబాద్ శివారులో ఉన్న కీసరగుట్టకు వచ్చారు. కీసరగుట్టలో కోట, అంత:పురం, రాజభవనాలు ఉన్నాయి. ఆ వంశానికి చెందిన మాధవ వర్మ 108 మంది రాజులను జయించి, ఒక్కో విజయానికి గుర్తుగా ఒక్కోటి చొప్పున 108 శివలింగాలను ప్రతిష్టించాడు. దేశంలో ఇది ఒక రికార్డు. ఇక్కడికి 80 కి.మీ. దూరంలో నల్గొండ జిల్లాలో ఇంద్రపాల నగరం విష్ణుకుండుల మరో రాజధాని. భువనగిరి కోట కూడా మొదట వీరు కట్టించిందే. హైదరాబాద్‌లో కలసిపోయిన చైతన్యపురిలో వీరి బ్రాహ్మీలిపి శాసనాలు లభ్యమయ్యాయి. ఉత్తరాన మధ్యప్రదేశ్‌లో నర్మద నది ఒడ్డున ఉన్న తేవార్ అనే నగరం నుండి దక్షిణాన కృష్ణానది ఒడ్డున ఉన్న శ్రీశైలం మధ్యనున్న ప్రాంతమంతా వీరి పాలనలో ఉంది. అంతపెద్ద సామ్రాజ్యం మాధవ వర్మది.

**పాలమూరు ముద్దుబిడ్డలు ... చాళుక్యులు**

విష్ణుకుండుల తరువాత చాళుక్యులు రాజ్య పాలన చేశారు. వీరు మహబూబ్‌నగర్ జిల్లా అమ్రాబాద్ ప్రాంతంలోనే పుట్టారు. అక్కడికి ఐదు కి.మీ దూరంలో నవ నారసింహ దేవాలయం ఉంటుంది. తొమ్మిది గుహల్లో తొమ్మిది నరసింహ విగ్రహాలు ఉన్నాయి. ఈ ప్రాంతాన్ని హరిమాన్ చెలక అంటారు. హరితి దేవతను వీరు పూజించే వారు. చెలక నుంచి చాళుక్య అనే పేరు వచ్చింది. ఈ వంశీయుల్లో ఒకడైన రెండవ పులకేశి తన తమ్మెయనూరు (మహబూబ్‌నగర్ జిల్లా) శాసనంలో తాము ఈ ప్రాంతం నుంచే ఎదిగామని పేర్కొన్నారు. వారు కర్నాటకకు వెళ్ళి బాదామి నుంచి మొత్తం దక్కన్‌ను పాలించారు. వీళ్ళ తరువాత రాష్ట్రకూట రాజులు పాలించారు. వీరు మహారాష్ట్రకు చెందిన వారు. అధికారులను మహారాష్ట్ర నుంచి రప్పించుకున్నారు. వీరిని రట్టడి అనే వారు. అధికారులను సూచించే ఈ పదం క్రమంగా రెడ్డిగా, కులవాచకంగా మారింది. వీరు క్రీ.శ. 753 నుంచి 973 వరకు పాలించారు. మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల సమీపంలోని మీనాంబరం వద్ద వారు కట్టించిన గుడి ఉంది. వారి పతా

**మాధవ వర్మ 108 మంది రాజులను జయించి, ఒక్కో విజయానికి గుర్తుగా ఒక్కోటి చొప్పున 108 శివలింగాలను ప్రతిష్టించాడు. దేశంలో ఇది ఒక రికార్డు. ఇక్కడికి 80 కి.మీ. దూరంలో నల్గొండ జిల్లాలో ఇంద్రపాల నగరం విష్ణుకుండుల మరో రాజధాని. భువనగిరి కోట కూడా మొదట వీరు కట్టించిందే. హైదరాబాద్‌లో కలసిపోయిన చైతన్యపురిలో వీరి బ్రాహ్మీలిపి శాసనాలు లభ్యమయ్యాయి.**

కంపై ఒక వైపు చేప, మరో వైపున తాబేలు మధ్యలో దేవత బొమ్మ ఉంటాయి.

**కాకతీయులు... రాచకొండ రాజులు...**

తరువాత మళ్ళీ చాళుక్యులు అధికారం చేపట్టారు. వీరి రాజధాని ఉత్తర కర్నాటకలోని కళ్యాణి. ఆ తరువాత కాకతీయులు అధికారం లోకి (క్రీ.శ.1163-1323) వచ్చారు. ఆ తరువాత తెలంగాణను ఢిల్లీ సుల్తానులు పాలించారు. (క్రీ.శ.1323-1336). పదేళ్ళ లోపే ముసునూరి నాయక రాజులు పాలన చేపట్టారు. వారిని రాచకొండ రాజులు ఓడించారు. (1368). సుమారు వందేళ్ళ పాటు (1368-1475) వారు రాచకొండ నుంచి తెలంగాణను పాలించారు. వారిని బహమనీలు ఓడించారు. వారి వారసులైన కుతుబ్‌షాహీలు గోల్కొండ నుంచి యావత్ ఆంధ్రప్రదేశ్‌ను పాలించారు. ఆ తరువాత నిజామ్‌లు రాజ్యాధికారం చేపట్టారు. 1948 వరకు వారి పాలన సాగింది.

**ప్రజాసంక్షేమమే రాజకీయ వారసత్వం!**

మరి వీరందరి నుంచి మనకు వారసత్వంగా ఏమి వచ్చింది? ప్రజలను కన్నబిడ్డల్లా పాలించాలి అనేది వచ్చింది. అశోకుడి (క్రీ.పూ. 261) నుంచి ఈ భావన పుట్టుకొచ్చింది. తెలంగాణ రాజులు దీన్ని పాటించారు. కాకతీయుల వంశానికి చెందిన గణపతి దేవ చక్రవర్తి చాలా గొప్పవాడు. ప్రకాశం జిల్లా మోటుపల్లి నగరంలో ఆయన వేయించిన శాసనంలో ప్రజలు తన కన్నబిడ్డల్లాంటి వారని పేర్కొన్నాడు. వారి సంక్షేమం కోసం తాను, సిబ్బంది కృషి చేస్తామని తెలిపారు. ఆయన కుమార్తె రుద్రమదేవి జన్మదినం సందర్భంగా ప్రజలకు ఆనందం చేకూర్చే పనులు చేయాలని నిర్ణయించుకున్నాడు. అందుకని మల్కాపురంలో ప్రసూతి ఆసుపత్రి నిర్మించాడు. ఇప్పటికి ఎనిమిది వందల ఏళ్ల క్రితం ఆయన ఈ పని చేయడం విశేషం. ఆయుర్వేద నిష్ణాతులైన వైద్యులు అందులో పని చేసేవారు. సత్రాలు కూడా కట్టించాడు. వీటి వల్ల సంక్షేమం పట్ల పాలకుల దృష్టి ఎలా ఉండేదో తెలుస్తుంది. అదే గణపతి దేవ మహారాజు సమన్యాయం పాటించాలనీ భావించే వాడు. అప్పట్లో కరీంనగర్ జిల్లాలో దేవనపల్లి, కటిక్యాలపల్లి, నేదవూరు మధ్య చెరువు వివాదం తలెత్తింది. అది రాజు వరకు వెళ్ళింది. కులసంఘాల పెద్దలతో చర్చించి, ముగ్గురు సభ్యుల కమిటీని నియమించి క్షేత్రపరిశీలన చేయించి, తిరిగి న్యాయమూర్తులతో చర్చించి

న్యాయం చేశారు. ఒక శాసనంలో ఈ వివరాలన్నీ పొందుపరిచారు. సమన్యాయం, సమధర్మం మనకు ఇలా వచ్చాయి. ఇది మనకు రాజకీయంగా వచ్చిన వారసత్వం.

**సమన్యాయం... విద్యాబోధన**

రాజుకు సలహాలు ఇచ్చేందుకు అప్పట్లో పురోహితుడు ఉండేవాడు. సమాజ సంక్షేమమే వారిరువురి లక్ష్యంగా ఉండేది. సామాజిక వారసత్వం ఏమి వచ్చింది అని పరిశీలిస్తే... ప్రజలను అశేష ప్రజగా వ్యవహరిస్తూ ప్రజాసంక్షేమ కార్యక్రమాలు చేపట్టేటప్పుడు వారి అందరి అభిప్రాయం పరిగణనలోకి తీసుకునే వారు రాజులు. కులశ్రేష్టి వ్యవస్థ ఉండేది. కుల సంఘాలను 'సమయాలు' అనే వారు. సమయ శ్రేష్ఠులు తమ సమయపు పిల్లలకు తమ వృత్తి విద్యలో శిక్షణనివ్వడం, పెళ్ళిళ్ళు, పంచాయతీలు నిర్వహించడంతో పాటు దేవాలయాలకు విరాళాలు ఇచ్చేవారు. సంక్షేమ కార్యకలాపాలు చేపట్టేవారు. ప్రతీ సమయం తమలో తమకు ప్రయోజనాలు ఇచ్చిపుచ్చుకునేలా ఉండేవి. దేవాలయాలకు అనుబంధంగా ఘటికా స్థానాలు (ఉన్నత విద్య కేంద్రాలు) ఉండేవి. ఘట్‌కేసర్‌లో ఇలాంటి ఘటికాస్థానం ఆధారాలు లభించాయి. నన్నయ్య కూడా తెలంగాణలో కరీంనగర్ జిల్లాలోని వేములవాడ దగ్గరి నందగిరి ఘటికాస్థానంలో చదువుకున్నట్లు తెలుస్తోంది.

**నన్నయ్య చదువుకున్నది తెలంగాణలోనే!**

ఆంధ్ర ప్రజానీకం ఆదికవిగా చెప్పుకునే నన్నయ్యకు విద్యాబోధన చేసిన ఘనత తెలంగాణది. నన్నయ్య ఈ విషయాన్ని స్వయంగా తన పద్యాల్లో ప్రస్తావించిన 'నందవరీక' పదం ఈ నందగిరి ఘటికా స్థానాన్ని సూచిస్తుంది. మేనరికం మన ప్రాంతపు ప్రత్యేకతగా చెప్పవచ్చు.

**కరీంనగర్ సమ్మక్క... వరంగల్‌లో జాతర**

సమాజంలో అందరినీ మరీ ముఖ్యంగా మంచి చేసిన వారిని గౌరవించడం మన ప్రత్యేకత. సమ్మక్క, సారక్కలను ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. నిజానికి వీరిది కరీంనగర్ జిల్లాలోని నంది మేడారం అయినప్పటికీ, వివిధ కారణాలతో వరంగల్ జిల్లాకు వచ్చి, అక్కడ మేడారం గ్రామం ఏర్పరచుకున్నారు. వారిని ఇప్పుడు దేవతలుగా ఆరాధిస్తుండడానికి కారణం వారు మంచి పనులు చేయడం. సమ్మక్క తన ప్రజల కోసం బుర్రి కుంట తవ్వించింది. స్వయంగా వైద్యసేవలు అందించింది. ఆమె సేవలను, మంచిని మర్చిపోకుండా ప్రజలు నేడు ఆమెను పూజిస్తున్నారు.

**ఆనాడే మిషన్ కాకతీయ!**

ఇక ఆర్థిక వారసత్వ విషయం. నేటికీ సమాజంలో 60 శాతం మంది వ్యవసాయం పై ఆధారపడి జీవిస్తున్నారు. నేడు మిషన్ కాకతీయ చేపట్టాం. కాకతీయులు అప్పట్లోనే అది నిర్వహించారు. వారు చెరువుల పున్నమి నిర్వహించి ఎద్దులు, నాగళ్ళు కానుకగా ఇచ్చేవారు. సామంత రాజుల ద్వారా గ్రామాల్లో చెరువులు కట్టించుకోండి అని చెప్పేవారు.

**పురాతన కాలంలోనే అధునాతన సాంకేతికత**

కాలువలు కూడా మన వారసత్వంలో భాగమే. ఐదు వందల ఏళ్ళ కిందటే దుర్గం చెరువు నుంచి గోల్కొండ కోటకు నీళ్ళు అందించే కాలువలు ఉండేవి. రాచకొండలో అనపోత నాయకుడు రెండు చెరువులు కట్టించాడు. వాటి నుంచి రాజభవనంలోకి భూగర్భ కాలువలు తవ్వించి, ప్రతి గదిలోకి నీరు వచ్చే ఏర్పాటు చేయించాడు. వర్షాకాలంలో నీరు ఎక్కువగా వస్తే అది జలపాతంగా మారేలా తీర్చిదిద్దారు. 11వ శతాబ్దపు మధ్యప్రదేశ్ రాజభోజుడు రచించిన పుస్తకం సమరాంగణ సూత్రధార లోని అంశాలను ఇందులో పాటించారు. ఇది ఆరున్నర వందల ఏళ్ళ క్రితం నాటి వ్యవస్థ. ఈ తరహా వ్యవస్థలను హైదరాబాద్‌లో ఇప్పటికీ అనుసరించలేక పోతున్నాం. 1908 వరదల తరువాత నిజాం ఏర్పాటు చేసిన భూగర్భ మురుగునీటి వ్యవస్థను వందేళ్ళ తరువాత కూడా పున:నిర్మించుకోలేకపోతున్నాం.

**ఖమ్మం జిల్లా పాల్వంచ దగ్గర నల్లముడి అనే గ్రామం ఉంది. దాని శివారు అడవులలో గుహలు ఉన్నాయి. ఒక గుహ పేరు అక్షరాల లొద్ది. వెళ్ళి చూస్తే అవి అక్షరాలు కావు, బొమ్మలు. బొమ్మల నుంచి లిపి పుట్టిందన్న అర్థంలో స్థానిక నాయకుపు గిరిజనులు దాన్ని అక్షరాల లొద్ది అంటున్నారు. ఐదువేల ఏళ్ల క్రితపు చిత్రాలు అక్కడ ఉన్నాయి. బొమ్మల దగ్గరకు వెళ్ళి అరిస్తే ఆ బొమ్మల నుంచి అక్షరాలు పుట్టుకొస్తాయని వారు చెబుతారు.**

**బొమ్మల నుంచి పుట్టుకొచ్చిన అక్షరాలు**

సాంస్కృతిక వారసత్వం విషయానికి వస్తే ... మనల్ని ఆనందింపజేసే లలిత కళలు సంగీతం, సాహిత్యం, నాట్యం, శిల్పం, చిత్రలేఖనం. సాహిత్యానికి సంబంధించి ముందుగా భాష విషయానికి వస్తే... బొమ్మల నుంచి లిపి వచ్చిందని చెప్పవచ్చు. ఖమ్మం జిల్లా పాల్వంచ దగ్గర నల్ల ముడి అనే గ్రామం ఉంది. దాని శివారు అడవులలో గుహలు ఉన్నాయి. ఒక గుహ పేరు అక్షరాల లొద్ది. వెళ్ళి చూస్తే అవి అక్షరాలు కావు, బొమ్మలు. బొమ్మల నుంచి లిపి పుట్టిందన్న అర్థంలో స్థానిక నాయకుపు గిరిజనులు దాన్ని అక్షరాల లొద్ది అంటున్నారు. ఐదువేల ఏళ్ల క్రితపు చిత్రాలు అక్కడ ఉన్నాయి. బొమ్మల దగ్గరకు వెళ్ళి అరిస్తే ఆ బొమ్మల నుంచి అక్షరాలు పుట్టుకొస్తాయని వారు చెబుతారు. బొమ్మ లిపిని సంస్కృతీకరించి బ్రాహ్మీ లిపి అన్నారు. మన వద్ద కూడా ఆ లిపి ఉంది. కోటిలింగాల, చైతన్యపురి, కొండాపూర్, నల్గొండ జిల్లా ఏలేశ్వరం మొదలైన చోట్ల లభించిన శాసనాలు బ్రాహ్మీ లిపిలో ఉన్నాయి. మౌర్యుల కంటే ముందు కాలం నాటి బ్రాహ్మీ శాసనం కూడా తెలంగాణలో దొరికినా దాన్ని ఇంకా డీకోడ్ లేదు.

**పాండవులు...మనకు పాండహులు!**

హైదరాబాద్‌లోని చైతన్యపురిలో దొరికిన శాసనంలో పాళీ, ప్రాకృత భాషాపదాల ప్రభావం ఉంది. సంస్కృతం, తెలుగు పదాలు కూడా అందులో ఉన్నాయి. 'పాండహులు' అనే తెలుగుపదం ఒక ఉదాహరణ. 'హు' ఎలా వచ్చిందంటే... పది + ఆరు = పదారు అవుతుంది గానీ పదహారు అని కూడా అంటారు. అలాగే పాండహులు వచ్చింది. ఇలా ఒకే శాసనం

అందితే సిగ, అందకపోతే కాళ్లు.

లో నాలుగు భాషల పదాలు ఉన్నాయి. అలాంటి మిశ్రమ సంస్కృతి మనకు వారసత్వంగా వచ్చింది.

**అన్నిట్లో మనమే ఫస్ట్!**

రెండు వేల ఏళ్ళ క్రితం హాలుడు అనే శాతవాహన రాజు ఆస్థానంలోని గుణాఢ్యుడు బృహత్కథను పైశాచీ భాషలో రచించాడు. ఇది ప్రపంచంలో మొట్టమొదటి కథాసాహిత్యం. అది గిరిజన భాషలో వచ్చింది. ఎన్నో రకాల భాషలు తెలంగాణలో ఉన్నాయి. అచ్చతెనుగును కూడా మనమే మొదట ఆదరించాం. కుతుబ్‌షాహీల కాలంలో పొన్నగంటి తెలగన్న యయాతి చరిత్రను రచించారు. హాలుడు గాథాసప్తశతి రచించారు. మాధవ వర్మ రాజు పదిహేను వందల ఏళ్ళ క్రితమే కవిజనాశ్రయ చంధో విచ్ఛిత్తి అనే పుస్తకం రచించారు. కరీంనగర్ జిల్లాలోని బొమ్మల గుట్టపై మొదటి కందపద్యం దొరికింది. ఇలా తెలుగుసాహిత్యం తెలంగాణపై పుట్టింది. మొట్టమొదటి కన్నడ సాహిత్యం కూడా తెలంగాణలోనే పుట్టింది. కన్నడ ఆదికవి పంప కూడా ఇక్కడే కన్నడ రచనలు చేశారు. నన్నయ కంటే ముందే ఆదికవి మల్లియరేచన (పదో శతాబ్దం) రచనలు చేశారు. కాకతీయుల కాలంలో సాహిత్యం విరివిగా విలసిల్లింది. తెలుగు మహా భారతం రచనలోనూ తెలంగాణదే కీలకభూమిక. దాన్ని రచించిన కవి త్రయం లోని నన్నయ్య ఇక్కడే చదువుకున్నాడు. ఆయనకు సహకరించిన నారాయణభట్టు ఇక్కడి వాడే. ధర్మపురి, వేములవాడ ప్రాంతం వాడు. తిక్కన గణపతిదేవుడి ఆశ్రయంలో రక్షణ పొందాడు. రాచకొండ రాజుల కాలంలో భాస్కర రామాయణం, రంగనాథ రామాయాణం, మొల్ల రామాయణం... ఇంకా మరెన్నో రామాయణాలు వచ్చాయి. మొల్ల కూడా తెలంగాణకు చెందిందే. ఆమె పూర్తి పేరు ఆతుకూరి మొల్ల. ఆతుకూరు తెలంగాణది అనే శాసనం రామప్పలో ఉంది. ఆ శాసనంలో ఏమున్నది అంటే.. రామప్ప ఉన్న చోట ఆతుకూరు ఉండేది అని. అంటే ఆమె ఇక్కడి వ్యక్తి కావచ్చు లేదా ఇక్కడి మూలాలు ఉన్న వ్యక్తి కావచ్చు. అదే కాలంలో వరంగల్ జిల్లాలో బమ్మెర పోతన పుట్టాడు. రాచకొండ సందర్శించి భోగిని దండకం రచించారు. భాగవత మహాకావ్యం రచించారు. నవవిధ భక్తిని ఆయన సూత్రీకరించారు. వైరం కూడా ఒక భక్తి రూపమేనని పేర్కొన్నారు. కుతుబ్‌షాహీల యుగంలో ఇబ్రహీం కుతుబ్‌షా కాలం (16వ శతాబ్దం) నుండి తెలుగు సాహిత్యానికి గౌరవం పెరిగింది. పొన్నగంటి తెలగన ఈ కాలానికి చెందిన వాడే. ఒక ముస్లింను మల్కిభ రాముడు అని అభివర్ణించడం విశేషం. సంగీతం విషయానికి వస్తే మనకు కోలాటం, కొమ్ముబూర లాంటి సంప్రదాయాలు ఉన్నాయి.

**అబ్బో!...డోలు దెబ్బ!**

ఉమామహేశ్వరంలో ఒక పెద్ద నగారా ఉంది. నాలుగు మీటర్ల వెడల్పు, రెండు మీటర్ల ఎత్తు ప్రమాణాలతో ఉందది. దాన్ని ఏనుగు చర్మంతో చేశారంటారు. శ్రీశైలంలో, మహేశ్వరంలో, గోల్కొండలలో కూడా అలాంటివి ఉన్నాయి. కుతుబ్‌షాహీల అమాత్యులైన అక్కన్న మాదన్నల కాలంలో వాటితో శ్రీశైలం నుండి ఉమామహేశ్వరం, మహేశ్వరం మీదుగా గోల్కొండ కోటకు శబ్దాన్ని చేరవేసేవారు. మనకు పేరిణి నృత్యం ప్రత్యేకమైనది. నృత్త రత్నావళి పుస్తకంలో దీన్ని దేశీ నృత్యంగా పేర్కొన్నారు. ఆనందంతో పాటు స్ఫూర్తి నిచ్చేలా ఇది రూపుదిద్దుకుంది. దీనికి సంబంధించి రామప్ప శిల్పాల్లో పన్నెండు రకాల భంగిమలున్నాయి.

**తెలుగు మహాభారతం రచనలోనూ తెలంగాణదే కీలకభూమిక. దాన్ని రచించిన కవిత్రయంలోని నన్నయ్య ఇక్కడే చదువుకున్నాడు. ఆయనకు సహకరించిన నారాయణభట్టు ఇక్కడి వాడే. ధర్మపురి, వేములవాడ ప్రాంతం వాడు. తిక్కన గణపతిదేవుడి ఆశ్రయంలో రక్షణ పొందాడు. రాచకొండ రాజుల కాలంలో భాస్కర రామాయణం, రంగనాథ రామాయాణం, మొల్ల రామాయణం... ఇంకా మరెన్నో రామాయణాలు వచ్చాయి.**

**దేశంలో మన ఆలయాలే అతి ప్రాచీనం**

వాస్తు నిర్మాణాల విషయానికి వస్తే, భారతదేశంలో మొట్టమొదటి దేవాలయాలు ఇక్కడే రూపుదిద్దుకున్నాయి. నాగార్జునసాగర్ ప్రాంతంలో ఇవి ఉన్నాయి. అవి సాగర్‌లో మునిగాయి. కర్నూలు మీదుగా బెంగళూరు వెళ్తుంటే, ఆలంపూర్ వద్ద గూమకొండ, రంగాపూర్ ఉన్నాయి. అక్కడి ఆలయాలు రెండువేల ఏళ్ళ క్రితం నాటివి. వాటిని ఇటుకలతో నిర్మించారు. పానమట్టం లేకున్నా 'చంద్రశిల' మాత్రం ఉంది. అభిషేకం ఆచారం రాకముందే అవి నిర్మితమైనందువల్ల పానమట్టం లేదు. వాస్తు నిర్మాణంలో ప్రధానంగా నాగరశైలి (ఉత్తరభారతదేశం), ద్రావిడ శైలి, వేసర శైలి (చాళుక్య రీతి) అని మూడు రకాలున్నాయి. చాళుక్య రీతినే కాకతీ యులు కూడా పాటించారు. ఇది తెలంగాణకు ప్రత్యేకం.

**చైనా గ్రేట్ వాల్ తరువాత మనమే గ్రేట్!**

ఇతర కట్టడాల విషయానికి వస్తే, రామగిరి ఖిల్లా కోట ముఖ్యమైంది. దాని పొడవు 15 కి.మీ. మరో కోట కూడా తెలంగాణలో ఉంది. దీన్ని ప్రతాపరుద్ర కోట అంటున్నారు. నల్లమల అడవుల్లో ఉమామహేశ్వరం వద్ద ప్రారంభమైన కోట గోడ ఏలేశ్వరం వరకు సాగిన కోటగోడ పొడవు 240 కి.మీ. ఉంటుంది. మతాల విషయానికి వస్తే మన రాష్ట్రంలో అన్ని రకాల మతాలున్నాయి. గాథాసప్తశతి గౌరీ-పశుపతి ప్రార్థనతో ప్రారంభం అవుతుంది. ఇది రెండు వేల ఏళ్ళ క్రితం నాటిది. అయితే, 2,500 ఏళ్ళ క్రితమే బౌద్ధం మన వద్దకు వచ్చింది. బుద్ధుని శిష్యుడు పయస్ ఇక్కడకు వచ్చాడు. బౌద్ధ స్థూపాలు కట్టించాడు. అవి మన వద్ద ఇప్పటికీ ఉన్నాయి. ఆయన పేరుతో కోటిలింగాల సమీపంలో పయస్‌గాం అనే గ్రామం ఇప్పటికీ ఉంది. శాతవాహనులు జైన మతాన్ని ఆదరించారు. కోటిలింగాల వద్ద మునుల గుట్ట అని ఉంది. దాని పైన వీరి ఆచార వ్యవహారాల ఆనవాళ్ళు ఉన్నాయి. సల్లేఖన వ్రతం చేసే బెడ్లు / మంచాలు ఏటవాలుగా ఉన్నాయి. హారితి అనే దేవతను చాళుక్యులు పూజించారు. కాకతీయుల కాలంలోనే కాజీపేటలో ఒక దర్గా ఉండేది. నిజాం కాలంలో చర్చిల నిర్మాణానికి అనుమతించారు.

**- దక్కన్ న్యూస్** ద

అందిన తియ్యన, అందుకుంటె పుల్లన

# తుమ్మేటి రఘోత్తమ రెడ్డి కథలు

అనేక ఉద్యమాలు-రైతుల, కార్మికుల, ఆదివాసీల ఉద్యమాలు, మానవ హక్కుల, సారావ్యతిరేక పోరాటాలు... ఇలా ఎన్నో జరిగాయి. తమ్మేటి రఘోత్తమరెడ్డి తమ కథల్లో వీటన్నింటిని చిత్రించారు. దృశ్యమానం చేసిందు. రఘోత్తమ రెడ్డి తాను రాద్దామనుకున్న కథలో చాలా లోతుగా మానవ సంబంధాల్ని, మానవీయ విలువల్నీ ఎన్నో సంఘర్షణలకు ఘర్షణకు గురవుతున్న జీవితాల్నీ ఎంతో సంక్లిష్టంగా, సంవేదనాభరితంగా హృద్యంగా ప్రతిభావంతంగా చిత్రిక పట్టాడు.

విప్లవ కథ మూల తత్వాన్ని అందులోని మెలుకువల్ని బాగా జీర్ణించుకున్న వ్యక్తి తుమ్మేటి అనడంలో ఏమాత్రం సందేహం లేదు. జీవితంలోని ఒత్తిడి, రాపిడి ఆయన స్వానుభావంలోనివి. బొగ్గు కార్మికుల బతుకుల్ని, వాళ్ల అంతరంగాల్ని పెనవేసుకున్న చిక్కుముడుల్ని నిశితంగా విప్పగలడు, విశ్లేషించగలడు.

మనుష్యుల్లో, గుంపుల్లో, కుటుంబాల్లో, సమాజంలో జరిగే సంఘటనలు, సంఘర్షణలు, బహిరంగా పోరాటాల ముందు వెనుకలగురించి తెలుసుకోవాలనే తపన, తాపత్రయం, దుగ్ధ, ఆరాటం, తొలిచినట్టుగా రఘోత్తమరెడ్డి మస్తష్కంలో మెదిలేదు. రఘోత్తమరెడ్డి రాజకీయ నాయకుడు కాదు, ఉపన్యాసకుడు అసలే కాదు. సాధారణంగా ఆయన సదా శ్రోతే! కనడం, వినడం, చదవడం ద్వారా ఆర్జించిన విజ్ఞానాన్ని తానెరిగిన జీవితాలకు అన్వయించుకోవడం విశ్లేషించడం.. తన హృదయాన్ని కదిలించిన జీవితశకాలను కథలుగా మలచడం.. సమాజాన్ని చైతన్యవంతం చేయడం స్ఫూర్తిదాయకం చేయడం తుమ్మేటి ఎరిగిన విద్య. రఘోత్తమ రెడ్డిలో మితిమీరిన సంవేదనశీలత ఉంది. తీవ్రంగా స్పందించడం ఆయన లక్షణం.

ఉరి, చావువిందు, శత్రువు, జాడ, పనిపిల్ల, హంతకులు మొ॥ కథలు రాసిన రఘోత్తమరెడ్డికి పరిచయం అక్కరలేదు. 'జగమెరిగిన బ్రహ్మడికి జంధ్యమేల!' అన్నట్టు అన్నం ఉడికింది, లేనిది చూద్దానికి రెండు మెతుకులు చాలు. తుమ్మేటి కథలు కొన్ని చదివితే చాలు. అతని సాహిత్యమేమిటి, అతని స్వభావమేమిటో ఇట్టే తెలిసిపోతుంది. దాదాపు ఆయన అన్ని కథల్లోను ధిక్కార స్వభావమే కనబడుతుంది. రఘోత్తమరెడ్డి రాసిన నవలిక 'నల్ల వజ్రం' గని కార్మికుల జీవితాల వాస్తవిక దృక్పథాన్ని వాళ్ల విషాదమయ జీవనాలనీ చిత్రిక పట్టింది. దీనికి తోడు మాండలికం వాడడంలో ఆయన మంచి నేర్పరి కూడా!. చాలా మంది ఇతర రచయితల మాదిరి కలగాపులగంగా సంకర భాష రాయకుండా చాలా జాగ్రత్త పడ్డాడు. ప్రపంచవ్యాపితంగా జరిగిన అనేక పరిణామాలకు తన చుట్టూ జీవించే మనుషుల్లో గమనించాడు. వాటి విశ్వరూపం తెలిసిన కొద్దీ ఆయన అంతరంగం సంఘర్షణకు గురి అయింది. సంక్షుభితం చెందింది. బతుకులో ఘర్షణ, సంఘర్షణ అనివార్యమైంది.మనిషి నిజానికి అద్భుత మైన సృష్టికర్త. అతను కమ్యూనిజం మొదలు అనేక యిజాలను సమాజాలను సంస్కృతులను సృషించిన సృష్టి కర్త ప్రకృతిపై కూడా విజయాలను సాధిస్తున్నాడు. ఎప్పటికైనా హంతకులను, హంతక స్వభావాన్ని తుద ముట్టించి అజేయుడిగా ఉంటాడనేది రచయిత దృక్పథం, ఉద్దేశం, లక్ష్యం కూడా!

> **రఘోత్తమరెడ్డి రాజకీయ నాయకుడు కాదు, ఉపన్యాసకుడు అసలే కాదు. సాధారణంగా ఆయన సదా శ్రోతే! కనడం, వినడం, చదవడం ద్వారా ఆర్జించిన విజ్ఞానాన్ని తానెరిగిన జీవితాలకు అన్వయించుకోవడం విశ్లేషించడం.. తన హృదయాన్ని కదిలించిన జీవితశకాలను కథలుగా మలచడం.. సమాజాన్ని చైతన్యవంతం చేయడం స్ఫూర్తిదాయకం చేయడం తుమ్మేటి ఎరిగిన విద్య. రఘోత్తమరెడ్డిలో మితిమీరిన సంవేదనశీలత ఉంది. తీవ్రంగా స్పందించడం ఆయన లక్షణం.**

కథల్లోకి వెళితే....

**ధిక్కారం!**

"బాయిల పని ఎవలకెరుక లేందే? మడుగుల దున్నపోతులకంటే అధ్వానంగ మసిల బోర్లిచ్చి నెలకు అయిదారు వందలు మా ఇత్తాండ్రు" అంది దొర్సాని

'ఏమో!' నాగ్గవన్ని తెలివయ్ బాంచెన్.. నెనెంతవద్దన్నా నా మాట ఇన లేదు. నాసేతులున్నడా! వానిట్టం వానిది."

"సంసారి వైతివి దివన్ని నీకెందుకెరుక వాన్ని మాకుండకుంట జేసింది నువ్వుకాదె లం- అంది దొర్సాని.

"అచ్చినప్పటి నుంచి సుత్తాన.. బాంచనైదు. లం-, లౌక, ముండ, గిండ అని తిడ్తానవు. సెవులు పిండి నియ్యి నువ్వు వసూల్జేసుకోగని తిట్టకు" అంది రాయమల్లు.

నర్సింహ రామయ్య ఇనూ.. ఆ దొంగ లంజె బలుపు మాటలు." అంది దొర్సాని.

"పని పాట లేకుంట రోజుకు మూడుసార్లు తిండాయె బాంచెను. అదీ మందిని ముంచేనాయె.ఇగ బలుపు రాకేంజ్తేది" అంది రాయమల్లు. దొరసాని ఇంటికి ఎదురుగా తల్లి పక్క నిలబడ్డ సారదు. విల్లులా వెనక్కి వంగి, వంకరగా చిమ్మే ఫౌంటెన్‌లాగా మూత్రం పొయ్యడం దొర్సానితొ అందరూ చూస్తున్నారు. 'రంకుల గాడ్డి కొడుకు' కసిగా అనుకున్నది దొర్సాని. సారదు మూత్రం పోసి కసిగా కోపంగా ఓమారు చూసి వెల్తున్న తల్లి వెనుక పరుగెత్తిసాగిందు.

అంధునికి అద్దం చూపినట్లు

**సవారి-1:**

" ఏంరా గౌడ్! అక్కడ జరిగేది ఏం మీటింగు ప్రశ్నించాడు దొర.

"సంఘపోల్లది." అంటూ వెళ్లిపోయాడు గౌడు. దొర దారికి ఇరువైపులు చూశాడు. పక్కదారులు కన్పించలేదు. అంతటా పచ్చని వరిపొలాలె. బండెనుక మనిషి పరుగెత్తంగా మీటింగ్ మధ్యలోంచి పోతే" తల అడ్డంగ ఊపుకున్నాడు. ఓ మారు ఒదెల్ను (బండెనుక మనిషి) ఓ మారు జనసమూహాన్ని రెపరెపలాడే ఎఱ్ఱజెండాని చూసి భారంగా నిట్టూర్చాడు దొర.

"అరెయ్ ఎనుక బండెక్కుతొందరగా పోవాలె!" అన్నడు దొర కోపంగ బండెనుక పరుగెత్తుతున్న మనిషిని. ఓదెలు నమ్మలేనట్లు చూసాడు. భయంగా బండెక్కి వెనుక ఒదిగి కూర్చున్నాడు ఓదెలు. కోపంగా ఉన్న దొర రెండు గిత్తల్ని రెండు దెబ్బలు కసిగా కొట్టాడు.

బండి మళ్లీ సవారి మొదలు పెట్టింది.

**సవారి-2:**

పొద్దు పూర్తిగా కుంకింది. పడమటి దిక్కు ఎర్రడాలు పరిచింది.

"బద్మాష్ నడువుమంటే నిలబడి సూత్తవ్" తడుక పక్కనుండి తల వెనుకకు తిప్పి అరిసిండు ప్రతాప్‌రావు దొర.

ఓదెలు సూటిగా దొర దిక్కు చూసిండు. చూసి ఎడమ చేత్తో బిగించిన కుడి చెయ్యి పట్టి 'నాలొట్ట గాడత్త' గన్నట్టు ఊపి ఎనుకకు మర్రి కాలు లేపి ఒడిషలగుండుతీరుగ ఉరుకుడు బెట్టిండు.

"దొంగలంజ కొడుకు ఇదన్నమాట వాని సంగతి" దొర అనుకున్నడు. ఓదెలు పాటలినబడేదిక్కు, రైతు కూలి సంఘం సభవైపు వేల జనం దిక్కు తనోళ్ళ వైపు ఉరుక సాగిండు. ప్రతాప్ రావ్ దొర నొరెళ్ల బెట్టి చూస్తుండి పోయిండు.

**ఈ భూమి ఎవరిచ్చిన్రు?!**

"అట్టని కాదు! ముసలోని కొడుకును బడితే అంతా దొరికినట్టే. వాడే అసలోడు," కండ్లు పెద్దయి జేసి చెప్పిండు దొర. "ముసలోన్ని మంచె మీద పండబెట్టేదాక ఊరుకునేటట్టు లేదు" మందిలోంచి ఎవరో అన్నరు. ముసలోన్ని మోసుకుంటు ఒకరు ముందునడుస్తూంటే మిగతావాళ్లు వెనుక దండుగ బయలు దేరిండ్రు జొన్న చేండ్లవైపు.

'అడవుల్ని నరికిందెవరు..? భూమిని పొతం జేసిందెవరు..? కష్టపదేదెవరు? ఫలితం తినేదెవరు? ఊళ్లే సంఘం పెట్టిండ్రు. కూళ్లు, జీతాలు పెంచాలన్నరు. ఆ తర్వాత చాలా సంగతులు జరిగినయి. దొర ఊళ్లెనుంచి పరారయిండు. దొర భూముల్ని అందరు కలిసి దున్నుకున్నరు.

**ఒక్కటైతే...?**

'రంగారెడ్డి కుడివైపుకు చూసిండు. మార్కెట్లో కూలీలు, హమాలీలు, గంపస్త్రీలు, బండ్ల వాళ్లు. ఇంకా ఎందరో గుమిగూడారు. ఆ గుంపు మధ్యలోంచి ఓ యువకుని గొంతు ఆవేశంలో వినిపిస్తోంది.

"మనమంతా రేపట్నించి పనులు బందు పెట్టాలె. ఎన్నిసార్లు చెప్పినా శేట్ల తలకెక్కుత లేదు. ఇగ మనం పనులు బందు పెట్టి కూలి పెంచుకునుడు తప్ప వేరే మార్గం లేదు. పోరాడందే ఏదైనా రాదు."

ఇంకా ఏవేవో మాటలు వినిపిస్తున్నాయి. రంగారెడ్డికి కొత్తగాను, ఉత్తేజం గానూ అనిపిస్తున్నాయి. రంగారెడ్డిలో కొత్త స్పృహ.. "గిట్ల మా ఎగుసాయదార్లంతా ఒక్కటైతే" రంగారెడ్డి ఆలోచిస్తున్నాడు.

**"ముసలోన్ని మంచె మీద పండబెట్టేదాక ఊరుకునేటట్టు లేదు" మందిలోంచి ఎవరో అన్నరు. ముసలోన్ని మోసుకుంటు ఒకరు ముందునడుస్తూంటే మిగతావాళ్లు వెనుక దండుగ బయలు దేరిండ్రు జొన్న చేండ్లవైపు. 'అడవుల్ని నరికిందెవరు..? భూమిని పొతం జేసిందెవరు..? కష్టప దేదెవరు? ఫలితం తినేదెవరు? ఊళ్లే సంఘం పెట్టిండ్రు. కూళ్లు, జీతాలు పెంచాలన్నరు. ఆ తర్వాత చాలా సంగతులు జరిగినయి.**

**పగలూ రేయీ శ్రమ పడుతూ...**

రాంరెడ్డి కొడుకు ముల్లెమూట సదురుకొని తండ్రి దగ్గర మౌనంగా నిలబడ్డడు. పక్కన వాళ్ల ఊరతను మల్లేశ్ నిల్చున్నడు. ఇంచుమించు మల్లేశ్‌ది రాంరెడ్డి కొడుకు వయసే! అతని వెనుక లోలోపల ఏడుస్తు ఇనుప గంటెల అగ్గి తీసుకుని వచ్చింది రాంరెడ్డి భార్య.

"పోతాన బాపు" అన్నడు కొడుకు ఒక్క క్షణం రాంరెడ్డి కడుపుల చెయి పెట్టి దేవినట్టయింది. "పోయిరా" అన్నాడే కాని కంఠం పూడుక పోయింది. వెళ్తున్న రాంరెడ్డి కొడుకు చేతిలోంచి సంచి తీసుకుని కొద్ది దూరం నెనోస్తానని మల్లేశ్ బయలుదేరిండు. "ఓ రకంగా మీరు బాయి పనికి పోవుడే మంచిది. అక్కడ ఎగసాయదార్ల గురించి బాగా ఆలోచించుండ్రి. మీతో పాటు ఆర్గాలం మేం ఉంటం. గది మాత్రం యాదికుంచుకోండ్రి అని చెప్పి సంచి ఇచ్చేసి తుమ్మ చెట్ల దిక్కుననడిచిండ్రు మల్లేశ్.

**ఓ మెరుపు మెరిసింది!**

" గింత వానల గీపోరన్ని తోల్తవా? తల్కాయ లేని మనిషి!" అన్నడు కొడుకు. అని విరిగి పోయిన గొడుగును కింద విసిరేసి తన కొడుకు తడిసిన గుడ్డల్ని గబగబ విప్పుతున్నడు ముసలాయన కొడుకు. ఆ విప్పిన గుడ్డల్తో కొడుకు ఒంటికి అంటిన బురదను తుడిచేస్తున్నాడు. ముసలాయన ఆ మాటలకు నిశ్చేదైపోయిండు. ఎందుకో నేరస్తుడిలా తల దించుకుని నిలబడ్డడు. కొడుకు వంకా, మనువడి వంకా ఓమారు చూశిండు. కాని మరుక్షణం ఓ అనిర్వచనీయమైన నవ్వొకటి ముసాలయన పెదవుల మీద మెరిసింది.

**బొగ్గు పొరల్లో:**

ఈ కథలో కార్మికుల అంధకార బందురమైన జీవితాలను, పడే అగచాట్లను, అభద్రతను చాలా విశదంగా రచయిత వివరించారు. గని కార్మికులు బొగ్గు పెళ్లలు కూలి ఎట్ల మృత్యువాత పడుతున్నరో లాంటి సంఘటనలు కళ్లకు కట్టినట్టుగా చూపెట్టారు తుమ్మేటి.

**నీళ్ల తగవు:**

"రేపట్నించి ఎవతన్నా నీళ్లకు ఇటుమొఖానా అత్తె కాళ్లిరగొడతమ్. కుండలు పలగ్గొడతమ్. తన్ని తలెంటుకలు కొరిగిత్తమ్" అంటూ క్వార్టర్ల ఉండే ఆడోళ్లు లొల్లి చేస్తున్నరు. "సరే అచ్చినప్పుడు అవన్నీ సేత్తురు గాని"

అంబటి ఏరు వచ్చింది అత్తగారు అంటె కొలబుర్ర నాచేతిలోనే ఉన్నది కోడలా అన్నదట

అన్నరు గుడిసెలోల్లు.

"వట్టి వట్టిగ మాట్లాడుతే తల్కాయ లెగుర్తయ్ అన్నరు" క్వార్టర్ల వాళ్లు. కొందరు సమ్మక్కదే తప్పు అన్నరు. వాళ్లకు నీళ్లు అత్యవసరం.

"అసలు మన గుడిశెలల్ల నాలుగు పంపులుంటే క్వార్టర్లవాళ్లు మనల్ని ముట్టుకొనేటోళ్లు అన్నుకున్నారు. కార్మిక వాడ ఆడోల్లందరు రోడ్డు మీద చేరింఢ్రు. చేతుల్లో తలోకుండ చెంబు, తపాలలతో బైఠాయించింఢ్రు. ధర్నా చేసింఢ్రు. నల్లాల బెట్టించాల్నని నీళ్లు ఇయ్యాలనీ. యాజమాన్యం దిగివచ్చింఢ్రు. మరుసటి రోజు తెల్లారెసరికల్లా నల్లా పైపులు బుడబుడమని సవ్వడి. ఆడోళ్ళ కళ్ళల్ల విజయగర్వం తొణికిసలాడింది.

**ఇల్లు:**

కంపెనీ భూముల్ల నిజాయతీ నాయకులు కలిసి ఇళ్లు లేనివాళ్లకు కంక బొంగులతో 500 గుడిశెలు వేయించింఢ్రు. అది గమనించిన కంపెనీ యాజమాన్యం తొత్తు నాయకుల సలహా, సహకారాలతో పోలీసు బలగాలను మొహరించి గుడిశెలన్నీ పీకేయించింది.

ఇది చూసిన కార్మిక లోకం తట్టా, బుట్టా పెట్టే, బెడా సర్దుకొని మొత్తం సంసారాలన్నింటిని యాజమాన్యం కార్యాలయంలోనికి దింపింఢ్రు. ఆ దృశ్యాన్ని చూసిన జనరల్ మేనేజర్(జి.యం) దిమ్మ తిరిగింది. గతంలో వాళ్ల గుడిశెలన్నీ పీకేయించిన దృశ్యం కళ్ల ముందు కదలాడింది. జియం ముఖం పాలిపోతూ రకరకాల భావాలతో వివిధ వర్ణాల్లోకి మారింది.

**పురుడు:**

చెంద్రయ్య తన కొడుక్కు పేరు పెట్టమని ఓదెలును అడిగినపుడు అతని మనస్సు గతంలోకి వెళ్లింది. అతని కడుపుల ఓటమి తాలుకూ దుఃఖం సుళ్లు తిరిగి ఎగిసి ఎగిసి వచ్చింది. వణుకుతున్న శరీరం, గుడ్లనిండ కన్నీరు పొంగుకు రాగా పిల్లవాన్ని చేతుల్ల ఉంచుకొని అందరి దిక్కు 'పబ్బతి' పడుతున్నట్టు చేతులు జోడించి. 'ఏ పేరు పెడితే ఏమున్నదిరా కోల్ ఫిల్లరోనికి కొడుకు పుడితే బదిలీ ఫిల్లరేగా' అనుకుంటూ బొటబొట కన్నీరు రాలంగ పిల్లవాన్ని చెంద్రయ్య చేతిల్లో ఉంచి పంచెతో  కన్నీళ్లు తుడుచుకుంటూ తాగిన మనిషి తీరుగ సొలుగుతూ వీధిలోకి పోయిండు.

**పెండ్లి:**

రాజం బొగ్గు బాయిల కోల్ ఫిల్లర్. అతనికి ముగ్గురు కొడుకులు. ఓ కొడుకు గనిలో చనిపోతే కోడలు వెళ్లిపోయింది. ఓ కొడుకు వేరుబడి పోయిండు. ఆర్నెల్ల కింద రాజంను కంపెనీ మెడికల్ అన్‌ఫిట్ చేసింది. తన స్థానంలోనే ఇంకో కొడుకు ఆనందంకు బదిలీ ఫిల్లర్ నౌకరిచ్చింది కంపెనీ. రాజం తన రిటైర్మెంట్ డబ్బుల్తోనే బిడ్డ పెండ్లి చెస్తున్నడు. వేరుబడి పోయిన కొడుకు పెండ్లికి పైసా ఇవ్వలేదు. చుట్టం తీరుగ వచ్చి తిని పోయిండు. పెండ్లి పనులు తండ్రి రాజం ఇంకో కొడుకు ఆనందం చూస్తున్నారు.

"అసలు పెళ్లి పిలగాడు ఏం పని జేస్తున్నడు?"

పీకుడు పని. కూరగాయల బిజినెస్ అట"

"ఎవనిగుణం ఎసొంటిదో సొచ్చి సూత్తమా! లగ్గం, నాగెళ్లి వరకు అల్లుని, వియ్యంపురాలు సంగతులు రాజంకు, ఆనందంకు పూర్తిగా తెలిసినయి. గప్పుడు తెలిస్తే ఏముంది..? అంతా అయినంక.

**వణుకుతున్న శరీరం, గుడ్లనిండ కన్నీరు పొంగుకు రాగా పిల్లవాన్ని చేతుల్ల ఉంచుకొని అందరి దిక్కు 'పబ్బతి' పడుతున్నట్టు చేతులు జోడించి. 'ఏ పేరు పెడితే ఏమున్నదిరా కోల్‌ఫిల్లరోనికి కొడుకు పుడితే బదిలీ ఫిల్లరేగా' అనుకుంటూ బొటబొట కన్నీరు రాలంగ పిల్లవాన్ని చెంద్రయ్య చేతిల్లో ఉంచి పంచెతో  కన్నీళ్లు తుడుచుకుంటూ తాగిన మనిషి తీరుగ సొలుగుతూ వీధిలోకి పోయిండు.**

పెళ్లి కూతురు వేటగాడికి చిక్కిన గువ్వపిట్టలాగా సన్నగా ఏడుస్తూ వణుకుతూ పంజరంలోకి పోతున్నట్టు ఆటోరిక్షాల కూర్చున్నది.

**పట్టు:**

కొమురమ్మది పేద కుటుంబం రెక్కాడితే గాని డొక్కాడని సంసారం. అన్న పోశెట్టి  ఇంట్లో అడుగు పెట్టేసరికి చెల్లెలు కొమురమ్మ ఎదురొచ్చి అన్న మీద పడి 'అన్న' ఈ సంసారం ఈద నా వశం గాదె! ఇక నేను ఇక్కడ ఉండలేనన్న' అంటూ శోకం పెట్టసాగిండు.

కొమురమ్మ భర్త గోపయ్య బజార్ల పాన్‌టేలా నడుపుతడు. రోడ్  వెడల్పు చేసుట్ల టేలా ఆగమయింది. రోగాల కుప్ప అయిన భార్యను బామ్మర్ది పోశెట్టిని పుట్టింటికి తీసుకుపొమ్మంటడు. పిల్లల్ని హాస్టల్‌లో వస్తా అంటడు. ఇప్పటికే పోశెట్టి ఇద్దరు చెల్లెండ్లు ఇంటిమీదన్నరు. ఓ చెల్లె బావ చనిపోయి ఇంటి మీదికి వచ్చింది. మరోచెల్లి భర్త పిచ్చోడు అయి తిరుగుతూ ఎటో బోయిండు. ఆ చెల్లి ఇంటి మీదకచ్చింది. ఇహ ఈ చెల్లలు ఇంటి మీది కచ్చిందంటే ఇల్లంతా యుద్ధరంగమే అంటూ కుమలసాగిండు పోశెట్టి.  కొమురమ్మ ఎదురింట్ల రాజవ్వది ఓ పేద సంసారమే. అల్లుడు తన బిడ్డ విజయను తోలుక పోవడానికి వస్తే 'పోరగాండ్లను కనంగనే సరిపోదు. సాదుకునే తెలివి ఉండాలె. అప్పుడురా అని అంటుంది రాజవ్వ అల్లునితో. ఈ కథలో కుటుంబాల్లోని మానవ సంబంధాలను, సమస్యలను చర్చిస్తాడు రచయిత.

**వాల్ పోస్టర్:**

కార్మికుల్లో ఆ పోస్టర్ పెద్ద సంచలనం రేపింది.

"తొత్తు యూనియన్లను తరిమి కొట్టండి. కార్మికులకు ఇష్యూ చేసిన చార్జ్ షీట్లను వాపస్ తీసుకోవాలి. కార్మికుల సమ్మె కాలానికి వేతనం కట్టి ఇవ్వాలి.." అంటూ ఓ కార్మికుడు గట్టిగా చదువుతున్నాడు.

'అన్న ఎప్పుడొచ్చి ఈ పోస్టర్ వేసిండు. అడిగిండు సమ్మిరెడ్డి మల్లేశంను. మల్లేశం ముసి ముసిగా నవ్విండు.

'నేనే రాసికచ్చి ఏసిన' మల్లేశం అన్నడు.

సమ్మిరెడ్డి నోరెల్ల బెట్టిండు. 'ఏ దారి కనిపియ్యలేదు. ఇక అన్న ఉంటె ఏమి జేసెటోడో ఆలోచన జేసిన. బజారుకు పోయి కాగితాలు తెచ్చి రాసి బదలికి అచ్చినట్టు అచ్చి అతికించి పోయిన. అన్నలు కలిసినంక 'శెనార్తి' అంట అని మల్లెశం చెప్పిండు.

అంబటి మీద అశ మీసాల మీద మొజు

**ఉరి:**

తోట రాంచెంద్రం ఉరేసుకున్న వార్త బస్తీ అంతటా పాకింది. రాంచెంద్రంకు ఇద్దరు కొడుకులు పుట్టాక భార్య చినిపోయింది. పిల్లల సంరక్షణ కోసం అతను మళ్లీ పెళ్లి చేసుకున్నడు. ఆమెకు మరో ఇద్దరు కొడుకులు కలిగారు. ఆ కుటుంబంలో మొదటి భార్య కొడుకులు సవతి తల్లి తోను అమె కొడుకులతోనూ గొడవపడి బయటకు వెళ్లిపోతారు. ఆ గడబిడలో ఉద్యోగాలు లేని రాంచెంద్రం నలుగురు కొడుకులు రాంచెంద్రం ఉద్యోగం కోసం పోటీ పడతారు. రాంచెంద్రంకు ఆరు సం.ల సర్వీసు మిగిలి ఉంది. ఉద్యోగం ఉన్నపుడే తనను మనిషిగా చూడని వీళ్లు దిగిపోయా పిడికెడు మెతుకులు కూడా పెట్టరని భాదపడతడు. జలాల్ నారాయణ కళ్లలోకి చూస్తు ఏదో చెప్పాలని యాతన పడుతాడు. 'ఏం జరిగింది?' అడుగుతాడు నారాయణ జలాల్‌ని. నారాయణ రాంచెంద్రంకు దగ్గిరి స్నేహితుడు.

రాంచెంద్రం నిజంగా ఉరి బెట్టుకోలేదు. రెండో భార్య ఇద్దరు కొడుకులు చంపి ఉరివేసి వేలాడదీసింద్రట చెప్పిండు జలాల్.

నారాయణ కొడుకు అలిగి ఇంటినుంచి వెళ్లిపోయిండు. రెండు రోజులయింది. తనను ఉద్యోగంలోనుంచి దిగిపోయి ఆ స్థానంలో తనని పెట్టించమంటాడు. అన్న చదువుకే మొత్తం ఖర్చు పెట్టి తనకు చిప్ప చేతికిచ్చావంటాడు. అసలు తనకు ఎటూతోచకుండా ఉన్న సమయంలో వాడు ఆ ప్రస్తావన తెచ్చాడు. మాట మాట పెరిగింది. అయితే నువ్వే చూసుకో! బతుకు! అంటూ అలిగి ఇంట్లోంచి విసురుగా వెళ్లి పోయాడు.

నారాయణ కొడుకు కోసం ఎదురుచూస్తునే ఉన్నాడు. కొడుకు ఇంటికి రానేలేదు.

**చావు విందు:**

తుమ్మేటి రఘోత్తమరెడ్డి తన ధిక్కార స్వభావానికి అనుగుణంగా ఎంతో జాగ్రత్తగా ఇతివృత్తాన్ని ఎన్నుకొని, నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఎంతో నైపుణ్యంలో మరెంతో కథనాచాతుర్యంతో చిత్రించిన కథ 'చావు విందు' ఉత్తర తెలంగాణలో భూస్వామ్య వ్యతిరేక పోరాటాలకు అనేక విధాలుగా స్పందించారు. కొందరు పరాజితులయ్యారు. కొందరు భూ స్వామ్య తత్వాన్ని వదిలిపెట్టి పెట్టుబడిదారితత్వాన్ని స్వీకరించారు. కొందరు దుష్టులుగా మారారు. మరికొందరి భవిష్యత్ అగమ్యమైంది. ఈ సంక్షోభ వాతావరణాన్ని ఒక భూస్వామి భార్య చావుని ప్రతీకగా తీసుకొని రచయిత భూస్వాముల దృక్పథం నుంచి చెప్పాడు ఈ కథను. అతను తన భావజాలానికి ఎక్కడ కూడ హాని జరగకుండా జాగ్రత్తపడ్డాడు. ఇదొక అద్భుతమైన కథ.

**నారాయణ కొడుకు అలిగి ఇంటినుంచి వెళ్లిపోయిండు. రెండు రోజులయింది. తనను ఉద్యోగంలోనుంచి దిగిపోయి ఆ స్థానంలో తనని పెట్టించమంటాడు. అన్న చదువుకే మొత్తం ఖర్చు పెట్టితనకు చిప్ప చేతికిచ్చావంటాడు. అసలు తనకు ఎటూతోచకుండా ఉన్న సమయంలో వాడు ఆ ప్రస్తావన తెచ్చాడు. మాట మాట పెరిగింది. అయితే నువ్వే చూసుకో! బతుకు! అంటూ అలిగి ఇంట్లోంచి విసురుగా వెళ్లి పోయాడు. నారాయణ కొడుకు కోసం ఎదురుచూస్తునే ఉన్నాడు. కొడుకు ఇంటికి రానేలేదు.**

–పంజాల జగన్నాథం

(మిగతా వచ్చే సంచికలో..)

## మన దేశ జనాభా 127,42,39,769

జులై 11న సాయంత్రం 5 గంటలకు మనదేశ జనాభా సరిగ్గా 127,42,39,769కు చేరుకుంది. ఏటా 1.6 శాతం చొప్పున నమోదవుతున్న వృద్ధి కారణంగా 2050 నాటికి చైనాను తోసిరాజని ప్రపంచంలో అత్యధిక జనాభా ఉన్న దేశంగా భారత్ నిలిచే అవకాశం ఉందని జాతీయ జనాభా స్థిరీకరణ నిధి వెల్లడించింది. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా జులై 11న ఆ సంస్థ ఈ వివరాలు వెల్లడించింది. ఈ వివరాల ప్రకారం

- ☞ ప్రపంచ జనాభాలో భారతీయులు 17.25 శాతం.
- ☞ 139కోట్ల జనసంఖ్యతో ప్రపంచంలో మొదటి స్థానంలో ఉన్న చైనా కంటే మనదేశంలో జనాభా వృద్ధిశాతం(1.63%)ఎక్కువగా ఉంది.
- ☞ 2050 నాటికి భారతదేశ జనాభా 163 కోట్లు కాగలదని అంచనా.
- ☞ 2013 నాటికి సంతాన సాఫల్యత 2.3 గా ఉంది.
- ☞ 2011 జనాభా లెక్కల ప్రకారం మన దేశ జనాభా 121 కోట్లు.



- ☞ భారతదేశంలోని కొన్ని రాష్ట్రాల జనాభా పెద్ద దేశాల్లో జనాభా కంటే ఎక్కువ. ఒక్క ఉత్తరప్రదేశ్ జనాభాయే బ్రెజిల్ జనాభాతో సమానం. జనాభాలో ప్రపంచంలో అయిదో స్థానంలో ఆ దేశం ఉంది.

అంబలి తాగేవాడికి మీసాలెగపెట్టేవాడొకడా



పుస్తకం: నవ్య కథాశిల్పి బి.ఎస్.రాములు కథా విశ్లేషణ
రచన : విహారి
వెల : రూ.160
ప్రతులకు : సాహిత్య అకాడమీ
201, సులేఖ గోల్డెన్ టవర్స్, 2 -2 -186 /53/ 5
రామకృష్ణ నగర్ బాగ్ అంబర్‌పేట్,
హైదరాబాద్ - 500013,



పుస్తకం: తనను తాను వెతుక్కుంటున్న చరిత్ర
రచన : ఎం.శ్రీనివాస్
వెల : రూ.150
ప్రతులకు : రాష్ట్రంలోని అన్ని ప్రధాన
పుస్తక కేంద్రాలలో

---



పుస్తకం: కాలిబాట ఉదయమిత్ర
రచన : పాలమూరు అధ్యయన వేదిక
వెల : రూ.100
ప్రతులకు : ఉదయమిత్ర, ఇ.నెం. 9 -24
చైతన్య నగర్, జడ్చర్ల
మహబూబ్‌నగర్ - 509301,



పుస్తకం: అవుటాఫ్ కవరేజ్ ఏరియా
(తెలంగాణ దళిత కథలు)
రచన : డా.పసునూరి రవీందర్
వెల : రూ.150
ప్రతులకు : డా.పసునూరి, ప్లాట్ నెం.406
గుల్‌మోహర్ పార్క్, శేరిలింగంపల్లి,
హైదరాబాద్ - 500019,

---



పుస్తకం: అరణ్యపురాణం
రచన : దేవిప్రియ కవిత్వం
ప్రతులకు : ప్రముఖ పుస్తక కేంద్రాలు
హైదరాబాద్ - 500044,
ఫోన్: 040- 66368399



పుస్తకం: తపన (తెలంగాణ కోసం తపించిన కవిత్వం)
రచన : బైరు శేఖర్
వెల : రూ. 50
ప్రతులకు : బైరు లలితా శేఖర్, గంగపుత్ర
ప్లాట్ నెం. 10-126, సరూర్‌నగర్
హైదరాబాద్.
అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలలో

---



పుస్తకం: బీజభూమి
రచన : వరవరరావు
వెల : రూ.100
ప్రతులకు : వరవరరావు
ప్లాట్ నెం. 419, హియసాయి హైట్స్
జవహర్‌నగర్, హైదరాబాద్ - 500020,
అన్ని ప్రముఖ పుస్తక కేంద్రాలలో



పుస్తకం: ప్రజాస్వామిక ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమం
ప్రచురణ: పోరు తెలంగాణ
వెల : రూ. 50
ప్రతులకు : సహచర బుక్ మార్క్, బాగ్‌లింగంపల్లి
హైదరాబాద్, దిశ పుస్తక కేంద్రం, చిక్కడపల్లి,
నవోదయ బుక్ హౌస్, కాచిగూడ, హైదరాబాద్

---



పుస్తకం: తెలంగాణా చరిత్ర, సంస్కృతి, జనజీవనం
రచన : డా.మలయశ్రీ
వెల : రూ.60
ప్రతులకు : డా.మలయశ్రీ
అదిత్య భవన్, రేకుర్తి, వేమననగర్
కరీంనగర్ - 505451



పుస్తకం: విగ్రహాల ఏర్పాటు - తొలగింపు:
ఒక చారిత్రక దృక్కోణం
రచన : డా.కెప్టెన్ లింగాల పాండు రంగారెడ్డి
వెల : రూ.10
ప్రతులకు : వాయిస్ అఫ్ తెలంగాణ, ప్లాట్ నెం. 501,
శాంతి సాధ అపార్టుమెంట్స్, ఎర్రమంజిల్
హైదరాబాద్ - 500082,

---

## పుస్తక పరిచయం

పుస్తక పరిచయం శీర్షిక ద్వారా వివిధ పుస్తకాలను పాఠకులకు పరిచయం చేసే ప్రయత్నం ఇది. ఈ వేదిక ద్వారా పాఠకులకు తమ పుస్తకాలను పరిచయం చేయాలనుకునే రచయితలు, ప్రచురణ సంస్థలు తమ పుస్తకాలు రెండు కాపీలను దిగువ చిరునామాకు పంపించవచ్చు. వీలు వెంట వాటిని ప్రచురిస్తాం. సమకాలీన సామాజిక అంశాలతో కూడిన కొత్త పుస్తకాలకు ప్రాధాన్యం.

పుస్తకాలు పంపించాల్సిన చిరునామా:

TRC
TELANGANA
RESOURCE CENTRE

DECCAN LAND : "CHANDRAM" 490, St.No. 12, Himayatnagar, Hyderabad - 500 029.
Fax: 040-27635644 Mobile: 9030626288
E-mail: deccanlandindia@gmail.com www.deccanland.com

Oxford Grammar School



Introducing OGS Juniors

OGS JUNIORS
- grow naturally -

STREET NO. 13, HIMAYATNAGAR, HYD.



35 Years of meritorious performance

I go to OGS to learn life

Oxford Grammar School

KNOWLEDGE IS POWER

13th Street , Himayatnagar, Hyderabad

CBSE & SSC

040-2763 6214
99590 20512

DECCAN LAND, Telugu Monthly PRINTED: 1- August - 2015
Postal Dates: 2nd & 3rd Every Month

RNI Regn. No. APTEL/2012/46784
Postal Permission, LII/RNT/HD/1167/2012-14

# DECCAN tv

## అనునిత్యం... తెలంగాణం
## అనుక్షణం... ప్రజల కోసం

తెలంగాణ గుండెచప్పుడుగా
మనరాష్ట్ర ప్రగతి బాటగా
పునర్నిర్మాణంలో చేదోడుగా
సమస్యల పరిష్కారంలో ప్రజల గొంతుకగా
అనునిత్యం మీకు తోడుగా
మీ ఉన్నతిలో మీ నేస్తంగా
విలక్షణ కార్యక్రమాలతో
విశిష్ట ప్రత్యేక కథనాలతో
మీ దక్కన్ టీవీ!

- One to One
- క్రియేటివ్ జంక్షన్
- వేకప్ న్యూస్ విత్ మ్యూజిక్
- పరంపర
- Ma... Ma.... Mazak
- రైతు
- Turning Point
- మన చరిత్ర
- లెటజ్ థింక్
- Hmmm GoooooD
- జనం సోయి
- టి.ఆర్.సి. చర్చ

## హాత్ వేలో 70 నెంబర్

**Studio :** Burri Residency, 8-2-624, Road No. 10, Near City Center Mall, Banjara Hills, Hyderabad - 500 034, Telangana State, India. Ph : 040-33457802, Cell : 9505523332

# DECCAN tv

## Voice of Telangana

www.deccantv.com Telugu News Channel deccantvhyd@gmail.com

Edited, printed, published and owned by Manikonda Vedakumar,
Printed at Deccan Press, 1-9-1126/B, Azamabad, Hyderabad-500020, Telangana,
Published at CHANDRAM, 3-6-712/2, St.No.11, Himayatnagar, Hyderabad-500029, Telangana, Editor Manikonda Vedakumar